14-11Pg1exHMNWJQEBPRCKLT.qxd:14-11Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 5:51 AM Page 1

Companies driven by speed *Choose AP.*
ANDHRA PRADESH GOVERNMENT
WARMLY WELCOMES ALL GLOBAL DELEGATES
Summit of Ideas, Impact, and International Partnerships.
For Registration, Visit www.partnershipsummit.com
For Queries, Contact partnership.summit@cii.in

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Companies driven by speed *Choose AP.*
ANDHRA PRADESH GOVERNMENT
WARMLY WELCOMES ALL GLOBAL DELEGATES
Summit of Ideas, Impact, and International Partnerships.
For Registration, Visit www.partnershipsummit.com
For Queries, Contact partnership.summit@cii.in

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

14-11-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 283 పేజీలు: 16 వెల: 6.50





ANDHRA PRADESH
India's Sunrise State

30th CII PARTNERSHIP SUMMIT 2025
TECHNOLOGY, TRUST AND TRADE: NAVIGATING THE NEW GEOECONOMIC ORDER
14th–15th Nov, 2025 | Visakhapatnam






Issued by : Director, Information & Public Relations Dept., Andhra Pradesh.



## Companies driven by speed *Choose AP.*

### ANDHRA PRADESH GOVERNMENT
### WARMLY WELCOMES ALL GLOBAL DELEGATES

**Summit of Ideas, Impact, and International Partnerships.**

India's biggest global business summit is back!
And it is bolder than ever.

Scan for
More Details

For Registration, Visit www.partnershipsummit.com | For Queries, Contact partnership.summit@cii.in

14-11pg2exHMNWJQEPKT.qxd:14-11pg2exHMNWJQEPKT.qxd 1/1/02 7:45 AM Page 1





గురువారం విశాఖలో సిఐఐ సమ్మిట్‌కు భారీగా ఏర్పాట్లు చేసిన దృశ్యం

# విశాఖలో పెట్టుబడుల పండుగ నేడే

>> సందర్భంగా సుమంత్ సిన్హా కొనియాడారు.గూగుల్ డేటా సెంటర్ విశాఖకు వస్తున్న నేపధ్యంలో భాగంగా తలెత్తే విద్యుత్ డిమాండ్ తీర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సుమంత్ వెల్లడించారు.

**ముందే ప్రకటించిన మంత్రి లోకేష్**

మంత్రి లోకేష్ బుధవారం ఎక్స్ లో ప్రకటించినట్లుగానే ఇంధన రంగంలో గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన రెన్యూవబుల్ సంస్థ తిరిగి కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెడుతోంది.రూ.60వేల కోట్ల విలువైన నాలుగు ఎంఓయులు కుదుర్చుకుంది. గతంలోనే రూ.22వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన రెన్యూవబుల్ మొత్తంగా రూ.82000కోట్లు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టనుంది. ఒప్పందంలో భాగంగా 6గిగావాట్ల ఇంగాట్-వేఫర్ ప్లాంట్, 2గిగావాట్ల పంప్డ్ హైడ్రో ప్రాజెక్టు, 300కెటిపిఏ గ్రీన్ అమ్మోనియా సామర్థ్యం, 5గిగావాట్ల విండ్ సోలార్,బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ హైబ్రిడ్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది.తాజా ఎంఓయుల ద్వారా 10వేలకు పైగా ఉద్యోగాలు ప్రత్యక్షంగా,పరోక్షంగా రాష్ట్రంలోని యువతకు దక్కనున్నాయి.రెన్యూవబుల్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో భారతదేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఒకటైన 2.8గిగా వాట్ల విద్యుత్ ప్లాంట్ ను నిర్మించింది.ఇందులో 1.8గిగావాట్ల సోలార్,1 గిగావాట్ విండ్ ఉంది.అలాగే 2గిగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తుంది.

# మరో 32 ప్రాంతాల్లో పేలుళ్లకు కుట్ర?

>> ఆవరణలోనే లభించింది. వీటిలో ఎకోస్పోర్ట్ వాహనం డిఎల్10 సికె 0458 రిజిస్ట్రేషన్‌తో ఉంది. హర్యానాలోనే ఈ కారుకూడా లభించింది. వీటిని పేలుడు సామగ్రి రవాణాకోసం వినియోగించారని అంటున్నా. ఇప్పటికే దిల్లీకి రికవరీచేసారు. అలాగే కారులో ఉన్న అస్సాల్ట్ రైఫిల్; పేలుడు సామగ్రినికూడా స్వాధీనంచేసుకున్నారు.ఈ పేలుడులో ఇప్పటివరకూ 13 మందికిపైగా చనిపోయిన సంగతి తెలిసిందే. ఐ20ని ఉపయోగించి కారును పేల్చేసారు. ఆత్మాహుతిదాడిని ఉమర్ మహ్మద్ ఘాతుకమేనని ఆతడి డిఎన్ఎ శాంపిల్స్ సరిపోయినట్లు పోలీసులుతెలిపారు. బదర్‌పూర్ సరిహద్దునుండి ఐ20 ఢిల్లీలోకి ప్రవేశించి కొన్ని గంటలపాటు చక్కర్లు కొట్టింది. లాల్‌కిలా పార్కింగ్‌ప్రాంతంలో పేల్చారని నిర్ధారించారు. అయితే ముందు దీపావళి రోజు అనుకున్నారు. కానీ కెలవు వాయిదావేసారు. మొత్తంగా మూడువేల కిలోల పేలుడు సామాగ్రితో వీరంతా కార్లను సిద్ధంచేసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. పట్టుబడిన అల్‌ఫలా అనుమానితులను, జమ్ము కాశ్మీర్ అనంత్‌నాగ్‌లోను ప్రభుత్వ వైద్యకళాశాలలోను భద్రపరిచినట్లు నిందితులు అంగీకరించారు. ఈ ఉగ్రసెల్ మొత్తం పాకిస్తాన్‌కేంద్రంగా ఉన్న జైష్ మహ్మద్ కనుసన్నల్లోనే నడుస్తోంది. మరో సంచలన విషయం ఏంటంటే ఈసారి ఉన్నత విద్యావంతులు ఉగ్రవాదులు మారారు. వీరంతా వృత్తినిపుణులు, వైద్యులుకావడం గమనార్హం. జమ్ముకాశ్మీర్‌లోని నౌగామ్‌లో జైష్ సంస్థను ప్రశంసిస్తూ పోస్టర్లు కూడా అతికించిన వాటితో వీరి ప్రమేయం ఉంది.

# సమ్మిట్‌కు అంతా రెడీ

>> రెండు రోజుల సిఐఐ సమ్మిట్లో భాగంగా 14వ తేది శుక్రవారం ఉ.8.30 గం.ల నుండి ఈ.10.30 గం.ల వరకు ఆంధ్రప్రదేశ్ పెవీలియన్ ప్లీనరీ హాల్ 5లో ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈకార్యక్రమంలో భారత ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ ముఖ్య అతిధిగా పాల్గొనుండగా రాష్ట్ర గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ గౌరవ అతిథిగా పాల్గొనున్నారు. అదే విధంగా కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలకోపాన్యాసం చేయనున్నారు. ఇంకా ఈప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, టిజి భరత్, సిఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జి, పలువురు పరిశ్రమల ప్రతినిధులు, రాష్ట్ర మంత్రులు తదితరులు పాల్గొనున్నారు. అనంతరం 10.30 గం.ల నుండి 11.45 గం.ల వరకు ఓపెనింగ్ ప్లీనరీ కార్యక్రమం జరుగుతుంది. గౌరవ అతిథులుగా కేంద్ర మంత్రి పియుష్ గోయల్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. అలాగే పలువురు పరిశ్రమల ప్రతినిధులు పాల్గొంటారు. అదే సమయంలో వివిధ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ ప్లీనరీ సెషన్లు జరగనున్నాయి. సా.8 గం.ల వరకు జరగనున్నాయి. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా 15వతేది ఉదయం 9.30 గం.ల నుండి సాయంత్రం వరకూ వివిధ ప్లీనరీ హాల్లో పలు ప్లీనరీ సెషన్లు జరగనున్నాయి. అనంతరం సాయంత్రం 5 గం.ల నుండి 5.45.గంల వరకు ఈ రెండు రోజుల సిఐఐ భాగస్వామ్య సదస్సు ముగింపు వేడుక ప్రధాన వేదికైన ఆంధ్రప్రదేశ్ పెవీలియన్ ప్లీనరీ హాల్ 5లో జరగనుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పియూష్ గోయల్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గౌరవ అతిథులుగా పాల్గొనున్నారు. అదే విధంగా సిఐఐ ఉపాధ్యక్షులు సుచిత్రా కె.యల్ల, సిఐఐ ఇంటర్నేషనల్ కౌన్సిల్ చైర్మన్ ఆర్.దినేష్ తదితరులు పాల్గొనున్నారు. అనంతరం సా.5.45 గం.లకు ఈరెండు రోజుల సదస్సు ముగియనుంది.

**పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుకు విస్తృత ఏర్పాట్లు**

కాగా రెండు రోజుల సిఐఐ భాగస్వామ్య సదస్సుకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున భారీ ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రధాన వేదికైన ఆంధ్రప్రదేశ్ పెవిలియన్‌లో సభావేదికతో పాటు ముఖ్య అతిథులు, ఇతర అతిథులు, మీడియా తదితరులు కూర్చుకునేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేశారు. అలాగే మిగతా ప్లినరీ హాల్స్ వద్ద కూడా తగిన ఏర్పాట్లు చేశారు. అదే విధంగా సభావేదికకు వెలుపల ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో వివిధ వాహనాల పార్కింగ్ కు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.రెండు రోజుల సిఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా ఎపి బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచానికి చాటి చెప్పే ప్రక్రియలో భాగంగా దేశ రాజధాని ఢిల్లీ సహా ముంబై, హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు, విశాఖపట్నం, విజయవాడ నగరాల్లోని ప్రధాన కూడళ్లు, విమానాశ్రయాల్లో పలు హోర్డింగులు, డిజిటల్ డిస్‌ప్లే చేయడం జరిగింది. అలాగే రాష్ట్రంలోని ఇతర ముఖ్య నగరాలు, పట్టణాల్లో కూడా పెద్ద ఎత్తున హోర్డింగులు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా విశాఖ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నగరమంతా సిఐఐ సదస్సుకు సంబంధించి పెద్ద ఎత్తున హోర్డింగులు ఏర్పాటు చేయడం జరిగింది. పారిశ్రామిక వేత్తలను ఆకట్టుకునే రీతిలో ఎపి బ్రాండింగ్ జరిగింది. అంతేగాక వివిధ ప్రసార మాధ్యమాలు ద్వారా సిఐఐ సమ్మిట్ పై విస్తృతమైన ప్రచారం చేయడం జరిగింది. సిఐఐ సమ్మిట్లో పెద్ద ఎత్తున అవగాహనా ఒప్పందాలు (ఎంఓయు).. విశాఖపట్నంలో జరుగుతున్న సిఐఐ సమ్మిట్లో వివిధ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం పలు అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకోనుంది. ఇప్పటికే 13వ తేదీన పరిశ్రమల శాఖ 9 ఎంఓయులు, ఐఅండ్ఐ 3, ఆహారశుద్ధి శాఖ 4, ఇంధన శాఖ 6, సిఆర్డిఏ 8 ఎంఓయులు కుదుర్చుకోవడం జరిగింది.

# రైతును హతమార్చిన ఒంటరి ఏనుగు

**కుప్పం, నవంబరు13 ప్రభాతవార్త :** పంట పొలాల వద్ద నిద్రిస్తున్న ఓ రైతును ఒంటరి ఏనుగు హతమార్చిన సంఘటన చిత్తూరు జిల్లా కుప్పం మండలం కూర్మానిపల్లి పంచాయతీ మల్లకుంట ప్రాంతంలో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా..గ్రామానికి చెందిన కిట్టప్ప బుధవారం రాత్రి గ్రామ సమీప ంలో ఉన్న వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి అక్కడే నిద్రించాడు. అయితే తమిళనాడు నుంచి వచ్చిన ఓ ఒంటరి ఏనుగు పొలాల వద్ద నిద్రిస్తున్న కిట్టప్పపై ఒక్కసారిగా దాడి చేయడంతో కిట్టప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తరపున తక్షణ సాయంగా ఐదు లక్షల రూపాయల చెక్కును ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, డిఎఫ్ఓ శ్రీనివాసులు, పలమనేరు సబ్ డిఎఫ్ఓ వేణుగోపాల్, కుప్పం ఎఫ్ఆర్వో జయశంకర్ అందజేశారు. మరోమారు ఇంకో ఐదు లక్షల సాయాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. బాధిత కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల పేర్కొన్నారు. కాగా ఒంటరి ఏనుగు సరిహద్దు అటవీ ప్రాంతంలో తిష్ట వేసినట్లు గుర్తించామని ఎఫ్ఆర్వో జయశ ంకర్ తెలిపారు. ట్రాకర్లతో ఏనుగు జాడ కనుగొంటున్నామని శుక్రవారం డ్రోన్ సాయంతో అటవీ ప్రాంతాన్ని పరిశీలించి ఏనుగును తమిళనాడు అటవీ ప్రాంతంలో తరిమేలా చర్యలు చేపడతామని చెప్పారు.



గురువారం సిఎం చంద్రబాబుతో భేటీ అయిన ఈస్టన్ నావల్ కమాండ్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా

# ఉత్తమ టూరిజం కేంద్రంగా విశాఖ అభివృద్ధి

## నౌకాదళం వైస్ అడ్మిరల్ సంజయ్‌భల్లాతో సిఎం చంద్రబాబు

**విశాఖ, నవంబరు13,ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఈస్టన్ నావల్ కమాండ్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా భేటీ అయ్యారు. విశాఖలో సిఐఐ పార్టనర్షిప్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రిని సంజయ్ భల్లా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నౌకాదళ కార్యకలాపాలపై వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా ముఖ్యమంత్రికి వివరించారు. రక్షణ వ్యవస్థలో కీలకమైన భారత నౌకాదళానికి సేవలు అందించే కంపెనీలు, స్టార్టప్‌లను రాష్ట్రానికి ఆహ్వానించే అంశంపై ఇరువురు మధ్య చర్చ జరిగింది. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా స్వదేశీ నౌకా నిర్మాణం, నౌకా సాంకేతికతకు తోడ్పాటును అందించేలా ప్రయత్నం చేస్తున్నట్లు సిఎం తెలిపారు. తూర్పు నావికా దళం నిర్వహించే ఫ్లీడ్ రివ్యూలకు ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... విశాఖ అనేక అవకాశాలకు, ప్రతిష్టాత్మక సంస్థలకు కేంద్రం కాబోతుందని అన్నారు. విశాఖ భవిష్యత్ నగరంగా మారుతోందని.. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం, నావీ కలసి పనిచేయాలని అన్నారు. విశాఖ నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా కానుందని.. ఇదే సమయంలో విశాఖను అత్యుత్తమ టూరిజం సెంటర్‌గా కూడా తీర్చిదిద్దేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని సిఎం తెలిపారు. దీనికి తూర్పు నావికాదళం సహకారాన్ని అందించాలని సిఎం కోరారు. నావీ అంటే కేవలం ఫైటింగ్ ఫోర్స్ మాత్రమే కాదని... నావికాదళ విజ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. నావీ మ్యూజియం వంటివి ఏర్పాటు చేయడం ద్వారా యువతకు రక్షణ రంగంపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఎపిలో రక్షణ రంగంలో చేరేందుకు యువత చూపుతున్న ఆసక్తి ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. నావీ చేపట్టే వివిధ ప్రాజెక్టులకు, కార్యకలాపాలకు అవసరమైన భూమిని ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిఎం చంద్రబాబు వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాకు తెలిపారు.

# ఇటలీ రాయబారితో సిఎం చంద్రబాబు భేటీ

## ఇటాలియన్ ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటుపై చర్చ

**విశాఖపట్నం, నవంబరు 13:** ఎపిలో ఇటాలియన్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశ రాయబారి ఆంటోనియో ఎన్రికో బార్టోలీని కోరారు. విశాఖపట్నంలోని సిఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ దేశాల రాయబారులతో సీఎం చంద్రబాబు భేటీ అవుతున్నారు. ఈ భేటీల్లో భాగంగా గురువారం భారతదేశంలోని ఇటలీ రాయబారితో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయనే విషయాన్ని ముఖ్యమంత్రి బార్టోలీకి వివరించారు. కీలక రంగాలైన ఆటోమోటివ్, ఆటో విడిభాగాలు, యంత్రాల తయారీ, ఇంధన, ఫ్యాషన్, ఆహార శుద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై ముఖ్యమంత్రిఇటలీ రాయబారి మధ్య చర్చలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ యంత్రాలు, పునరుత్పాదక విద్యుత్ రంగం, నౌకానిర్మాణ రంగాలలో భాగస్వాములు కావాలని ఇటాలియన్ కంపెనీలను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఏపీఇటలీ మధ్య దీర్ఘకాలిక వాణిజ్యం, పెట్టుబడి సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఇటాలియన్ ఇండస్ట్రీయల్ క్లస్టర్ ను ఏర్పాటు చేసే అంశంపై సీఎం చంద్రబాబుఇటలీ రాయబారి బార్టోలీ మధ్య చర్చలు జరిగాయి.

# కన్ను పడితే ఖబడ్దార్

>> ఆక్రమణ విషయాన్ని వెల్లడిస్తామన్నారు.

ఈనెల 9న ముసలిమడుగు కుంకీ ఏనుగుల శిక్షణ శిబిరాన్ని సందర్శించిన అనంతరం హెలికాప్టర్ ద్వారా మంగళంపేట అటవీ ఆక్రమణలను పవన్ పరిశీలించారు. ఈ క్రమంలో అటవీ భూములు, ఆస్తుల పరిరక్షణ అంశంపై ఆ శాఖ ఉన్నతాధికారులతో తాజాగా సమీక్షించారు. అటవీ భూముల్లో భారీ భవంతులు, ఎస్టేట్స్ నిర్మించినవాళ్లు ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. అటవీ భూములను రక్షించి రాబోయే తరాలకు అందజేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎవరికీ భయపడాల్సిన పని లేదని మనో ధైర్యంతో ముందుకు వెళ్దామని భరోసా ఇచ్చారు. మంగళంపేట అటవీ భూముల అంశాన్ని అధికారులకు పవన్ వివరించారు. అటవీ చట్టం ప్రకారం ప్రిలిమినరీ అఫెన్స్ రిపోర్ట్ పీఓఆర్, ఛార్జ్ షీట్ దాఖలు చేశామని తెలిపారు. ఆక్రమణలు తొలగించి స్వాధీనం చేసుకున్నామని కోర్టుకు కేసుల వివరాలు అందచేశామన్నారు. పీఓఆర్, విజిలెన్స్ నివేదిక వివరాలపై చర్చించిన పవన్ అటవీ భూములు ఆక్రమించిన వారి వివరాలు వెబ్ సైట్‌లో పెట్టాలని ఆదేశించారు. ఎవరి ఆక్రమణలో ఎంత అటవీ ఆస్తి ఉంది? వారిపై నమోదైన కేసుల వివరాలు, ప్రస్తుతం సదరు కేసులు ఏ స్థితిలో ఉన్నాయి. వంటి వివరాలు ప్రజలకి తెలియాలని అభిప్రాయపడ్డారు.

అటవీ భూముల పరిరక్షణకు ఉద్దేశించిన చట్టం కఠినంగా ఉందని ఆ ప్రకారం ముందుకు వెళ్లాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని పవన్ స్పష్టం చేశారు. చట్టం అమలు చేయనందునే మంగళంపేటలో భూములు ఆక్రమణకు గురయ్యాయని వ్యాఖ్యానించారు. సర్వే నంబరు 295, 296లో ఉన్న అసలు భూమి విస్తీర్ణం ఎం? అది కాలానుగుణంగా ఎలా పెరిగిందో విచారణ చేయాలన్నారు. సర్వే నంబర్లను సబ్ డివిజన్ చేసి అటవీ భూములను ఓ ప్రణాళిక ప్రకారం కలిపేసుకున్నట్లు నివేదిక ఉందన్నారు.

వెబ్ ల్యాండ్ మార్పులు ఎలా జరిగాయి ఎవరి ప్రమేయం ఉందనే అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. భూమి రిజిస్ట్రేషన్ రికార్డుల ప్రకారం 45.80 ఎకరాలు వాళ్ల అధీనంలో ఉంటే వెబ్ ల్యాండ్ లోకి వచ్చేసరికి ఆ భూమి 77.54 ఎకరాలుగా చూపారన్నారు. ఒకేసారి ఎందుకు ఇంత పెరిగిందన్నది పరిశీలించాలన్నారు. పెద్దిరెడ్డి కుటుంబానికి అడవి మధ్యలో వారసత్వ భూమి ఎలా వచ్చిందని ఈ భూమి ఎప్పుడు చేతులు మారిందనేది తెలుసుకుని నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

పెద్దిరెడ్డితో పాటు ఆయన కుమారుడు మిథున్ రెడ్డి 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అటవీ భూముల గురించి వారి అఫిడవిట్ లో తప్పుడు సమాచారం అందించారనే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. న్యాయ నిపుణుల సలహాతో ముందుకెళ్లాలని ఆదేశించారు. పెద్దిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులపై విచారణ జరిపిన విజిలెన్స్ కమిటీ రిపోర్టులో భూ ఆక్రమణల వివరాలు పొందుపరిచిందని తెలిపారు. ఈ నివేదిక ప్రాతిపదికగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రకృతి వనరులను దోపిడీ చేసేవారు, ఆక్రమించుకునే వారిపై రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ఏనుగుల సంచారంపై ముందస్తు హెచ్చరికలు మరింత పెంచాలి**

అటవీ ప్రాంతాలను ఆనుకొని ఉన్న గ్రామాలలోకి ఏనుగులు ప్రవేశించే పరిస్థితులు ఉత్పన్నయ్యే అవకాశాలు ఉన్నప్పుడు ముందస్తు హెచ్చరికలు చేసే ప్రక్రియను మరింత పెంచాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. కుప్పం మండలంలోని వెంకటేశ్వరపురం గ్రామంలో కిట్టయ్య అనే వ్యక్తి ఏనుగు దాడిలో మరణించిన ఘటన ఉప ముఖ్యమంత్రివర్యుల దృష్టికి వచ్చింది. పి.సి.సి.ఎఫ్., సంబంధిత అధికారులతో గురువారం ఉదయం ఈ ఘటనపై చర్చించారు. కిట్టయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఆ కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని సత్వరమే అందించాలని స్పష్టం చేశారు.

తమిళనాడు అటవీ ప్రాంతం వైపు నుంచి వచ్చిన ఏనుగు మూలంగా ఈ ఘటన చోటు చేసుకొందని, అక్కడ కూడా సదరు ఏనుగు మూలంగా మరణాలు సంభవించాయని అటవీ శాఖ అధికారులు వివరించారు. మన రాష్ట్ర అటవీ ప్రాంతంలోకి వస్తోందని ట్రాక్ చేసిన వెంటనే సమీప గ్రామాల వారికి ముందుగానే తెలియచేశామన్నారు. పవన్ కళ్యాణ్ స్పందిస్తూ "ముందస్తు హెచ్చరికలను మరింత విస్తృతం చేయండి. గ్రామాలవారీగానూ, రైతులతోనూ సోషల్ మీడియా గ్రూప్స్ ఏర్పాటు చేసి వాటికి టెక్స్ట్ మెసేజిలతోపాటు, వాయిస్ మెసేజిలు కూడా పంపిస్తే సమాచారం తొందరగా చేరుతుంది అన్నారు.

# జీవిత ఖైదీ గుండెపోటుతో మృతి

>> దుత్తల నరసింహారెడ్డి హత్య గావించబడ్డారు అహత్యకేసులు చిన్నసుంకిరెడ్డి ముద్దాయి కావడముతో 18.10.2021లో ముద్దాయిలకు జీవిత ఖైదీ విధిస్తు కోర్టు తీర్పు చెప్పింది. ఈయనతో పాటు అరికట్ల సురేంద్రరెడ్డి, సురేష్‌రెడ్డి బాలస్వామి మాదిగ సుబ్బరాయుడుకు శిక్షపడగా కడప సెంట్రల్‌జైలుకు తరలించారు. అక్కడ శిక్ష పొందుతూ గురువారము ఉదయం చిన్నసుంకిరెడ్డి గుండె పోటుతో మృతి చెందారు. భీమునిపాడు గ్రామానికి చెందిన అరికట్ల చిన్న సుంకిరెడ్డి గుండె పోటుతో మృతి చెందడముతో రాష్ట్రరోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. వీరి కుటుంబ సభ్యులకు ఎప్పటిలాగే తాను అండగా ఉంటానని చెప్పారు.

# గ్లోబల్ కంపెనీల చూపు ఎపి వైపు

>> ప్రతినిధులు తొలిసారి విశాఖకు వచ్చాక వారితో వరుస చర్చలు జరిపి 13నెలల్లో రాష్ట్రానికి రప్పించాం, ఈనెలాఖరుకు గూగుల్ ఎఐ హబ్‌కు శంకుస్థాపన చేస్తాం. ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ను కేవలం జూమ్‌కాల్‌తో రాష్ట్రానికి రప్పించాం. వారితో చర్చలు జరిపినపుడు 3 సమస్యలు చెప్పారు, ఎన్ఎండిసి నుంచి స్లరీ పైప్ లైన్ కోరగా, ముఖ్యమంత్రి గారు వెంటనే ప్రధానితో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించాం. విశాఖకు మరికొన్ని ఐటి జెయింట్స్ రాబోతున్నాయి. టిసిఎస్, కాగ్నిజెంట్ త్వరలో విశాఖకు వస్తున్నాయి. మరికొందరు ఐటి జెయింట్స్ రాష్ట్రానికి రాబోతున్నారు. అభివృద్ధి వికేంద్రీకరణకు మేం కట్టుబడిఉన్నాం. క్లస్టరైజేషన్ ద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నాం. కర్నూలు, అనంతపురంలో రెన్యువబుల్ ఎనర్జీ, కడప,చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ప్రకాశంలో సిబిజి, కృష్ణా, గుంటూరులో రాజధానిని అభివృద్ధి చేస్తున్నాం. ఆసియాలోనే తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ త్వరలో అమరావతికి రాబోతోంది. గోదావరి జిల్లాల్లో ఆక్వా పరిశ్రమను అభివృద్ధి చేస్తున్నాం. ఉత్తరాంధ్ర ఫార్మా హబ్, కెమికల్ హబ్, డేటా సిటీ, స్టీల్ సిటీగా అభివృద్ధి చెందుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 20 క్లస్టర్ల ద్వారా వర్టికల్, హారిజంటల్ విధానంలో అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం. మా మనసులో ఎల్లప్పుడూ విశాఖకు స్థానం. విశాఖపట్నం మా మనసుకు దగ్గరగానే ఉంటుంది. 2019లో రాష్ట్రవ్యాప్తంగా మాకు ఎదురుగాలి వీచినా విశాఖ ప్రజలు మాకు అండగా నిలిచారు. గతఎన్నికల్లో నాకు 91వేలమెజారిటీ వచ్చినా సంతృప్తి లేదు. పల్లా శ్రీనివాసరావు మొదటిస్థానం, గంటా శ్రీనివాస రావు రెండోస్థానాన్ని కైవసం చేసుకున్నారు. రాష్ట్రంలో విశాఖ ఎంపి భరత్ అత్యధిక మెజారిటీతో గెలిచారు. విశాపట్నం భవిష్యత్తు నగరంగా అభివృద్ధి చెందబోతోంది. విశాఖపట్నం ఎకనమిక్ కారిడార్ 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుత ఎమ్మెల్యేలలో 50శాతం మంది తొలిసారి గెలిచినవారు. మంత్రివర్గంలో 75శాతం మంత్రులు కొత్తవారు. అన్నిరంగాల్లో ఎపిని నెం.1గా చేయాలనే లక్ష్యంతో మేమంతా పనిచేస్తున్నాం. పారిశ్రామికవేత్తలు ఎపిలో పెట్టుబడులు పెట్టడానికి మూడు కారణాలు ఉన్నాయి. 1 స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, 2. నిరూపితమైన నాయకత్వం, చంద్రబాబుగారు గతంలో సైబరాబాద్ నిర్మించారు. ఇప్పుడు సైబరాబాద్ కంటే బెటర్ సిటీని నిర్మించబోతున్నారు. 3వది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు ఎపిలోఉంది. నరేంద్రమోడీ ఆలోచనలకు అనుగుణంగా సంస్కరణల అమలులో ఎపి ముందువరసలోఉంది. 3లక్షలమందితో యోగాంధ్ర నిర్వహించి మోడీజీతో అభినందనలు పొందాం. నేడు నమోఅంటే నరేంద్రమోడీ కాదు... నాయుడు, మోడీ. భారత్‌కు ఇప్పుడు అత్యుత్తమనాయకత్వంఉంది. ఇండియా ప్రపంచంలో నెం.1 ఎకానమీగా అభివృద్ధి చెందుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

**2026 జూన్ నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభం**

విశాఖపట్నంలో ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. ఐటి పరిశ్రమలో ఎన్నో మార్పులు వచ్చాయి. రాబోయే మూడేళ్లలో ఐటి సెక్టార్‌లో 5లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయి. 15లక్షల ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలు పైప్ లైన్‌లో ఉన్నాయి. 2026 జూన్ నాటకి భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తయి... అంతర్జాతీయ కనెక్టివిటీతో ప్రారంభం కాబోతోంది. ఉత్తరాంధ్ర పెట్టుబడులకు గేట్ వేగా మారబోతోంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 16నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించాం. ఇది గత పదేళ్లలో వచ్చిన పెట్టుబడుల కంటే అధికం. ఏపికి 1 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులే మా లక్ష్యం. ఈరోజు మన ప్రభుత్వ ప్రయాణంలో ఐటి, ఎలక్ట్రా నిక్స్, కమ్యూనికేషన్స్ మంత్రిగా అత్యంత మధురమైన క్షణాలు ఆస్వాదిస్తున్నాను. విశాఖపట్నంలో పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు ఎంతో గర్వంగా, సంతృప్తిగా ఉంది ఇవి ఆంధ్రప్రదేశ్ డిజిటల్, ఆర్థిక మార్పును సూచిస్తున్నాయి. ఈ శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న సైల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఐ స్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, టెక్ తమ్మిన, ఫీనోమ్ పీపుల్, కే రహేజా కార్ప్, వరల్డ్ ట్రేడ్ సెంటర్ (కపిల్ గ్రూప్) సంస్థల ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ మీద ఉంచిన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఈ ప్రాజెక్టులన్నీ కలిపి రూ. 3,800 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టనున్నాయి. వీటిద్వారా విశాఖపట్నంలో 30వేలకు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలను లభిస్తాయి. ఈ సంస్థల ద్వారా మన యువతకు కొత్త అవకాశాలను కల్పించడమేగాక, ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగ అభివృద్ధిలో వేగం పుంజుకుంటుంది. 20లక్షల ఉద్యోగాలు కేవలం సంఖ్య కాదుమన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చింది. ఇది కేవలం సంఖ్య కాదు, మనం పూర్తిగా అంకితభావంతో, వేగంగా కొనసాగిస్తున్న లక్ష్యం. అందుకే నేను పరిశ్రమదారులకు ఒక మాట చెప్పాను. మీరు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్న తర్వాత, అది మీ ప్రాజెక్ట్ కాదు, మన ప్రాజెక్ట్ అని. ప్రపంచ ప్రఖ్యాత ఐటి, ఎలక్ట్రానిక్స్, ఇన్నోవేషన్ పెట్టుబడుల కోసం ఆంధ్రప్రదేశ్ ను అత్యంత అనువైన ప్రాంతంగా తయారు చేయడానికి మేము అహర్నిశలు శ్రమిస్తున్నాం. ఈరోజు కార్యక్రమాన్ని ప్రత్యేకంగా మార్చింది మన భాగస్వామ్య సంస్థల తత్వం. మేం భవిష్యత్తు నగరాన్ని నిర్మిస్తున్నాంప్రస్తుతం మనది సరికొత్త ఆంధ్రప్రదేశ్ - చురుకైన, ఆద్భుతమైన, వేగంగా ముందుకెళ్తున్న రాష్ట్రం. విశాఖపట్నాన్ని ఎఐ క్యాపిటల్, డేటా సెంటర్ క్యాపిటల్, ఐటి హబ్‌గా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. మేము కేవలం టెక్నాలజీ పార్కులు, ఆఫీస్ స్పేస్ నిర్మించడమే కాదు, భవిష్యత్తు నగరాన్ని నిర్మిస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, క్రమశిక్షణ, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధిపై ఆయనకున్న పట్టు మనందరికి ప్రేరణగా నిలుస్తున్నాయి. రేపు, ఎల్లుండి విశాఖపట్నంలో 30వ సిఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ జరగబోతోంది. ఇది ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులు, ఇన్నోవేటర్లు పాల్గొనే అంతర్జాతీయ వేదిక. మాపై నమ్మకంతో వచ్చిన ప్రతి కంపెనీకి ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ పై విశ్వాసంతో ఈ చారిత్రాత్మక మార్పులో భాగస్వాములు అవుతున్న ప్రతిఒక్కరికీ పేరుపేరునా అభినందనలు. మనం కలిసికట్టుగా అవకాశాలు, ఆవిష్కరణలు, లక్షలాది యువతకి నమ్మకాన్ని కల్పిస్తున్నాం.ఇది ఇంతటితో ఆగకుండా దినదిన ప్రవర్థమానమై మరింత ముందుకు సాగాలి. మనందరం కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వేగవంతమైన, విజ్ఞానవంతమైన, బలమైన శక్తిగా తయారు చేద్దామని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపి ముతుకుమిల్లి శ్రీభరత్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, లోకం మాధవి, ఐటి కార్యదర్శి కాటంనేని భాస్కర్, సిఐఐ ఎపి చైర్మన్ మురళీకృష్ణ, ఎపి ఐటి అసోసియేషన్ అధ్యక్షుడు కొసరాజు శ్రీధర్, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కమిటీయే కీలకం

>> గిన ప్రశ్నలకు మాజీ ఇఒ ఎవి ధర్మారెడ్డి విచారణలో తెలిపినట్లు తెలుస్తోంది. తన పాలనలో శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని మరింతగా చాటిచెప్పడానికి అన్ని నిర్ణయాలు బాధ్యతాయుతంగా తీసుకున్నామని, అన్ని రికార్డులు చట్టబద్ధమేనని,అవన్నీ భద్రంగానే ఉంటాయని ధర్మారెడ్డి వెల్లడించినట్లు తెలిసింది. టెండర్ నియమాల్లో అన్నీ నియమాలను పాటించానని తెలిపారు. అయితే కల్తీనెయ్యి కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న గత ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సిట్ ఎదుట హాజరై నోరువిప్పితే ఎలాంటి పరిణామాలు జరగబోతాయో అనేది కూడా ప్రస్తుతం ఉత్కంఠగా మారింది. కల్తీనెయ్యి విషయంలో 2020-24వరకు ఏం జరిగిందనేది మాజీ ఇఒ సమగ్రంగా ఆధారాలతో సిట్‌కు వాంగ్మూలం ఇచ్చారనేదిసమాచారం. అప్పటి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఒత్తిడి,ప్రోద్బలం వల్లే ఇవన్నీ జరిగినట్లు సిట్‌ముందు వెల్లడించడం హాట్‌టాఫిక్‌గా మారింది. ఇంకా అవసరమైన సమాచారం కూడా అందించినట్లు తెలుస్తోంది. టిటిడికి కల్తీనెయ్యి సరఫరా బాగోతం పూర్తిగా తేల్చేపనిలో సిట్ వేగవంతమైన విచారణ చేస్తున్నారు. అదేగాక ఇదేకేసులో కల్తీనెయ్యి సరఫరాలో కీలక నిందితుడు, బోలే బాబాడెయిరీ మేనేజర్ కరీముల్ల కోసం సిట్ బృందాలు వేట మొదలుపెట్టారు.సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా శ్రీకాళహస్తి, చెన్నైలో సిట్ అధికారులుదర్యాప్తు వేగంగా చేస్తున్నారు. ఈ కేసులో అపూర్వచావడ అల్లుడు ఏ5గా ఉన్నాడు. తిరుమల లడ్డూప్రసాదాల తయారీకి సరఫరా అయిన, వినియోగించిన కల్తీనెయ్యి కుట్రలో కీలకం ఎవరనేది ఇప్పుడు సిట్ అధికారుల విచారణలో వెల్లడికావాల్సిన సమాచారం. ఇదిలా ఉండగా టిటిడిలో జరిగిన తప్పిదాలు, అక్రమాలపై ఓ వైపు సిబిఐ సిట్ అధికారులు మరోవైపు సిఐడి అధికారులు పలుకోణాల్లో రాజకీయాలకతీతంగా దర్యాప్తు చేస్తున్న ఈ సమయంలో రాజకీయ హడావిడి తిరుపతిలోనేగాక రాష్ట్రరాజధానిలో కూడా ఎక్కువైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బుధవారం తిరుపతిలో టిడిని నేతలు విచారణ కార్యాలయాల వద్దకు వెళ్ళి పలువురి పేర్లను సూచిస్తూ వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం ఎంతవరకు సమంజసమనేది విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**చిన్న అప్పన్న బెయిల్ పిటిషన్ వాయిదా:**

కల్తీనెయ్యి సరఫరా కేసులో అత్యంత కీలకమైన సూత్రదారిలో భాగస్వామిగా సిట్ గుర్తించిన మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పిఏ చిన్నఅప్పన్న బెయిల్ పిటిషన్ ఈనెల 17వతేదీకి వాయిదా పడింది. నెల్లూరు ఏసిబి కోర్టులో విచారణ చేపట్టిన న్యాయమూర్తి ఎదుట అసిస్టెంట్‌పబ్లిక్ ప్రాసిక్యూటర్ జయశేఖర్ వాదనలు వినిపించారు. నిందితుడికి బెయిల్‌ఇస్తే సాక్ష్యాలు తారుమారయ్యే అవకాశం ఉందన్నారు. చిన్నఅప్పన్నను తమ కస్టడీకి ఇవ్వాలని సిబిఐ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే 17వతేదీకి వాయిదా వేయడంతో కస్టడీకి ఇస్తారా లేక బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం వెలువడిస్తారా అనేది చూడాల్సిందే.

## వారం - వర్జ్యం

14-11-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
దశమి రా.12.52
పూర్వఫల్గుణి రా.9.23, విశాఖ కార్తె
వర్జ్యం : తె.5.15-7.00
దు.ఉ.8.28-9.14, 2) మ.12.16-1.01
శుభసమయం : ఉ.6.30-7.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** మీ వ్యూహాలు ఫలిస్తాయి. బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తారు. ముఖ్య మైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృషభం:** చిన్ననాటి మిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. టెంపరరిగా ఉన్న ఉద్యోగం పర్మినెంట్ అవుతుంది.

**మిథునం:** ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు ఉంటాయి. వివాదాలకు దూరంగా వుండండి. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**కర్కాటకం :** శత్రువులు సైతం మిత్రులుగా మారతారు. వ్యాపారాలు లాభి స్తాయి. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**సింహం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. ప్రముఖుల నుండి వచ్చిన ఆహ్వానం ఆశ్చర్యపరుస్తుంది.

**కన్య :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ఆరోగ్యము పట్ల మెలుకువ అవసరం. దూర ప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**తుల:** కుటుంబ సమస్యలు తీరి ఊరట కలిగిస్తాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం, జీవిత భాగస్వామితో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృశ్చికం:** చిన్ననాటి మిత్రులతో భవిష్య ప్రణాళికల గురించి చర్చిస్తారు. సంతానం, విద్యా,ఉద్యోగావకాశాలు పొందుతారు.

**ధనుస్సు:** బంగారు ఆభరణాల భద్రత పట్ల అప్రమత్తత కలిగి ఉండండి. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండటం మంచిది.

**మకరం:** సెంటిమెంట్ వస్తువుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచడం చెప్పదగినది. సంతానం నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**కుంభం:** ఆర్థిక స్థితిగతులలో చెప్పుకోదగిన ఒడిదుడుకులు ఉండవు. ఉద్యోగులకు ఎదురైన చికాకులు కొంతవరకు తొలగుతాయి.

**మీనం :** విలువైన పత్రములు, డాక్యుమెంట్ల విషయములు జాగ్రత్తలు పాటించండి.క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

సాహిత్యం గత వారం రోజుల్లో విడుదలైన
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విశాఖపట్నం

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే
KAPIL GROUP
కపిల్ చిట్స్ 45 Years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
14-11-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 283 పేజీలు: 16 వెల: 6.50

# విశాఖలో పెట్టుబడుల పండుగ నేడే



## బీహార్ కౌంటింగ్‌కు భారీ ఏర్పాట్లు

నేటి ఉదయం 8 గం. నుంచి ఓట్ల లెక్కింపు ఆరంభం

జూబ్లీహిల్స్ సహా 8 ఉప ఎన్నికల ఫలితాలూ నేడే

5లో

## మొంథా తుఫాన్‌తో ఆస్పత్రులకు రూ. 13 కోట్లు నష్టం

ఉండవల్లి వరద పంపింగ్ స్టేషన్-2కు రూ. 595 కోట్లు మంజూరు

**విజయవాడ,నవంబరు13,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో మొంథా తుఫాను ప్రభావంతో 40 ప్రభుత్వ ఆస్పత్రుల భవనాలు, పైకప్పులు, ప్రహరీలు దెబ్బతిన్నాయని, వీటి తక్షణ మరమ్మత్తులకు రూ.13.13 కోట్లు అవసరమని వైద్యారోగ్య శాఖ తాత్కాలిక ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపింది. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 14 ఆస్పత్రి భవనాల మరమ్మత్తులకు రూ.9.54 కోట్లు,విశాఖలో 13 భవనాలకు రూ.1.64 కోట్లు,చిత్తూరు జిల్లాలో ఆరు భవనాలకు రూ.88.25 లక్షలు,విజయనగరం జిల్లాలో మూడు భవనాలకు రూ.77 లక్షలు అవసరమని అధికారులు పేర్కొన్నారు.ఇక ఉండవల్లి వరద పంపింగ్ స్టేషన్-2(8,400 క్యూసెక్కుల సామర్థ్యం)నిర్మాణానికి కూ.595. 01 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులనిచ్చింది. ప్యాకేజీ 50 కింద సర్వే విచారణ రూపకల్పన, నిర్మాణం, పరీక్షకు గాను ఈ మొత్తాన్ని వినియోగించ నుంది. 15 ఏళ్ళపాటు నిర్వహణ,ఇతర కార్యకలాపాలు చేపట్టేలా టెండర్లు ఆహ్వానించేందుకు అనుమతించింది. ఈ నిధులు ప్రపంచ బ్యాంకు,ఏడీబీ సహకారంతో సీఆర్‌డీఏకు సమకూరుతాయని ప్రభుత్వం తెలిపింది.

## జోగి రమేష్‌కు 25 దాకా రిమాండ్ పొడిగింపు

**విజయవాడ, నవంబరు 13, ప్రభాతవార్త ప్రతినిధి:** నకిలీ మద్యం తయారీ, సరఫరా విషయంలో నమోదైన కేసులో మాజీమంత్రి జోగి రమేష్ రిమాండ్‌ను ఈ నెల 25 వరకూ పొడిగించారు. ఆయనతో పాటు ఈ కేసులో మరోనిందితుడైన అద్దేపల్లి జనార్దన్ రావుకు కూడా ఈ నిబంధన వర్తిస్తుందని ఎక్సైజ్ కోర్టు తెలిపింది. ఈ మేరకు గురువారం వర్చువల్‌గా న్యాయమూర్తి ఎదుట వీరిరువురినీ అధికారులు హాజరుపరిచారు. అయితే పోలీస్ కస్టడీ పిటిషన్ల విచారణను మాత్రం ఈనెల 17కి వాయిదా వేస్తున్నట్టు ఎక్సైజ్ న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లను కూడా ఈ నెల 20కి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. లిక్కర్ స్కామ్‌లో నిందితులు చెవిరెడ్డి, వెంకటేశ్ నాయుడుల బెయిల్ పిటిషన్ మీద ఎసిబి కోర్టులో విచారణ జరిగింది. అయితే.. ఈకేసుపై ఈనెల 17న మరోసారి విచారణ చేపట్టనున్నట్టు న్యాయ స్థానం తీర్పు వెలువరించింది.

## కడప సెంట్రల్ జైల్లో జీవిత ఖైదీ గుండెపోటుతో మృతి



చిన్నసుంకిరెడ్డి(ఫైలు)

**కోవెలకుంట్ల, నవంబరు 13,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తెలుగుదేశం పార్టి సీనియర్ నాయకుడు, కడప సెంట్రల్ జైలులోజీవిత ఖైదిగా శిక్ష అనుభవిస్తున్న అరికట్ట చిన్నసుంకిరెడ్డి(70) గుండెపోటుతో గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. కుర్చిలో కూర్చొనే మృతి చెందాడని జైలు వర్గాలు అంటున్నాయి. అయితే ఈయనను వెంటనే నిమ్సుకు తీసుకునివెళ్లగా అక్కడ మృతి చెందాడని అసుపత్రి వర్గాలు దృవీకరించాయి. అయిన దుత్త నరసింహారెడ్డి హత్య కేసులో ముద్దాయి10.5.2013వ తేదిరేవనూరు పోలీసు స్టేషన్ పరిదిలో కలుగొట్ల వద్ద >>2

## రూ. 82 వేల కోట్లతో రాష్ట్రంలో రెన్యూ పవర్ ప్రాజెక్టులు



గురువారం విశాఖలో రెన్యూ పవర్ సంస్థ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకున్న సిఎం చంద్రబాబు, చిత్రంలో మంత్రి లోకేష్ ఉన్నారు

సంస్థ చైర్మన్ సుమంత్ సిన్హాతో సిఎం చంద్రబాబు భేటీ

మంత్రి లోకేష్ సమక్షంలో ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాలు

**విశాఖపట్నం, నవంబరు 13,ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు భారీ పెట్టుబడులతో తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయి. విశాఖలో 14,15తేదీల్లో జరిగే 30వ సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ సమావేశాలకు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఒయులు కుదుర్చుకున్నాయి. పునరుత్పాదక విద్యుత్ రంగంలో దేశంలోనే ప్రముఖ సంస్థ రెన్యూపవర్ రాష్ట్రంలో రూ.82,000 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు విశాఖలో సిఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ సమక్షంలో రెన్యూపవర్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.గురువారం రెన్యూ పవర్ చైర్మన్, సిఇఒ సుమంత్ సినా ్హతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ఎపి ముందుంజలో ఉందని,పర్యావరణ పరిరక్షణతోపాటు వినియోగదారులకు విద్యుత్‌ను తక్కువ ధరకు అందించడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో అత్యుత్తమ విధానాలు అనుసరిస్తోందని, వేగవంతమైన అనుమతులు ఇస్తూ ప్రోత్సహిస్తుందని ఈ >>2



సిఐఐ సమ్మిట్‌కు ఏర్పాట్లు పూర్తయిన దృశ్యం

## సమ్మిట్‌కు అంతా రెడీ

### ప్రారంభించనున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

హాజరుకానున్న సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, పలువురు రాష్ట్ర మంత్రులు

30వ సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు విస్తృత ఏర్పాట్లు

**విశాఖపట్నం, నవంబరు 13 ప్రభాతవార్త:** విశాఖపట్నంలో ఈనెల 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు జరుగనున్న 30వ సిఐఐ(భారత పరిశ్రమల సమాఖ్య) భాగస్వామ్య సదస్సు 2025 నిర్వహణకు విస్తృతమైన ఏర్పాట్లు పూర్తయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే ఈసదస్సుకు ఆంధ్రప్రదేశ్ పెవీలియన్ ప్లీనరీ హాల్ ప్రధాన వేదికగాఉండగా దానికి అనుబంధంగా వివిధ హాళ్లను ఏర్పాటు చేశారు. అక్కడ వివిధ ప్లినరీ సెషన్లు జరగనున్నాయి. >>2



గురువారం విశాఖలో పలు కంపెనీలకు శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్

## 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'వల్లే గ్లోబల్ కంపెనీల చూపు ఎపి వైపు

ఈ నెలాఖరుకే విశాఖలో ఎఐ హబ్‌కు శంకుస్థాపన

30 వేల ఉద్యోగాలు కల్పించే 5 సంస్థలకు భూమి పూజ చేసిన మంత్రి లోకేష్

**విశాఖపట్నం, నవంబరు 13, ప్రభాతవార్త:** కేవలం ఈజ్ ఆఫ్ డూయింగ్ మాత్రమేగాక, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తుండటం వల్లే గ్లోబల్ సంస్థలన్నీ ఎపి వైపు చూస్తున్నాయి. ఈ నమ్మకంతోనే ప్రపంచంలో ప్రముఖ సంస్థలను ఆంధ్రప్రదేశ్ ఆకర్షించ గలిగిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖలో సుమారు 30వేల ప్రత్యక్ష ఉద్యోగాలు కల్పించే 5 సంస్థలకు మంత్రి లోకేష్ గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా యండాడలో ఏర్పాటుచేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ... గూగుల్ తమ యుఎస్‌డి 15 బిలియన్ పెట్టుబడిని ప్రకటించడం, ఆర్సెలర్ మిట్టల్ రూ. 1.35లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి ముందుకురావడం మా పాలన పారదర్శకత, విశ్వాసానికి అద్దం పడుతోంది. గూగుల్ >>2

## మరో 32 ప్రాంతాల్లో పేలుళ్లకు కుట్ర?

బాబ్రీ మసీదు కూల్చివేత రోజు డిసెంబరు 6న ఆరు రాష్ట్రాల్లో ఏకకాలంలో పేల్చేందుకు 'ఉగ్ర' ప్రణాళిక

మారుతి స్విఫ్ట్, ఫోర్డ్ ఐకాన్ వంటి పాత కార్లు వాడకం!

ఎన్ఐఎ, ఢిల్లీ పోలీసుల విచారణలో నిందితులు వెల్లడి

మసూద్ అజర్ సోదరి మహిళా వింగ్‌తో షహీన్ నిత్యం సంప్రదింపులు



గురువారం హైదరాబాద్‌లో తనిఖీలు జరుపుతున్న దృశ్యం

**న్యూఢిల్లీ, నవంబరు 13:** ఎర్రకోట వద్ద కారుబాంబు పేలుడు కేసులో మరిన్ని విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. బాబ్రీ మసీదు కూల్చివేత దినం డిసెంబరు ఆరవ తేదీదేశవ్యాప్తంగా 32 ప్రాంతాల్లో కారుబాంబు పేలుళ్లకు ఉగ్రవాదులు పన్నాగం పన్నారు. ఎన్ఐఎ, ఢిల్లీపోలీసుల విచారణలో అరెస్టు అయిన నిందితులు వివరించిన వివరాలనుచూస్తూంటే దేశంలో భయోత్పాతం సృష్టించాలన్న కుట్రలతోనే ఉన్నట్లు తేలింది. బాబ్రీమసీదును డిసెంబరు ఆరవ తేదీనే కూల్చివేసినందున అందుకు ప్రతీకారంగా ఈ పేలుళ్ల చేయాలని నిర్ణయించినట్లు ఉగ్రవాదులు విచారణలో వెల్లడించారు. దశలవారీగా ఆరుదశల్లో ఈ పేలుళ్ల చేయాలని,ముందుగా ఢిల్లీలో ఆరు ప్రాంతాల్లో ఈపేలుళ్లనిర్వహించేందుకు సిద్ధంచేసారు. ఇందుకోసం హుండై ఐ20, మారుతిసుజుకి బ్రెజ్జా, స్విఫ్ట్ డిజైర్, ఫోర్డ్ ఎకోస్పోర్ట్ వంటి వాహనాలు కూడా సిద్ధంచేసి వాటిని బాంబులు,పేలుడు సామగ్రి రవాణాకు లేదా వాటిని అమర్చి పేల్చేందుకు సిద్ధంచేసారు. వీటిలోభాగంగానే ముందు ఎర్రకోటవద్ద సోమవారం పేల్చాలని భావించారు. అయితే ఆరోజు మూసివేయడంతో మరుసటిరోజు పార్కింగ్ ప్రాంతంలో వీటిని పేల్చారని సమాచారం. ఇందుకోసం పాతకార్లుకొన్ని, అనేకసార్లు విక్రయించిన డబ్బాకార్లనే వీరు ఎంచుకున్నారు. వీటివల్ల పోలీసులు వాటినిగుర్తించడం కూడా కష్టమన్నది వారిభావన. బ్రెజ్జా హెచ్ఆర్ 87 యు 9988 కారు ఫరీదాబాద్‌లోని అలఫలా విద్యాసంస్థ >>2

## అటవీ భూములపై కన్ను పడితే ఖబడ్దార్

ఎంతటి వారినైనా ఉపేక్షించం

పెద్దిరెడ్డి ఆక్రమిత భూములపై విడియో విడుదల చేసిన డిసిఎం పవన్

ఏనుగు దాడిలో మరణించిన కట్టయ్య కుటుంబానికి రూ. 10 లక్షలు



**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** అటవీ భూముల జోలికి వెళ్తే ఎంతటి వారైనా ఉపేక్షి ంచేది లేదని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. మాజీమంత్రి పెద్దిరెడ్డి అటవీ భూముల ఆక్రమణపై న్యాయ నిపుణుల సలహాతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విజిలెన్స్ నివేదికలో ఆక్రమణల విషయం వెల్లడైందన్న పవన్ చర్యలకు వెనకాడవద్దని స్పష్టం చేశారు. వన్య ప్రాణి రక్షి త ప్రాంతాలను కబ్జా చేసిన వారిని కూటమి ప్రభుత్వం ఉపేక్షి ంచదని తేల్చిచెప్పారు. చిత్తూరు జిల్లా మంగళంపేటలో మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అతని కుటుంబ సభ్యులు ఆక్రమించిన అటవీభూముల వివరాలను డిప్యూటీ సిఎం పవన్ తన ఎక్స్ ఖాతాలో అప్‌లోడ్ చేశారు. అటవీ భూములు ఆక్రమించిన వారి వివరాలను ఆ శాఖ వెబ్ సైట్‌లో వెల్లడించాలంటూ ఇప్పటికే సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎవరి ఆక్రమణలో ఎంత ఉంది వారిపై నమోదైన కేసుల వివరాలు ప్రజలకి తెలియాలని సూచించారు. అటవీ ఆస్తులను కబ్జా చేస్తే కఠినచర్యలకి ఉపక్రమించాలని స్పష్టం చేశారు. మంగళంపేట అటవీ భూముల ఆక్రమణలపై విజిలెన్స్ నివేదికల ప్రాతిపదికగా ముందుకు వెళ్లాలని అధికారులకు తేల్చిచెప్పారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి కుటుంబానికి అడవుల్లో వారసత్వ భూములెలా వచ్చాయని నిలదీశారు. అటవీ భూములు ప్రకృతి సంపద జాతి ఆస్తి అన్న పవన్ వాటిని ఆక్రమించి చట్టాన్ని ఉల్లంఘిస్తే కచ్చితంగా శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. అటవీ ఆస్తులు కబ్జా చేసి భారీ భవంతులు, ఎస్టేట్స్ నిర్మించినవాళ్లు ఎంతటి వారినైనా ఉపేక్షి ంచకుండా చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని పవన్ ఆదేశించారు. మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఆయన కుటుంబసభ్యుల చేతిలో ఉన్న సుమారు 104 ఎకరాల అటవీ భూములను కుంకీ ఏనుగుల శిక్షణ శిబిరం సందర్శించిన సమయంలో హెలికాప్టర్ ద్వారా పవన్‌కల్యాణ్ పరిశీలించి ఆ వీడియోను తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.మరోవైపు మంగళంపేటలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుటుంబసభ్యుల చేతిలో ఉన్న సుమారు 104 ఎకరాల అటవీ భూములపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అటవీ శాఖ ఉన్నతాధికారులతో బుధవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వ హించారు. అటవీ భూములు ప్రకృతి సంపద జాతి ఆస్తి అని వాటిని ఆక్రమించిన వారు కచ్చితంగా శిక్షార్హులని స్పష్టం చేశారు. అటవీ భూములను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అందుకు సిద్ధంగా ఉందన్నారు. మంత్రివర్గ సమావేశంలో పెద్దిరెడ్డి,ఆయన కుటుంబ సభ్యుల ఆక్రమణలపై తన వద్ద ఉన్న నివేదికలు, వీడియోలు, ఇతర సమాచారాన్ని ఇటీవల సీఎంతో పాటు సహచర మంత్రుల వద్ద పవన్ ప్రస్తావించారు. త్వరలోనే అన్నివివరాలతో >>2



## బోర్డు, కొనుగోళ్ల కమిటీయే కీలకం

● వారు చెప్పిందే చేశానన్న ధర్మారెడ్డి ● కల్తీనెయ్యి కేసులో రెండు రోజులు జరిగిన విచారణ ● భక్తితోనే విధులు నిర్వహించానన్న మాజీ ఇఒ

**తిరుపతి,నవంబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి కల్తీనెయ్యి సరఫరా, దాన్ని వినియోగించారనే ఆరోపణలపై నమోదైన కేసులో సిబిఐ సిట్ అధికారులు చేపట్టిన దర్యాప్తులో రెండురోజులపాటు మాజీ టిటిడి ఇఒ,అదనపు ఇఒ ఎవి ధర్మారెడ్డిని పలుకోణాల్లో విచారణ చేశారు. సిట్ అధికారుల విచారణలో తనకు తెలిసిందే చెప్పానని, 2020నుండి 2024మేనెల వరకు సరఫరా అయిన నెయ్యి ట్యాంకర్ల విషయంపై ఎలాంటి అంశాలు చోటుచేసుకున్నాయనేది తన సరిధిలోఉన్నదే చెప్పానని ధర్మారెడ్డి మీడియాకు వెల్లడించిన విషయం విదితమే. తనకు.తన కుటుంబసభ్యులకు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పట్ల అత్యంత భక్తివిశ్వాసాలున్నాయని, దేవుని చెంత భక్తితో విధులు నిర్వర్తించానని ఆయన తెలిపారు. తన పాలనలో ఎలాంటి తప్పు చేయలేదని, టిటిడి బోర్డు, కొనుగోళ్ల కమిటీ సభ్యులు చేసిన నిర్ణయాలు, ఆమోదించడం చివరగా ఇఒవరకు చేరుతుందన్నారు. అంతేగానీ బోర్డు నిర్ణయాలనుకాదని అధికారులు చేసేదేమీఉండదనేది ఆయన మనసులో మాట సిట్‌కు వివరించినట్లు తెలిసింది. కల్తీనెయ్యి బాగోతంలో విచారణకు రెండురోజులు హాజరైన మాజీ ఇఒ ఎవి ధర్మారెడ్డి కీలక విషయాలను సిట్‌కు వెల్లడించారనేది సమాచారం. సిట్ అధికారుల విచారణ ముగించుకున్న ఆయన ఆ తరువాత కార్యాలయం ముందు మీడియాతో మాట్లాడారు. కల్తీ నెయ్యి విషయంపై సిట్ అధికారులు అడిగిన ప్రశ్నలకు సవివరంగా సమాధానం ఇచ్చానని, విచారణకు సహకరించానని తెలిపారు. గతంలో టిటిడిలో బాధ్యతలు నిర్వహించిన అధికారులను ప్రశ్నించడంలో భాగంగానే తనను కూడా విచారణ చేశారన్నారు.

విచారణకు సంబంధించిన కొన్ని అవాస్తవాలతో భక్తులను పక్కదారి పట్టించవద్దని, భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దనికోరారు. 2020నుండి 2024 వరకు కల్తీనెయ్యి సరఫరా చేయడం, అదేనెయ్యిని పోటులో వినియోగించారనే కేసులో సిబిఐ సిట్ అధికారుల దర్యాప్తులో అడిగిన అన్ని విషయాలకు తన వద్దఉన్న సమాధానాలు తెలిపారనేది తెలుస్తోంది. కల్తీనెయ్యి బాగోతంలో తనప్రమేయం ఏమీ లేదని, ఇఒగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని సిట్ డిఐజి మురళీరాంభా, తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు అడి >>2

## నేరచరితుల కట్టడికే పార్లమెంటు జెపిసి

5లో



# 17 నెలలు... 20 లక్షల కోట్లు

## గ్లోబల్ డెస్టినేషన్‌గా విశాఖ ఎకనమిక్ రీజియన్

**• పోర్ట్ ఆధారిత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి • వీఈఆర్ 2040 మాస్టర్ ప్లాన్ రూపకల్పన • సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**• విశాఖ ఎకనమిక్ రీజియన్ డాక్యుమెంట్ విడుదల చేసిన సిఎం, నీతి ఆయోగ సీఈఓ సుబ్రమణ్యం**

విశాఖపట్నం, నవంబరు 13 ప్రభాతవార్త: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతోపాటు... పెట్టుబడులను తెచ్చేలా పూర్తి స్థాయిలో దృష్టి సారించామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఏర్పడ్డ 17 నెలల్లోనే రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తేగలుగుతున్నామని సీఎం చెప్పారు. పెట్టుబడుల సదస్సుకు ముందు రోజైన గురువారం నిర్వహించిన విశాఖ ఎకనామిక్ రీజియన్ సదస్సుకు సిఎం హాజరయ్యారు. గ్లోబల్ ఎకనమిక్ హబ్‌గా విశాఖ రీజియన్ అభివృద్ధి చేసేలా రూపొందిస్తున్న ప్రణాళికపై చర్చించారు. అలాగే విశాఖ ఎకనామిక్ రీజియన్ 2040 మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై దృష్టి సారించాలని చెప్పారు. ఈ సదస్సు వేదికగా విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్మెంట్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి, నీతిఆయోగ్ సీఈఓ సుబ్రహ్మణ్యం విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "విశాఖను మోస్ట్ లివబుల్ సిటిగా తీర్చిదిద్దుతున్నాం. ప్రధాని మోడీ ఎపి అభివృద్ధికి సహకరిస్తున్నారు. 2038కి భారత్ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. 2047కు భారత దేశం అగ్రస్థానంలోకి రావటాన్ని ఎవరూ ఆపలేరు. రాష్ట్ర అభివృద్ధి కోసమే ఓ విజన్ తయారు చేసుకుని అమలు చేస్తున్నాం. దేశంలోని నాలుగు నగరాలకు విజన్ తయారు చేయాలని కేంద్రం నిర్దేశించింది. ముంబై, వారణాసి, సూరత్, విశాఖ వంటి నగరాల అభివృద్ధికి విజన్ రూపొందించాలని కేంద్రం సూచించింది. ఈ మేరకు ప్రస్తుతం రూపొందించుకున్న ఈ విజన్ అమలు చేయాలని నిర్ణయించింది. అక్షర క్రమంలో, అభివృద్ధి పోటీలో ఎపినే ఎప్పుడూ ముందుంటుంది. సాగర తీరాన ఉన్న విశాఖ నగరం దేశంలోనే అత్యంత సుందరమైన ప్రాంతం" అని ముఖ్యమంత్రి చెప్పారు.

### వాళ్లు పాడు చేశారు... మేం బాగు చేస్తున్నాం

"గత పాలకులు రాష్ట్రాన్ని, దాని అభివృద్ధిని సర్వ నాశనం చేశారు. అందుకే కూటమిగా ప్రజల మద్దతుతో పునర్నిర్మాణం చేస్తున్నాం. రూ.3.65 లక్షల కోట్ల విలువైన ఎంఓయూలు సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కంటే ముందే కుదుర్చుకున్నాం. రెండు రోజుల సదస్సులో మరిన్ని పెట్టుబడులపై ఒప్పందాలు కుదుర్చుకోబోతున్నాం. 17 నెలల్లోనే రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చే పరిస్థితికి ప్రస్తుతానికి ఏపీ చేరింది. గూగుల్ డేటా సెంటర్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో వస్తోంది. అనకాపల్లిలో దాదాపు రూ.1 లక్ష కోట్లతో ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మించబోతోంది. 9 జిల్లాలతో ఏర్పాటు చేస్తున్న విశాఖ ఎకనామిక్ రీజియన్ భవిష్యత్ ఆర్థిక శక్తిగా ఏపీని నిర్దేశించే ఓ మోడల్. విశాఖను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్, సుస్థిర అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం. విశాఖపట్నం ఇండస్ట్రియల్ రీజియన్ మాస్టర్ ప్లాన్-2040కు రూపకల్పన చేశాం. తూర్పుతీరంలో వీఈఆర్ దేశ ఆర్థిక ప్రగతికి గేట్ వే. అన్ని వనరులు ఉన్న 9 జిల్లాలతో విశాఖ ఎకనామిక్ రీజియన్ ఏర్పాటైంది. విశాఖ ఎకనామిక్ రీజియన్ అథారిటీకి ఛైర్మన్ హోదాలో నేనే స్వయంగా అభివృద్ధిని పర్యవేక్షిస్తాను. అలాగే ఈ రీజియన్‌కు పరిశ్ర మల శాఖ కార్యదర్శి సీఈఓగా వ్యవహరిస్తారు. భోగా పురం అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో ఏరో సిటీని అభివృద్ధి చేస్తాం. ఇదే ప్రాంతంలో ఆక్వా సహా ఇతర రంగాలకు చెందిన పరిశ్రమలనూ ఆకర్షిస్తాం. పర్యాటకంతో పాటు హెల్త్ కేర్ రంగంలోనూ విశాఖ ఓ కేంద్రంగా మార్చేలా ప్రణాళికలు చేస్తున్నాం. పోర్టులు, పారిశ్రామిక కారిడార్‌లు, లాజిస్టిక్స్, నౌకా, రక్షణ పరిశ్రమలు, టూరిజం రంగాలను సమన్వయం చేస్తాం." అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

### పోర్టులే... ఏపీ అభివృద్ధికి హార్ట్

"రాష్ట్రాన్ని పోర్ట్ ఆధారితంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం. విశాఖ, గంగవరం, కాకినాడ, రామాయపట్నం పోర్టులను అనుసంధానం చేస్తున్నాం. తూర్పు తీర సముద్ర వాణిజ్యానికి విశాఖను ప్రధాన నోడల్ పాయింట్‌గా అభివృద్ధి చేస్తాం. విశాఖ- శ్రీకాకుళం కారిడార్‌ను నౌకా నిర్మాణ హబ్‌గా తీర్చి దిద్దుతాం. సముద్ర ఆధారిత పరిశ్రమలు, మత్స్య పరిశ్రమ, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను ప్రోత్సహి స్తున్నాం. తీర ప్రాంత ఆర్థిక కార్యకలాపాల ద్వారా సుస్థిర జీవనోపాధి అవకాశాలు సృష్టించడం మా ప్రభుత్వ విధానం. స్మార్ట్ లాజిస్టిక్స్, కనెక్టివిటీపై ప్రధానంగా దృష్టి పెట్టాం. విశాఖ-కాకినాడ-రాజమండ్రి హైవే, రైల్వే లైన్లను మెరుగుపరుస్తాం. ఎయిర్ కార్గో, ఇండస్ట్రియల్ పార్కులు, ఎక్స్‌పోర్ట్ హబ్‌లను ఒకే ఎకోసిస్టమ్ కిందకు తీసుకువస్తాం. స్కిల్ విశాఖ ఇనిషియేటివ్ ద్వారా 1 లక్ష మంది యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తాం. మారిటైమ్, నావల్ సిస్టమ్ క్లస్టర్ రూపకల్పనలో కేంద్ర ప్రభుత్వ, నౌకాదళ, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం కోసం ప్రయత్నిస్తున్నాం." అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ సదస్సుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు పయ్యావుల కేశవ్, పొంగూరు నారాయణ, డోలా బాల వీరాంజనేయ స్వామి, కొండపల్లి శ్రీనివాస్, కందుల దుర్గేష్, అనిత, గుమ్మిడి సంధ్యారాణి, సీఎస్ విజయానంద్ సహా పలువురు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.



సహస్ర దీపాలంకరణలో అనుగ్రహిస్తున్న శ్రీ స్వామి అమ్మవార్లు

## దుర్గమ్మ ఆలయంలో నేటి నుంచి మూడ్రోజులు

# రు.500 టికెట్టు దర్శనం రద్దు

ఇంద్రకీలాద్రి, నవంబరు 13, ప్రభాతవార్త: దుర్గమ్మవారిని కార్తీకమాసం చివరిరోజుల్లో భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశముందని, ఈ నేపథ్యంలో నవంబర్ 14 నుండి 16 వరకు మూడు రోజుల పాటు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 2.30 వరకు రు.500 టికెట్ నిలిపివేస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా అందరికి బంగారు వాకిలి నుండి మాత్రమే దర్శనం వుంటుందన్నారు. భవానీ దీక్షల విరమణలకు వచ్చే భక్తులకు అందించాల్సిన ఏర్పాట్లకోసం ఇఓ, చైర్మన్‌లు క్షేత్రస్థాయిలో గురువారం పరిశీలించారు. పలు అబివృద్ధి పనులు, నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ రాధాకృష్ణలకు డిప్యూటి ఇంజనీర్ అశోక్ కుమార్ పనుల పురోగతి వివరించారు. మహామండపంలో అధికారులనుద్దేశించి సమావేశంలో ప్రసంగిస్తూ ఇరుముడుల పాయింట్లు, టాయిలెట్లు, కేశఖండనశాల, ప్రసాదాల కౌంటర్లు, కొబ్బరికాయలు కొట్టే ప్రదేశాలు, ఎగ్జిట్‌పాయింట్లు, క్యూలైన్లు ఏర్పాట్లపై పలు సూచనలు చేసిన అనంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి సూచనలందించారు.



### వేదోక్తంగా కార్తీకమాస పూజలు



దుర్గమ్మవారి ఆలయంలో గురువారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. కార్తీకమాస పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఓ చైర్మన్లు తెలిపారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు.

# అసైన్డ్ చట్టానికి సవరణలు

**• రైతులు తమ భూములు లీజుకు ఇచ్చుకునే అవకాశం • పునరుత్పాదక ఇంధన వనరుల కంపెనీలకు**

**26.43 లక్షల ఎకరాలు ఇవ్వాలని నిర్ణయం**

విజయవాడ, నవంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి: అసైన్డ్ రైతులు ఇక నుంచి తమ భూములను పునరుత్పాదక ఇంధన వనరుల కంపెనీలకు లీజుకు ఇచ్చుకోవచ్చు. ఇందుకు వారికి ఎకరానికి రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు కౌలు లభిస్తుంది. ఈ మేరకు ఎసైన్డ్ భూముల చట్టానికి చేసిన సవరణ లకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పునరు త్పాదక ఇంధన వనరుల కంపెనీలకు ఇక నుంచి అసైన్డ్ భూములు కేటాయించనున్నారు. ఆయా కంపెనీలు రాష్ట్రానికి రావడానికి ఆసక్తి చూపుతుండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కేవలం సౌర, పవన, సీఎన్‌జీ, పంప్డ్ స్టోరేజ్ కేంద్రాలు పెట్టడానికే వీటిని కేటాయించనున్నారు. పునరుత్పాదక ఇంధన వనరుల కేంద్రాలు ఎక్కడెక్కడ ఏర్పాటు చేయవచ్చో ఇప్పటికే గుర్తిం చారు. వీటికి లీజుకు ఇచ్చేందుకు 26,43,500 ఎకరాలను గుర్తించారు. నెడ్‌క్యాప్ లేదా రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేసే రూరల్ బోర్డు ద్వారా లీజు ప్రక్రియ జరుగనుంది. ఇప్పటికే పరిశ్రమ నెలకొల్పిన వారు.. విస్తరణ అవసరాలకు భూముల్ని తీసుకోవచ్చు. ఇప్పటికే గుర్తించిన ప్రాంతాల్లోనూ కంపెనీలు ఏర్పాటు చేయవచ్చు. ఆయా కంపెనీలు ప్రైవేటు భూముల్ని లీజుకు తీసుకుంటే... రైతులు, భూయజమానులకు ప్రయోజనం కలిగేలా విధివిధానాలు రూపొందించారు. ప్రైవేటు భూములను లీజుకు తీసుకుంటే ఆ రైతుకు సంబంధిత కంపెనీ ఏడాదికి రూ.30 వేల నుంచి రూ.40వేల వరకు కౌలు చెల్లించాలి. రెండేళ్ళకోసారి 5శాతం కౌలు పెరుగుతుంది. కౌలుకు ఇచ్చిన యజమాని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అసైన్డ్ రైతులకు సైతం ఇవే నిబంధనలు వర్తిస్తాయి. తద్వారా రైతులకు నికర ఆదాయం లభిస్తుంది. ఇక ప్రణాళిక శాఖ పరిధిలోని స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ పేరును స్వర్ణాంధ్ర పీ4గా ప్రభుత్వం మార్చింది. ఏపీ 2018 బిజినెస్ రూల్స్ (రెండో షెడ్యూల్)లో సవరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# రాజధానిలో భారీగా భూ కేటాయింపులు

**- కొత్తగా 11 సంస్థలకు 49.50 ఎకరాలు - ఎనిమిది ప్రభుత్వ సంస్థలకు 12.66 ఎకరాలు**

విజయవాడ, నవంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీ రాజధాని అమరావతి పరిధిలో కొత్తగా 11 సంస్థలకు భూములు కేటాయించారు. ఈ మేరకు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. వీటిల్లో బాసిల్ ఉడ్ ఇంటర్నేషన్ స్కూల్‌కు నాలుగు ఎకరాలు ఎకరా రూ.50 లక్షల చొప్పున ఫ్రీ హోల్డ్ పద్ధతిలో కేటాయించారు. శాంక్టా మారియా ఇంటర్నేషనల్ స్కూల్‌కు 7.97 ఎకరాలు ఎకరా రూ.50 లక్షల చొప్పున ఫ్రీహోల్డ్‌లో ఇచ్చారు. సిఐఐ గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్‌కు 15 ఎకరాలు 60 సంవత్సరాల లీజుకు ఎకరం 4.1 కోట్ల ప్రీమియం కింద ఎకరానికి ఒక రూపాయి అద్దె కేటాయిస్తూ కేటాయింపులు జరిపారు. కాగ్‌కు 12 ఎకరాల భూమిని ఎకరా రూ.4.1 కోట్లకు కేటాయించారు. ఎన్‌టిపిసికి 1.50 ఎకరాలు ఎకరం 4.1 కోట్ల ప్రీమియం కింద ఎకరానికి ఒక రూపాయి అద్దె కేటాయించారు. జ్యుడీషియల్ అకాడమీకి 5 ఎకరాలు 60 ఏళ్లకు ఎకరానికి రూపాయి అద్దె చొప్పున లీజుకు ఇవ్వనున్నారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుకు 40 సెంట్లు, పంజాబ్ నేషనల్ బ్యాంకుకు 40 సెంట్లు, నేషనల్ కన్‌స్ట్రక్షన్ అకాడమీకి ఐదు ఎకరాలు, ఐబిఐడికి 40 సెంట్లు, ఎకరం 4.1 కోట్ల ప్రీమియం కింద ఎకరానికి ఒక రూపాయి అద్దె నిర్ణయించారు. మొత్తం 49.50 ఎకరాలు కొత్తగా కేటాయింపులు జరిపారు. అలాగే ఆరు సంస్థలకు గతంలో కేటాయించిన 42.30 ఎకరాలకు స్వల్ప మార్పులు చేశారు. వీటిల్లో ఇండస్ ఇంటర్నేషనల్ అకాడమీకి 8 ఎకరాలు ఎకరం రూ.50 లక్షలు చొప్పున ప్రీహోల్డ్ పద్ధతిలో కేటాయించారు. అలాగే బిపిసిఎల్‌కు గతంలో 40 సెంట్లు కేటాయించగా దాన్ని 1.34 సెంట్లకు పెంచారు. నామినల్ అద్దెకు 60 ఏళ్లకు ఇచ్చారు. ఐఆర్‌సిటిసికి గతంలో ఎకరం కేటాయించగా దాన్ని రెండు ఎకరాలు పెంచారు. ఎపిహెచ్‌ఆర్‌డిఐకి గతంలో 24.94 ఎకరాలు ఇవ్వగా ప్రస్తుతం 10 ఎకరాలకు తగ్గించారు. గ్జేవియర్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు గతంలో 50 ఎకరాలు కేటాయించారు. ప్రస్తుతం మరో 11.79 ఎకరాలు అదనంగా కేటాయించి ఎకరం రూ.50 లక్షలు చొప్పున ఫ్రీహోల్డ్ కింద ఇచ్చారు. హడ్కోకు గతంలో ఎనిమిది ఎకరాలు



ఇచ్చి ప్రస్తుతం మరో 1.17 ఎకరాలు కలిపారు. ఎకరం నాలుగు కోట్లు చొప్పున ఫ్రీహోల్డ్‌లో ఇవ్వాలని నిర్ణయించారు. పలు ప్రభుత్వ రంగ సంస్థలకు ఇళ్ల స్థలాల కోసం 12.66 ఎకరాల కేటాయింపుల్లో మార్పులు చేర్పులు జరిపారు. గతంలో ప్యాబ్‌కు 2.60 ఎకరాలు కేటాయించగా దాన్ని 2.20 ఎకరాలకు తగ్గించారు. ఎస్‌బిఐకి గతంలో 50 సెంట్లు ఇచ్చారు. దాన్ని 2.05 ఎకరాలు పెంచారు. ఆర్‌బిఐకి గతంలో ఆరు ఎకరాలు ఇచ్చి ఇప్పుడు మరో 4.04 ఎకరాలు పెంచారు. బ్యాంక్ ఆఫ్ బరోడాకు 1.15 ఎకరాలు, కెనరా బ్యాంకుకు గతంలో 1.50 ఎకరాలు ఇచ్చి దాన్ని 80 సెంట్లకు కుదించారు. బ్యాంక్ ఆఫ్ ఇండియాకు గతంలో రెండు ఎకరాలు ఇచ్చారు, దాన్ని 80 సెంట్లకు తగ్గించారు. బిపిసిఎల్‌కు 1.10 ఎకరాలు(గతంలో 2ఎకరాలు), ఎన్‌ఐఎసిఎల్‌కు గతంలో ఏడు ఎకరాలు ఇచ్చి ఇప్పుడు 50 సెంట్లకు కుదించారు. ఈ భూములన్నీ కూడా ఎకరం 4.1 కోట్ల ప్రీమియం కింద ఎకరానికి ఒక రూపాయి అద్దె కేటాయించారు.

### పలు సంస్థలకు స్థలాలు మార్పు

అమరావతిలో 201419 మధ్య భూములు కేటాయించిన పలు సంస్థలకు మార్పులు చేశారు. గతంతో డిఏవి స్కూల్‌కు అబ్బురాజుపాలెంలో మూడు ఎకరాలు ఎకరం రూ.50 లక్షల చొప్పున ఫ్రీహోల్డ్‌లో ఇచ్చారుజ. దాన్ని నెక్కల్లుకు మార్చారు. ఎఫ్‌సిఐకి అనంతవరంలో 50సెంట్లు, వెలగపూడిలో 60 సెంట్లు ఇచ్చారు. వాటిని నేలపాడు, ఐవనవోలుకు మార్చారు. ఎకరం నాలుగు కోట్లు చొప్పున ఇవ్వనున్నారు. కాంధారి హోటల్స్‌కు తుళ్లూరులో ఎకరం భూమిని(సర్వే 185) రూ.1.50 కోట్లు చొప్పున ఫ్రీహోల్డ్‌లో కేటాయించారు. కినారా(గతంలో స్వాగత హోటల్స్)కు మందడంలో 1.50 ఎకరాల భూమిని ఎకరం రూ.1.50 కోట్లకు ఫ్రీహోల్డ్ పద్ధతిలో ఇచ్చారు. పబ్లిక్ లైబ్రరీ డిపార్టుమెంటుకు గతంలో ఎకరం ఇచ్చి దాన్ని 6.19 ఎకరాలకు పెంచారు. జిఐఐ స్కూల్‌కు ఎకరం 50 లక్షల చొప్పున నాలుగు ఎకరాలు ఇచ్చారు. ఇదే సంస్థలకు గతంలో మొత్తంగా 13.1 ఎకరాలు కేటాయించగా కొత్తగా మార్పుల్లో అది 16.19 ఎకరాలకు పెరిగింది. రాష్ట్రంలో ఐటీ ఆధారిత ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన కంపెనీలు,సంస్థలకు అవసరమైన భూములు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రూ.5331 కోట్ల పెట్టుబడితో ఈ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం ద్వారా 15,961 ఉద్యోగాలను కల్పించగలమని ఆయా సంస్థలు ప్రతిపాదించాయి. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి(ఎస్ఐపీబీ) ఆమోదించిన ప్రాజెక్టులకు మంత్రిమండలి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇలా మంత్రిమండలి ఆమోదించిన ప్రాజెక్టులకు భూకేటాయింపులు చేస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. 1500 మందికి ఉద్యోగాలు కల్పించేలా రూ.1,079 కోట్ల పెట్టుబడితో శ్రీ సిటీలో ఐటీ ఎన్‌క్లోజర్స్ పీసీబీ బేర్ బోర్డ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ఏర్పాటు కోసం క్రియోన్ టెక్నాలజీ ప్రైవేటు లిమిటెడ్ ప్రతిపాదనకు ఆమోదం తెలియచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ(4.0) 2025-30 కింద అర్హమైన ప్రోత్సాహకాలు అందించేందుకు అనుమతించింది.



## ఏఐ చాట్‌బాట్ ద్వారా క్షణాల్లో

# టిటిడి సకల సమాచారం



తిరుమల, నవంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి: అధు నాతన సాంకేతిక పరిజ్ఞానం కృత్రిమ మేధస్సు(ఏఐ) విని యోగించి చాట్‌బాట్ ద్వారా భక్తులకు శ్రీవారి దర్శనం, వసతి, గదుల లభ్యత విరాళాలు ఇతర సేవలకు సంబం ధించిన సమాచారాన్ని క్షణాల్లో పొందే వెసలుబాటు టిటిడి అందుబాటులోకి తీసుకువస్తోంది. అమెజాన్ వెబ్‌సర్వీస్‌తో కలసి ఏర్పాటు కానున్న ఈ సాంకేతికతతో ఏకంగా 13 భాషల్లో సేవలు అందుబాటులోకి రానున్నాయి. దర్శనం, వసతి, విరాళాల వంటి వివరాలు క్షణాల్లో భక్తులు తెలుసుకునే సదుపాయం రానుంది. ప్రముఖ టెక్ సంస్థ అమెజాన్ వెబ్‌సర్వీసెస్ భాగస్వామ్యంతో త్వరలోనే ఏఐ ఆధారిత చాట్‌బాట్‌లను అందుబాటులోకి తీసుకురా నున్నట్లు టిటిడి ప్రకటించింది. భక్తులు తమ ఫిర్యాదులు, సూచనలను సలహాలు కూడా చాట్‌బాట్ ద్వారా టిటిడి దృష్టికి తీసుకెళ్ళే వెసలుబాటు కలగనుంది. ఈ చాట్‌బాట్‌లో స్పీచ్ టు టెక్స్(మాట్లాడితే పదాలుగా), టెక్స్ టు స్పీచ్ ఆధునిక సదుపాయాలు ఉండనున్నాయి. దీనివల్ల భక్తులు వాయిస్ కమాండ్ల ద్వారా సమాచారాన్ని పొంద గలరు. ఈ అత్యాధునిక చాట్‌బాట్‌కు అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను ఐటి దిగ్గజం టిసిఎస్ అభివృద్ధి చేస్తోంది. టిటిడి పాలనలో పారదర్శకత పెంపొందించడంతోబాటు ఎస్వీబిసి ప్రసారాలను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోనున్నారు. వేంకటేశ్వరస్వామి దర్శనానికి నిరీక్షణ లేకుండా సకాలంలో వీలైనంత త్వరగా భక్తులకు దేవుని వీక్షణభాగ్యం కలిగించేలా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కసరత్తు చేస్తున్నారు. సిఎం చంద్రబాబు ఆదేశాలతో టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజ గోపాల్ నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కృత్రిమమేధ (ఏఐ-ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సహకారం టిసిఎస్‌తో ఒప్పందం కుదుర్చుకుని అమలుచేయనున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో సిఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించిన విషయం విదితమే. దర్శన విధివిధానాలు, వస్త్రధా రణ, స్థానికంగా అనుసరించాల్సిన నియమాల గురించి ఏఐ సాయంతో యాత్రికులు తెలుసుకునే అవకాశం కలుగుతుంది.



# నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు

**- విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి - అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలి - రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు బి.కాంతారావు**

నెల్లూరు కలెక్టరేట్, నవంబరు 13 ప్రభాతవార్త: ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల నాణ్యత విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు అధికారులను హెచ్చరించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం నెల్లూరుకు విచ్చేసిన ఆహార కమిషన్ సభ్యులు కాంతారావు నగరంలోని పౌరసరఫరాల శాఖ స్టాక్ పాయింట్, ఇందిరా గాంధీ నగర్‌లోని రేషన్ షాపు, దర్గామిట్టలోని ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాన్ని అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్‌ను తనిఖీ చేసి 1/2 కేజీ చక్కెర ప్యాకెట్లలో గ్రాముల్లో చక్కెర తక్కువగా ఉండడాన్ని గుర్తించారు. హమాలీలతో జీతాల విషయమై మాట్లాడారు. చక్కెర తక్కువగా ఉన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

ఇందిరా గాంధీ నగర్‌లోని రేషన్ షాప్‌ను తనిఖీ చేసి ఈ పోస్ మిషన్‌లో సాంకేతిక లోపాలను గుర్తించారు. కార్డుదారులందరికి ప్రభుత్వ నిబంధనల మేరకు బియ్యం, చక్కెర అందించా లని సూచించారు. దర్గామిట్ట లోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌ను తనిఖీ చేశారు. గడువు ముగిసిన సాల్ట్ ప్యాకెట్లను గుర్తించి హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. మరుగుదొడ్లకు తలుపులు లేవని, శుభ్రంగా లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఫుడ్ కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. కోడిగుడ్ల బరువు కూడా తక్కువగా ఉందని ఆయన గుర్తించారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన చెప్పారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు కాంతారావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహార విషయంలో అశ్రద్ధగా ఉన్నా, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోయినా ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. రుచిగా, శుచిగా పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని సూచించారు. హాస్టల్స్‌కు సరఫరా అయ్యే వస్తువులను ముందుగా సరిచూసుకోవాలని, నిర్దిష్ట ప్రమాణాల మేరకు తూకం, వస్తువు గడువు తేదీ పరిశీలించుకోవాలని సూచించారు. రేషన్ షాపుల్లో గుర్తించిన సాంకేతిక సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పౌర సరఫరాల విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. తొలుత ఆర్అండ్‌బి అతిథి గృహంలో అధికారులతో ఫుడ్ కమిషన్ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఫుడ్ కమిషన్ సభ్యులు వెంట డీఎస్ఓ లీలారాణి, డిఎం అర్జున్ రావు, లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ ఐజాక్, బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, ఫుడ్ సేఫ్టీ అధికారి నీరజ, ఐ సిడిఎస్ పిడి హేనాసుజన్, సమన్వయ అధికారి సైమన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

14-11Pg5.qxd:14-11Pg5.qxd 1/1/02 6:01 AM Page 1



# బీహార్ కౌంటింగ్‌కు భారీ ఏర్పాట్లు

## నేటి ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఆరంభం - విజయోత్సవ ర్యాలీలపై ఇసి నిషేధం - 8 ఉప ఎన్నికల ఫలితాలూ నేడే

**న్యూఢిల్లీ, నవంబరు 13:** బీహార్ ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధమైంది. శుక్రవారం ఉదయం 8గం.లకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. సాయంత్రం 5గంటల కల్లా తుది ఫలితాలు వెలువడనున్నాయి. బీహార్‌లోని 243 నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపు కోసం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. మైక్రో అబ్జర్వర్‌తో కూడిన 4,372 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు సిఇఒ వినోద్ సింగ్ గుంజియల్ తెలిపారు. కౌంటింగ్ కోసం దాదాపు 18వేల మందికి పైగా ఆయా అభ్యర్థులు తమ ఏజెంట్లును నియమించు కున్నారని వివరించారు. పోలీసులు, పారా మిలిటరీ బలగాలతో మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు డిజిపి వినయ్ కుమార్ తెలిపారు. చెనారి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిపై ఫిర్యాదులు రావడంతో అతడిని కౌంటింగ్ ప్రక్రియతో సహా ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల నుంచి తప్పించినట్లు సిఇఒ వినోద్ సింగ్ తెలిపారు. బీహార్‌లో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి 67.13శాతం ఓటింగ్ నమోదు కావడంతో చరిత్ర సృష్టించింది. భారత ఎన్నికల సంఘం ప్రకారం, 1951 తర్వాత బీహార్‌లో ఇదే అత్యధికం. 62.98శాతం మంది పురుషులు, 71.78శాతం మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకుని మరో రికార్డు సృష్టించారు. రెండు దశల్లో జరిగిన పోలింగ్‌లో ఏ ఒక్క బూత్‌లోనూ రీపోలింగ్‌కు అవకాశం లేకుండా చాలా ప్రశాంతంగా ఈసారి ఎన్నికల ప్రక్రియ ముగియడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల ఫలితాలపై అధికార ఎన్‌డిఎ, విపక్ష మహాఘట్ బంధన్ గెలుపు ధీమాతో ఉన్నాయి. ఎగ్జిట్ పోల్స్ మాత్రమే అధికార ఎన్‌డిఏ వైపు మొగ్గు చూపాయి. అత్యంత ప్రాముఖ్యమున్న తొమ్మిది సంస్థల ఎగ్జిట్ పోల్స్ అంచనా ప్రకారం 243 సభ్యుల అసెంబ్లీలో ఎన్‌డిఏ సరాసరి 147 స్థానాలు విజయం సాధించనుంది. ఎగ్జిట్ పోల్స్‌ను అధికార ఎన్‌డిఏ నేతలు స్వాగతించగా, ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ నాయకులు తిరస్కరించారు. ఎగ్జిట్ పోల్స్‌ను నకిలీవిగా జన్ సురాజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిశోర్ అభివర్ణించారు. మరి బీహార్ ఓటరు తీర్పు ఎటు వైపు ఉంటుందో వేచిచూడాలి.

**విజయోత్సవ ర్యాలీలపై నిషేధం:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పాట్నాలో నవంబర్ 16 వరకు మోడల్ ప్రవర్తనా నియమావళి పొడిగించారు. విజయోత్సవ ర్యాలీల పై నిషేధం విధించారు. ఢిల్లీ పేలుడుతో అప్రమత్తమైన కేంద్ర ఎన్నికల సంఘం, బీహార్ అధికార యంత్రాంగం.. శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

**8 అసెంబ్లీ ఉప ఎన్నికల ఫలితాలు కూడా:** ఆరు రాష్ట్రాలు, ఓ కేంద్ర పాలిత ప్రాంతంలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈనెల 11న జరిగిన పోలింగ్‌కు సంబంధించిన ఓట్ల లెక్కింపు శుక్రవారం ఉదయం 8 గం.లకు ప్రారంభం కానుంది. జమ్మూకాశ్మీర్‌లోని బుద్గామ్, నగ్రోటా, అంటా(రాజస్థాన్), నుపాడ(ఒడిశా), జూబ్లీహిల్స్ (తెలంగాణ),

డంపా(మిజోరం) ఘట్‌శీల్ (జార్ఖండ్), టర్న్‌టరన్(పంజాబ్) నియోజక వర్గాల్లో ఓటర్లు ఇచ్చిన తీర్పు వెలువడనుంది.

అధికార పార్టీకి అనుకూలమా? ప్రతిపక్ష పార్టీకి అందలమా? అన్నది ఉదయం 10గంటలకల్లా తేలిపోనుంది.





# నేరచరితుల కట్టడికే పార్లమెంటు జెపిసి

## ఎంపి అపరాజితా సారంగి నేతృత్వంలో 31మందితో కమిటీ

**న్యూఢిల్లీ, నవంబరు 13:** రాజకీయాల్లోకి నేర చరిత్ర కలిగిన వారికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కళంకిత మంత్రుల తొలగింపు కోసం పార్లమెంటులో బిల్లును తీసుకువచ్చింది. దీని ప్రకారం ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు ఎవరైనా సరే తీవ్రమైన నేరపూరిత కేసుల్లో నెల రోజులు అనగా వరుసగా 30 రోజులు జైళ్లో గడుపుతున్న వారిని తొలిగించేందుకు ఈ బిల్లును తీసుకు వచ్చింది. ఈక్రమంలో ఈ బిల్లును సమీక్షించేందుకు ఽతాను లోక్‌సభ సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)ని బుధవారం నాడు ఏర్పాటు చేసింది. దీనికి బీజేపీ మహిళా ఎంపి అపరాజితా సారంగి సారథ్యం వహిస్తారని లోక్‌సభ సెక్రటేరియట్ ఒక ప్రకటనలో వెల్లడించింది. తీవ్రమైన నేరాల్లో జైల్లో ఉన్న వారిని పదవులు నుంచి తొలగించేందుకు గాను కేంద్ర ప్రభుత్వం ఇటీవల రాజ్యాంగ సవరణ చేసింది. ఇది 130వ రాజ్యాంగ సవరణ బిల్లుకు కిందకు వస్తుంది. దీనితో పాటు కేంద్రం మరో రెండు బిల్లులను కూడా చేసింది. అవి జమ్మూ, కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ(సవరణ)బిల్లు-2025, కేంద్ర పాలిత ప్రభుత్వాల(సవరణ)బిల్లు- 2025లను తీసుకు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ బిల్లులను సమీక్షించేందుకు గాను లోక్‌సభ జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేసింది. దీనిలో మొత్తంగా 31 మంది సభ్యులు ఉన్నట్లు లోక్‌సభ బుధవారం ప్రకటించింది. అయితే ప్రతిపక్ష పార్టీలు ఈ కమిటీని తీవ్ర స్థాయిలో వ్యతిరేకించడమే కాక బహిష్కరించాయి కూడా. నలుగురు విపక్ష పార్టీల సభ్యులకు కమిటీలో చోటు కల్పించారు. ఈ మొత్తం 31 మంది సభ్యుల్లో ఒక నామినేట్ సభ్యుడు సహా కాషాయ పార్టీ నుంచి 15 మంది ఉన్నారు. అలానే ఎన్‌డీఏ భాగస్వామ్య పార్టీల నుంచి 11 మందికి అవకాశం ఇచ్చారు. మిగిలిన సభ్యులను ప్రతిపక్ష పార్టీల నుంచి తీసుకున్నారు. వీరిలో ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ, వైసీపీ నుంచి నిరంజన్ రెడ్డి, అకాలీదళ్ పార్టీ నుంచి హార్‌సిమ్రత్ బాదల్, ఎన్సీపీ-ఎస్పీ పార్టీ నాయకురాలు సుప్రియా సూలేలను కూడా సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ ప్యానెల్‌లో తాము చేరబోమని కాంగ్రెస్ పార్టీతో పాటు తృణముల్ కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్, బిజూ జనతాదళ్ పార్టీలు ఇప్పటికే ప్రకటించాయి.

# ఢిల్లీలో బస్సు పేలడంతో ఉద్రిక్తత



**న్యూఢిల్లీ, నవంబరు 13:** ఢిల్లీలోని రాడిసన్ హోటల్ వద్ద గురువారం ఉదయం ఒక్కసారిగా భారీ శబ్దం వినిపించింది. దీంతో మరో పేలుడు జరిగిందని జనం వణికిపోయారు. ఓ మహిళ ఫోన్ చేయడంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నాయి. వాహనాల రాకపోకలను దారిమళ్లించి ఘటనా స్థలంలో క్షుణ్ణంగా పరిశోధించగా బస్ టైర్ పేలడం వల్లే భారీ శబ్దం వచ్చిందని తేలింది. దీంతో స్థానికులతో పాటు పోలీసులు కూడా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు మీడియాకు ఓ స్టేట్ మెంట్ విడుదల చేశారు. గురువారం ఉదయం ఓ మహిళ ఎమర్జెన్సీ నెంబర్ కు కాల్ చేసింది. తాను గురుగ్రామ్ వెళుతుండగా మహిపాల్ పూర్ ఏరియాలోని రాడిసన్ హోటల్ సమీపంలో పేలుడు శబ్దం వినిపించిందని తెలిపింది.

దీంతో తమ సిబ్బంది, ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే, అక్కడ ఎలాంటి అనుమానాస్పద ఘటన జరిగినట్లు కనిపించలేదని చెప్పారు. స్థానికులను, వాహనదారులను ఆరా తీయగా ఓ గార్డు అసలు విషయం వెల్లడించాడని తెలిపారు.



# ప్రతి కాశ్మీరీ ఉగ్రవాదికాదు

> అందరినీ ఒకే కోణంలో చూడవద్దు
> జమ్ముకాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా

**శ్రీనగర్, నవంబరు 13:** ఢిల్లీలో ఇటీవల జరిగిన బాంబు పేలుడు నేపథ్యంలో జమ్ము కాశ్మీరలోని కశ్మీరీ ముస్లింలపై వివక్ష చూపించే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి కశ్మీరీ ముస్లిం ఉగ్రవాది కాదని, ప్రజలందరినీ ఒకే కోణంలో చూడవద్దని ఆయన స్పష్టం చేశారు. కేవలం కొద్దిమంది చేసే తప్పులకు మొత్తం సమాజాన్ని నిందించడం సరికాదన్నారు. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన పేలుడులో 13 మంది మరణించగా, అనేక మంది గాయపడిన సంగతి తెలిసిందే. ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండించిన ఒమర్ అబ్దుల్లా, అమాయక ప్రజలను ఇంత క్రూరంగా చంపడాన్ని ఏ మతమూ సమర్థించదని అన్నారు. గురువారం జమ్మూలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మనం ఒక విషయం గుర్తుంచుకోవాలి. జమ్మూకశ్మీర్‌లోని ప్రతి పౌరుడూ ఉగ్రవాది కాదు, ఉగ్రవాదులతో సంబంధం ఉన్నవాడూ కాదు. శాంతి, సోదరభావాన్ని దెబ్బతీసేది కేవలం కొద్దిమంది మాత్రమే. మనం కశ్మీరీలందరినీ, ప్రతి కశ్మీరీ ముస్లింను ఉగ్రవాదిగా చూస్తే, ప్రజలను సరైన మార్గంలో నడిపించడం కష్టమవుతుందని ఒమర్ వివరించారు. ఈ పేలుడు వెనుక ఉన్న అసలైన దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని, విచారణ పేరుతో అమాయకులను వేధించవద్దని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రవాద ఘటనల్లో డాక్టర్లు వంటి చదువుకున్న వారు పట్టుబడటంపై అడిగిన ప్రశ్నకు ఒమర్ బదులిస్తూ, గతంలో మనం యూనివర్సిటీ ప్రొఫెసర్లను ఇలాంటి కేసుల్లో చూడలేదా? చదువుకున్న వారు ఇలాంటి పనుల్లో పాల్గొనరని ఎవరు చెప్పారు? వారు కూడా పాల్గొంటున్నారని అన్నారు.



# శిక్షణ ఇచ్చి తిరిగి వెళ్లిపోండి!

## వలస కార్మికులపై యుఎస్ ఆర్థిక సలహాదారు బెస్సెంట్ అక్కసు

**వాషింగ్టన్,నవంబరు 13:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా హెచ్1బీ వీసాల విషయంలో యూటర్న్ తీసుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఆయన వలస కార్మికుల గురించి పాజిటివ్‌గా మాట్లాడారు. అమెరికా పారిశ్రామిక సెక్టార్‌తో పాటు రక్షణ రంగంలో పురోగతి సాధించాలంటే నైపుణ్యం ఉన్న కార్మికులను విదేశాల నుంచి అమెరికాకు రప్పించాలని అయితే, అది పరిమిత స్థాయిలో ఉండాలని అన్నారు. కానీ వీటిపై తాజాగా ట్రంప్ ఆర్థిక సలహాదారుల్లో ఒకరైన ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ నీళ్లు చల్లారు. ట్రంప్ తీసుకు రాబోతున్న కొత్త విధానం నాలెడ్జ్ ట్రాన్స్‌ఫర్ ప్రయత్నమేనని అభివర్ణించారు. దశాబ్దాల ఔట్‌సోర్సింగ్ తర్వాత అమెరికన్ తయారీ రంగాన్ని తిరిగి నిర్మించడం ఈ విధానం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. నైపుణ్యాలు కలిగిన విదేశీ కార్మికులను మూడు, ఐదు లేదా ఏడు సంవత్సరాల పాటు అమెరికన్ కార్మికులకు శిక్షణ ఇవ్వడానికి దేశంలోకి తీసుకురావాలని అధ్యక్షుడు భావిస్తున్నారు. ఆ తర్వాత వారు ఇంటికి వెళ్లిపోవచ్చు, అప్పుడు అమెరికన్ కార్మికులు ఆ స్థానాలను భర్తీ చేస్తారని బెస్సెంట్ పేర్కొన్నారు. విదేశీ కార్మికులు అమెరికన్ల ఉద్యోగాలను లాక్కుంటారనే ఆందోళనలను ఆయన తోసిపుచ్చారు.

ఇకపై విదేశీ నిపుణులు వచ్చి అమెరికన్ కార్మికులకు శిక్షణ ఇచ్చి తిరిగి వెళ్లిపోతారని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగానే బెస్సెంట్ ట్రంప్ పరిపాలన ఆర్థిక ఎజెండాను కూడా ప్రస్తావించారు. సంవత్సరానికి 1,00,000 డాలర్ల కంటే తక్కువ సంపాదించే కుటుంబాలకు సుంకాల ద్వారా వచ్చే డబ్బుల్లోంచి 2,000 వేల డాలర్లు అందించబోతున్నట్లు వివరించారు. బలమైన వాణిజ్య విధానాల ప్రయోజనాలు మధ్యతరగతి కుటుంబాలకు కూడా అందేలా చూడటంలో ఇది భాగమని ఆయన స్పష్టం చేశారు.

# సంపన్నుల సరదా.. రూ. కోట్లు ఇచ్చి మనుషుల వేట!



**సరాయెవో, నవంబరు 13:** యుద్ధంతో అల్లాడుతోన్న ప్రజలపై కనికరం చూపాల్సింది పోయి.. కొందరు సంపన్నులు అరాచకానికి పాల్పడ్డారు. సరదా కోసం భారీగా సొమ్ములు వెచ్చించి మరీ అమాయక పౌరులను వేటాడి చంపారు. దాదాపు మూడు దశాబ్దాల కిందట బోస్నియాలో చోటుచేసుకున్న ఈ నరమేధం తాజాగా బయటపడింది. దీంతో ఆ సంపన్నులపై ఇటలీ దర్యాప్తు చేపట్టింది. 1992-95 మధ్య బోస్నియాలో జరిగిన యుద్ధం.. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపా చరిత్రలోనే అత్యంత హింసాత్మక సాయుధ ఘర్షణగా నిలిచింది. 1992 ఆరంభంలో బోస్నియా-హెర్జెగోవినాను గణతంత్ర ప్రాంతంగా అంతర్జాతీయ సమాజం గుర్తించింది. దీన్ని వ్యతిరేకించిన 'బోస్నియా సెర్బ్స్' తన దళాలతో కలిసి బోస్నియా రాజధాని సరాయెవో నగరాన్ని ఆక్రమించి తమ నియంత్రణలోకి తీసుకున్నాయి. దాదాపు మూడేళ్లకు పైగా జరిగిన ఈ యుద్ధంలో 11 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఈ యుద్ధం సమయంలో కొందరు ఇటలీ దేశస్థులు అత్యంత దారుణాలకు పాల్పడ్డారని తాజాగా పలు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. వీరు డబ్బులిచ్చి సరాజెవో వీధుల్లో పౌరులను కాల్చి చంపినట్లు పేర్కొన్నాయి. 'స్నైపర్ టూరిజం' పేరుతో జరిగిన ఈ అరాచకాన్ని బోస్నియా సెర్బ్స్ దళాలు వెనకుండి నడిపించాయని తెలిపాయి. ఇటలీకి చెందిన సంపన్నులను సరాజెవో చుట్టూ ఉన్న కొండల ప్రాంతాలకు ఈ దళాలే తరలించాయట. అక్కడ వీరు స్నైపర్ తుపాకులతో అమాయకులను వేటాడి చంపినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఇందుకోసం ఆ సంపన్నులు లక్ష యూరోల వరకు (దాదాపు రూ. కోటి) వరకు చెల్లించారట. మనిషి బట్టి ఈ వేటకు నిర్ణయించారని, చిన్నారులైతే ఎక్కువ మొత్తం ఇచ్చే వారిని ఆ కథనాలు వెల్లడించాయి. వృద్ధులను ఉచితంగా వేటాడేందుకు దళాలు అనుమతించాయని తెలిపాయి. బోస్నియా యుద్ధం సమయంలో విదేశీయులు స్నైపర్ టూరిజానికి పాల్పడినట్లు గతంలోనే అనేకసార్లు కథనాలు వచ్చాయి. దీంతో ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ ఎజియో గవాజెనీ కొన్నేళ్ల కిందట నివేదిక తయారుచేశారు. అయితే, అందుకు తగిన ఆధారాలు లేకపోవడంతో దాన్ని పక్కనబెట్టారు. ఈ క్రమంలోనే 2022లో స్లోవేనియా దర్శకుడు ఒకరు 'సరాయెవో సఫారీ' పేరుతో డాక్యుమెంటరీ చిత్రాన్ని విడుదల చేశారు. దీన్ని చూసిన తర్వాత ఎజియో గవాజెనీ మళ్లీ తన పరిశోధనలు ప్రారంభించారు. బోస్నియా సెర్బ్ మిలిటరీ అధికారి సహా పలువురి నుంచి వాంగ్మూలాలను సేకరించి వాటి ఆధారాలతో నివేదిక రూపొందించారు. దాన్ని ఇటలీ దర్యాప్తు అధికారులకు సమర్పించారు. ఆయన పెట్టిన కేసు ఆధారంగా తాజాగా దీనిపై మిలాన్ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఈ కథనాలు ఇటలీలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

# సంక్షిప్తంగా..

## మాదక ద్రవ్యాల నుంచి కాశ్మీర్‌కు విముక్తి కలగాలి: శ్రీశ్రీరవిశంకర్




**న్యూఢిల్లీ, నవంబర్ 13:** మాదక ద్రవ్యాల నుంచి కశ్మీర్ విముక్తి పొందేలా అందరూ కృషి చేయాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్ అన్నారు. హింస లేని సమాజం, వ్యాధి లేని శరీరం, గందరగోళం లేని మనస్సు, దుఃఖం లేని ఆత్మ తన కల అని చెప్పారు. ఇవి ప్రతి ఒక్కరి జన్మహక్కు అన్నారు. ఈ నెల 11న జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్ బక్షి స్టేడియంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'ఎడ్యూ యూత్ డ్రగ్ ఫ్రీ కశ్మీర్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50 కళాశాలలు, 4 విశ్వవిద్యాలయాల నుంచి సుమారు 20వేలకు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. వారందరితో రవిశంకర్ మాదకద్రవ్య రహిత భవిష్యత్తు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాదకద్రవ్య రహిత భవిష్యత్తు ప్రతిజ్ఞ చేయించారు.

## బంగ్లాదేశ్‌లో మళ్లీ చెలరేగిన హింస



**ఢాకా, నవంబరు 13:** బంగ్లాదేశ్‌లో మరోసారి హింస చెలరేగింది. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినందుకు గానూ మాజీ ప్రధాని షేక్ హసీనాపై నమోదైన కేసుల విషయంలో ఈ నెల 17న తీర్పు వెలువడనుంది. ఈ తీర్పు రానున్న సమయంలో పలు చోట్ల దాడులు జరుగుతున్నాయి. గత పరిణామాలను దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం రాజధాని నగరం ఢాకాలో భద్రత పెంచింది. మరీ ముఖ్యంగా తీర్పును వెలువరించే ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ (ఐసిటి) చుట్టూ సెక్యూరిటీని కట్టుదిట్టం చేశారు. హసీనా పార్టీ అవామీ లీగ్ ఢాకాలో లాక్‌డౌన్‌కు పిలుపునిచ్చింది. దాంతో గురువారం పోలీసులు, బోర్డర్ గార్డ్ సెక్యూరిటీని భారీ స్థాయిలో మోహరించారు. రాజధాని నగరంలోకి ప్రవేశించే మార్గాల వద్ద పలు చెక్ పాయింట్లను ఏర్పాటు చేసి, ముమ్మర తనిఖీలు చేస్తున్నారు.

## ఢిల్లీ పేలుళ్లకు మద్దతిస్తూ పోస్టులు! అసోంలో 15 మంది అరెస్టు



**గువాహతి, నవంబరు 13:** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన కారు బాంబు పేలుళ్ల ఘటన దేశవ్యాప్తంగా విషాదం నింపగా, కొందరు మాత్రం దీనిపై పైశాచిక ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ పేలుళ్లకు సంబంధించి సోషల్ మీడియాలో అనుచిత, అవమానకరమైన పోస్టులు పెట్టిన వారిపై అసోం ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. రాష్ట్రవ్యాప్తంగా 15 మందిని అరెస్టు చేసినట్లు ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ స్వయంగా వెల్లడించారు. ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన ఈ దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే.

ఈ విషాద ఘటనను కీర్తిస్తూ పోస్టులు పెట్టిన వారిపై అసోం పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఈ ఉదయం సీఎం హిమంత బిశ్వ శర్మ ఎక్స్ వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. ఢిల్లీ పేలుళ్లపై అవమానకరమైన పోస్టులు పెట్టినందుకు అసోంలో ఇప్పటివరకు 15 మందిని అరెస్టు చేశాం. నిన్న రాత్రి ఆరుగురిని అరెస్టు చేయడంతో ఈ సంఖ్య 15కి చేరిందని ఆయన తెలిపారు.

## మాస్కులు కూడా సరిపోని తీవ్రస్థాయిలో ఢిల్లీ కాలుష్యం

**న్యూఢిల్లీ,నవంబరు 13:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో ఉంది. ఇప్పటికే గ్రాప్ 3 స్థాయిని దాటిపోవడంతో పగటిపూట 11 గంటలు దాటుతున్నా మంచుతో రోడ్లన్నీ తడిసిపోతున్నాయి. వాహనాల రాకపోకలు కూడా కనిపించనిస్థాయిలో ఓపక్క మంచుకురుస్తుంటే వాహన కాలుష్యం కూడా పెరిగిపోతోంది. ఈ నెల మొదటి వారంనుంచి కూడా రాజధాని నగరంలో వాయుకాలుష్యం తీవ్రస్థాయిలో పెరిగింది. పొరుగుననే ఉన్న హర్యానా, పంజాబ్‌సరిహద్దుల్లో రైతులు వరిదుబ్బులు కాల్చడంవల్లనే కాలుష్యం పెరుగుతోందని చెప్పినప్పటికీ వాహన కాలుష్యమే అధికంగా ఉందని తెలుస్తోంది. రాజధాని ప్రాంతంలో గాలి నాణ్యత రోజురోజుకూ క్షీణిస్తోంది. కొన్ని రోజులుగా గాలి నాణ్యత సూచిక 400కిపైనే నమోదవుతోంది. దీంతో రాజధాని వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రతపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీలో వాయు కాలుష్య పరిస్థితిని చాలా తీవ్రమైనదిగా అభివర్ణించింది. వాయు కాలుష్య తీవ్రతకు మాస్కులు కూడా సరిపోవని వ్యాఖ్యానించింది.

# ఖైదీల రెమిషన్ విడుదలలో విఫలమైన రాష్ట్రాలు

## ఐదు రాష్ట్రాలకు సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ, నవంబరు 13:** ఖైదీల ముందస్తు విడుదల (కమిషన్) విధానాలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైన ఐదు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు చివరి అవకాశం ఇచ్చింది. అస్సాం, హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు రెండు నెలల్లోగా ఈ విధానాలను సంపూర్ణంగా అమలు చేయాలని గురువారం గడువు విధించింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం.. బెయిల్, రెమిషన్ విధానాలకు సంబంధించిన సమస్యలపై సుమోటోగా విచారణ చేపట్టిన సుప్రీం స్ట్రాటజీ ఫర్ గ్రాంట్ ఆఫ్ బెయిల్ కేసులో ఈ ఆదేశాలు జారీ చేసింది. లిజ్ మాథ్యూ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ఈ ఐదు రాష్ట్రాలు తమ ముందస్తు విడుదల విధానాలను, నిబంధనలను ఇంకా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని గుర్తించింది. రాష్ట్ర ప్రభుత్వాల తరఫున చేసిన విజ్ఞప్తిని అంగీకరిస్తూ, చివరి అవకాశంగా, ఈ ఐదు రాష్ట్రాలు పూర్తిస్థాయిలో నిబంధనలు పాటించేందుకు ఈ ఉత్తర్వుల తేదీ నుంచి రెండు నెలల సమయం ఇస్తున్నామని ధర్మాసనం స్పష్టం చేసింది. అదే సమయంలో కేరళ పాక్షికంగానే నిబంధనలు అమలు చేసిందని పేర్కొన్న కోర్టు, ముందస్తు విడుదల అభ్యర్థనలను తిరస్కరించినప్పుడు కారణాలను తప్పనిసరిగా వెల్లడించేలా చట్టపరమైన సవరణ చేసేందుకు నాలుగు నెలల గడువు ఇచ్చింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలకమైన సూచన చేసింది. ఒక ఖైదీ ముందస్తు విడుదలకు అర్హత సాధించడానికి కనీసం ఆరు నెలల ముందే అతని కేసును రాష్ట్ర ప్రభుత్వాలు సమీక్షించాలని ఆదేశించింది. దీనివల్ల అర్హత పొందిన తర్వాత కూడా ఖైదీలు అనవసరంగా జైలులో గడపాల్సిన పరిస్థితిని నివారించవచ్చని అభిప్రాయపడింది. ఈ కేసులో మరో ముఖ్యమైన ఆదేశాన్ని సుప్రీంకోర్టు జారీ చేసింది. రెమిషన్ విధానాల అమలు పురోగతిని ఆయా రాష్ట్రాల హైకోర్టులు పర్యవేక్షించాలన్న లిజ్ మాథ్యూ సూచనను అంగీకరించింది. సంబంధిత హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు సుమోటోగా రిట్ పిటిషన్ నమోదు చేసి, ఆ తర్వాత ఒక డివిజన్ బెంచ్‌ను ఏర్పాటు చేసి రెమిషన్, ముందస్తు విడుదల విధానాల అమలును పర్యవేక్షించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.

# సైన్యాధ్యక్షుడికే సర్వాధికారాలు

## పాక్‌లో సైనిక పెత్తనానికి చట్టబద్ధత

**ఇస్లామాబాద్, నవంబరు 13:** పాకిస్థాన్ సైన్యాధ్యక్షుడికి అపరిమిత అధికారాలు కట్టబెడుతూ, అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు అధికారాలను పరిమితం చేస్తూ రూపొందించిన రాజ్యాంగ సవరణ బిల్లుకు పాక్ పార్లమెంటు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం దేశంలో ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కొత్త చట్టం ప్రకారం ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌ను "చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్" అనే నూతన పదవిలో నియమించనున్నారు. ఈ హోదాతో ఆయనకు ఆర్మీతో పాటు నౌకాదళం, వాయుసేనపై కూడా పూర్తిస్థాయి అధికారాలు లభిస్తాయి. త్రివిధ దళాలపై సైన్యాధిపతికి అధికారికంగా కమాండ్ ఇవ్వడం ఇదే తొలిసారి. అలాగే ఈ చట్టంలోని నిబంధనలు మరింత వివాదాస్పదంగా మారాయి. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా అసిమ్ మునీర్ తన ర్యాంకును కొనసాగిస్తారు. ఆయనకు జీవితకాలం పాటు చట్టపరమైన విచారణల నుంచి పూర్తిస్థాయి రక్షణ కల్పించనున్నారు.

# 43రోజుల షట్‌డౌన్ ముగింపు!

## ప్రభుత్వ ఫండింగ్ బిల్లుపై ట్రంప్ సంతకం



**వాషింగ్టన్, నవంబరు 13:** అగ్రరాజ్యం అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ముగిసింది. అమెరికా చరిత్రలోనే అత్యధికంగా 43 రోజుల పాటు కొనసాగిన ఈ షట్‌డౌన్‌కు ముగింపు పలుకుతూ.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం రాత్రి కీలకమైన ప్రభుత్వ ఫండింగ్ బిల్లుపై సంతకం చేశారు. రిపబ్లికన్ల ఆధ్వర్యంలో ఉన్న ప్రతినిధుల సభలో ఈ బిల్లుకు 222, 209 ఓట్ల తేడాతో ఆమోదం లభించిన కొద్ది గంటల్లోనే అధ్యక్షుడు ట్రంప్ సంతకం చేశారు. దీనికి మూడు రోజుల ముందే సెనేట్ కూడా ఆమోదముద్ర వేసింది. సుదీర్ఘ ప్రభుత్వ ప్రతిష్టంభన ముగియడంతో ట్రంప్ వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో రిపబ్లికన్ల సమక్షంలో మాట్లాడుతూ మేము ఎన్నటికీ బలవంతపు వసూళ్లకు లొంగిపోమనే స్పష్టమైన సందేశాన్ని పంపిస్తున్నామని వ్యాఖ్యానించారు. ట్రంప్ ప్రకటనతో అక్కడి రిపబ్లికన్ చట్టసభ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఫెడరల్ నిధులకు సంబంధించిన బిల్లుకు సెనేట్‌లో ఆమోదం దక్కకపోవడంతో సెప్టెంబర్ 30వ తేదీ అర్ధరాత్రి నుంచి ప్రభుత్వ షట్‌డౌన్ మొదలైంది. డెమొక్రాట్లు తమ వైఖరిని మార్చుకోకపోవడంతో రిపబ్లికన్లకు కంట్రోల్ ఉన్నా సెనేట్‌లో బిల్లును పాస్ చేయించుకోలేకపోయారు. దీంతో నిరవధికంగా ప్రభుత్వ షట్‌డౌన్ ప్రకటిస్తున్నట్లు వైట్‌హౌస్ తెలియజేసింది. ఈ రికార్డుస్థాయి షట్‌డౌన్ కారణంగా లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. షట్‌డౌన్ సమయంలో జీతం లేకుండా పని చేసిన ఫెడరల్ ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొన్నారు. విమానయాన రంగంపై ప్రభావం తీవ్రంగా పడింది.

14-11Pg6exHMNWJQE.qxd:14-11Pg6exHMNWJQE.qxd 1/1/02 6:56 AM Page 1



# పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు తైవాన్ సుముఖం

## సీఎం చంద్రబాబుతో తైవాన్ ప్రతినిధి బృందం భేటీ



**విశాఖ, నవంబరు 13:** తైవాన్ కంపెనీల పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పెట్టుబడులు, పరిశ్రమలకు అత్యంత అనుకూల రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతున్నామని తైవాన్ ప్రతినిధి బృందానికి సీఎం తెలిపారు. పెట్టుబడుల సదస్సులో భాగంగా భారత్ లో తైపీ ఎకనామిక్ అండ్ కల్చర్ సెంటర్ ప్రతినిధి, రాయబారి ముమిన్ చెన్ నేతృత్వంలోని తైవాన్ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. వివిధ రంగాల్లో వచ్చే ప్రాజెక్టులకు అనుకూలంగా ఏపీలో పారిశ్రామిక కారిడార్లను తీర్చిదిద్దుతున్నామని సీఎం తైవాన్ బృందానికి వివరించారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులు, ప్రపంచస్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. తైవాన్ కంపెనీలు ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఈవీ బ్యాటరీ తదితర రంగాల్లో ఏపీతో కలిసి పని చేయాలని సీఎం తైవాన్ కంపెనీలను ఆహ్వానించారు. ఇండో తైవాన్ ఇండస్ట్రియల్ పార్క్ ను కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్టు తైవాన్ ప్రతినిధి బృందం తెలిపింది. అలీజియన్స్ గ్రూప్ రూ.400 కోట్ల వ్యయంతో ఈ పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమని ముఖ్యమంత్రికి తెలిపింది. పాద రక్షల తయారీ కంపెనీ పౌ చెన్ గ్రూప్ ఫుట్ వేర్ యూనిట్ ను కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఓర్వకల్లులో ఇమేజ్ సెన్సార్లను ఉత్పత్తి చేసేందుకు తైవాన్ కు చెందిన క్రియేటివ్ సెన్సార్ ఇంక్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసింది. సెమీకండక్టర్ మిషన్ కింద ప్రోత్సాహకాలు అందించేందుకు సహకరించాలని కోరింది. ఓర్వకల్లు సమీపంలోనే ఇజౌల్ ఇండియా జాయింట్ వెంచర్ సంస్థ అడ్వాన్స్ బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటుకు కూడా ముందుకు వచ్చింది. 2.2 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 23 గిగావాట్ల సామర్ధంతో సాలిడ్ స్టేట్ బ్యాటరీ, కాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ యూనిట్ ను ఏర్పాటు చేయనున్నట్టు సంస్థ ప్రతిపాదించింది. వీటికి సంబంధించి సీఎం చంద్రబాబు సమక్షంలో తైవాన్ కంపెనీల ప్రతినిధులు ఈడీబీ ఒప్పందాలు చేసుకున్నారు. తైవాన్ కంపెనీలు ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక పార్కుకు భూములు కేటాయిస్తామని సీఎం స్పష్టం చేశారు. పారిశ్రామిక పార్కులకు వివిధ రహదారులను అనుసంధానిస్తామని పేర్కొన్నారు. కర్ణాటక, ఏపీ, తమిళనాడు రీజియన్లను కలుపుతూ ఈ రహదారి మార్గాలు ఉన్నాయని తైవాన్ ప్రతినిధులకు వివరించారు. ఇండియా సెమీ కండక్టర్ మిషన్ పాలసీలో భాగంగా ప్రోత్సాహకాలకు సంబంధించిన నిర్ణయాలు త్వరలోనే కేంద్రం విడుదల చేస్తుందని ముఖ్యమంత్రి వివరించారు.

# 4 గిగావాట్ల విద్యుదుత్పత్తికి హీరో గ్రూప్ ఎంఒయు

## ఎపిలో రూ.15వేల కోట్ల పెట్టుబడులు - అనకాపల్లి జిల్లాలో టాయ్‌పార్క్

## - రామాయపట్నం పోర్టు వద్ద ఫర్నిచర్ క్లస్టర్ సిటీ!



**విశాఖపట్నం, నవంబరు 13:** 4 గిగావాట్ల పునరుద్పాతక విద్యుత్ రంగంలో పెట్టుబడులకు హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. రూ.15 వేల కోట్ల వ్యయంతో అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో ఈ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ ముందుకు వచ్చింది. ఆ సంస్థ సీఎండీ రాహుల్ ముంజాల్ గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. సీఎం సమక్షంలో ఈ పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ ఈడీబీ ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సీఎండీకి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. గ్రీన్ ఎనర్జీ, హైబ్రిడ్ సొల్యూషన్స్ రంగాల్లోనూ పెట్టుబడులతో ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరారు. డెడికేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ పార్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. మరోవైపు రామాయపట్నం వద్ద అత్యాధునిక ఫర్నిచర్ తయారీ ప్లాంట్ ఏర్పాటుకు స్వీడన్ కు చెందిన జూల్ గ్రూప్ ముందుకు వచ్చింది. ఆ సంస్థ ఫౌండర్ సీఈఓ టామ్ ఓలాండర్ ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. రూ.300 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయనున్నామని జూల్ సంస్థ తెలిపింది. నార్వే, స్వీడన్ల నుంచి భారీ దుంగలను దిగుమతి చేసుకుని డోర్లు, విండోలు లాంటి ఉత్పత్తులతో పాటు ప్రీ ఫ్యాబ్రికేషన్ విధానంలో ఇళ్లను కూడా రూపొందిస్తామని జూల్ సీఈఓ టామ్ ఓలాండర్ సీఎం చంద్రబాబుకు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి రామాయపట్నం పోర్టు సమీపంలో 500 ఎకరాల్లో ఫర్నిచర్ క్లస్టర్ సిటీ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అమరావతి నగరంతో పాటు రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని సీఎం వెల్లడించారు. అనంతరం ప్రముఖ ఆటబొమ్మల తయారీ సంస్థ పాల్స్ ప్లష్ టాయ్స్ సంస్థ అధ్యక్షుడు అజయ్ సిన్హా ముఖ్యమంత్రిని కలిసి అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద టాయ్ పార్క్ ఏర్పాటుపై చర్చించారు. చైనా తరహాలో ఆట బొమ్మల తయారీకి సంబంధించిన ఎకోసిస్టంను తయారు చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం బొమ్మల తయారీలో స్థానికంగా ఉన్న మహిళలకు ఉపాధి కల్పించాలని సీఎం ఆ సంస్థ ప్రతినిధుల్ని కోరారు.



# క్రెడిట్ చోరీ స్కీం చాలా బాగుంది

## మాజీ సిఎం జగన్

**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సిఎం చంద్రబాబు కథ, స్క్రీన్, ప్లే, దర్శకత్వంలో విజయవంతంగా నడుస్తున్న "క్రెడిట్ చోరీ స్కీం" చాలా బాగుందని వైఎస్ జగన్ విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వడానికి ఈ 18 నెలల కాలంలో ఒక్క గజం స్థలం కూడా సేకరించలేదని, ఒక్క సెంటు స్థలం కూడా ఎవరికీ ఇవ్వలేదని మండిపడ్డారు. ఇళ్ళ కోసం ఒక్కపైసా కూడా ఖర్చు చేయలేదని, ఒక్కరికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలోనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను చూపిస్తూ "ఇళ్లన్నీ మేమే కట్టేశాం" అంటూ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్న "క్రెడిట్ చోరీ స్కీం" హేయంగా ఉందని పేర్కొన్నారు. తాము ప్రారంభించామని చెప్పుకుంటున్న 3,00,092 ఇళ్లలో ఒక్క ఇంటిపట్టా కూడా చంద్రబాబు ప్రభుత్వం ఇవ్వలేదని, ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయించ లేదని తెలిపారు. ఆ 3,00,092 ఇళ్లలో 1,40,010 ఇళ్లు తమ హయాంలోనే పూర్తయ్యే దశలో ఉన్నవేనని జగన్ పేర్కొన్నారు. మరో 87,380 ఇళ్లు శ్లాబ్ లెవల్ వరకూ గత ప్రభుత్వ హయాంలోనే కట్టించినవేనని తెలిపారు. ఇవికాక అక్టోబరు 12, 2023న ఒకేసారి 7,43,396 ఇళ్లలో ఒకేరోజు గృహప్రవేశాలతో గత ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు.



# వేడుకగా అంతర్జాతీయ సాంస్కృతిక నృత్యవాహిని

**తిరుపతి,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** మూడురోజులుపాటు తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో జరిగే అంతర్జాతీయ నృత్యవాహిని గురువారం ఉదయం వేడుకగా ఆరంభమైంది. ప్రపంచ నృత్య సంప్రదాయాల సమ్మేళనం, కళద్వారా ఐక్యతను చాటిచెప్పేలా ఈ కార్యక్రమాలు ఉంటాయి. తిరుపతిలో నృత్యవాహిని అంతర్జాతీయ సాంస్కృతిక మార్పిడి నృత్య మహోత్సవం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో మొదలైంది. ముఖ్యఅతిధిగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ, మైసూరు విశ్వవిద్యాలయం ఆచార్య కె.శీల శ్రీధర్, వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.రజని, కన్వీనర్ ఆచార్య పి.విజయలక్ష్మి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ హిమబిందు హాజరయాయ్యరు. నృత్యం యొక్క ప్రాముఖ్యతను, వివిధ డాన్స్ ఫార్మ్స్, అందరి జీవితాల్లో ఒక భాగంగా మారిందన్నారు. నృత్య వారసత్వాన్ని సంరక్షించడ, పునరుద్దరించడం, కొత్త నృత్యరూపాయాలను ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

# పరకామణి విచారణలో అనూహ్య ట్విస్ట్ !

### విచారణపేరుతో వేధించకుండా ఆదేశాలివ్వాలని రవికుమార్ హైకోర్టులోపిటిషన్

### - 'పెద్ద'ల పాత్రపై తేల్చేందుకు సిఐడి రంగం సిద్ధం

**తిరుపతి,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణి భవనంలో 2023 ఏప్రిల్‌లో జరిగిన విదేశీ కరెన్సీ చోరీ కేసు వ్యవహారంలో లోతైన దర్యాప్తు చేపట్టిన సిఐడి బృందం విచారణ వేగవంతం చేస్తోంది. ఇప్పటికే దర్యాప్తులో దిగిన సిఐడి అధికారులు ఎనిమిదిరోజుల్లో సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్, ఎస్పీలు, డిఎస్పీలు బృందం అన్ని కోణాల్లో నిందితుడు రవికుమార్‌ను, అతని కుటుంబసభ్యులను, గత పోలీస్ అధికారులు ఇద్దరు సిఐలు, ఒక ఎస్ఐని, విజిలెన్స్ గత విజిఒను ,పరకామణి డిప్యూటీ ఇఒ, సూపరింటెండెంట్, కొందరు ఉద్యోగులను విచారణ చేసింది. విచారణలో పరకామణిలో 920 అమెరికన్ డాలర్లు చోరీ చేయడం, తదుపరి పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది. అయితే నిందిడుతు రవికుమార్‌ను అరెస్ట్ చేయకుండా అప్పట్లో టిటిడి బోర్డు పెద్దలు, టిటిడిలో ఓ కీలక అధికారి, సివిఎస్ఒ, ఓ పోలీస్ అధికారి, కొందరు పోలీసు అధికారులు కలసి 41ఎ నోటీసులు ఇప్పించడం,చివరకు కేసులో లోక్‌అదాలత్‌తో రాజీచేయించడం. పర్యవసానంగా శ్రీవారి కానుకగా 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను రవికుమార్‌నుండి టిటిడికి ఇప్పించడం జరిగిపోయింది. సిఐడి లోతైన దర్యాప్తులో భాగంగా రవికుమార్‌ఆస్తులు పై నిఘా ఉంచి వాటికి సంబంధించిన దస్తావేజులు,ఆస్తుల రికార్డులను రాబట్టే ప్రయత్నంలో ముందుకు కదులుతున్నారు. ఇదే సమయంలో టిటిడి పరకామణి చోరీ కేసులో సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలను డివిజన్ బెంచ్‌లో రవికుమార్ గురువారం సవాల్‌చేశాడు. ఆయన తరపున న్యాయవాది దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌పై ప్రధనా న్యాయమూర్తి బెంచ్ విచారణ జరిపింది. ఈ అంశంపై దాఖలైన పిటిషన్‌ను పిల్‌తో కలసి విచారణ చేస్తామని ధర్మాసనం తెలిపింది. అయితే లోక్‌అదాలత్‌తో రాజీఅయిన కేసులో మళ్లీ విచారణ పేరుతో పిటిషనర్‌ను ఇబ్బందిపెడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్ళారు. విచారణ పేరుతో సిఐడి అధికారులు వేధించకుండా ఆదేశాలు ఇవ్వాలని న్యాయవాది కోరారు.

### నకిలీ మద్యం కేసును సిబిఐకి అప్పగించాలన్న వ్యాజ్యంపై హైకోర్టు విచారణ

### - కౌంటర్ దాఖలు చేయమని ప్రభుత్వానికి ఆదేశాలు

**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసును సిబీఐతో విచారణ జరిపించాలని కోరుతూ మాజీ మంత్రి జోగి రమేష్ ఏపీ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై ఇవాళ విచారణ చేపట్టిన హైకోర్టు ఈ నెల 26 లోపు కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ ప్రభుత్వం,హోం శాఖ,డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది. విచారణ సందర్భంగా జోగి రమేష్ తరపున మాజీ అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. నకిలీ మద్యం కేసులో సిట్ విచారణ రాష్ట్ర ప్రభుత్వ కనుసన్నల్లో దారి తప్పుతోందని ఆరోపించారు. సిబిఐ విచారణ కోరుతూ పిటీషన్ వేసిన వ్యక్తినే నిందితునిగా అక్రమంగా అరెస్ట్ చేశారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు...సిట్ విచారణ ఎలా జరుగుతోంది? సీబీఐకి కేసు అప్పగించాలా?అనే అంశాలపై కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# స్త్రీ శక్తి పథకానికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం

**విజయవాడ నవంబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం పటిష్టాత్మకంగా చేపట్టిన స్త్రీ శక్తి పథకానికి నిధులు మంజూరయ్యాయి. రూ.400 కోట్ల అదనపు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేలా ఏపీ ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఆగస్టు 15 నుంచి ఈ పథకం అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి అక్టోబర్ వరకు పథకానికి అయ్యే ఖర్చును ప్రభుత్వం ఆర్టీసికి చెల్లించింది. ఈ మేరకు రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. నిధులు విడుదలపై ఆర్టీసి ఉద్యోగ సంఘాలు,కార్మిక పరిషత్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసి ఎన్ఎంయూ నేతలు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

# తిరుమల సమాచారం

## మరింత నాణ్యతతో బియ్యం సరఫరా చేయాలి

### - 60:40 నిష్పత్తిలో రైస్‌మిల్లర్లు బియ్యం సరఫరా

### - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,నవంబర్ 13ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల్లోని రైస్‌మిల్లర్లు 60:40 నిష్పత్తిలో రైస్‌మిల్లర్లు బియ్యం సరఫరా చేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. రైస్‌మిల్లర్లు సరపరా చేసిన బియ్యం శాంపిల్స్ తీసుకుని ఉడికించిన తరువాత క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే అన్నప్రసాద వినియోగానికి అనుమతించాలని అన్నప్రసాదం విభాగం అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. మిల్లర్లు కూడా బియ్యం సరఫరాపై నెలవారీ షెడ్యూల్ టిటిడి అధికారులకు అందజేయాలని, తద్వారా అధికారులు భక్తుల అవసరాల మేరకు ప్రణాళికాబద్దమైన ఏర్పాట్లు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అన్నప్రసాదాలకు నాణ్యమైన బియ్యం సరఫరాకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని రైస్‌మిల్లర్లతో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సమావేశమయ్యారు. తిరుమలలో అన్నప్రసాదాల తయారీకి మరింత నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని కోరారు. ఏపి,తెలంగాణ రైస్‌మిల్లర్ల అసోసియేషన్ పర్యవేక్షణలో నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా టిటిడికి బియ్యం సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనివల్ల రుచికరమైన అన్నప్రసాదాలు అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. టిటిడిలో ప్రతిరోజూ తిరుమల, తిరుచానూరులో పాటు ఇతరస్థానిక ఆలయాల్లో ప్రసాదాల తయారీకి 20వేల కిలోల బియ్యం వినియోగమవుతుందన్నారు. ప్రతినెలా రైస్‌మిల్లర్లతో వర్చువల్ సమావేశం, మూడునెలలకోసారి నేరుగా సమావేశం నిర్వహించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. శ్రీవారి సేవకుల ద్వారా ప్రతినెలా అన్నప్రసాదం నాణ్యతపై సర్వేచేసి, భక్తుల అభిప్రాయాలను అనుసరించి బియ్యం నాణ్యత పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ రాజేంద్ర, వేర్‌హౌజ్ డిప్యూటీ ఇఒ పద్మావతి, ప్రొక్యూర్‌మెంట్ విభాగాధిపతి ఉమాశంకర్, శ్రీవారి ఆలయ పోటు ఎఇఒమునిరత్నం, క్యాటరింగ్ ప్రత్యేక అదికారి శాస్త్రి పాల్గొన్నారు.

## శ్రీవారి ఆశీస్సులందరిపై ఉండాలి :బిజెపి చీఫ్ మాధవ్



**తిరుమల,నవంబర్ 13ప్రభాత వార్తప్రతినిధి:** కలియు గప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దివ్యఆశీస్సులు ప్రజలంద రిపై ఉండాలని, నేత్రదర్శనం అద్భుతంగా జరిగిందని రాష్ట్ర బిజెపి చీఫ్ మాధవ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం, దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, ప్రజల కోసం అన్ని రాజకీయపార్టీలు కూడా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. భగవంతుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన తెలిపారు. గురువారం ఉదయం బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, రాష్ట్రనేతలు భానుప్రకాశ్‌రెడ్డి, కోలా ఆనంద్,రమేశ్‌నాయుడుతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. ఆలయ అధికారులుస్వాగతం పలికారు. ఆలయంలోపల ధ్వజస్తంభానికి నమస్కరించి శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అందరిపై శ్రీవారి ఆశీస్సులుండాలి : ప్రముఖులు



**తిరుమల,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల ప్రజలపై తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులుండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఎంఎల్ఎ విష్ణువర్ధన్‌రాజు,తెలంగాణ ఎంఎల్ఎ సునీతాలక్ష్మారెడ్డిలు తెలిపారు. గురువారం ఉదయం వేర్వేరుగా ఆలయం లోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భగవంతుని ఆశీస్సులతో రాష్ట్రం మరింతగా అభివృద్ధిచెందాలి : మంత్రి పార్థసారధి



**తిరుమల,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం భగవంతుడు కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అన్ని విధాలా మరింతగా అభివద్ది చెందాలని వేడుకున్నట్లు రాష్ట్రసమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మూడులక్షల గృహాలకు గృహప్రవేశం చేయడం జరిగిందన్నారు. ఈ గృహవాసుందరినీ భగవంతుడు చల్లగా చూడాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రప్రజల సంక్షేమం కోసం పెట్టుబడులు సమకూర్చడం, ప్రతి ఒక్కరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రతి ఇంటినుండి ఒక పారిశ్రామికవేత్తను తయారుచేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

ఐటి ,విద్యశాఖమంత్రి నారాలోకేశ్ కూడా ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించి మన రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళేందుకు కృషి చేస్తున్నారని మంత్రి పార్థసారధి తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో మంత్రి ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తెలుగు రాష్ట్రాలనుండి శబరిమలైకి మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,నవంబర్ 13, ప్రభాత వార్త:** తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలైకు వెళ్ళే యాత్రికుల సౌకర్యార్థం రైల్వేశాఖ మరికొన్ని ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. చర్లపల్లి నుంచి కొల్లాం వెళ్ళే నంబర్ 07113 రైలు ఈనెల 18 నుంచి జనవరి 13 వరకు ప్రతి మంగళవారం చర్లపల్లి నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి చర్లపల్లి వెళ్ళే నంబర్ 07114 రైలు ఈనెల 20 నుంచి జనవరి 15 వరకు ప్రతి గురువారం కొల్లాం నుంచి బయలుదేరుతుంది. ఈరైళ్లు మార్గమధ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని సికింద్రాబాద్,బేగంపేట్,లింగంపల్లి, శంకరపల్లి, వికారాబాద్, తాండూరు, సేడం, మల్ ఖైడ్ రోడ్, యాద్గీర్,క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల,కడప, రాజంపేట, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు లతోపాటు, తమిళనాడు,కేరళ రాష్ట్రంలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

నాందేడ్ నుంచి కొల్లాం వెళ్ళే నంబర్ 07111రైలు ఈనెల 20 నుంచి జనవరి 15 వరకు ప్రతి గురువారం నాందేడ్ నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి నాందేడ్ వెళ్ళే నంబర్ 07112 రైలు ఈనెల 22 నుంచి జనవరి 17 వరకు ప్రతి శనివారం కొల్లాం నుంచి బయలుదేరుతుంది. మార్గమధ్యంలో

ఈ రైళ్లు దక్షిణ మధ్య రైల్వేలోని ముద్ ఖేడ్, ధర్మబాద్, బాసర, నిజామాబాద్, కామారెడ్డి, మెడ్చల్,బోలారం, కాచిగూడ,షాద్ నగర్,జడ్చర్ల, మహబూబ్ నగర్,వనపర్తి రోడ్, గద్వాల,కర్నూలు,డోన్, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడవ, రాజంపేట, రేణిగుంట,తిరుపతి,చిత్తూరు లతోపాటు తమిళనాడు, కేరళ రాష్ట్రాలలోని అన్ని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

# రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మార్చాలనేది ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ,నవంబరు 13,పభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రాధాన్యతరంగాలకు అవసరమైన అన్ని నిధులను ప్రణాళికా యుతంగా ఏర్పాటు చేసుకోవాలని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు.ఆయా రంగానికి కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ నిర్దేశిత ప్రాజెక్టులను పూర్తి చేసుకుందామన్నారు.రాయలసీమ హార్డికల్చర్ హబ్‌గా మార్చాలనేది ప్రభుత్వ లక్ష్యం.ఇందుకు ఎంత నిధులు అవసరమవుతాయి? కేంద్ర పథకాలు వేటి నుంచి నిధులు సమీకరించే ఆస్కారం ఉందో పక్కా ప్రణాళిక రూపొందించాలని ఉద్యానశాఖ ఉన్నతాధికారులకు మంత్రి సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాధాన్య ప్రాజెక్టులు,పనులకు ఇంకా ఎన్ని నిధులు కావాలి? ఎలా సమీకరించాలి....అనే అంశాలపై రాష్ట్ర ఆర్థిక శాఖ దృష్టి సారించింది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బుధవారం జలవనరుల శాఖ,పంచాయితీ రాజ్,రాయలసీమ హార్టికల్చర్,రహదారులు భవనాల శాఠఖ ముఖ్య కార్యదర్శులు,ప్రత్యేక ప్రధాన కార్యాదర్శులతో వరుస సమీక్షలు



నిర్వహించారు. ప్రాధాన్య అంశాలపై ఖర్చులు, చెల్లింపులు, బకాయిలు, నవంబరుతో సహా రాబోయే 5 నెలల్లో ఆయా శాఖలకు ఇంకా ఎన్ని నిధులు అవసరం, ఎలా సమకూర్చుకోవాలి...అనే అంశాలపై ఆర్థిక శాఖ ప్రణాళికకు అనుగుణంగా సమావేశంపై దృష్టిసారించింది. జలవనరుల శాఖలో పోలవరం ప్రాజెక్టుకు తాజాగా ఇచ్చిన రూ.1000 కోట్ల ఖర్చుతో పాటు వెలిగొండ,హంద్రీనీవా,గాలేరు నగరి,పోలవరం ఎడమ కాలువ వంటి వాటికి నిధులు అవసరమవుతాయో ఆర్థిక శాఖ అధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. కేంద్రం పోలవరం ప్రాజెక్టుకు అడ్డాన్సుగా నిధులు ఇస్తోంది. వాటిలో 75% ఖర్చు చేస్తే మళ్ళీ ఇచ్చేందుకు వీలుగా కేంద్ర ఆదేశాఆదేశాలున్నాయి. కిందటి ఆర్థిక సంవత్సరం ఇచ్చిన నిధుల్లో ఇంకా రూ.2,177.47 కోట్లు ఖర్చు చేయాలి. వాటిలోని రూ.100 కోట్లకే పోలవరం సింగిల్ నోడల్ ఖాతాకు ఆర్థిక శాఖ బదిలీ చేసింది. ఇందుకు జలవనరుల శాఖ ప్రస్తుతం రూ.1300 కోట్లకు బిల్లులు స్దిదం చేసింది. ఈ చెల్లింపుల ప్రక్రియ పూర్తయితే మరో విడత నిధులకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపేందుకు వీలుంటుంది. జలజీవన్ మిషన్ కార్యక్రమాన్ని పొడిగించేందుకు కేంద్రం అంగీకరించినా లిఖితపూర్వక ఆదేశాలు రాలేదు. వైకాపా హయాంలో రూ.4000 కోట్లే ఖర్చు పెట్టారు. ఈ పథకం కింద మరో రూ.23000 కోట్లు అవసరం...నిధుల సమీకరణకు రూ.10 వేల కోట్ల జాతీయ,మౌలిక సదుపాయాల అభివృద్ధి బ్యాంకు నుంచి రూ.10 వేల కోట్లు రుణం తీసుకొచ్చే ప్రతిపాదన కొలిక్కి వస్తోందని పంచాయితీరాజ్ అధికారులు మంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. ఆర్థికశాఖ,రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు అవసరమని చెప్పారు.గ్రామీణ రహదారులకు రూ.2వేల కోట్లు అవరసరం. ఈ నిధులు ఎలా సమీకరించాలనే చర్చ జరిగింది.



ప్లాంటును వ్యతిరేకించాలని సమావేశమైన గ్రామస్తులు

## నగరపాలెంలో బ్రూవరీస్ ప్లాంట్ వద్దు

రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), నవంబరు 13 ప్రభాతవార్త: శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలంలోని రణస్థలం పంచాయతీ పరిధిలో నగరపాలెం సమీపంలో బ్రేవరీస్ ప్లాంట్ను ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో గురువారం గ్రామస్థులంతా సమావేశమయ్యారు. బ్రేవరీస్ ప్లాంట్ ఏర్పాటును గ్రామస్థులంతా ఏకమై అడ్డుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించుకున్నారు. వ్యవసాయ భూముల్లో ప్లాంటును ఏర్పాటు చేస్తే రైతులంతా తీవ్రంగా నష్టపోతారని, అలాగే ప్లాంటుకు అవసరమైన జలాల సేకరణకై నిర్వాహకులు 250 నుంచి 300అడుగుల లోతు వరకు బోర్లు వేశారని, దీంతో భూగర్భ జలాలు ఇంకి వ్యవసాయానికి నీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. ప్లాంటు ఏర్పాటుతో ఈ ప్రాంతంలో భూములన్నీ కలుషితమై వ్యవసాయానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఎట్టి పరిస్థితిలోనూ ప్లాంటు ఏర్పాటు ఒప్పుకోవద్దని నిర్ణయించుకున్నారు. ఈ సమావేశంలో కరిమజ్జి మల్లేశ్వరరావు, చందక రమణ, మజ్జి రమేష్, కరిమజ్జి భాస్కరరావులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. బ్రేవరీస్ ప్లాంట్ను వ్యతిరేకిస్తూ నగరపాలెం గ్రామస్తులు ఈ ప్లాంటును వారి గ్రామ సమీపంలో ఏర్పాటు చేయవద్దని జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్కు ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు.

## ఆరోపణలు రుజువు చేయండి



విజయవాడ, నవంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి: పవన్ కల్యాణ్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూఆక్రమణకు పాల్పడ్డారన్న అభియోగాలను నిరూపించాలని వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి డిమాండ్ చేశారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూములు ఆక్రమించారంటూ పవన్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి తూర్పు కనుమల పరిధిలోని మంగళం పేటలో అటవీ భూములను ఆక్రమించారని ఆరోపిస్తూ డిప్యూటీ సీఎం పవన్ హెలికాప్టర్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ భూ కబ్జాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమగ్ర విచారణ జరిపించాలని కూడా ఆయన కోరారు. పవన్ కల్యాణ్ ఆరోపణలపై పెద్దిరెడ్డి కుమారుడు, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. "పవన్ కల్యాణ్ గారూ, గతంలో ఎర్రచందనం విషయంలో మీరు చేసిన వ్యాఖ్యలు గుర్తున్నాయా? ఇప్పుడు హెలికాప్టర్లో నుంచి మీరు చూపించిన భూమి మా చట్టబద్ధమైన సొత్తు. ఆ భూమిని మేము 2000 సంవత్సరంలోనే కొనుగోలు చేశాం" అని మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. తమపై చేసిన ఆరోపణలు నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పిపిపి పద్ధతిలో మెడికల్ కాలేజీలొద్దు

విజయవాడ, నవంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పబ్లిక్ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పీపీపీ) పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తెలిపారు. ఇది పీపీపీ కాదని, పీపీపీ (బిలియనీర్ల ప్రోగ్రామ్) అని ఆయన ఆరోపించారు. మెడికల్ కాలేజీలను నారాయణ కొన్నా, మరెవరు కొనుగోలు చేసినా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ఈ విషయమై తాను హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశానని తెలిపారు. తన పిల్ హైకోర్టులో కొట్టివేతకు గురికాలేదని, ఒకవేళ అలా జరిగినా సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని స్పష్టం చేశారు. "జగన్ నన్ను ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదు, చంద్రబాబు ఇంకా నా ఆశీస్సులు తీసుకోవడం లేదు" అని పాల్ వ్యాఖ్యానించారు.

## బౌండరీలతో బాలక్రిష్ణ విజృంభణ



గుంతకల్లు రైల్వే, నవంబరు 13 ప్రభాతవార్త: అద్భుతమైన తన మెరుపు బ్యాటింగ్తో ప్రత్యర్థి బౌలర్లు విసిరిన బంతులను ఫోర్లు, సిక్స్లు బాది స్టేడియం బయటకు పరిగెత్తించాడు బాలక్రిష్ణ. స్థానిక రైల్వే స్పోర్ట్స్ స్టేడియంలో జరుగుతున్న వార్షిక ఇంటర్ డివిజనల్ క్రీడా పోటీలో భాగంగా గురువారం సాయంత్రం జరిగిన మూడో రౌండ్ మ్యాచ్లో టిఆర్ఎస్/ రన్నింగ్ జట్టు 97 పరుగులతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టిఆర్ఎస్/ రన్నింగ్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 217 పరుగుల లక్ష్యాన్ని ప్రత్యర్థి జట్టుపై ఉంచింది. భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆకౌంట్స్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 120 పరుగులు చేసింది. మూడు రోజులుగా జరుగుతున్న ఈ పోటీలలో రెండు మ్యాచ్లలో గెలుపొంది టిఆర్ఎస్/ రన్నింగ్ జట్టు ప్రథమ స్థానంలో ఉంది. టిఆర్ఎస్/ రన్నింగ్ జట్టులో వికెట్ కీపర్ అమిత్ 59 బంతుల్లో 8 సిక్సర్లు, 12 ఫోర్లతో 118 పరుగులు చేసి ఇన్నింగ్స్లో రికార్డుగా నిలిచాడు.

## ఐసర్లో సైన్స్ అకాడమి సమావేశాలు



శ్రీకాళహస్తి, నవంబరు 13 ప్రభాతవార్త: శ్రీకాళహస్తికి సమీపంలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ రిసెర్చ్ విద్యాసంస్థల సారధ్యంలో పాతికేళ్ళ తరువాత విభజన ఆంధ్ర ప్రదేశ్లో ప్రతిష్టాత్మకంగా మొదటి సారి నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ అమిత్కుమార్ తెలిపారు. 25 సంవత్సరాల సుధీర్ఘ విరామం తరువాత ఏపిలో ప్రతిష్టాత్మక సైన్స్ అకాడమి సమావేశాలు ఆంధ్ర రాష్ట్రంలో నిర్వహించటం గర్వంగా ఉందన్నారు. ఐసర్ విద్యాసంస్థలో ఈ నెల 14 నుంచి 16 వరకు ఇండియన్ ఆకాడమీ ఆఫ్ సైన్స్ ఆఫ్ సైన్సెస్ 91వ వార్షికోత్సవం నిర్వహించుటకు అవకాశం లభించిందన్నారు. ఈ సమావేశాల ద్వారా సైన్స్ టెక్నాలజీ ఫలాలను సమాజానికి అందించే విధంగా కృషి జరుగుతుందని అమిత్ కుమార్ పత్రా వివరించారు. దేశ విదేశాల నుంచి 150 మంది శాస్త్రవేత్తలు ప్రొఫెసర్లు వస్తున్నారని వివరించారు. దేశ వ్యాప్తంగా సుమారు 1050 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశాల్లో సైన్స్ టెక్నాలజీ, ఎనర్జీ టెక్నాలజీ, మ్యానుప్యాక్చరింగ్ అంశాలకు సంబంధించి విస్తృత స్థాయి చర్చలు నిర్వహించి ఆధునిక టెక్నాలజీ విస్తృమైన చర్చలు నిర్వహించి ఆధునిక టెక్నాలజీ పరిశోధనలకు ఈ సమావేశాలు దోహదపడతాయని వివరించారు. ఈ మీడియా సమావేశంలో ఐసర్ రిజిస్ట్రార్ ఇందిర్ప్రీతిసింగ్ కోహ్లి, ప్రొఫెసర్లు ఎన్ఏఆర్ఎల్ డైరెక్టర్ అమిత్ కుమార్, ఎస్వి యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ నరసింగారావు, తిరుపతి ఐఐటి ప్రొఫేసర్ అరుణ్, ఇతర ప్రొఫేసర్లు రాఘవన్, గోపాల్ రఘునందన్, హేమలత, బలరాం, ఇందిరా ప్రీతి, సిద్ధి దత్త పాల్గొన్నారు.

# సదస్సుకు ముందే భారీగా ఎంఓయులు

## ఒక్క రోజులోనే 5 రంగాల్లో 35 ఎంఓయూలు

- రూ. 3.65 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.26 లక్షల మందికి ఉద్యోగాలు
- ఇంధన శాఖలోనే రూ. 2.65 లక్షల కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చిన సంస్థలు
- ఎపిని విడిచి వెళ్లిన కంపెనీలను తిరిగి తెచ్చిన కూటమి ప్రభుత్వం
- పారిశ్రామిక రంగానికి ఎపి ఇస్తున్న సహకారానికి కంపెనీల నుంచి కితాబులు
- ప్రభుత్వం చేపట్టే అన్నక్యాంటీన్లకు విరాళాలు
- వేగమే వేదంగా పెట్టుబడుల సాధనకు కృషి: ముఖ్యమంత్రి
- రోజంతా 15కు పైగా సమావేశాల్లో పాల్గొన్న సిఎం చంద్రబాబు




విశాఖపట్నం, నవంబరు 13 ప్రభాతవార్త: పెట్టుబడులు ఆకర్షించడంలో రాష్ట్రాన్ని నెంబర్ 1 స్థానంలో నిలపడమే ధ్యేయంగా పని చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ మేరకు వేగమే వేదంగా పెట్టుబడుల సాధనకు కృషి చేస్తున్నామని చెప్పారు. విశాఖపట్నంలో పెట్టుబడుల సదస్సుకు ముందు రోజు గురువారం జరిగిన వివిధ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు సుమారు 15కు పైగా సమావేశాల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన వారితో వరుస భేటీలు నిర్వహించారు. అలాగే తైవాన్, ఇటలీ వంటి దేశాల రాయబారులతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులకున్న అవకాశాలను వివరించారు. ఏయే ప్రాంతంలో ఏయే రంగానికి తాము ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించడంతోపాటు... ఆయా ప్రాంతాల్లో ఉన్న పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం ఏ విధంగా ఉంది... అక్కడ కనెక్టివిటీ ఏ విధంగా అభివృద్ధి చేశాం అనే విషయాలను వివిధ పారిశ్రామిక వేత్తలకు ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే తైవాన్, ఇటలీ దేశాలకు చెందిన పరిశ్రమలను ఏపీలో పెట్టుబడులు పెట్టేలా చూడాలని ఆ దేశాల రాయబారులను ముఖ్యమంత్రి కోరారు. ఇక వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు సంస్థలు ముందుకు రావడంతో పాటు... ప్రతిపాదనలతో వచ్చిన కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. ఈ మేరకు రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేలా వివిధ కంపెనీలు ముందుకు వచ్చాయి. మొత్తంగా 35 ఎంఓయూలను ఒక్క రోజులోనే ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకుంది. ఈ ఎంఓయూలు ద్వారా భారీ పెట్టుబడులు రానున్నాయి.
భాగస్వామ్య సదస్సు ప్రారంభానికి ముందు రోజే ఏకంగా రూ.3.65 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.26 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు కంపెనీలు ముందుకు వచ్చాయి. ఇలా పెట్టుబడులు




పెట్టడానికి ముందుకు వచ్చిన కంపెనీల్లో రెన్యూ పవర్ వంటి ప్రముఖ సంస్థలు గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి. అప్పటి విధానాలు నచ్చక రాష్ట్రం విడిచి వెళ్లిన సంస్థలను తిరిగి ఏపీకి రప్పించడంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించింది. రెండు రోజుల పాటు జరిగే భాగస్వామ్య సదస్సులో సుమారుగా రూ.10 లక్షల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయనే అంచనాలు ఉన్నాయి. అయితే ఆ సదస్సు కంటే ముందే రూ.3.65 లక్షల కోట్ల పెట్టుబడులు రావడంతో ప్రభుత్వం సంతృప్తి వ్యక్తం చేస్తోంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లకు రూ.1 కోటి విరాళం చెక్కును బాలాజీ యాక్షన్ బిల్డ్ వేర్ సంస్థ ముఖ్యమంత్రికి అందించింది.

### వనరులున్నాయి... కనెక్టివిటీ ఉంది...

భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన వివిధ పరిశ్రమల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు వరుస సమావేశాలు నిర్వహించారు. అలాగే ఎంఓయూలు కుదుర్చుకునేందుకు నిర్వహించిన కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "సీఐఐ సదస్సుకు ముందుగానే ఈ స్థాయిలో పెట్టుబడులు రావడం చాలా సంతోషకరం. పెట్టుబడులకు ముందుకు వచ్చిన పారిశ్రామిక వేత్తలకు ధన్యవాదాలు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీలో పరిశ్రమలు స్థాపించడానికి వివిధ సంస్థలు ముందుకు వస్తున్నాయి. గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్ వంటి భారీ పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి. దేశం చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఆ వేగంలో మనం ముందుడాలి. పెట్టుబడులు సాధించాలి. రాష్ట్రాన్ని పెట్టుబడుల్లో ముందుంచాలి అనేది ప్రభుత్వ ప్రయత్నం. గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రంలో అనేక అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం రూపొందించిన ఎనర్జీ పాలసీ మంచి ఫలితాలను ఇస్తోంది. అందుకే ఇంధన రంగంలో భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. ఏపీకి 1000 కి.మీ మేర సముద్ర తీరం ఉంది. పోర్టులు, రోడ్లు, రైలు మార్గం వంటి వాటి ద్వారా లాజిస్టిక్స్ రంగానికి ఏపీ కేంద్ర బిందువుగా మారుతుంది. రాష్ట్రంలో అన్ని రంగాల్లో పెట్టుబడులకు అవకాశం ఉంది... దీన్ని వినియోగించుకోవాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నా. హార్టికల్చర్, అగ్రికల్చర్, ఆక్వా కల్చర్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో అవకాశాలు ఉన్నాయి. స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ వంటి వాటిని ఏర్పాటు చేసుకుంటున్నాం. రాష్ట్రంలో పెద్ద ఎత్తున మినరల్ వెల్త్ ఉంది. వీటి విలువను మరింత పెంచగలిగే పరిశ్రమలు తెస్తున్నాం. ఒక కుటుంబం ఒక వ్యాపార వేత్త అనే నినాదంతో ప్రభుత్వం పనిచేస్తోంది. ఆలోచనలతో వచ్చే వారికి అవకాశాలు కల్పిస్తాం. ఒప్పందం చేసుకున్న ప్రతి సంస్థకు భూములు కేటాయిస్తున్నాం. పారిశ్రామిక వేత్తలు వేగంగా పనులు గ్రౌండ్ చేయడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో వెళ్తున్నాం. మా ప్రభుత్వం నుంచి అనుమతులు సహా ఏ విషయంలోనూ జాప్యం ఉండదు" అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

### పెట్టుబడుల వెల్లువ... ఉద్యోగాల కల్పన...

పెట్టుబడుల సదస్సు ప్రారంభం కంటే ముందు రోజే వివిధ పరిశ్రమలు భారీ ఎత్తున పెట్టుబడులకు సిద్ధమయ్యాయి. రూ.3.65 లక్షల కోట్ల మేర పెట్టుబడులపై ఎంఓయూలు కుదిరాయి. మొత్తంగా 5 రంగాల్లో పెట్టుబడులు రాగా ఒక్క ఇంధన రంగం నుంచే రూ.2,64,787 లక్షల కోట్ల పెట్టుబుడులు వచ్చాయి. ఇంధన శాఖ 7 ఎంఓయూలు కుదుర్చుకుని ఈ పెట్టుబడులను రాబట్టింది. ఇంధన రంగంలో వచ్చిన పెట్టుబడుల ద్వారా 49,400 మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇక మిగిలిన నాలుగు రంగాల్లో పెట్టుబడులు వచ్చిన విధానం పరిశీలిస్తే... 8 ఒప్పందాల ద్వారా ఏపీ సీఆర్డీఏకు రూ.32,300 కోట్లు, 7800మందికి ఉద్యోగాలు రానున్నాయి. 4ఎంఓయూల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రూ.2319 కోట్ల పెట్టుబడి, 8166 మందికి ఉద్యోగాలకు అవకాశం ఉంది. 3ఒప్పందాల కుదుర్చుకుని ఐ అండ్ ఐ రంగంలో రూ.12,255 కోట్ల పెట్టుబడులు, 1300మందికి ఉద్యోగాలు కల్పించేందుకు వివిధ సంస్థలు ముందుకు వచ్చాయి. మరో 3 ఎంఓయూల ద్వారా 52,143 కోట్ల పెట్టుబడుల ద్వారా 32,105 మందికి ఉద్యోగాలు వచ్చేలా పరిశ్రమలు వాణిజ్యం రంగం ఆయా సంస్థల నుంచి హామీ పొందింది.

### కంపెనీల వివరాలివి...

రాష్ట్ర ప్రభుత్వంతో ఏయే కంపెనీలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.. ఎంత మేర పెట్టుబడులు పెట్టనున్నాయి... ఏ మేరకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాయనే వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

**ఇంధన రంగం:**
ఎబిసి క్లీన్టెక్ ఆక్సిస్ఎనర్జీ వెంచర్స్ రూ.1,10,250 కోట్లు, 13500 మందికి ఉద్యోగాలు
రీన్యూ పవర్ రూ.25000 కోట్లు, 10000 మందికి ఉద్యోగాలు
రీన్యూ ఇఫ్యూయల్స్ రూ. 17000 కోట్లు, 1100 మందికి ఉద్యోగాలు.
రీన్యూ ప్రైవేట్ లిమిటెడ్ రూ.12500 కోట్లు, 3250 మందికి ఉద్యోగాలు
నవయుగ ఇంజనీరింగ్ రూ.23427 కోట్లు, 6300 మందికి ఉద్యోగాలు
చింతా గ్రీన్ ఎనర్జీ రూ.27955 కోట్లు, 6600 మందికి ఉద్యోగాలు
ఫోర్ స్క్వేర్ గ్రీన్ ఎనర్జీ రూ.10205 కోట్లు, 1750 మందికి ఉద్యోగాలు
ఇండోసోల్ రూ.23450 కోట్లు, 6900 మందికి ఉద్యోగాలు
షిర్డీ సాయి రూ.15000 కోట్లు, 15400 మందికి ఉద్యోగాలు

**పరిశ్రమలు- వాణిజ్య రంగం...**
రెన్యూ ఫోటో వాల్ టైక్స్ రూ.5451 కోట్లు, 3600 మందికి ఉద్యోగాలు
ఇండోసోల్ రూ.2200 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు
షిర్డీ సాయి రూ.5000 కోట్లు, 5000 మందికి ఉద్యోగాలు
వైజాగ్ ప్రొఫైల్స్ లాజిస్టిక్స్ రూ.6000 కోట్లు, 5250 మందికి ఉద్యోగాలు
స్టీల్ ఎక్స్చేంజ్ ఇండియా రూ.4650 కోట్లు, 5400 మందికి ఉద్యోగాలు
విరూపాక్ష ఆర్గానిక్స్ రూ.1189 కోట్లు, 2000 మందికి ఉద్యోగాలు
అనంత్ టెక్నాలజీస్ రూ.1000 కోట్లు, 1000 మందికి ఉద్యోగాలు
ఏటీఆర్ వేర్ హౌసింగ్ రూ.1100 కోట్లు, 6200 మందికి ఉద్యోగాలు
లారస్ ల్యాబ్స్ రూ.1000 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు
మారుతి ఇస్పాత్ అండ్ పైప్స్ రూ.1000 కోట్లు, 1800 మందికి ఉద్యోగాలు
ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ రూ.1000 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు
మల్లాది ఫార్మా రూ.353 కోట్లు, 355 మందికి ఉద్యోగాలు
ఈజౌల్ రూ.19000 కోట్లు, 1800 మందికి ఉద్యోగాలు
కోరమండల్ రూ.2000 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు
తైవాన్ ఇండస్ట్రియల్ పార్క్స్ రూ.1200 కోట్లు, 10000 మందికి ఉద్యోగాలు
జూల్ రూ.1500 కోట్లు, 1000 మందికి ఉద్యోగాలు

**ఏపీ సీఆర్డీఏ:** మణిపాల్ గ్రూప్ రూ.15000 కోట్లు, 1000 మందికి ఉద్యోగాలు
బెర్జాయ గ్రూప్ రూ.8300 కోట్లు
అమరావతి లైఫ్ సైన్సెస్ రూ.2000 కోట్లు
మైసిటీ రూ.2000 కోట్లు
వివెన్స్ గ్రూప్ రూ.2000 కోట్లు, 5000 మందికి ఉద్యోగాలు
ఫ్యాషన్ ఎంటర్ ప్రెన్యూయర్ ఫండ్ రూ.1200 కోట్లు, 1200 మందికి ఉద్యోగాలు
ఎస్ అర్బన్ డెవలర్స్ రూ.1800 కోట్లు, 600 మందికి ఉద్యోగాలు
ఐ అండ్ ఐ: క్రౌన్ ఎల్ఎన్జీ రూ. 10640 కోట్లు
ఆర్సీ ఆర్టీ రూ.1615 కోట్లు, 1300 మందికి ఉద్యోగాలు

**ఫుడ్ ప్రాసెసింగ్...**
ఉమెన్ ఓవా అగ్రో ఫుడ్ పార్క్ రూ.1440 కోట్లు, 7000 మందికి ఉద్యోగాలు
ఐటీసీ ఫుడ్స్ రూ.400 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు
గాద్రేజ్ అగ్రో వెట్ రూ.279 కోట్లు, 66 మందికి ఉద్యోగాలు
బిస్లరీ రూ.200 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు

## భార్యను హతమార్చిన భర్త

బెలుగుప్ప, నవంబరు 13 ప్రభాతవార్త: నిండు ప్రాణాన్ని బలి తీసుకున్న సంఘటన బెలుగుప్ప మండల కేంద్రంలో గురువారం సాయంకాలం 4 గంటల సమయంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బెలుగుప్ప మండల కేంద్రానికి చెందిన శాంతితో గుంతకల్లుకు చెందిన వ్యక్తి అంజినేయులు వివాహం చేసుకున్నాడు. వివాహం జరిగిన అప్పటి నుండి భార్య గ్రామమైన బెలుగుప్పలో స్థిరపడి జీవనం సాగిస్తున్నారు. ఆంజినేయులు లారీ డ్రైవర్గా పనిచేస్తున్నారు. భార్య శాంతి అదే గ్రామానికి చెందిన వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందన్న అనుమానంతో అప్పుడే డ్రైవింగ్ నుంచి వచ్చిన భర్త ఆంజినేయులు ఆవేశానికి లోనై గురువారం భార్య శాంతిని కొడవలితో దాడి చేయగా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో భర్త ఆంజినేయులు పోలీస్స్టేషన్లో లొంగిపోయినట్లు పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని ఉరవకొండ సిఐ మహానంది, బెలుగుప్ప ఎస్ఐ జి.శివ, ట్రైనింగ్ ఎస్ఐ జి.మహేష్, పోలీసు సిబ్బంది పరిశీలించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అతనికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు.

## కొల్లేరు అభయారణ్యం సరిహద్దులను గుర్తించాలి

### రాష్ట్ర అటవీ శాఖ చీఫ్ ప్రిన్సిపల్ ఆదేశం




ఏలూరు, నవంబరు 13 ప్రభాతవార్త: కొల్లేరు అభయారణ్యం సరిహద్దులను గుర్తించి నివేదిక సమర్పించాలని రాష్ట్ర అటవీ శాఖ చీఫ్ ప్రిన్సిపుల్ కన్జర్వేటర్ డా. పి.వి. చలపతిరావు అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపుహాలులో రాష్ట్ర అటవీశాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ శాంతిప్రియ పాండే, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల అటవీ, రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులతో కొల్లేరు అభయారణ్యం, సుప్రీం కోర్ట్ ఏర్పాటుచేసిన కేంద్ర సాధికార కమిటీ కొల్లేరు అభయారణ్యంలో కొన్ని అంశాలపై నివేదికలు కోరిన అంశాలపై అధికారులతో చలపతిరావు సమీక్షి ంచారు. ఈ సందర్భంగా చలపతి రావు మాట్లాడుతూ కొల్లేరు అభయారణ్యం సరిహద్దులను అభయారణ్యం రూపొందించినప్పుడు ఉన్న రికార్డులతో ప్రస్తుతం ఆధునిక లిడార్ సర్వే టెక్నాలజీ ద్వారా గుర్తించి నివేదికలు సమర్పించాలన్నారు. కొల్లేరు అభయారణ్య పరిధిలో జిరాయితీ, డి.ఫారం పట్టా భూములు వివరాల తో పాటు, ఇటీవల కొల్లేరు ప్రాంతంలో పర్యటించిన సుప్రీంకోర్ట్ నియమించిన కేంద్ర సాధికార కమిటీ కొల్లేరు అభయారణ్యంపై కొన్ని అంశాలపై నివేదికలు సమర్పించాల్సిందిగా ఆదేశించిందని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వాటిపై నివేదికలను వెంటనే సమర్పించాలని డా.చలపతి రావు అధికారులను ఆదేశించారు. కొల్లేరు ప్రాంతంలో నీటి నిర్వహణకు బాధ్యత వహించే నీటిపారుదల శాఖ కొల్లేరు సరస్సు ప్రాంతం వివరణాత్మక కాంటూర్ మ్యాప్లను అందించాలని ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ను డా.చలపతిరావు ఆదేశించారు. ఉప్పుటేరు సరిహద్దులను గుర్తించి నివేదికలు సమర్పించాలని, దీనికరణంగా కొల్లేరుప్రాంతంలో వరదలను నియంత్రించేందుకు ఆక్రమణలపై చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్లు అభిషేక్ గౌడ, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా అటవీ శాఖాధికారి బి. విజయ, ఏలూరు జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ శేషుబాబు, ఎస్ఈ దేవప్రకాష్, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, పంచాయతీరాజ్ ఎస్ఈ రమేష్, డిపిఓ అనురాధ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ త్రినాధ్బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## శివయ్య సేవలో సినీనటి స్నేహ

శ్రీకాళహస్తి, నవంబరు 13 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం సినీనటి స్నేహ కుటుంబ సభ్యులతో ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతు దోష నివారణ పూజలను జరిపించుకున్నారు. స్నేహకు ప్రోటోకాల్ఎ పిఆర్ఓ రవి దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు. ఆమె ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. వెంటనే సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ఏర్పాటుచేసారు. వారికి వేదపండితులు రాహు కేతుదోష నివారణ పూజలు జరిపి స్వామి అమ్మవార్ల అంతరాలయం దర్శనాలు ఏర్పాటు చేసారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఆలయ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు పర్యవేక్షించారు.

## బెజవాడలో మహిళ దారుణ హత్య

విజయవాడ కార్పొరేషన్, నవంబరు 13 ప్రభాతవార్త: బెజవాడలో భార్యాభర్తల మధ్య వివాదం భార్య హత్యకు దారితీసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యారావుపేట, విజయా టాకీస్ వద్ద ఓ ప్రైవేటు ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తున్న సరస్వతిని ఆమె భర్తే కత్తితో దారుణంగా పొడిచి చంపాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భార్యాభర్తల మధ్య కొంత కాలం నుండి వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పగ పెంచుకున్న ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న భర్త విజయపాల్ విజయ్, భార్యాభర్తల మధ్య వివాదాల నేపథ్యంలో తన భార్య సరస్వతిని కత్తితో దారుణంగా పొడిచి చంపాడు. కోర్టులో తన భర్త అయిన విజయ్పై అతని భార్య సరస్వతి వివాదాల నేపథ్యంలో పలు కేసులు దాఖలు చేసినట్లు తెలియవచ్చింది. దానిని దృష్టిలో ఉంచుకున్న విజయ్ కసితో ఆమెను తుదముట్టించాలని ఆలోచనకు వచ్చి పథకం ప్రకారం ఆమెను కత్తితో పొడిచి హత్య చేసాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సూర్యారావుపేట సిఐ తెలిపారు.



## ఎసిబి పేరుతో సైబర్ నేరగాళ్ల ఫోన్

### రూ.3 లక్షలు పోగొట్టుకున్న సబ్ రిజిస్ట్రార్



మొగల్తూరు, నవంబరు 13 ప్రభాతవార్త: మొగల్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఇన్చార్జ్ సబ్ రిజిస్ట్రార్గా విధులు నిర్వహిస్తున్న సబ్బితీ శ్రీనివాసు ఢిల్లీ ఎసిబి అధికారులు ముసుగులో మోస పోయారు. రాష్ట్రంలో ఇటీవల ఎసిబి ఏకకాలంలో 12 కార్యాలయాలలో ఇటీవల సోదాలు జరిపి కేసులు నమోదు చేశారు. దీనిని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. ఎసిబి అధికారులమని మీ ఆఫీసు నందు మెరుపు దాడి చేయకుండా ఉండాలంటే, రూ.3 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో ఆందోళన చెందిన సబ్ రిజిస్టర్ శ్రీనివాస్, ఎసిబి అధికారులు అంటూ చెప్పిన సైబర్ నేరగాళ్ల ఫోన్ నెంబర్కు, ఫోన్ పే ద్వారా రూ.2 లక్షలు పంపారు. అంతటితో ఆగని సైబర్ నెరగాళ్లు మరో లక్ష రూపాయలు డిమాండ్ చేయడంతో అనుమానం వచ్చిన శ్రీనివాస్ ఎసిబి అధికారులను సంప్రదించగా తాము కాదని సమాధానమిచ్చారు. మోసపోయానని తెలుసుకున్న సబ్ రిజిస్టర్ శ్రీనివాస్ గురువారం మొగల్తూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ నాగలక్ష్మి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.


## ఎసిబి అంటూ వచ్చే ఫోన్ కాల్స్ నమ్మవద్దు

ఏలూరు, నవంబరు 13 ప్రభాతవార్త: చాట్రాయి మండలంలో "ఎసిబి అధికారుల పేరిట కొంతమంది నకిలీలు ఉద్యోగులకు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు పత్రికలలో వచ్చిన వార్తలపై ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అవినీతి నిరోధక శాఖ డిఎస్పీ వి.సుబ్బరాజు స్పందించారు. ఇటువంటి నకిలీల ఫోన్ కాల్స్ నమ్మవద్దని, ఎసిబి అధికారులు ఆ విధంగా ఎప్పుడూ ఫోన్ చేయరన్నారు. ఎసిబి అధికారులమంటూ డబ్బులు డిమాండ్ చేస్తూ ఫోన్ కాల్స్ వస్తే వెంటనే అటువంటి సమాచారాన్ని ఎసిబి టోల్ ఫ్రీ నంబర్ (1064) లేదా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సుబ్బరాజు చెప్పారు.

14-11pg10.qxd:14-11pg10.qxd 1/1/02 6:18 AM Page 1



# కుమామోటో మాస్టర్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు లక్ష్య



**న్యూఢిల్లీ:** కుమామోటో మాస్టర్స్ 2025లో లక్ష్య సేన్ ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో ప్రత్యర్థిని చిత్తు చేసి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. లక్ష్య సింగపూర్‌కు చెందిన జాసన్ టెహ్‌ను వరుస గేమ్‌లలో ఓడించాడు. పాన్‌లోని కుమామోటో నగరంలో గురువారం జరిగిన కుమామోటో మాస్టర్స్ సూపర్ 500 టోర్నమెంట్‌లో భారత ఏస్ లక్ష్యసేన్ క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. అతను సింగపూర్‌కు చెందిన జియా హెంగ్ జాస్న్ టెహ్‌ను కేవలం 39 నిమిషాల వరుస గేమ్‌లో 21-13, 21-11 తేడాతో ఓడించి, బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్‌లో వరుసగా రెండో క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు. ఆట మధ్యలో విరామం రాకముందే స్కోర్లు 10-10తో సమంగా ఉండటంతో మ్యాచ్ చాలా దగ్గరగా ప్రారంభమైంది, కానీ తర్వాత లక్ష్య తదుపరి 14 పాయింట్లలో 11 పాయింట్లను గెలుచుకుని ఆటను తన ఖాతాలో వేసుకున్నాడు. రెండవ గేమ్‌లో భారత షట్లర్ ప్రారంభం నుండే తన దూకుడు ఆటతో ర్యాలీలపై ఆధిపత్యం చెలాయించడం ప్రారంభించాడు. మరియు హాఫ్ టైం ముగిసే సమయానికి 11-4తో భారీ ఆధిక్యాన్ని సాధించాడు. ఈ నెల 14న జరిగే చివరి 8వ రౌండ్‌లో అతను మాజీ ప్రపంచ ఛాంపియన్ సింగపూర్‌కు చెందిన లోహ్ కీన్ యూతో తలపడతాడు.




# న్యూజిలాండ్‌దే టి20 సిరీస్

## వెస్టిండీస్ 3-1 తేడాతో చిత్తు

**న్యూఢిల్లీ:** ఐదు టి20 సిరీస్‌లో వెస్టిండీస్ పై న్యూజిలాండ్ పై చేయి సాధించింది. డునెడిన్ వేదికగా చివరి ఐదో టి20 మ్యాచ్ గురువారం జరిగింది. ఇందులో 8 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ గ్రాండ్ విక్టరీతో 1-3 తేడాతో న్యూజిలాండ్ సిరీస్ కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 18.4 ఓవర్లలో 140 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అద్భుతంగా రాణించిన న్యూజిలాండ్ దుమ్ము లేపింది. కేవలం 15.4 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే నష్టపోయి 141 పరుగులకు ఆలౌట్ అయింది. జేకబ్ డఫీ 4 వికెట్లు తీసి విండీస్‌ను దెబ్బకొట్టాడు. మరో పేసర్ జిమ్మి నీషమ్ 2, జేమిసన్, బ్రేస్‌వెల్, సోధి, సాంట్నర్ తలో వికెట్ తీశారు. విండీస్ ఇన్నింగ్స్‌లో రోస్టన్ ఛేజ్ (38) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. చివర్లో రొమారియో షెపర్డ్ (36) బ్యాట్ ఝుళిపించలేకపోయి ఉంటే విండీస్ ఈ మాత్రం స్కోర్ కూడా చేయలేకపోయేది. వీరితో పాటు జేసన్ హోల్డర్ (20), రోప్‌మన్ పావెల్ (11), షాయ్ హోప్ (11) మాత్రమే రెండంకెల స్కోరు చేయగలిగారు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేధించేందుకు బరిలోకి దిగిన న్యూజిలాండ్ ఆడుతూపాడుతూ విజయతీరాలకు చేరింది. ఓపెనర్లు టిమ్ రాబిన్సన్ (45), డెవాన్ కాన్వే (47 నాటౌట్) రాణించడంతో 15.4 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. కివిస్ గెలుపులో రచిన్ రవీంద్ర (2), చాప్‌మన్ 21 నాటౌట్) కూడా తలో చేయి వేశారు. షెపర్డ్, స్ప్రింగర్‌కు తలో వికెట్ దక్కింది. ఈ సిరీస్‌లో విండిత్ తొలి మ్యాచ్‌లో గెలవగా, న్యూజిలాండ్ 2, 3, 5 టీ20లు గెలిచింది. వర్షం కారణంగా నాలుగో టీ20 రద్దయింది.

ఆట



# దక్షిణాఫ్రికాతో నేడే కీలక సమరం

## అమీ తుమీకి సిద్ధం.. రూట్ మార్చిన టీమిండియా

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికాతో రెండు టెస్టుల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. కోల్‌కతా వేదికగా ఈ నెల 14 నుంచి ప్రారంభం కానున్న తొలి టెస్ట్‌లో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) 2025-27 సైకిల్‌లో భాగంగా జరుగుతున్న ఈ సిరీస్‌లో విజయమే లక్ష్యంగా ఇరు జట్లు సన్నద్ధమవుతున్నాయి. ఈ సిరీస్‌లో గెలిచిన జట్లకు డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు మెరుగవనున్నాయి. అయితే తొలి మ్యాచ్‌కు ర్యాంక్ టర్నర్ వద్దని టీమిండియా మేనేజ్‌మెంట్ కోరినట్లు తెలుస్తోంది. గతేడాది సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా క్లీన్ స్వీప్‌అయ్యింది. భారత టెస్ట్‌క్రికెట్ చరిత్రలోనే సొంత గడ్డపై క్లీన్‌స్వీప్ కావడం ఇదే తొలిసారి. ఈమూడు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా ర్యాంక్ టర్నర్ పిచ్‌లపై ఆడలేకమూల్యం చెల్లించుకుంది. ఈ పరాజయంతో టీమిండియా డబ్ల్యూటీసీ 2025 ఫైనల్‌చేరే అవకాశాలను దెబ్బతిన్నాయి. గతంలో స్పిన్‌తోనే టీమిండియా విజయాలు సాధించేది. కానీ గత రెండేళ్లుగా భారతబ్యాటర్లు స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కోలేకపోతున్నారు. న్యూజిలాండ్ చేతిలో ఎదురైన పరాజయం నేపథ్యంలో టీమిండియా రూటు మార్చింది. పేస్‌తో పాటు కాస్త స్పిన్, బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే వికెట్లపై ఆడాలనుకుంటుంది. ఈ క్రమంలోనే తొలి టెస్ట్‌కుసమతూకమైన పిచ్‌ను సిద్ధంచేశారు. సాధారణంగా ఈడెన్ గార్డెన్స్‌లో ఆరంభంలో పిచ్ పేసర్లకు సహకరిస్తోంది. ఆ తర్వాత బ్యాటర్లకు అనుకూలంగా మారుతుంది. మ్యాచ్ సాగుతున్నా కొద్దీ స్పిన్నర్లు ప్రభావం చూపిస్తారు. స్పిన్‌పిచ్‌లు సిద్ధం చేసినా తమకే అడ్వాంటేజ్‌గా మారుతుందని సౌతాఫ్రికా భావిస్తోంది. ఇటీవలే పాకిస్థాన్ పర్యటనలో ఆజట్టు 1-1తో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను సమం చేసుకుంది. ఆ జట్టు స్పిన్ విభాగం బలంగా ఉంది. ఈ క్రమంలోనే సమతూకమైన పిచ్‌లను సిద్ధం చేసింది. ఇక భారత్ జట్టులో శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), పంత్ (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), యశస్వి జైశ్వాల్, కేఎల్ రాహుల్, సాయిసుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీశ్ కుమార్ రెడ్డి, సిరాజ్, కుల్‌దీప్ యాదవ్, ఆకాశ్ దీప్ ఉండే ఛాన్స్ ఉంది.

# చైనా ఓపెన్‌లో.. అనహత్ ఓటమి



**న్యూఢిల్లీ:** చైనా ఓపెన్ స్క్వాష్, పిఎస్‌ఎ గోల్డ్ ఈవెంట్‌లో మహిళల జాతీయ ఛాంపియన్ భారత్ యువ క్రీడాకారిణి అనాహత్ సింగ్ ఓటమిపాలైంది. ఈజిప్టు ఎనిమిదో సీడ్, ప్రపంచ 15వ ర్యాంకర్ సనా ఇబ్రహీం చేతిలో 11-5, 6-11, 4-11, 7-11 తేడాతో పరాజయం చెంది. సిడ్నీలో గురువారం జరిగిన బోండి ఓపెన్ పిఎస్‌ఎ ఛాలెంజర్ ఈవెంట్‌లో, టాప్ సీడ్ రతికా సుతంథిర సీలన్ మొదటి రౌండ్‌లో ఆరాధన కస్తూరిరాజను 11-8, 11-3, 11-5తో, క్వార్టర్ ఫైనల్స్‌లో అనంతనా ప్రసెర్ట్రాటనకుల్ (థాయిలాండ్)ను 11-7, 11-3, 11-3తో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకుంది. అంతకు ముందు జరిగిన ఈవెంట్‌లో అనాహత్ విజయంతో శుభారంభం చేయగా, స్వదేశీయులైన వేలవన్ సెంథిల్‌కుమార్, అభయ్ సింగ్ పురుషుల ప్రారంభ రౌండ్‌లో ఓడిపోయారు. ప్రపంచ ర్యాంక్‌లో 38వ స్థానంలో ఉన్న ఢిల్లీ టీనేజర్ అనహత్, పిఎస్‌ఎ గోల్డ్ ఈవెంట్ రౌండ్ ఆఫ్32లో ఈజిప్ట్‌కు చెందిన మెన్నా హామీద్‌ను 11-6, 11-8, 11-3 తేడాతో ఓడించింది. అభయ్ ఫ్రెంచ్ ప్రపంచ 17వ ర్యాంక్ బాప్టిస్ట్ మసోట్టి చేతిలో 11-8, 11-7, 11-4 తేడాతో ఓడిపోగా, సెంథిల్‌కుమార్ ఉన్నత ర్యాంక్‌లో ఉన్న ఈజిప్షియన్ మొహమ్మద్ అబౌల్‌ఘర్ చేతిలో 8-11, 12-14, 6-11 తేడాతో ఓడిపోయాడు. అంతకుముందు, అనహత్ కెనడియన్ ఓపెన్‌లో బాగా రాణించి, ఈ ఈవెంట్‌లో సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది.

### ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో

# ఛాంపియన్‌గా సురేఖ

## మూడు టైటిళ్లతో తొలి ఆర్చర్‌గా రికార్డు

## దీపి-అభిషేక్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో స్వర్ణం




**న్యూఢిల్లీ:** భారత్ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో టైటిల్ సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. అలాగే దీపిశిఖ-అభిషేక్ వర్మ ద్వయం మిక్స్‌డ్ ఈవెంట్‌లో స్వర్ణంతో కిరీటాన్ని కైవసం చేసుకుంది. ఇక జ్యోతి ఈ ఈవెంట్‌లో మూడు వ్యక్తిగత టైటిళ్లను గెలుచుకున్న మొదటి ఆర్చర్‌గా ఆమె నిలిచింది. ఇప్పటికే 2015, 2021లో రెండుసార్లు టైటిళ్లను దక్కించుకుంది. బంగ్లాదేశ్‌లోని ఢాకాలో గురువారం జరిగిన భారత మహిళల కాంపౌండ్ వ్యక్తిగత ఫైనల్లో జ్యోతి ప్రితికా ప్రదీప్‌ను 147-145 తేడాతో ఓడించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఇది 2015 మరియు 2021లో విజయాల తర్వాత ఆసియా ఛాంపియన్‌షిప్‌లో జ్యోతికి ఇది మూడవ వ్యక్తిగత స్వర్ణం. అంతకుముందు ఆమె చైనీస్ తైపీకి చెందిన సియు చెన్‌ను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. నఇక ఉదయం సెషన్‌లో, భారత కాంపౌండ్ ఆర్చర్లు కూడా తమ మహిళల, మిక్స్‌డ్ టీమ్ టైటిళ్లను నిలబెట్టుకున్నారు. దీపిశిఖ, ప్రితికా ప్రదీప్, జ్యోతి త్రయం మహిళల జట్టు బంగారు పతకంతో రోజును ప్రారంభించి, దక్షిణ కొరియాను 236-234 తేడాతో ఓడించి తమ 2023 కిరీటాన్ని నిలుపుకుంది. ఆ తర్వాత దీపిశిఖ ఖాతాలో మరో స్వర్ణం చేరింది. దీపి అభిషేక్ వర్మతో కలిసి బంగ్లాదేశ్‌పై 153-150 తేడాతో విజయం సాధించి కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ స్వర్ణాన్ని సాధించింది. అయితే పురుషుల జట్టు ఫైనల్‌లో కజకిస్తాన్ చేతిలో 229-230 తేడాతో ఓడిపోయి, ఒక్క పాయింట్ తేడాతో స్వర్ణ పతకం సాధించకపోవడంతో భారతదేశం హ్యాట్రిక్ పూర్తి చేయలేకపోయింది.

# ఒక్కరోజులోనే రూ.2290 పెరిగిన బంగారం!





## కిలో వెండి రూ.1.73 లక్షలు!

**న్యూఢిల్లీ, నవంబరు 13:** అమెరికాలో షట్‌డౌన్‌కు తెరపడటం, ఫండ్‌రేట్లు తగ్గుతున్న క్రమంలో డాలరుతో రూపాయి క్షీణత వంటివి బంగారం రేట్లపై ప్రభావం చూపిస్తున్నాయి. గురువారం బులియన్ మార్కెట్‌లో పదిగ్రాముల 24 కేరట్ల బంగారం 1,27,800కు చేరింది. 2290 రూపాయలు పెరిగినట్లు కనిపిస్తోంది. అలాగే 22 క్యారెట్ల బంగారం 2100 పెరిగి 1,17,150కి చేరుకుంటే 18 క్యారెట్ల బంగారం 1720 రూపాయలు పెరిగి 95,850కి చేరింది. ఇక అంతర్జాతీయ మార్కెట్లలో అయితే ఔన్స్ బంగారం ధరలు 4200 నుంచి 4210కి చేరింది. రానున్న కాలంలో 4800కి సైతం పెరిగే అవకాశం ఉందని బులియన్ ట్రేడర్లు చెపుతున్నారు. బంగారం తరహాలోనే వెండి ధరలు కూడా రికార్డుస్థాయికి చేరాయి. గురువారం వెండిధరలు కిలో ఒక్కొంటికి పదివేలు పెరిగి 1.72 లక్షలకు చేరుకుంది. పదిగ్రాముల వెండిధరలు వెయ్యిరూపాయలు పెరిగి 17,200కి చేరింది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.1.73 లక్షలుగా కొనసాగింది. ఇప్పటికే బంగారం ఔన్స్ ఒక్కొంటికి 4150 డాలర్లుక్రాస్ అయిందని, అలాగే వెండి కూడా ఔన్స్ ఒక్కొంటికి 52 డాలర్లను క్రాస్‌చేసినట్లు నిపుణులు చెపుతున్నారు. గడచిన మూడురోజులుగా వెండి మార్కెట్‌లో ధరలు పెరుగుతూనే ఉన్నాయి. దక్షిణాదిమార్కెట్‌లోనే 1.73 లక్షలకు చేరింది.

# డాలర్ వర్సెస్ రూపాయి 88.68

**న్యూఢిల్లీ,నవంబరు 13:** డాలరుతో రూపాయి మారకం విలువలు ఆరు పైసలు క్షీణించి రూ.88.68గా నిలిచాయి. ఫండ్ మార్కెట్లనుంచి ఎక్కువ విత్‌డ్రాచేసుకోవడం వల్ల క్షీణత మరింతపెరిగిందని నిపుణుల అంచనా. అలాగే స్థానిక దిగుమతిదారులు, చమురు కంపెనీలు, ఎగుమతి దారులకు ఎక్కువ డాలర్లు అవసరం పడటం చెల్లింపులు డాలర్లలోనే చేయడంతో అమెరికా కరెన్సీ శక్తివంతం అయింది. విదేశీ ట్రేడర్లు అంచనాలప్రకారం ముడిచమురుధరలు తగ్గడంతో దిగుమతులు పెరిగి చెల్లింపులు డాలర్లలోనే చేయాల్సి వచ్చిందని చెపుతున్నారు. అలాగే భారత్ అమెరికాలమధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు కూడా రూపాయి క్షీణతపై ప్రభావం చూపిస్తున్నాయి. ఇంటర్‌బ్యాంకు విదేశీ కరెన్సీ ఎక్స్ఛేంజి కౌంటర్లలో రూపాయి డాలరుకు 88.66గా నడిచింది. ఇంట్రాడేలో 88.63వరకూ వెళ్లి ఒకదశలో 88.73 రూపాయలకు పడిపోయింది. చివరకు ట్రేడింగ్ ముగిసేనాటికి 88.68 రూపాయలుగా కనిపించింది. ముందు రోజు రూపాయి 12 పైసలు క్షీణించి 88.62గా కొనసాగినసంగతి తెలిసిందే. రానున్న కాలంలో రూపాయి 88.40 నుంచి 89వరకూ కొనసాగవచ్చని షేర్‌ఖాన్ మిరాయ్ అసెట్ పరిశోధకులు అనూజ్‌చైదరి తెలిపారు. ఇక బ్రెంట్ ముడిచమురు కూడా 0.29శాతం క్షీణించి 99.20 రూపాయలుగా ఉంది. 43 రోజుల షట్‌డౌన్‌కు తెరపడటంతో కొంతమేర ముడిచమురుధరలు పెరిగాయి. అదే ఫ్యూచర్‌ట్రేడింగ్‌లో బ్యారెల్‌కు 62.58 డాలర్లుగా నమోదయింది.



## ఎంట్రీ లెవెల్‌ప్లాన్‌ను నిలిపివేసిన ఎయిర్‌టెల్!

**ముంబయి, నవంబరు 13:** దేశీయంగా రెండో అతిపెద్ద టెల్కో ఎయిర్‌టెల్ తన ప్రీపెయిడ్ టారిఫ్ ప్లాన్లలో మార్పులు చేసింది. సంస్థ రూ.189ప్లాను పూర్తిగా నిలిపివేసి షాక్ ఇచ్చింది. ఈప్లాన్ స్థానంలో రూ.199 విలువైన కొత్త ప్లాన్‌ని ఎంట్రీ లెవల్ ఆఫర్‌గా ప్రకటించింది. ఈ ప్యాక్‌లో వినియోగదారులకు అపరిమిత వాయిస్ కాలింగ్ సౌకర్యంతో పాటు ఎస్ఎంఎస్ బెనిఫిట్స్‌కూడా లభిస్తాయి. మునుపటి రూ.189 ప్లాన్ 21 రోజుల వ్యాలిడిటీతో అందించేంది. అందులో వన్ జీబీ మొబైల్‌డేటా, 300 ఎస్‌ఎంఎస్‌లు, అపరిమిత లోకల్, ఎస్‌టీడీ, రోమింగ్ కాల్స్ సౌకర్యం ఉండేది. ఇక కొత్త రూ.199 ప్లాన్‌లో 28 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది.ఈ ప్లాన్ ప్రధానంగా తక్కువగా ఇంటర్‌నెట్ ఉపయోగించే కస్టమర్లను దృష్టిలో ఉంచుకుని రూపొందించింది.

ఇందులో రోజుకు 100 ఎస్‌ఎంఎస్‌లు, అపరిమిత కాలింగ్ సౌకర్యం, మొత్తం 2 జీబీ మొబైల్ డేటా అందివ్వనున్నది. డేటా లిమిట్ పూర్తయిన తర్వాత ప్రతీ ఎంబీకి రూ.0.5 చొప్పున అదనంగా ఛార్జ్‌వర్తిస్తుంది. ఆతర్వాత అందుబాటులో ఉన్న ప్లాన్ ధర రూ.219. ఇటీవలి కాలంలో టెలికాం రంగంలో ధరల పెరుగుదల నేపథ్యంలో ఎయిర్‌టెల్ ఈ మార్పులను తీసుకువచ్చింది.

# లాభాల్లోనే ముగిసిన స్టాక్ మార్కెట్లు!

## మెటల్, రియాల్టీ, ఫార్మాల షేర్ల ర్యాలీ



**ముంబయి, నవంబరు 13:** దేశీయ ఈక్విటీ సూచీలు గురువారం సానుకూల ధోరణుల్లోనే ముగిసాయి. వరుసగా నాలుగో రోజు కూడా లాభాల్లోనే ముగిసాయి. రిటైల్ ద్రవ్యోల్బణం 0.25 శాతానికి దిగిరావడం ట్రేడర్లకు కలిసొచ్చింది. అమెరికా భారత్‌ల మధ్య ట్రేడ్‌డీల్ కొలిక్కి వచ్చేస్తోం దన్న వార్తలు ఇందుకు దోహదం చేసాయి. అలాగే బీహార్‌పై ఎన్డీయే ఎగ్జిట్‌పోల్స్ కూడా కొంతమార్కెట్లకు ఊతం ఇచ్చాయి. నిఫ్టీ 25,850 మార్కువద్ద సెటిల్ అయింది. మెటల్ రియాల్టీ,ఫార్మా షేర్లు మద్దతిస్తే పిఎస్‌యు బ్యాంకు, మీడియా, ఐటిరంగాలషేర్లు క్షీణించాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 12.16పాయింట్లుపెరిగి 84,478.67 పాయింట్లవద్ద స్థిరపడింది. నిఫ్టీ 50సూచీ 3.35 పాయింట్లు పెరిగి 25,870.15 పాయింట్లవద్ద స్థిరపడినట్లు గణాంకాలు చెపుతున్నాయి. నాలుగు సెషన్లలో సెన్సెక్స్ 1.51 శాతం,నిఫ్టీ 1.151 శాతం చొప్పున పెరిగామి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.34 శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.30శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్ఇలో 1844 కంపెనీల షేర్లు లాభాల్లో ర్యాలీతీస్తే 2382 షేర్లు క్షీణించాయి. 154 కంపెనీల షేర్లుస్థిరంగాఉన్నాయి. నిఫ్టీలో మెటల్‌సూచీ లాభపడింది. హిందూస్థాన్ జింక్ 2.8శాతం, హిందాల్కో 2.26శాం, వేదాంత 1.77శాతం, జిందాల్ స్టెయిన్‌లెస్ 1.61 శాతం, వెల్‌స్పన్ కార్ప్ 1,.6శాతం, జిందాల్ స్టీల్ 0.79శాతం, నేషనల్ అల్యూమినియం కంపెనీ 0.67శాతం సెయిల్ 0.56శాతం, జెఎస్‌డబ్ల్యుస్టీల్ 0.3శాతం, ఎన్ఎండిసి 0.3శాతం చొప్పున పెరిగాయి. ఇక పోగా ల్లాయిడ్స్ మెటల్స్ అండ్ ఎనర్జీ 3.37శాతం, ఎపిఎల్ అపోలో ట్యూబ్స్ 1.7శాతం, టాటా స్టీల్ 0.97శాతం దిగువన ముగిసాయి. యూరోపియన్ స్టాక్స్ లాభాల్లోనే ముగిసాయి. ఆసియా మార్కెట్లు కూడా ప్రభుత్వ షట్‌డౌన్ ముగియడంతో భారీ లాభాలతో కదలాడాయి. వాల్‌స్ట్రీట్‌లో డౌజోన్స్ పారిశ్రామిక సగటు రికార్డుస్థాయికి చేరింది. ఎస్అండ్‌పి 500 కూడా నిలకడగా ముగిస్తే నాస్‌డాక్ కాంపోజిట్ 0.26శాతం క్షీణించింది.

## ఎగుమతిదారుల కోసం 500 కోట్ల డాలర్ల రిలీఫ్ ప్యాకేజి!

**న్యూఢిల్లీ, నవంబరు 13:** అమెరికా సుంకాల భారం పడుతున్న ఎగుమతి దారులను ఆదుకునేందుకుగాను భారత్ 500 కోట్ల డాలర్ల రిలీఫ్ ప్యాకేజిని కేటాయించింది. ప్రస్తుతం నడుస్తున్న వాణిజ్య ఆంక్షలు, ఒప్పందం కొలిక్కి రాకపోవడం వంటి వాటితో అమెరికా ఎగుమతులపై ఎక్కువ ఒత్తిడిని ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం ఎలాంటి సెక్యూరిటీ లేని రుణాలను 2.3 బిలియన్ డాలర్లవరకూ కేటాయించాల నినిర్ణయించింది. అదనంగా మరో మూడు బిలియన్ డాలర్లు ఆరేళ్ల పాటు ఎగుమతిదారులకు అందిస్తుంది. వారికి ఆర్థికసాయం, ఎగుమతులు క్రమబద్ధీకరించడం, లాజిస్టిక్ నెట్‌వర్క్ పటిష్టం చేయడానికి ఈ నిధులు ఉపయోగించుకుంటాయి.

భారత్ ఎగుమతులు లక్షకోట్ల డాలర్ల లక్ష్యానికి అనుగుణంగానే ఎగుమ తులను మరింతగా ప్రోత్సహించేందుకు ఈచర్యలు చేపట్టింది. సుంకాలు విధించిన తర్వాత భారత్‌నుంచి అమెరికాకు ఎగుమ తులు 12శాతం తగ్గిపోయాయి. టెక్స్ టైల్స్, తోళ్లు,పాదరక్షలు, జెమ్స్ జ్యూయె లరీ వంటివి మరింతగా ఒత్తిడికి లోనయ్యాయి. ఈ దశాబ్దం చివరినాటికి లక్ష కోట్ల డాలర్ల ఎగుమతులుచేయాలన్న లక్ష్యం భారత్ వాణిజ్యశాఖపై ఉంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.



## రాష్ట్రంలో ఎరువుల తయారీ ప్రాజెక్టు ఏర్పాటుకు చేయనున్న కోరమండల్ రూ.2,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు సంసిద్ధం

**అన్నా క్యాంటీన్లకు బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్ రూ.1 కోటి విరాళం ముఖ్యమంత్రి చంద్రబాబుతో వివిధ సంస్థల ప్రతినిధుల భేటీలు**

విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త:
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖలో వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలోని పెట్టుబడులకున్న అవకాశాలను 11వ పేజీలో

### పెట్టుబడుల సదస్సుకు ముందే..

## భారీగా ఎంఓయూలు

**ఒక్క రోజులోనే 5 రంగాల్లో 35 ఎంఓయూలు.. రూ.3.65 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.26 లక్షల మందికి ఉద్యోగాలు.. ఏపీని విడిచి వెళ్లిన కంపెనీలను తిరిగి తెచ్చిన కూటమి ప్రభుత్వం.. పారిశ్రామిక రంగానికి ఏపీ ఇస్తున్న సహకారానికి కంపెనీల నుంచి కితాబులు.. రోజంతా 15కు పైగా సమావేశాల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు**



విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త
పెట్టుబడులు ఆకర్షించడంలో రాష్ట్రాన్ని నెంబర్ 1 స్థానంలో నిలపడమే ధ్యేయంగా పని చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ మేరకు వేగమే వేదంగా పెట్టుబడుల సాధనకు కృషి చేస్తున్నామని చెప్పారు. విశాఖపట్నంలో పెట్టుబడుల సదస్సుకు ముందు రోజు గురువారం జరిగిన వివిధ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు సుమారు 15కు పైగా సమావేశాల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన వారితో వరుస భేటీలు నిర్వహించారు. అలాగే తైవాన్, ఇటలీ వంటి దేశాల రాయబారులతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులకున్న అవకాశాలను వివరించారు. ఏయే ప్రాంతంలో ఏయే రంగానికి తాము ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించడంతో పాటు... ఆయా ప్రాంతాల్లో ఉన్న పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం ఏ విధంగా ఉంది... అక్కడ కనెక్టివిటీ ఏ విధంగా అభివృద్ధి చేశాం అనే విషయాలను వివిధ పారిశ్రామిక వేత్తలకు ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే తైవాన్, ఇటలీ దేశాలకు చెందిన పరిశ్రమలను ఏపీలో పెట్టుబడులు పెట్టేలా చూడాలని ఆ దేశాల రాయబారులను ముఖ్యమంత్రి కోరారు. ఇక వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు సంస్థలు ముందుకు రావడంతో పాటు... ప్రతిపాదనలతో వచ్చిన కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. ఈ మేరకు రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు 10వ పేజీలో

## పెట్టుబడుల జాతర..

# విశాఖకు రారాండోయ్..!



**సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ 2025కు విస్తృత ఏర్పాట్లు... రెండు రోజులు పాటు జరిగే సమ్మిట్‌కు.. ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేతులమీదుగా నేడు ప్రారంభం**

10లో

## అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలి

**ఆంధ్రప్రదేశ్‌ను కాలిఫోర్నియా ఆఫ్ ఈస్ట్‌గా తీర్చిదిద్దుతాం.. విశాఖకు యువతే బ్రాండ్ అంబాసిడర్లు ఐటీ కంపెనీలకు భూమి పూజ .. అనంతరం ఉద్యోగులతో మంత్రి నారా లోకేష్**



విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త
ప్రపంచం మొత్తం ఏపీ వైపు చూస్తోందని.. వచ్చిన అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. విశాఖపట్నం ఐటీ హిల్స్ లో పలు ఐటీ కంపెనీలకు భూమి పూజ అనంతరం అక్కడి ఐటీ ఉద్యోగులతో లోకేష్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి లోకేష్ ప్రసంగిస్తూ.. అందరూ విశాఖ వైపు చూస్తున్నారు. వచ్చిన అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలి. ఏపీ, ఇండియా గర్వపడే విధంగా చేయాలి. ఏపీని కాలిఫోర్నియా ఆఫ్ ఈస్ట్‌గా 10వ పేజీలో

## భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు

**అనేక రంగాల్లో పెట్టుబడులకు అనువైన ప్రాంతం ఏపీ ..ఇండియా యూరప్ బిజినెస్ పార్టనర్షిప్ రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**




విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త:
రాబోయే కాలంలో ఏయే రంగాలకు ప్రాధాన్యత ఉంటుందో గుర్తించి.. ఆయా రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులు పెట్టడానికి అనువైన ప్రాంతంగా ఉంటుందని 10వ పేజీలో

## విశాఖ భవిష్యత్ నగరం బెస్ట్ టూరిజం డెస్టినేషన్‌గా మార్చేందుకు ప్రణాళికలు..

**నౌకాదళ కార్యకలాపాలకు రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం.. వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాతో సీఎం చంద్రబాబు**



10లో

## పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు తైవాన్ కంపెనీల ఆసక్తి

**సీఎం చంద్రబాబుతో తైవాన్ బృందం భేటీ ..పరిశ్రమలు స్థాపనకు సీఎం సమక్షంలో తైవాన్ ప్రతినిధి బృందంతో ఎంవోయూలు**




10లో

## ఇటలీ రాయబారితో సీఎం చంద్రబాబు భేటీ

**ఇటాలియన్ ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటుపై చర్చ**



విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్ ఇటాలియన్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశ రాయబారి ఆంటోనియో ఎన్రికో బార్టోలీని కోరారు. విశాఖపట్నంలోని ది భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ దేశాల రాయబారులతో సీఎం చంద్రబాబు 10వ పేజీలో

## 4 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి హీరో గ్రూప్ ఎంఓయూ

**రూ.15వేల కోట్ల పెట్టుబడితో ముందుకు వచ్చిన హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ .. అనకాపల్లి జిల్లాలో టాయ్ పార్క్ ఏర్పాటు చేయనున్న పాల్స్ ప్లష్ సంస్థ**



10లో

## 98వ వార్డు టీడీపీ అధ్యక్షుడిగా పంచదార్ల శ్రీనివాస్ రావు



10లో

## పక్క రాష్ట్రాల్లో గూగుల్ ప్రకంపనలు

### గంటా సరదా వ్యాఖ్యలు




10లో

## స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్లే గ్లోబల్ కంపెనీల చూపు ఏపి వైపు!

**పారదర్శకమైన పాలనతోనే గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ భారీ పెట్టుబడుల్కు ..అన్నిరంగాల్లో ఎపిని నెం.1గా తీర్చిదిద్దడమే మా లక్ష్యం ..మరికొన్ని ఐటి జెయింట్స్ త్వరలో విశాఖపట్నానికి రాక.. ఈనెలాఖరుకే గూగుల్ ఎఐ హబ్‌కు శంకుస్థాపన చేస్తాం!!.. 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా విశాఖపట్నాన్ని తీర్చిదిద్దుతాం.. విశాఖలో 30వేల ఉద్యోగాలు కల్పించే 5 సంస్థలకు మంత్రి లోకేష్ భూమిపూజ**



11లో

# పెట్టుబడుల సదస్సుకు ముందే..

9 వ పేజీ తరువాయి

పెట్టేలా వివిధ కంపెనీలు ముందుకు వచ్చాయి. మొత్తంగా 35 ఎంఓయూలను ఒక్క రోజులోనే ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకుంది. ఈ ఎంఓయూలు ద్వారా భారీ పెట్టుబడులు రానున్నాయి. భాగస్వామ్య సదస్సు ప్రారంభానికి ముందు రోజే ఏకంగా రూ.3.65 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.26 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు కంపెనీలు ముందుకు వచ్చాయి. ఇలా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన కంపెనీల్లో రెన్యూ పవర్ వంటి ప్రముఖ సంస్థలు గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి. అప్పటి విధానాలు నచ్చక రాష్ట్రం విడిచి వెళ్లిన సంస్థలను తిరిగి ఏపీకి రప్పించడంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించింది. రెండు రోజుల పాటు జరిగే భాగస్వామ్య సదస్సులో సుమారుగా రూ.10 లక్షల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయనే అంచనాలు ఉన్నాయి. అయితే ఆ సదస్సు కంటే ముందే రూ.3.65 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం తో ప్రభుత్వం సంతృప్తి వ్యక్తం చేస్తోంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లకు రూ.1 కోటి విరాళం చెక్కును బాలాజీ యాక్షన్ బిల్డ్ వేర్ సంస్థ ముఖ్యమంత్రికి అందించింది. వనరులు న్నాయి. కనెక్టివిటీ ఉంది...భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన వివిధ పరిశ్రమల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు వరుస సమావేశాలు నిర్వహించారు. అలాగే ఎంఓయూలు కుదుర్చుకునేందుకు నిర్వహించిన కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."సిఐఐ సదస్సుకు ముందుగానే ఈ స్థాయిలో పెట్టుబడులు రావడం చాలా సంతోష కరం. పెట్టుబడులకు ముందుకు వచ్చిన పారిశ్రామిక వేత్తలకు ధన్యవాదాలు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీలో పరిశ్రమలు స్థాపించడానికి వివిధ సంస్థలు ముందుకు వస్తున్నాయి. గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్ వంటి భారీ పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి. దేశం చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఆ వేగంలో మనం ముందుడాలి. పెట్టుబడులు సాధించాలి. రాష్ట్రాన్ని పెట్టుబ డుల్లో ముందుంచాలి అనేది ప్రభుత్వ ప్రయత్నం. గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రంలో అనేక అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం రూపొందించిన ఎనర్జీ పాలసీ మంచి ఫలితాలను ఇస్తోంది. అందుకే ఇంధన రంగంలో భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. ఏపీకి 1000 కి.మీ మేర సముద్ర తీరం ఉంది. పోర్టు లు, రోడ్లు, రైలు మార్గం వంటి వాటి ద్వారా లాజిస్టిక్స్ రంగానికి ఏపీ కేంద్ర బిందువుగా మారుతుంది. రాష్ట్రంలో అన్ని రంగాల్లో పెట్టుబడులకు అవకాశం ఉంది... దీన్ని వినియోగించు కోవాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నా. హార్టికల్చర్, అగ్రికల్చర్, ఆక్వా కల్చర్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో అవకాశాలు ఉన్నాయి. స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ వంటి వాటిని ఏర్పాటు చేసుకుంటున్నాం. రాష్ట్రంలో పెద్ద ఎత్తున మినరల్ వెల్త్ ఉంది. వీటి విలువను మరింత పెంచగలిగే పరిశ్రమలు తెస్తున్నాం. ఒక కుటుంబం ఒక వ్యాపార వేత్త అనే నినాదంతో ప్రభుత్వం పనిచేస్తోంది. ఆలోచనలతో వచ్చే వారికి అవకాశాలు కల్పిస్తాం. ఒప్పందం చేసుకున్న ప్రతి సంస్థకు భూములు కేటాయిస్తున్నాం. పారిశ్రామిక వేత్తలు వేగంగా పనులు గ్రౌండ్ చేయడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో వెళ్తున్నాం. మా ప్రభుత్వం నుంచి అనుమతులు సహా ఏ విషయంలోనూ జాప్యం ఉండదు"అని ముఖ్యమంత్రి వెల్లడిం చారు. పెట్టుబడుల వెల్లువ... ఉద్యోగాల కల్పన...శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు పెట్టుబడుల సదస్సు ప్రారంభం అవు తుంటే... దాని కంటే ముందు రోజే వివిధ పరిశ్రమలు భారీ ఎత్తున పెట్టుబడులకు సిద్ధమయ్యాయి. రూ.3.65 లక్షల కోట్ల మేర పెట్టుబడులపై ఎంఓయూలు కుదిరాయి. మొత్తంగా 5 రంగాల్లో ఈ పెట్టుబడులు రాగా... ఒక్క ఇంధన రంగం నుంచే రూ.2,64,787 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇంధన శాఖ 7 ఎంఓయూలు కుదుర్చుకుని ఈ పెట్టుబడులను రాబట్టింది. ఇంధన రంగం లో వచ్చిన పెట్టుబడుల ద్వారా 49,400 మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇక మిగిలిన నాలుగు రంగాల్లో పెట్టుబడులు వచ్చిన విధానం పరిశీలిస్తే... 8 ఒప్పందాల ద్వారా ఏపీ సీఆర్డీఏకు రూ.32,300 కోట్లు, 7800 మందికి ఉద్యోగాలు రానున్నాయి. 4 ఎంఓయూల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రూ.2319 కోట్ల పెట్టుబడి, 8166 మందికి ఉద్యోగాలకు అవకాశం ఉంది. 3 ఒప్పందాలు కుదుర్చుకుని ఐ అండ్ ఐ రంగంలో రూ.12,255 కోట్ల పెట్టుబడులు, 1300 మందికి ఉద్యోగాలు కల్పించేందుకు వివిధ సంస్థలు ముందుకు వచ్చాయి. మరోవైపు 3 ఎంఓయూల ద్వారా రూ.52,143 కోట్ల పెట్టుబడుల ద్వారా 32,105 మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చేలా పరిశ్రమలువాణిజ్యం రంగం ఆయా సంస్థల నుంచి హామీ పొందింది.కంపెనీల వివరాలివి. రాష్ట్ర ప్రభుత్వంతో ఏయే కంపెనీలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఎంత మేర పెట్టుబడులు పెట్టనున్నాయి. ఏ మేరకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాయనే వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి:ఇంధన రంగం... ఎబీసీ క్లీన్‌టెక్.. ఆక్సిస్ ఎనర్జీ వెంచర్స్ రూ.1,10,250 కోట్లు, 13500 మందికి ఉద్యోగాలు.. రీన్యూ పవర్‌రూ.25000 కోట్లు, 10000 మందికి ఉద్యోగాలు.. రీన్యూ ఇఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌రూ. 17000 కోట్లు, 1100 మందికి ఉద్యోగాలు.. రీన్యూ ప్రైవేట్ లిమిటెడ్‌రూ 12500 కోట్లు, 3250 మందికి ఉద్యోగాలు..నవయుగ ఇంజనీరింగ్‌రూ. 23427 కోట్లు, 6300 మందికి ఉద్యోగాలు.. చింతా గ్రీన్ ఎనర్జీరూ. 27955 కోట్లు, 6600 మందికి ఉద్యోగాలు.. ఫోర్ స్క్వేర్ గ్రీన్ ఎనర్జీరూ. 10205 కోట్లు, 1750 మందికి ఉద్యోగాలు.. ఇండోసోల్‌రూ. 23450 కోట్లు, 6900 మందికి ఉద్యోగాలు.. షిర్డీ సాయి రూ.15000 కోట్లు,15400 మందికి ఉద్యోగాలు పరిశ్రమలు వాణిజ్య రంగం.. రెన్యూ ఫోటో వాల్ టైక్స్‌రూ. 5451 కోట్లు, 3600 మందికి ఉద్యోగాలు.. ఇండోసోల్‌రూ. 2200 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు.. షిర్డీ సాయిరూ. 5000 కోట్లు, 5000 మందికి ఉద్యోగాలు.. వైజాగ్ ప్రొఫైల్స్ లాజిస్టిక్స్‌రూ. 6000 కోట్లు, 5250 మందికి ఉద్యోగాలు.. స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియారూ. 4650 కోట్లు, 5400 మందికి ఉద్యోగాలు.. విరూపాక్ష ఆర్గానిక్స్‌రూ. 1189 కోట్లు, 2000 మందికి ఉద్యోగాలు.. అనంత్ టెక్నాలజీస్‌రూ. 1000 కోట్లు, 1000 మందికి ఉద్యోగాలు.. ఏటీఆర్ వేర్ హౌసింగ్‌రూ. 1100 కోట్లు, 6200 మందికి ఉద్యోగాలు..లారస్ ల్యాబ్స్‌రూ.1000 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు..మారుతి ఇస్పాత్ అండ్ పైప్స్‌రూ.1000 కోట్లు, 1800 మందికి ఉద్యోగాలు.. ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్‌రూ. 1000 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు.. మల్లాది ఫార్మా రూ.353 కోట్లు, 355 మందికి ఉద్యోగాలు.. ఈజౌల్‌రూ. 19000 కోట్లు, 1800 మందికి ఉద్యోగాలు.. కోర మండల్ రూ.2000 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు.. తైవాన్ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్స్‌రూ. 1200 కోట్లు, 10000 మందికి ఉద్యోగాలు.. జూల్‌రూ.1500 కోట్లు, 1000 మందికి ఉద్యోగాలుఏపీ సీఆర్డీఏ.. మణిపాల్ గ్రూప్‌రూ. 15000 కోట్లు, 1000 మందికి ఉద్యోగాలు.. బెర్హాయ గ్రూప్‌రూ. 8300 కోట్లు.. అమరావతి లైఫ్ సైన్సెస్‌రూ.2000 కోట్లు.. మైసిటీరూ. 2000 కోట్లు.. వివెన్స్ గ్రూప్ రూ.2000 కోట్లు, 5000 మందికి ఉద్యోగాలు..ఫ్యాషన్ ఎంటర్ ప్రెన్యూయర్ ఫండ్‌రూ. 1200 కోట్లు, 1200 మందికి ఉద్యోగాలు..ఎస్ అర్బన్ డెవలర్స్‌రూ.1800 కోట్లు, 600 మందికి ఉద్యోగాలు..

**ఐ అండ్ ఐ...**

క్రౌన్ ఎల్ఎన్జీరూ. 10640 కోట్లు.. ఆర్సీ ఆర్టీ రూ.1615 కోట్లు, 1300 మందికి ఉద్యోగాలుఫుడ్ ప్రాసెసింగ్... ఉమెన్ ఓవా అగ్రో ఫుడ్ పార్క్‌రూ. 1440 కోట్లు, 7000 మందికి ఉద్యోగాలు.. ఐటీసీ ఫుడ్స్‌రూ.400 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు.. గాద్రేజ్ అగ్రో వెట్‌రూ. 279 కోట్లు, 66 మందికి ఉద్యోగాలు.. బిస్లరీరూ. 200 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు

## అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలి

9 వ పేజీ తరువాయి

తీర్చిదిద్దుతాం. ఈ ప్రయాణంలో మీరందరూ భాగస్వామ్యం కావాలి. హైదరాబాద్ ఈ స్థాయికి రావడానికి 35 ఏళ్ల సమయం పడితే విశాఖ అభివృద్ధికి పదేళ్లు చాలు. మేం అందరం చాలా కష్టపడు తున్నాం. చాలా మంది రాజకీయ నాయకులకు ఒక్క అవకాశమే వస్తుంది. మాకు విశాఖ, అమరావతిని అభివృద్ధి చేసేందుకు రెండు అవకాశాలు లభించాయి. మున్ముందు విశాఖకు అనేక కంపెనీలు తరలి వస్తాయి. యువత భాగస్వామ్యంతోనే భారతదేశం నెం.1 ఎకానమీగా రూపుదిద్దుకుంటుందియువత రాష్ట్రంతో పాటు దేశం గర్వపడే విధంగా చేయాలి. ప్రపంచం వికసిత్ భారత్ కోసం పీఎం నరేంద్ర మోదీ విశేషంగా కృషిచేస్తున్నారు. మోదీ నేతృత్వంలో ప్రపంచంలో ఇండియా నెం.1 ఎకానమీగా రూపుదిద్దుకుంటుంది. దానికి కారణం మీ లాంటి యువతే. విశాఖను ఐటీ కేంద్రగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోంది. వచ్చే పదిహేనేళ్లు మనవే. మన లక్ష్యాన్ని సాధించా లంటే, మనం నమ్ముతున్న అభివృద్ధిని నిజం చేయాలంటే, భారతదేశం నెం.1 ఎకానమీగా ఎదగాలంటే మనలో ప్రతి ఒక్కరికీ ఆ కసి ఉండాలి. ప్రతి ఒక్కరం ఎంతో కష్టపడి పనిచేయాలి. ఆంధ్రప్రదేశ్ కు, భారతదేశానికి గర్వకారణంగా నిలవాలి. అందరూ విశాఖపట్నం బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలి. మీలో ప్రతి ఒక్కరూ మీ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించాలి. ఇక్కడికి వచ్చే తెలుగు ప్రజలు, భారతీయులు.... ఈ అద్భుతమైన కొత్త కంపెనీల్లో పనిచేయబోతున్న వారందరినీ ఆత్మీయంగా స్వాగతించాలి. విశాఖపట్నం పరిశుభ్రంగా, పచ్చగా ఉండాలి. మన నగరం దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా నిలవాలి. దానికోసం మన వంతు కృషి చేయాలన్నారు.

## విశాఖ భవిష్యత్ నగరం బెస్ట్ టూరిజం

**విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త:**

సీఎం నారా చంద్రబాబు నాయుడుతో ఈస్ట్రన్ నావల్ కమాండ్ కమాండింగ్ ఇన్ ఛీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా భేటీ అయ్యారు. విశాఖలో సిఐఐ పార్టనర్షిప్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రిని సంజయ్ భల్లా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నౌకాదళ కార్యకలాపాలపై వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా ముఖ్యమంత్రి వివరించారు. రక్షణ వ్యవస్థలో కీలకమైన భారత నౌకాదళానికి సేవలు అందించే కంపెనీలు, స్టార్టప్‌లను రాష్ట్రానికి ఆహ్వానించే అంశంపై ఇరువురు మధ్య చర్చ జరిగింది. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా స్వదేశీ నౌకా నిర్మాణం, నౌకా సాంకేతికతకు తోడ్పాటును అందించేలా ప్రయత్నం చేస్తున్నట్లు సీఎం తెలిపారు. తూర్పు నావికా దళం నిర్వహించే ఫ్లీట్ రివ్యూలకు ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... విశాఖ అనేక అవకాశాలకు, ప్రతిష్టాత్మక సంస్థలకు కేంద్రం కాబోతుందని అన్నారు. విశాఖ భవిష్యత్ నగరంగా మారుతోందని... దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం, నావీ కలిసి పనిచేయాలని అన్నారు. విశాఖ నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా కానుందని... ఇదే సమయంలో విశాఖను అత్యుత్తమ టూరిజం సెంటర్‌గా కూడా తీర్చిదిద్దేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. దీనికి తూర్పు నావికాదళం సహకారాన్ని అందించాలని సీఎం కోరారు. నావీ అంటే కేవలం ఫైటింగ్ ఫోర్స్ మాత్రమే కాదని... నావికా దళ విజ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. నావీ మ్యూజియం వంటివి ఏర్పాటు చేయడం ద్వారా యువతకు రక్షణ రంగంపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఏపీలో రక్షణ రంగంలో చేరేందుకు యువత చూపుతున్న ఆసక్తి ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. నావీ చేపట్టే వివిధ ప్రాజెక్టులకు, కార్యకలాపాలకు అవసరమైన భూమిని ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిఎం చంద్రబాబు వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాకు తెలిపారు.

# పెట్టుబడుల జాతర..

**(ప్రభాతవార్త విశాఖపట్నం)**

విశాఖ నగరంలో ఈనెల 14, 15 తేదీల్లో రెండు రోజులపాటు జరుగనున్న 30వ సిఐఐ(భారత పరిశ్రమల సమాఖ్య) భాగస్వామ్య సదస్సు 2025 నిర్వహణకు విస్తృతమైన ఏర్పాట్లు పూర్తయ్యాయి. భారతప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, సిఐఐ భాగస్వామ్యంతో సాగరతీర నగరమైన విశాఖలోని ఆంధ్ర విశ్వ కళా పరిషత్ ఇంజనీరింగ్ కళాశాల మైదానం సిఐఐ సమ్మిట్ కు వేదికయింది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లన్నీ ఇప్పటికే పూర్తయ్యాయి. రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ పెవీలియన్ ప్లీనరీ హాల్ ప్రధాన వేదికగా ఉండగా దానికి అనుబంధంగా వివిధ హాళ్ళను ఏర్పాటు చేశారు. అక్కడ వివిధ ప్లినరీ సెషన్లు జరగనున్నాయి.రెండు రోజుల సిఐఐ సమ్మిట్లో భాగంగా 14వ తేది ఉదయం ఉ.8.30 గం.ల నుండి ఈ.10.30 గం.ల వరకు ఆంధ్రప్రదేశ్ పెవీలియన్ ప్లీనరీ హాల్ 5 లో ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో భారత ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ ముఖ్య అతిధిగా పాల్గొనుండగా రాష్ట్ర గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ గౌరవ అతిథిగా పాల్గొనున్నారు. అదే విధంగా కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పియూష్ గోయల్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు కీలకోపాన్యాసం చేయనున్నారు. ఇంకా ఈప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్,టిజి భరత్, సిఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జి, పలువురు పరిశ్రమల ప్రతినిధులు, రాష్ట్ర మంత్రులు తదితరులు పాల్గొనున్నారు.అనంతరం 10.30 గం.ల నుండి 11.45 గం.ల వరకు ఓపెనింగ్ ప్లినరీ కార్యక్రమం జరుగుతుంది. గౌరవ అతిధులుగా కేంద్రమంత్రి పియుష్ గోయల్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. అలాగే పలువురు పరిశ్రమల ప్రతినిధులు పాల్గొంటారు.అదే సమయంలో వివిధ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ ప్లీనరీ సెషన్లు జరగనున్నాయి. సా.8 గం.ల వరకు జరగనున్నాయి.రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా 15వతేది ఉదయం 9.30 గం.ల నుండి సాయంత్రం వరకూ వివిధ ప్లీనరీ హాల్లో పలు ప్లీనరీ సెషన్లు జరగనున్నాయి. అనంతరం సాయంత్రం 5 గం.ల నుండి 5.45.గంల వరకు ఈ రెండు రోజుల సిఐఐ భాగస్వామ్య సదస్సు ముగింపు వేడుకకు ప్రధాన వేదికైన ఆంధ్రప్రదేశ్ పెవీలియన్ ప్లీనరీ హాల్ 5లో జరగనుంది.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పియూష్ గోయల్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గౌరవ అతిథులుగా పాల్గొనున్నారు.అదే విధంగా సిఐఐ ఉపాధ్యక్షులు సుచిత్రా కె.యల్ల, సిఐఐ ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఛైర్మన్ ఆర్.దినేష్ తదితరులు పాల్గొనున్నారు. అనంతరం సా.5.45 గం.లకు ఈరెండు రోజుల సదస్సు ముగియనుంది.కాగా రెండు రోజుల సిఐఐ భాగస్వామ్య సదస్సుకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున భారీ ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రధాన వేదికైన ఆంధ్రప్రదేశ్ పెవీలియన్ లో సభావేదికతో పాటు ముఖ్య అతిథులు, ఇతర అతిథులు, మీడియా తదితరులు కుదుర్చుకునేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేశారు.అలాగే మిగతా ప్లినరీ హాల్స్ వద్ద కూడా తగిన ఏర్పాట్లు చేశారు. అదే విధంగా సభావేదికకు వెలుపల ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో వివిధ వాహనాల పార్కింగ్ కు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.రెండు రోజుల సిఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా ఎపి బ్రాండ్ ఇమేజ్ ను ప్రపంచానికి చాటి చెప్పే ప్రక్రియలో భాగంగా దేశ రాజధాని ఢిల్లీ సహా ముంబాయి, హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు, విశాఖపట్నం, విజయవాడ నగరాల్లోని ప్రధాన కూడళ్లు, విమానాశ్రయాల్లో పలు హోర్డింగులు, డిజిటల్ డిస్ప్లేచేయడం జరిగింది. అలాగే రాష్ట్రంలోని ఇతర ముఖ్య నగరాలు,పట్టణాల్లో కూడా పెద్ద ఎత్తున హోర్డింగులు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా విశాఖ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నగరమంతా సిఐఐ సదస్సుకు సంబంధించి పెద్ద ఎత్తున హోర్డింగులు ఏర్పాటు చేయడం జరిగింది.పారిశ్రామిక వేత్తలను ఆకట్టుకునే రీతిలో ఎపి బ్రాండింగ్ జరిగింది.అంతేగాక వివిధ ప్రసార మాధ్యమాలు ద్వారా సిఐఐ సమ్మిట్ పై విస్తృతమైన ప్రచారం చేయడం జరిగింది.సిఐఐ సమ్మిట్లో పెద్ద ఎత్తున అవగాహనా ఒప్పందాలు విశాఖపట్నంలో జరుగుతున్న సిఐఐ సమ్మిట్లో వివిధ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం పలు అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకోనుంది.ఇప్పటికే 13వ తేదీన పరిశ్రమల శాఖ 9 ఎంఓయులు,ఐఅండ్ఐ 3, ఆహారశుద్ధి శాఖ 4,ఇంధన శాఖ 6,సిఆర్డిఏ 8 ఎంఓయులు కుదుర్చుకోవడం జరిగింది.కాగా 14వ తేది తొలిరోజు సదస్సులో సాయంత్రం 6.30 గం.ల నుండి రాత్రి 7.30. గం.ల మధ్య ప్రధాన వేదిక ప్రాంగణంలో హాల్ నంబరు 7లో పరిశ్రమల శాఖ 14, ఐఅండ్ ఐ 15,ఆహార శుద్ధి శాఖ 6,ఇంధన శాఖ 21 అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకోనుంది.అదే విధంగా చివరి రోజైన 15వ తేది మధ్యాహ్నం 2.30.గం.ల నుండి 3.30 గం.ల మధ్య ప్రధాన వేదిక ప్రాంగణం హాల్ నంబరు 7లో పరిశ్రమల శాఖ 27 ఎంఓయులను, పర్యాటక శాఖ 21,ఐటి శాఖ 7, చేనేత జౌళి శాఖ రెండు అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకోనుంది. అదే విధంగా ఈరెండు రోజుల్లోను మిగతా హాల్లో కూడా వివిధ సంస్థలతో పలు శాఖలు అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకోనున్నాయి.

## భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు..

9 వ పేజీ తరువాయి

వెల్లడించారు. గురువారం విశాఖలో ఇండియాయూరప్ బిజినెస్ పార్టనర్షిప్ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సుస్థిరాభివృద్ధిలో భారత్‌యూరప్ దేశాల మధ్య సహకార భాగస్వామ్యంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఆర్మేనియా ఆర్థిక వ్యవహారాల మంత్రి గివార్గ్ పాపా యాన్, నెదర్లాండ్స్, ఫ్రాన్స్, జర్మనీ, అర్మేనియా తదితర దేశాలకు చెందిన ప్రతినిధులు, భారత్ ఫోర్జ్ వైస్ ఛైర్మన్ అమిత్ కళ్యాణి సహా వివిధ కంపెనీలకు చెందిన ఛైర్మన్లు, సీఈఓలు, సీఐఐ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంతోపాటు.. ఇంటరాక్షన్ సదస్సులో పాల్గొన్న ముఖ్య మంత్రి వివిధ అంశాలను ప్రస్తావించారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..." విశాఖ అద్భుతమైన సాగర తీర నగరం, మంచి వనరులు ఈ ప్రాంతంలో ఉన్నాయి. అమెరికా వెలుపల గూగుల్ అతిపెద్ద ఏఐ డేటా సెంటర్‌ను విశాఖలోనే ఏర్పాటు చేస్తోంది. సబ్ సీ కేబుల్ కూడా ఈ ప్రాంతం నుంచే ఏర్పాటు అవుతోంది. గతంలో ఐటీని ఆంధ్రప్రదేశ్‌లో ప్రోత్సహించాం. గూగుల్, ఆడోబ్, మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద సంస్థల సీఈఓలుగా భారతీయులే ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన ఆర్థిక సంస్కరణల తర్వాత పరిస్థితులు అన్నీ మారిపోయాయి. జీవన ప్రమాణాలు గణనీయంగా పెరిగాయి. వాటికి అనుగుణంగా సంపద పెరగాల్సి ఉంది. దీని కోసం ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రకాల పరిశ్రమల్ని ప్రోత్స హిస్తున్నాం. కేంద్రం ప్రారంభించిన భారత్ క్వాంటం మిషన్ నుంచి అవకాశాలను అందిపుచ్చు కున్నాం... దేశంలో తొలి క్వాంటం వ్యాలీని ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నాం. అలాగే డ్రోన్ల వినియోగం... వివిధ రంగాల్లో పని చేసే వారికి... అలాగే డిఫెన్సు రంగంలో ఉన్న వారికి ఉపయోగపడాలి. వీటి తయారీ పెరగాలి. అందుకే ఏపీని డ్రోన్ తయారీకి కేంద్రంగా చేయాలని భావిస్తున్నాం. కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. స్పేస్ అప్లికేషన్లు కూడా రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఏపీలో స్పేస్ సిటీని ఏర్పాటు చేస్తున్నాం."అని ముఖ్యమంత్రి వివరించారు.

### పోర్టులే మా బలం

ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ ప్రాధాన్యం కూడా పెరిగింది. సౌర, పవన, పంప్డ్ ఎనర్జీ రంగాల్లో ఏపీ బలంగా ఉంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్ 500 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని ప్రయత్నిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా భూతాపం వల్ల ప్రకృతి విపత్తులు విధ్వంసం సృష్టిస్తున్నాయి. క్లౌడ్ బరస్ట్ లాంటి ప్రకృతి విపత్తులతో నగరాలు నీట మునిగే పరిస్థితి ఉత్పన్నం అవుతోంది. 40 సెంటిమీటర్ల వర్షపాతం ఒకే చోట పడుతోంది. గ్లోబల్ వార్మింగ్ వల్లే ఈ ఉత్పాతాలు సంభవిస్తున్నాయి. అందుకే మనం అంతా కలిసి గ్రీన్ ఎనర్జీ వైపు ముందడుగు వేయాలి. ప్రస్తుతం సౌర, పవన, పంప్డ్ ఎనర్జీ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ పనిచేస్తోంది. త్వర లోనే ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తయారవుతుంది. ఏపీకి వస్తున్న డేటా సెంటర్లకు కూడా గ్రీన్ ఎనర్జీని సరఫరా చేస్తాం. మనం అంతా కలిసి మానవాళి సంక్షేమానికి పనిచేద్దాం. అలాగే పోర్టు రవాణా రంగంలో ఏపీలో అవకాశాలు ఉన్నాయి. పెద్ద ఎత్తున పోర్టులను నిర్మిస్తున్నాం. పోర్టులను వివిధ నెట్వర్క్‌లకు అనుసంధానిస్తున్నాం. రైల్వే, ఎయిర్ పోర్టులతో పాటు.. దేశాల్లోని వివిధ ప్రధాన నగరాలకు ఏపీలోని పోర్టులతో అనుసంధానించేలా ప్రణాళిక రూపొందిస్తున్నాం. ప్రస్తుతం భారత్ దేశం నౌకా నిర్మాణంలో మరింత పురోగతి సాధించాల్సిన అవసరం ఉంది. ఈ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు ఆహ్వానిస్తున్నాం. నౌకా నిర్మాణ రంగంలో అపారమైన అవకాశాలను వినియోగించుకోవాలి కోరుతున్నాం."అని సీఎం చెప్పారు.

### ఎస్కార్ట్ ఆఫీసర్లను పెడతాం...

పారిశ్రామిక వేత్తలకు ఇబ్బంది లేకుండా చూస్తారస్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానాన్ని అమలు చేసి యుద్ధ ప్రాతిపదికన అనుమతులు ఇస్తున్నాం. కేవలం 45 రోజుల్లోనే అనుమతులు మంజూరు చేసి త్వరితగతిన ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నాం. గూగుల్ కూడా రెండు మూడు రోజుల్లో శంకు స్థాపన చేసి పనులు ప్రారంభించబోతోంది. వారికి కూడా చాలా కొద్ది రోజుల్లోనే అనుమతులి చ్చాం. ప్రోత్సాహకాలు, వేగంగా అనుమతులు ఇవ్వటంలో ఏపీకి పోటీ లేదు. పెట్టుబడులతో ముందుకు వస్తే చాలు ఎస్కార్ట్ ఆఫీసర్‌ను నియమించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా సహకరిస్తాం. ప్రపంచ మార్కెట్‌లో ప్రవేశించడానికి ఆంధ్రప్రదేశ్ గేట్ వేగా ఉంటుంది. పారిశ్రామిక ఉత్పత్తులు, విద్య, వైద్యం, టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులకు అవకాశం ఉంది. ప్రస్తుతం ఆర్గానిక్ ఆహార ఉత్పత్తుల రంగంలోనూ కీలకంగా పని చేస్తున్నాం. ప్రకృతి సేద్యంలో పండించిన అరకు కాఫీ ఇప్పుడు గ్లోబల్ బ్రాండ్‌గా మారింది. ఏపీలో ఉన్న అవకాశాలను పరిశీలించి... ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని యూరోప్ దేశాల్లోని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాను. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రస్థాయి దేశంగా మారుతుంది, అందులో ఏపీ ముందుంటుంది."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## 98వ వార్డు టీడీపీ అధ్యక్షుడిగా పంచదార్ల శ్రీనివాస్ రావు

**సింహాచలం, నవంబర్ 13, ప్రభాతవార్త:**

స్థానిక కళ్యాణ మండపంలో భీమిలి నియోజకవర్గ వార్డ్ క్లస్టర్ యూనిట్ బూత్ కమిటీలు ప్రమాణ స్వీకారము భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 9 వార్డులు అధ్యక్షులతో, ఉపాధ్యక్షులతో ప్రమాణ స్వీకారం చేయంచారు. 98 వార్డు అధ్యక్షునిగా పంచదార్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా గుసిడి అవినాష్, ప్రధాన కార్యదర్శిగా బూర్లి కనకారావు, కోశాధికారిగా తాళ్ల నాగరాజు, కార్యదర్శి గా పితాని మధు, సన్యాసిరావు, ఎన్నికైనట్లు వార్డు కార్పొరేటర్ పీవీ నరసింహారావు తెలిపారు. అంతరం గంట శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడిపి పార్టీ క్రమశిక్షణ కు మారుపేరని అని పదవులు తీసుకున్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి, రాబోయే లోకల్ ఎన్నికల్లో విజయంకు పాటుపడాలని అన్నారు. పార్టీ పదవులు ఆశించిన వారు నిరాశ చందకండి అని జిల్లా లో పదవులు ఉంటాయి అని కార్యకర్తలు కు భరోసా ఇచ్చారు. అదేవిధంగా ప్రతి వార్డులో విడివిడిగా కూర్చొని ప్రతి కార్యకర్తతో నాయకులు తో మాట్లాడుతాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమలి నియోజకవర్గ ఇన్చార్జ్ విజయ్, నాయకులు రౌతు రాంబాబు, సిరిపురుపు సురేష్, మజ్జి శ్రీనివాసరావు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు తైవాన్ కంపెనీల ఆసక్తి

**విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త**

తైవాన్ కంపెనీల పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పెట్టుబడులు, పరిశ్రమలకు అత్యంత అనుకూల రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతున్నామని తైవాన్ ప్రతినిధి బృందానికి సీఎం తెలిపారు. పెట్టుబడుల సదస్సులో భాగంగా భారత్‌లో తైపీ ఎకనామిక్ అండ్ కల్చర్ సెంటర్ ప్రతినిధి, రాయబారి ముమిన్ చెన్ నేతృత్వంలోని తైవాన్ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. వివిధ రంగాల్లో వచ్చే ప్రాజెక్టులకు అనుకూలంగా ఏపీలో పారిశ్రామిక కారిడార్లను తీర్చిదిద్దుతున్నామని సీఎం తైవాన్ బృందానికి వివరించారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులు, ప్రపంచస్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. తైవాన్ కంపెనీలు ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఈవీ బ్యాటరీ తదితర రంగాల్లో ఏపీతో కలిసి పని చేయాలని సీఎం తైవాన్ కంపెనీలను ఆహ్వానించారు. ఇండో తైవాన్ ఇండస్ట్రియల్ పార్క్ ను కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్టు తైవాన్ ప్రతినిధి బృందం తెలిపింది. అలీజియన్స్ గ్రూప్ రూ.400 కోట్ల వ్యయంతో ఈ పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమని ముఖ్యమంత్రికి తెలిపింది. పాద రక్షల తయారీ కంపెనీ పౌ చెన్ గ్రూప్ ఫుట్ వేర్ యూనిట్ ను కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఓర్వకల్లులో ఇమేజ్ సెన్సార్లను ఉత్పత్తి చేసేందుకు తైవాన్ కు చెందిన క్రియేటివ్ సెన్సార్ ఇంక్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసింది. సెమీకండక్టర్ మిషన్ కింద ప్రోత్సాహకాలు అందించేందుకు సహకరించాలని కోరింది. ఓర్వకల్లు సమీపంలోనే ఇజౌల్ ఇండియా జాయింట్ వెంచర్ సంస్థ అడ్వాన్స్డ్ బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటుకు కూడా ముందుకు వచ్చింది. 2.2 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 23 గిగావాట్ల సామర్థంతో సాలిడ్ స్టేట్ బ్యాటరీ, కాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ యూనిట్ ను ఏర్పాటు చేయనున్నట్టు సంస్థ ప్రతిపాదించింది. వీటికి సంబంధించి సీఎం చంద్రబాబు సమక్షంలో తైవాన్ కంపెనీల ప్రతినిధులు ఈడీబీ ఒప్పందాలు చేసుకున్నారు. తైవాన్ కంపెనీలు ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక పార్కుకు భూములు కేటాయిస్తామని సీఎం స్పష్టం చేశారు. పారిశ్రామిక పార్కులకు వివిధ రహదారులను అనుసంధానిస్తామని పేర్కొన్నారు. కర్ణాటక, ఏపీ, తమిళనాడు రీజియన్లను కలుపుతూ ఈ రహదారి మార్గాలు ఉన్నాయని తైవాన్ ప్రతినిధులకు వివరించారు. ఇండియా సెమీ కండక్టర్ మిషన్ పాలసీలో భాగంగా ప్రోత్సాహకాలకు సంబంధించిన నిర్ణయాలు త్వరలోనే కేంద్రం విడుదల చేస్తుందని ముఖ్యమంత్రి వివరించారు. తైవాన్ కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న మానవ వనరుల్ని తయారు చేసేందుకు సిద్ధమని సీఎం వెల్లడించారు. తైవాన్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను కూడా ఏపీలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఏపీలో పరిశ్రమలు, పెట్టుబడులకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వ సహకారం బాగుందని తైవాన్ బృందం కొనియాడింది.

## ఇటలీ రాయబారితో సీఎం చంద్రబాబు భేటీ

9 వ పేజీ తరువాయి

భేటీ అవుతున్నారు. ఈ భేటీల్లో భాగంగా గురువారం భారతదేశంలోని ఇటలీ రాయబారితో సమా వేశమయ్యారు. రాష్ట్రంలో ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయనే విషయాన్ని ముఖ్యమంత్రి బార్టోలీకి వివరించారు. కీలక రంగాలైన ఆటోమోటివ్, ఆటో విడిభాగాలు, యంత్రాల తయారీ, ఇంధన, ఫ్యాషన్, ఆహార శుద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై ముఖ్యమంత్రిఇటలీ రాయబారి మధ్య చర్చలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ యంత్రాలు, పునరుత్పాదక విద్యుత్ రంగం, నౌకానిర్మాణ రంగాలలో భాగస్వాములు కావాలని ఇటాలియన్ కంపెనీలను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఏపీఇటలీ మధ్య దీర్ఘకాలిక వాణిజ్యం, పెట్టుబడి సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఇటాలియన్ ఇండస్ట్రియల్ క్లస్టర్ ను ఏర్పాటు చేసే అంశంపై సీఎం చంద్రబాబుఇటలీ రాయబారి బార్టోలీ మధ్య చర్చలు జరిగాయి.

## రాష్ట్రానికి తిరిగి వస్తున్న భారీ పెట్టుబడులు

**రెన్యూ పవర్ ఛైర్మన్ సుమంత్ సిన్హాతో సీఎం చంద్రబాబు భేటీ.. రూ.82,000 కోట్లతో రాష్ట్రంలో 'రెన్యూ పవర్' ప్రాజెక్టులు.. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాలు**

**విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త:**

గత ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు భారీ పెట్టుబడులతో తిరిగి రాష్ట్రానికి వస్తు న్నాయి. విశాఖలో 14, 15 తేదీల్లో జరిగే 30వ సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ సమావేశాలకు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. పునరుత్పాదక విద్యుత్ రంగంలో దేశంలోనే ప్రముఖ సంస్థ రెన్యూ పవర్ రాష్ట్రంలో రూ.82,000 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందు కొచ్చింది. ఈ మేరకు విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సమక్షంలో రెన్యూ పవర్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం రెన్యూ పవర్ ఛైర్మన్, సీఈవో సుమంత్ సిన్హాతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. పునరు త్పాదక ఇంథన రంగంలో ఏపీ ముందంజలో ఉందని, పర్యావరణ పరిరక్షణతో పాటు... వినియోగ దారులకు విద్యుత్‌ను తక్కువ ధరకు అందించడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో అత్యుత్తమ విధానాలు అనుసరిస్తోందని, వేగవంత మైన అనుమతులు ఇస్తూ ప్రోత్సహిస్తోందని ఈ సందర్భంగా సుమంత్ సిన్హా కొనియాడారు. గూగుల్ డేటా సెంటర్ విశాఖకు వస్తున్న నేపథ్యంలో భారీగా తలెత్తే విద్యుత్ డిమాండ్ తీర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సుమంత్ వెల్లడించారు. ముందే ప్రకటించిన మంత్రి లోకేష్మంత్రి లోకేష్ బుధ వారం ఎక్స్‌లో ప్రకటించినట్లుగానే ఇంథన రంగంలో గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన రెన్యూ పవర్ సంస్థ తిరిగి కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెడుతోంది. రూ.60 వేల కోట్ల విలువైన నాలుగు ఎంఓయూలు కుదుర్చుకుంది. గతంలోనే రూ. 22 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన రెన్యూ పవర్... మొత్తంగా రూ.82,000 కోట్లు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టనుంది. ఒప్పందంలో భాగంగా 6 గిగావాట్ల ఇంగాట్‌వేఫర్ ప్లాంట్, 2 గిగావాట్ల పంప్డ్ హైడ్రో ప్రాజెక్ట్, 300 కేటీపీఏ గ్రీన్ అమ్మోనియా సామర్థం, 5 గిగావాట్ల విండ్ సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ హైబ్రిడ్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది. తాజా ఎంఓయూల ద్వారా 10 వేలకు పైగా ఉద్యోగాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్రంలోని యువతకు దక్కనున్నాయి. రెన్యూ పవర్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో భారతదేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఒకటైన 2.8 గిగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందులో 1.8 గిగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్ ఉంది. అలాగే 2 గిగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తుంది. రైతులతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు యోచనమరోవైపు రాష్ట్రంలో వ్యవసాయానికి యోగ్యం కాని భూములు, బీడు భూముల్లో రైతులు స్వయంగా సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఎంతమేర లాభదాయకంగా ఉంటుంది. ఎకరానికి ఎంత ఆదాయం వస్తుందనే దానిపైనా రెన్యూ పవర్ ఛైర్మన్ సుమంత్ సిన్హాతో ముఖ్యమంత్రి చర్చించారు. అలాగే సోలార్ ప్యానెల్స్ ధరలు అధికంగా ఉన్నందున వాటి తయారీ యూనిట్లు రాష్ట్రంలో పెద్దఎత్తున నెలకొల్పేందుకు ప్రోత్సహిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## 4 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి హీరో గ్రూప్ ఎంఓయూ

**విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త**

4 గిగావాట్ల పునరుద్పాతక విద్యుత్ రంగంలో పెట్టుబడులకు హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. రూ.15 వేల కోట్ల వ్యయంతో అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో ఈ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ ముందుకు వచ్చిం ది. ఆ సంస్థ సీఎండీ రాహుల్ ముంజాల్ గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. సీఎం సమక్షంలో ఈ పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ ఈడీబీ ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సీఎండీకి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. గ్రీన్ ఎనర్జీ, హైబ్రీడ్ సొల్యూషన్స్ రంగా ల్లోనూ పెట్టుబడులతో ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరారు. డెడికేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ పార్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. మరోవైపు రామాయపట్నం వద్ద అత్యాధునిక ఫర్నిచర్ తయారీ ప్లాంట్ ఏర్పాటుకు స్వీడన్ కు చెందిన జూల్ గ్రూప్ ముందుకు వచ్చింది. ఆ సంస్థ ఫౌండర్ సీఈఓ టామ్ ఓలాండర్ ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. రూ.300 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయనున్నా మని జూల్ సంస్థ తెలిపింది. నార్వే, స్వీడన్ల నుంచి భారీ దుంగలను దిగుమతి చేసుకుని డోర్లు, విండోలు లాంటి ఉత్పత్తులతో పాటు ప్రీ ఫ్యాబ్రికేషన్ విధానంలో ఇళ్లను కూడా రూపొందిస్తామని జూల్ సీఈఓ టామ్ ఓలాండర్ సీఎం చంద్రబాబుకు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి రామా యపట్నం పోర్టు సమీపంలో 500 ఎకరాల్లో ఫర్నిచర్ క్లస్టర్ సిటీ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించా లని సూచించారు. అమరావతి నగరంతో పాటు రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో విస్తృతమైన అవకాశా లు ఉన్నాయని సీఎం వెల్లడించారు. అనంతరం ప్రముఖ ఆటబొమ్మల తయారీ సంస్థ పాల్స్ ప్లష్ టాయ్స్ సంస్థ అధ్యక్షుడు అజయ్ సిన్హా ముఖ్యమంత్రిని కలిసి అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద టాయ్ పార్క్ ఏర్పాటుపై చర్చించారు. చైనా తరహాలో ఆట బొమ్మల తయారీకి సంబంధించిన ఎకోసిస్టంను తయారు చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం బొమ్మల తయారీలో స్థానికంగా ఉన్న మహిళలకు ఉపాధి కల్పించాలని సీఎం ఆ సంస్థ ప్రతినిధుల్ని కోరారు.

## పక్క రాష్ట్రాల్లో గూగుల్ ప్రకంపనలు

**విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త**

విశాఖకు గూగుల్ డేటా సెంటర్ ఖరారు చేయడం పొరుగు రాష్ట్రాల్లో ప్రకంపనలు సృష్టిస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. రుషికొండ ఐటీ సెజ్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో గురువారం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఐటీలో ప్రముఖ స్థానంలో ఉన్న కర్ణాటకను. గూగుల్ సీఈవో సుందర్ పిచ్చయ్ సొంత రాష్ట్రమైన తమిళనాడును కాదని రూ.1.3 లక్షల కోట్ల డేటా సెంటర్ ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు కావడం పట్ల దేశ వ్యాప్త చర్చ జరుగుతోందని చెప్పారు. తమిళనాడు ఎన్నికల్లో గూగుల్ డేటా సెంటర్ ప్రతిపక్షాలకు ప్రధానాంశం కానుందన్నారు. గూగుల్ డేటా సెంటర్‌ను ఖరారు చేయించి విశాఖకు అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిన సీఎం చంద్రబాబుకు, ఐటీ శాఖ మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనుభవమున్న విజనరీ లీడర్‌కు.. యువ నాయకత్వం తోడవడంతో జెట్ స్పీడ్ వేగంతో ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయన్నారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో మటన్ మాల్స్, ఫిష్ సెంటర్లు, పచ్చళ్ల వ్యాలీలు, మామిడి తాండ్ర జోన్లు, అప్పడాల హబ్ లు, మసాల ఉత్పత్తుల కారిడార్‌లు ఏర్పాటు చేస్తే.. 16 నెలల కూటమి హయాంలో గూగుల్, క్వాంటమ్ వ్యాలీ, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్, సిఫీ వంటి అంతర్జాతీయ సంస్థలను తెచ్చామని పేర్కొన్నారు. అసమర్థ పరిపాలనకు.. సమర్థమైన నాయకత్వానికి మధ్య తేడా ప్రజలు గమనించాలని కోరారు. విశాఖలో ఏర్పాటు కానున్న ఐటీ సంస్థలకు అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించి.. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలకు లోకేష్ సూచించారన్నారు. సీఐఐ సమ్మిట్ లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరగడం చరిత్రగా అభివర్ణించారు.

## ఇంధన రంగంలో భారీ పెట్టుబడులకు రిన్యూ అవగాహన ఒప్పందం

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో 4 వేర్వేరు రంగాలకు రూ.60,000 కోట్లకు అవగాహన ఒప్పందాలు**



విశాఖపట్నం, నవంబర్ 13 ప్రభాతవార్త

ఒక ప్రముఖ డీకార్బనైజేషన్ సొల్యూషన్స్ కంపెనీ రిన్యూ ఎనర్జీ గ్లోబల్ కంపెనీతో పెట్టుబడులకు సంబంధించి గురువారం విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమాచార సాంకేతిక పరిజ్ఞానం, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి మండలితో నాలుగు వేర్వేరు అవగాహన ఒప్పందాలపై కంపెనీ సంతకం చేసినది. ఈ అవగాహన ఒప్పందాలు సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన రంగంలో జాతీయ స్థాయికి ఎదగడానికి కట్టుబడి ఉందన్నారు. దీనిని ముందుకు తీసుకుని వెళ్లడంలో రిన్యూ వంటి భాగస్వాముల కీలక పాత్ర పోషిస్తున్నారు అన్నారు. రిన్యూ కంపెనీ నిరంతర పెట్టుబడులు రాష్ట్ర విధానాలు, మౌలిక సదుపాయాలు, ప్రతిభపై ప్రపంచ పారిశ్రామికుల విశ్వాసాన్ని బలోపేతం చేస్తాయి. ఈ పెట్టుబడులు వలన క్లీన్ ఎనర్జీ విస్తరణను వేగవంతంచేయటమే కాక ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుతాయని రాష్ట్ర సుస్థిరమైన సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రిన్యూ ఛైర్మన్ సుమంత్ సిన్హా మాట్లాడుతూ రిన్యూ సంస్థ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో అనంతపురం జిల్లాలో భారతదేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు ఏర్పాటునకు మే 2025లో రూ.22 వేల కోట్ల పెట్టుబడులను ప్రకటించిందన్నారు. ఇప్పుడు తాజా మరో రూ.60 వేల కోట్లు పునరుత్పాదక శక్తి, సౌర ఇంధన తయారీ, బ్యాటరీ నిల్వ, పంప్డ్ హైడ్రో, గ్రీన్ అమ్మోనియా వంటి వేర్వేరు రంగాలలో పెట్టుబడి పెట్టడానికి ప్రణాళికలు రూపొందించినదన్నారు. దీనితో రిన్యూ కంపెనీ పెట్టుబడులు రూ.82,000 కోట్లకు చేరుకున్నాయని, ప్రాజెక్టులు పూర్తయితే భారతదేశంలో ఒకే చోట అతిపెద్ద పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులలో రిన్యూ సంస్థ ఒకటి అవుతుందన్నారు.రాష్ట్రంలో 6జీడబ్ల్యూపీవీ ఇంగోట్ వేఫర్ ప్లాంట్, 2 జీడబ్ల్యూ పంప్డ్ హైడ్రో ప్రాజెక్ట్, 300 కేటీపీఏ గ్రీన్ అమ్మోనియా సౌకర్యం మరియు పవన సౌర, సౌర బీఈఎస్ఎస్ చొరవలతో సహా 5 జీ డబ్ల్యూ హైబ్రిడ్ ప్రాజెక్టులను స్థాపించడంలో పెట్టుబడి పెట్టాలని ప్రణాళికలు వేస్తున్నట్లు చెప్పారు.రిన్యూ ఆంధ్రప్రదేశ్‌తో చాలా కాలంగా ఉనికిని కలిగి ఉందని, ఈ విస్తరణతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సమగ్రమైన క్లీన్ ఎనర్జీ విలువలను తీసుకువస్తామని అన్నారు.

## సంపత్ వినాయక స్వామి వారిని దర్శించుకున్న మెట్రోపాలిటన్ కమిషనర్



విశాఖపట్నం, నవంబర్ 13 ప్రభాతవార్త

తేజ్ భరత్, మెట్రోపాలిటన్ కమిషనర్, విశాఖపట్నం మెట్రోపాలిటన్ నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం సంపత్ వినాయక స్వామి వారిని దర్శించుకున్నారు. వీరిని దేవస్థానం ఆచారాల ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక అర్చన, పూజలు నిర్వహించడం జరిగినది.దర్శనం అనంతరం, వేద ఆశీర్వాదం జరిపి, శ్రీ స్వామి వారి అలంకరణ ఫోటో, ప్రసాదాలు అందజేయడం జరిగినది.

## రాష్ట్ర వినాశకారులు వైసీపీ అధినేత జగన్ అండ్ పీటీఎం బ్యాచ్ : టీడీపి నేత బైరెడ్డి పోతనరెడ్డి

విశాఖపట్నం, నవంబర్ 13 ప్రభాతవార్త

వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి అతని పేటీఎం బ్యాచ్ రాష్ట్ర వినాశకారులని టిడిపి విశాఖ లోక్ సభ నియోజకవర్గం ఉపాధ్యక్షులు, మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన రెడ్డి అభిప్రాయపడ్డారు. లేనిది ఉన్నట్లుగా వైసీపీ నేతలు ప్రచారం చేస్తూ ప్రజలను మోసగిస్తున్న ఘరానా మోసగాళ్లని మండిపడ్డారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటుపరం చేస్తోందని వైసీపీ నేతలు గగ్గోలు పెట్టడాన్ని ఒక ప్రకటనలో ఖండించారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు శంకుస్థాపనలు, పునాదిలే తప్ప అక్కడ మెడికల్ కాలేజ్ లేవన్న సంగతి జగమెరిగిన సత్యమన్నారు. మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశామని జగన్ బిల్డప్ ఇస్తూ తన పేటీఎం బ్యాచ్‌తో కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాన్ని సాగించడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క మెడికల్ కాలేజ్ కూడా నిర్మించడం చేతకాని జగన్ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేయడం చూసి ఓర్వలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రపంచ భాగస్వామ్య సదస్సుకు వేదికైన విశాఖ నగరంలో మెడికల్ కాలేజీల వ్యవహారంపై నిరసనలు చేపట్టడాన్ని ఖండించారు. ప్రపంచ దేశాల ముందు రాష్ట్ర పేరు ప్రతిష్టలను దిగజార్చి రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని పోతన రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు వైసీపీ నేతల పోకడలను గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో ఆ పార్టీ అడ్రస్ శాశ్వతంగా గల్లంతు కావడం ఖాయమని అన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వైసీపీ నేతలు ఎన్ని కుతంత్రాలు చేసిన రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు అభివృద్ధిని అడ్డుకోలేరని పోతన రెడ్డి పేర్కొన్నారు.

## పర్యాటకానికి చిరునామా విశాఖ



విశాఖపట్నం, నవంబర్ 13 ప్రభాతవార్త

గురువారం సాయంత్రం రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ టియు 142 యుద్ధ విమాన మ్యూజియం, అదే ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన "మాయా వరల్డ్"ను సందర్శించారు. మంత్రి కందుల దుర్గేష్, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ ఇరువురు ఇటీవలే ప్రారంభించిన "హెలికాప్టర్ మ్యూజియం"ను సందర్శించారు. హెలీ మ్యూజియం వివరాలను మంత్రికి వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ వివరించారు. విశాఖకి వచ్చే పర్యాటకులను, సందర్శకులను ఆకర్షించేలా హెలీ మ్యూజియంను అందుబాటులోకి తీసుకొచ్చామని వివరించారు. అలాగే కైలాసగిరి పై త్రిశూల్ ప్రాజెక్టును వచ్చే శివరాత్రి నాటికే తీసుకువస్తామని, దేశంలోనే అతి పొడవైన గ్లాస్ బ్రిడ్జి కూడా త్వరలోనే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. విశాఖ అంటే పర్యాటకానికి చిరునామాగా తీర్చిదిద్దామని మంత్రికి వివరించారు. పర్యాటకులను ఆకర్షించేలా పలు ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకువచ్చిన వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్‌ని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. తెలిపారు, ప్రశంసించారు. తదనంతరం మంత్రి శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. వీఎంఆర్డీఏకి చెందిన అధికారులు, సిబ్బంది, మాయా వరల్డ్ ప్రతినిధి రమణ కుమార్ నిర్వహించారు.

## రాష్ట్ర గవర్నర్‌కు విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన నగర మేయర్



విశాఖపట్నం, నవంబర్ 13 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ విశాఖ వేదికగా నిర్వహించే సిఐఐ భాగస్వామ్య సదస్సుకు విశాఖకు విచ్చేసిన సందర్భంగా విశాఖపట్నం విమానాశ్రయంలో గురువారం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు.

## తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నుముక

**ప్రతి కార్యకర్తకు పార్టీ అండ .. రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు**



గాజువాక,నవంబర్ 13,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీలో వున్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా వుంటాదని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో గురువారం ఏర్పాటు చేసిన పార్టీ నూతన కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఏపీ టీడీపీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను పల్లా శ్రీనివాసరావు ఎగురవేశారు. పల్లా మాట్లాడుతూ పార్టీలో నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు అభినందనలు తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. విశాఖ నగరాన్ని విశ్వ నగరంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విశాఖ నగరాన్ని ప్రపంచమంతా చూసేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. సంపద సృష్టించి నవ్యాంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ వైపు తీసుకెళ్లడమే ముఖ్య మంత్రి చంద్రబాబు లక్ష్యం అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అడ్డుకునేలా వైకాపా పార్టీ విష ప్రచారాన్ని చేస్తుందని అన్నారు. ప్రజలు వైకాపా పార్టీని 11 సీట్లకే పరిమితం చేసిన వారి బుద్ధి రాలేదని విమర్శించారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జి ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్లు బొండా జగన్, గంధం శ్రీనివాస్, ముల్లి ముత్యాల నాయుడు, పల్లా శ్రీనివాస్, నరసింహ పాత్రుడు, రాజాన రామారావు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎరువుల తయారీ ప్రాజెక్టు ఏర్పాటుకు..

9 వ పేజీ తరువాయి

వివరించడంతోపాటు.. పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నారు. అలాగే ప్రతినిధులతో వివిధ వారితో ఈడీబీతో ఎంఓయూలు కుదుర్చుకోవాల్సిందిగా సూచిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ ఎరువుల, ఆగ్రికెమికల్ సంస్థ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఎరువుల తయారీ విస్తరణ, గ్రీన్ అమోనియా, ఆగ్రిటెక్ ప్రాజెక్టులపై ఆ సంస్థ ప్రతినిధులతో చర్చించారు. మురుగప్ప గ్రూప్‌కు చెందిన కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థకు ఇప్పటికే విశాఖపట్నం, కాకినాడలో ఎరువుల ఉత్పత్తి యూనిట్లు ఉన్నాయి. దీనికి కొనసాగింపుగా మరో రూ.2,000 కోట్ల పెట్టుబడులతో రాష్ట్రంలో ఎరువుల తయారీ కేంద్రాన్ని నెలకొల్పేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. గ్రీన్ అమోనియా (గ్రీన్ హైడ్రోజన్ తయారీ, ఎరువుల ఉత్పత్తి యూనిట్ విస్తరణ సహా ఇంకొన్ని ప్రాజెక్టులపై కోరమండల్ సంస్థ పెట్టుబడులు పెట్టనుంది. మరోవైపు ప్రముఖ ఫర్నిచర్ సంస్థ బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్ ఛైర్మన్ ఎన్‌కే అగర్వాల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. కలప ఆధారిత ఇంజినీర్డ్ ప్యానెల్ తయారీ యూనిట్ ఏర్పాటుపై చర్చించారు. రాష్ట్రంలో ప్రాజెక్టు ప్రతిపాదనలు పరిశీలిస్తున్నట్టు ఆన్నా ప్యానెల్స్ నిర్వాహకులు ఎన్‌కే అగర్వాల్ రూ.1 కోటి విరాళాన్ని ముఖ్యమంత్రికి అందించారు.

## స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్లే ..

ప్రభాతవార్త విశాఖపట్నం

కేవలం ఈజ్ ఆఫ్ డూయింగ్ మాత్రమేగాక, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తుండటం వల్లే గ్లోబల్ సంస్థలన్నీ ఎపి వైపు చూస్తున్నాయి. ఈ నమ్మకంతోనే ప్రపంచంలో ప్రముఖ సంస్థలను ఆంధ్రప్రదేశ్ ఆకర్షించ గలిగిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖలో సుమారు 30వేల ప్రత్యక్ష ఉద్యోగాలు కల్పించే 5 సంస్థలకు మంత్రి లోకేష్ గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా యండాడలో ఏర్పాటుచేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ గూగుల్ తమ యూఎస్ డీ 15 బిలియన్ పెట్టుబడిని ప్రకటించడం, ఆర్సెలర్ మిట్టల్ రూ.1.35లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి ముందుకు రావడం మా పాలన పారదర్శకత, విశ్వాసానికి అద్దం పడుతోంది. గూగుల్ ప్రతినిధులు తొలిసారి విశాఖకు వచ్చాక వారితో వరుస చర్చలు జరిపి 13నెలల్లో రాష్ట్రానికి రప్పించాం, ఈనెలాఖరుకు గూగుల్ ఎఐ హబ్‌కు శంకుస్థాపన చేస్తాం. ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ను కేవలం జూమ్ కాల్‌తో రాష్ట్రానికి రప్పించాం. వారితో చర్చలు జరిపినపుడు 3 సమస్యలు చెప్పారు, ఎన్ ఎండిసి నుంచి స్లరీ పైప్ లైన్ కోరగా, ముఖ్యమంత్రి వెంటనే ప్రధానితో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించాం. విశాఖకు మరికొన్ని ఐటి జెయింట్స్ రాబోతున్నాయి. టిసిఎస్, కాగ్నిజెంట్ త్వరలో విశాఖకు వస్తున్నాయి. మరికొందరు ఐటి జెయింట్స్ రాష్ట్రానికి రాబోతున్నారు. అభివృద్ధి వికేంద్రీకరణకు మేం కట్టుబడి ఉన్నాం. క్లస్టరైజేషన్ ద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నాం. కర్నూలు, అనంతపురంలో రెన్యువబుల్ ఎనర్జీ, కడప, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ప్రకాశంలో సిబిజి, కృష్ణా, గుంటూరులో రాజధానిని అభివృద్ధి చేస్తున్నాం. ఆసియాలోనే తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ త్వరలో అమరావతికి రాబోతోంది. గోదావరి జిల్లాల్లో ఆక్వా పరిశ్రమను అభివృద్ధి చేస్తున్నాం. ఉత్తరాంధ్ర ఫార్మా హబ్, కెమికల్ హబ్, డేటా సిటీ, స్టీల్ సిటీగా అభివృద్ధి చెందుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 20 క్లస్టర్ల ద్వారా వర్టికల్, హారిజంటల్ విధానంలో అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం. మా మనసులో ఎల్లప్పుడూ విశాఖకు స్థానంవిశాఖపట్నం మా మనసుకు మా మనసుకు దగ్గరగానే ఉంటుంది. 2019లో రాష్ట్రవ్యాప్తంగా మాకు ఎదురుగాలి వీచినా విశాఖ ప్రజలు మాకు అండగా నిలిచారు. గతఎన్నికల్లో నాకు 91వేలమెజారిటీ వచ్చినా సంతృప్తి లేదు. పల్లా శ్రీనివాస రావు మొదటిస్థానం, గంటా శ్రీనివాసరావు రెండోస్థానాన్ని కైవసం చేసుకున్నారు. రాష్ట్రంలో విశాఖ ఎంపి భరత్ అత్యధిక మెజారిటీతో గెలిచారు. విశాపట్నం భవిష్యత్తు నగరంగా అభివృద్ధి చెందబోతోంది. విశాఖపట్నం ఎకనమిక్ కారిడార్ 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందు తోంది. ప్రస్తుత ఎమ్మెల్యలలో 50శాతం మంది తొలిసారి గెలిచినవారు. మంత్రివర్గంలో 75శాతం మంత్రులు కొత్తవారు. అన్నిరంగాల్లో ఎపిని నెం.1గా చేయాలనే లక్ష్యంతో మేమంతా పనిచేస్తున్నాం. పారిశ్రామిక వేత్తలు ఎపిలో పెట్టుబడులు పెట్టడానికి మూడు కారణాలు ఉన్నాయి. 1 స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, 2). నిరూపితమైన నాయకత్వం, చంద్రబాబుగారు గతంలో సైబరాబాద్ నిర్మించారు. ఇప్పుడు సైబరాబాద్ కంటే బెటర్ సిటీని నిర్మించబోతున్నారు. 3వది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు ఎపిలో ఉంది. నరేంద్రమోడీ ఆలోచనలకు అనుగుణంగా సంస్కరణల అమలులో ఎపి ముందువరసలో ఉంది. 3లక్షలమందితో యోగాంధ్ర నిర్వహించి మోడీజీతో అభినందనలు పొందాం. నేడు నమో అంటే నరేంద్రమోడీ కాదు... నాయుడు, మోడీ. భారత్ కు ఇప్పుడు అత్యుత్తమ నాయకత్వం ఉంది. ఇండియా ప్రపంచంలో నెం.1 ఎకానమీగా అభివృద్ధి చెందుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.2026 జూన్ నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభంవిశాఖపట్నంలో ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. ఐటి పరిశ్రమలో ఎన్నోమార్పులు వచ్చాయి. రాబోయే మూడేళ్లలో ఐటి సెక్టార్ లో 5లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయి. 15లక్షల ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలు పైప్ లైన్ లో ఉన్నాయి. ఫైళ్లను జెట్ స్పీడ్ తో క్లియర్ చేయడం మా ఐటి కార్యదర్శి కాటంనేని భాస్కర్ మెరుపువేగంతో పనిచేస్తున్నారు. 2026 జూన్ నాటకి భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తయి...అంతర్జాతీయ కనెక్టివిటీతో ప్రారంభం కాబోతోంది. ఉత్తరాంధ్ర పెట్టుబడులకు గేట్ వేగా మారబోతోంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 16నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించాం. ఇది గత పదేళ్లలో వచ్చిన పెట్టుబడుల కంటే అధికం. ఎపికి 1 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులే మా లక్ష్యం. ఈరోజు మన ప్రభుత్వ ప్రయాణంలో ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూని కేషన్స్ మంత్రిగా అత్యంత మధుర మైన క్షణాలు ఆస్వాదిస్తున్నాను. విశాఖపట్నంలో పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు ఎంతో గర్వంగా, సంతృప్తిగా ఉంది ఇవి ఆంధ్రప్రదేశ్ డిజిటల్, ఆర్థిక మార్పును సూచిస్తున్నాయి. ఈ శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న సైల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఐ స్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, టెక్ తమ్మిన, ఫీనోమ్ పీపుల్, కే రహేజా కార్ప్, వరల్డ్ ట్రేడ్ సెంటర్ (కపిల్ గ్రూప్) సంస్థల ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ మీద ఉంచిన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఈ ప్రాజెక్టులన్నీ కలిపి రూ. 3,800 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టనున్నాయి. వీటిద్వారా విశాఖపట్నంలో 30వేలకు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలను లభిస్తాయి. ఈ సంస్థల ద్వారా మన యువతకు కొత్త అవకాశాలను కల్పించడమేగాక, ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగ అభివృద్ధిలో వేగం పుంజుకుంటుంది. 20లక్షల ఉద్యోగాలు కేవలం సంఖ్య కాదుమన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చింది. ఇది కేవలం సంఖ్య కాదు, మనం పూర్తిగా అంకితభావంతో, వేగంగా కొనసాగిస్తున్న లక్ష్యం. అందుకే నేను పరిశ్రమదారులకు ఒక మాట చెప్పాను. మీరు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్న తర్వాత, అది మీ ప్రాజెక్ట్ కాదు, మన ప్రాజెక్ట్ అని. ప్రపంచ ప్రఖ్యాత ఐటి, ఎలక్ట్రానిక్స్, ఇన్నోవేషన్ పెట్టుబడుల కోసం ఆంధ్రప్రదేశ్ ను అత్యంత అనువైన ప్రాంతంగా తయారు చేయడానికి మేము అహర్నిశలు శ్రమిస్తున్నాం. ఈరోజు కార్యక్రమాన్ని ప్రత్యేకంగా మార్చింది మన భాగస్వామ్య సంస్థల తత్వం. ఐస్పేస్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ , టెక్ తమ్మిన సంస్థలకు కొద్దరోజుల క్రితం భూమి కేటాయించాం. వారు మనపై విశ్వాసంతో, ధైర్యంగా తమ శంకుస్థాపనకు ముందుకొచ్చారు. ఇది పరిశ్రమదారులు మన పాలనపై ఉంచిన నమ్మకాన్ని, ఆంధ్రప్రదేశ్‌లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను సూచిస్తుంది.మేం భవిష్యత్తు నగరాన్ని నిర్మిస్తున్నాంప్రస్తుతం మనది సరికొత్త ఆంధ్రప్రదేశ్ – చురుకైన, అద్భుతమైన, వేగంగా ముందుకెళ్తున్న రాష్ట్రం. విశాఖపట్నాన్ని ఎఐ క్యాపిటల్, డేటా సెంటర్ క్యాపిటల్, ఐటీ హబ్‌గా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. మేము కేవలం టెక్నాలజీ పార్కులు, ఆఫీస్ స్పేస్ నిర్మించడమే కాదు, భవిష్యత్తు నగరాన్ని నిర్మిస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, క్రమశిక్షణ, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధిపై ఆయనకున్న పట్టు మనందరికి ప్రేరణగా నిలుస్తున్నాయి. రేపు, ఎల్లుండి విశాఖపట్నంలో 30వ సిఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ జరగబోతోంది. ఇది ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులు, ఇన్నోవేటర్లు పాల్గొనే అంతర్జాతీయ వేదిక. మేం ఈరోజు చేసింది కేవలం సాధారణ శంకుస్థాపనలు కాదు, ఆంధ్రప్రదేశ్ యొక్క డిజిటల్, ఐటీ భవిష్యత్తుకి అంకురార్పణ. మాపై నమ్మకంతో వచ్చిన ప్రతి కంపెనీ కి ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ పై విశ్వాసంతో ఈ చారిత్రాత్మక మార్పులో భాగస్వాములు అవుతున్న ప్రతిఒక్కరికీ పేరుపేరునా అభినందనలు. మనం కలిసికట్టుగా అవకాశాలు, ఆవిష్కరణలు, లక్షలాది యువతకి నమ్మకాన్ని కల్పిస్తున్నాం. ఇది ఆంధ్రప్రదేశ్ దూరదృష్టికి నిదర్శనం. ఇది ఇంతటితో ఆగకుండా దినదిన ప్రవర్ధమానమై మరింత ముందుకు సాగాలి. మనందరం కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వేగవంతమైన, విజ్ఞానవంతమైన, బలమైన శక్తిగా తయారు చేద్దామని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపి ముతుకుమిల్లి శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, లోకం మాధవి, ఐటి కార్యదర్శి కాటంనేని భాస్కర్, సిఐఐ ఎపి ఛైర్మన్ మురళీకృష్ణ, ఎపి ఐటి అసోసియేషన్ అధ్యక్షుడు కొసరాజు శ్రీధర్, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సరికొత్త పర్యాటకానికి బాటలు


**విశాఖ సిఐఐ సదస్సులో 98 సంస్థలతో పర్యాటక రంగంలో ఎంఓయూలు కుదుర్చుకోనున్నామని తెలిపిన మంత్రి కందుల దుర్గేష్**



విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సరికొత్త పర్యాటకానికి బాటలు వేస్తున్నా మని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహిస్తున్న సిఐఐ సదస్సులో భాగంగా విశాఖపట్నంకు చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ గ్రీన్ పార్క్ హోటల్‌లో వివిధ మీడియా ఛానళ్లతో పర్యాటక రంగ విశేషాలను పంచుకున్నారు. విశాఖ పట్నం, అమరావతి, తిరుపతిలో ప్రాంతీయ పెట్టుబడిదారుల సదస్సులు నిర్వహించి పర్యాటక రంగంలో పెట్టుబడులు ఆహ్వానించా మన్నారు. ఇప్పటివరకు దాదాపు 12 వేల కోట్లకు పైగా పర్యాటక రంగ పెట్టుబడులు సాధించామన్నారు. ఈ భాగస్వామ్య సదస్సులో భాగంగా రాష్ట్రం మొత్తం పర్యాటక రంగంలో 98 ఒప్పందాలు చేసుకుంటున్నామని తెలిపారు. అన్ని పర్యాటక విభాగాలను సద్వినియోగం చేసుకుంటున్నామన్నారు. సముద్రతీరంలో వెల్ నెస్ సెంటర్లు, ఎకో టూరిజంలో సమూల మార్పులు తీసుకొస్తున్నామని స్పష్టం చేశారు. పర్యాటక రంగంలో మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులతో పాటు 2, 3 స్టార్ హోటళ్లు తెస్తున్నా మని తెలిపారు. అన్ని వర్గాల వారికి అందుబాటులో పర్యాటకం ఉంటుందని హామీ ఇచ్చారు. పర్యాటకుల భద్రతకు పెద్దపీట వేస్తున్నామని విభిన్న పర్యాటక ప్రక్రియలకు శ్రీకారం చుట్టామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పన, నూతన పర్యాటక పాలసీ 202429తో పర్యాటక రంగానికి ఊతం వచ్చిందని మంత్రి కందుల దుర్గేష్ వివరించారు.

## బీచ్ రోడ్ పారిశుధ్య పనులను పరిశీలించిన నగర మేయర్



విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త:

సిఐఐ భాగస్వామ్య సదస్సుకు విచ్చేయనున్న ప్రతినిధులకు, అతిధులకు ఆహ్లాదం కలిగించేలా బీచ్‌ను సుందరంగా తీర్చిదిద్ది నిరంతరం పారిశుధ్య పనులు నిర్వహించాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఆర్కే బీచ్ పరిసర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న బీచ్ పరిశుభ్రతను పరిశీలించారు. నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ వేదికగా నగరంలో సిఐఐ భాగస్వామ్య సదస్సుకు దేశ విదేశాల నుండి ఎంతోమంది అతిధులు, ప్రతినిధులు వస్తున్నందున బీచ్ పరిసరాలు, నిత్యం పారి శుధ్య పనులు పర్యవేక్షిస్తూ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. బీచ్ శాండ్‌లో వ్యర్థాలను ఎప్పటికప్పుడు వెలికి తీసి పరిసరాలను పరిశుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. అలాగే నాలుగు రోజులు విశాఖకు సందర్శకులు, అతిధులు అధికంగా బీచ్ తీర ప్రాంతాలను సందర్శించడంతోపాటు స్నానాలు చేసేందుకు అవకాశాలు ఉన్నాయని, అందుకు నిత్యం గజ ఈతగాలను ఆయా ప్రాంతాల్లో సిద్ధంగా ఉంచాలన్నారు. బీచ్ తీర ప్రాంతంలో ఆకర్షణీయమైన లైటింగ్ ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షిస్తున్న ఆంధ్ర ప్రదేశ్



విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త

ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ అని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. రాష్ట్రం వైబ్రంట్ స్టేట్‌గా విరాజిల్లు తోందని చెప్పారు. సిఐఐ భాగస్వామ్య సదస్సు ప్రాంగణంలో ఏర్పాట్లను మంత్రి కొలుసు పార్ధ సారధి గురువారం పరిశీలించారు. ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ సదస్సును విజయవంతంగా నిర్వహించుటకు మంచి ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. రాష్ట్రానికి సిఐఐ భాగస్వామ్య సదస్సుకి ముందు తరవాత అనే రీతిలో అభివృద్ధి జరుగుతోందన్నారు. సమర్ధ వంతమైన నాయకుడు చంద్రబాబుపై నమ్మకంతో పారిశ్రామిక వేత్తలు రాష్ట్రానికి వస్తున్నారని పేర్కొన్నారు. వెళ్లి పోయిన పరిశ్రమలు సైతం వెనక్కి వస్తున్నాయని, నారా లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషితో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని చెప్పారు.సుమారు పది లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయని మంత్రి వివరించారు.సమావేశానికి ముందే ..కంపెనీల భూమి పూజలు అవుతున్నాయని, గూగుల్, టిసిఎస్ ,లాంటి పెద్ద సంస్థలు విశాఖలో సంస్థ నెలకొల్పుతున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలంలో రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తద్వారా 8 లక్షల ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. ఈ సదస్సులో కనీసం 450 నుండి ఐదు వందల పెట్టుబడి ఒడంబికలు జరగనున్నాయని చెప్పారు. ఈ ఒడంబికలు ద్వారా ఉపాధి అవకాశాలు వస్తాయని, పెట్టుబడులు లక్షల కోట్లలో రానున్నాయని చెప్పారు. సిఐఐ భాగస్వామ్య సదస్సుకు జాతీయ అంతర్జాతీయ స్థాయి నుండి డెలిగేట్‌లు పాల్గొంటున్నారని తెలిపారు. రెండు రోజుల్లో జాతీయ, రాష్ట్ర స్థాయిలో 40 వరకు సెషన్స్ జరగనున్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పుడు ప్రారంభించిన ఇల్లకు కేంద్రం నిధులు ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వం మధ్య లో వదిలేసిన ఇళ్లను కూటమి ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. మరి కొద్ది నెలల్లో రెండో విడత మరిన్ని ఇళ్లకు గృహప్రవేశం చేస్తామని అన్నారు.

## బ్రాండ్ ఇమేజ్‌తో పెట్టుబడుల వెల్లువ

**గూగుల్, సీఐఐ సమ్మిట్ ఆహ్వాన సైకత శిల్పాన్ని సందర్శించిన గంటా**



విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌తో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సీఐఐ సమ్మిట్.. గూగుల్ డేటా సెంటర్ లను స్వాగతిస్తూ రుషికొండ బీచ్‌లో తయారు చేసిన సైకత శిల్పాన్ని గురువారం సందర్శించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అయిదేళ్ల వైసీపీ హయాంలో రాష్ట్రంలోని పరిశ్రమలను జగన్మోహన్ రెడ్డి తరిమేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక అంతర్జాతీయ సంస్థలు రూ.లక్షల కోట్ల పెట్టుబడులతో ముందుకు రావడం శుభసూచకమని పేర్కొన్నారు. సీఐఐ సమ్మిట్‌లో రూ.10 లక్షల కోట్ల పారిశ్రామిక ఒప్పందాలు జరగనున్నాయని.. అనేక మంది పెట్టుబడి దారులు తమ ఒప్పంద ప్రతిపాదనలకు సమ్మిట్‌లో చోటు కల్పించాలని ఇప్పటికీ కోరుతున్నారని వెల్లడించారు. విశాఖకు వచ్చే పరిశ్రమల్లో అత్యధిక శాతం భీమిలి నియోజకవర్గంలోనే ఏర్పాటు కావడం పట్ల స్థానిక ఎమ్మెల్యేగా ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రతిష్టాకరమైన గూగుల్ డేటా సెంటర్ విశాఖకు రావడాన్ని.. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి ఉద్దేశించిన సీఐఐ సమ్మిట్ విశాఖలో జరగడాన్ని ఆహ్వానిస్తూ.. ఆ కాన్సెప్ట్‌తో బీచ్‌లో సైకత శిల్పాన్ని తయారీ చేసిన శిల్పి అప్పలనర సింహాన్ని గంటా అభినందించారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, ఏపీటీడీసీ ఆర్డీ కల్యాణి, జిల్లా టూరిజం అధికారి మాధవి, కార్పొరేటర్ లొడగల అప్పారావు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు, నాగోతి సత్యనారాయణ, కె.అచ్యుతరావు, శాఖారి శ్రీనివాస్, దొరబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## 17 నెలలు... రూ.20 లక్షల కోట్లు

**గ్లోబల్ డెస్టినేషన్‌గా విశాఖ ఎకనమిక్ రీజియన్.. వీఈఆర్ 2040 మాస్టర్ ప్లాన్ రూపకల్పన సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు.. విశాఖ ఎకనమిక్ రీజియన్ డాక్యుమెంట్ విడుదల చేసిన సీఎం, నీతి ఆయోగ సీఈఓ సుబ్రమణ్యం**



విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతోపాటు... పెట్టుబడులను తెచ్చేలా పూర్తి స్థాయిలో దృష్టి సారించామని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఏర్పడ్డ 17 నెలల్లోనే రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తేగలుగుతున్నా మని సీఎం చెప్పారు. పెట్టుబడుల సదస్సుకు ముందు రోజైన గురువారం నిర్వహించిన విశాఖ ఎకనామిక్ రీజియన్ సదస్సుకు సీఎం హాజరయ్యారు. గ్లోబల్ ఎకనమిక్ హబ్‌గా విశాఖ రీజియన్ అభివృద్ధి చేసేలా రూపొందిస్తున్న ప్రణాళికపై చర్చించారు. అలాగే విశాఖ ఎకనామిక్ రీజియన్ 2040 మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై దృష్టి సారించాలని చెప్పారు. ఈ సదస్సు వేదికగా విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్మెంట్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి, నీతిఆయోగ్ సీఈఓ సుబ్రహ్మణ్యం విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."విశాఖను మోస్ట్ లివబుల్ సిటిగా తీర్చిదిద్దుతున్నాం. ప్రధాని మోదీ ఏపీ అభివృద్ధికి సహకరిస్తున్నారు. 2038కి భారత్ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. 2047కు భారత దేశం అగ్రస్థానంలోకి రావటాన్ని ఎవరూ ఆపలేరు. రాష్ట్ర అభివృద్ధి కోసమే ఓ విజన్ తయారు చేసుకుని అమలు చేస్తున్నాం. దేశంలోని నాలుగు నగరాలకు విజన్ తయారు చేయాలని కేంద్రం నిర్దేశించింది. ముంబై, వారణాసి, సూరత్, విశాఖ వంటి నగరాల అభివృద్ధికి విజన్ రూపొందించాలని కేంద్రం సూచించింది. ఈ మేరకు ప్రస్తుతం రూపొందించుకున్న ఈ విజన్ అమలు చేయాలని నిర్ణయించింది. అక్షర క్రమంలో, అభివృద్ధి పోటీలో ఏపీనే ఎప్పుడూ ముందుంటుంది. సాగర తీరాన ఉన్న విశాఖ నగరం దేశంలోనే అత్యంత సుందరమైన ప్రాంతం."అని ముఖ్యమంత్రి చెప్పారు.వాళ్లు పాడు చేశారు... మేం బాగు చేస్తున్నారగత పాలకులు రాష్ట్రాన్ని, దాని అభివృద్ధిని సర్వనాశనం చేశారు. అందుకే కూటమిగా ప్రజల మద్దతుతో పునర్నిర్మాణం చేస్తున్నాం. రూ.3.65 లక్షల కోట్ల విలువైన ఎంఓయూలు సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కంటే ముందే కుదుర్చుకున్నాం. రెండు రోజుల సదస్సులో మరిన్ని పెట్టుబడులపై ఒప్పందాలు కుదుర్చుకోబోతున్నాం. 17 నెలల్లోనే రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చే పరిస్థితికి ప్రస్తుతానికి ఏపీ చేరింది. గూగుల్ డేటా సెంటర్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో వస్తోంది. అనకాపల్లిలో దాదాపు రూ.1 లక్ష కోట్లతో ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మించబోతోంది. 9 జిల్లాలతో ఏర్పాటు చేస్తున్న విశాఖ ఎకనామిక్ రీజియన్ భవిష్యత్ ఆర్థిక శక్తిగా ఏపీని నిర్దేశించే ఓ మోడల్. విశాఖను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్, సుస్థిర అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం. విశాఖపట్నం ఇండస్ట్రియల్ రీజియన్ మాస్టర్ ప్లాన్–2040కు రూపకల్పన చేశాం. తూర్పుతీరంలో వీఈఆర్ దేశ ఆర్థిక ప్రగతికి గేట్ వే. అన్ని వనరులు ఉన్న 9 జిల్లాలతో విశాఖ ఎకనామిక్ రీజియన్ ఏర్పాటైంది. విశాఖ ఎకనామిక్ రీజియన్ అథారిటీకి ఛైర్మన్ హోదాలో నేనే స్వయంగా అభివృద్ధిని పర్యవేక్షిస్తాను. అలాగే ఈ రీజియన్ కు పరిశ్రమల శాఖ కార్యదర్శి సీఈఓగా వ్యవహరిస్తారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో ఏరో సిటీని అభివృద్ధి చేస్తాం. ఇదే ప్రాంతంలో ఆక్వా సహా ఇతర రంగాలకు చెందిన పరిశ్రమలనూ ఆకర్షిస్తాం. పర్యాటకంతో పాటు హెల్త్ కేర్ రంగంలోనూ విశాఖ ఓ కేంద్రంగా మార్చేలా ప్రణాళికలు చేస్తున్నాం. సముద్ర ఆధారిత పరిశ్రమలు, మత్స్య పరిశ్రమ, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను ప్రోత్సహిస్తున్నాం. తీర ప్రాంత ఆర్థిక కార్యకలాపాల ద్వారా సుస్థిర జీవనోపాధి అవకాశాలు సృష్టించడం మా ప్రభుత్వ విధానం. స్మార్ట్ లాజిస్టిక్స్, కనెక్టివి టీపై ప్రధానంగా దృష్టి పెట్టాం. విశాఖ–కాకినాడ–రాజమండ్రి హైవే, రైల్వే లైన్లను మెరుగుపరుస్తాం. ఎయిర్ కార్గో, ఇండస్ట్రియల్ పార్కులు, ఎక్స్‌పోర్ట్ హబ్‌లను ఒకే ఎకోసిస్టమ్ కిందకు తీసుకువస్తాం. స్కిల్ విశాఖ ఇనిషియేటివ్ ద్వారా 1 లక్ష మంది యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తాం. మారిటైమ్, నావల్ సిస్టమ్ క్లస్టర్ రూపకల్పనలో కేంద్ర ప్రభుత్వ, నౌకాదళ, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం కోసం ప్రయత్నిస్తున్నాం."అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ సదస్సుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు పయ్యావుల కేశవ్, పొంగూరు నారాయణ, డోలా బాల వీరాంజనేయ స్వామి, కొండపల్లి శ్రీనివాస్, కందుల దుర్గేష్ , అనిత, గుమ్మిడి సంధ్యారాణి, సీఎస్ విజయానంద్ సహా పలువురు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.


## రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తారని అపార నమ్మకం



విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తారని అపార నమ్మకం ఉందని నరసాపురానికి చెందిన ఎం.సుబ్రమణ్యం అన్నారు. సీఐఐ సదస్సు ద్వారా రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక కోట్ల రూపాయలుతో కంపెనీలు పెట్టుబడుల కోసం ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు నరసాపురం నుండి సైకిల్‌పై సుబ్రమణ్యం విశాఖ చేరుకున్నారు. నాలుగు రోజుల క్రితం బయలుదేరి రోడ్డు మార్గాన ఆయన వచ్చారు.

## మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిసిన కేఎన్ఆర్



గాజువాక,నవంబర్ 13,ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని గురువారం విశాఖ విమానాశ్రయంలో బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు కలిసి స్వాగతం పలికారు. కేఎన్ఆర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రిగా కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నప్పుడు గాంధీ జయంతి రోజున హైదరాబాద్ సియం క్యాంపు కార్యాలయంలో గాంధీజీ పురస్కార్ అవార్డు ఆయన చేతులమీదుగా అందుకున్న విషయాన్ని గాజువాకలో జరిగిన బహిరంగసభలో కూడా మర్యాద పూర్వకంగా కలిసిన విషయాన్ని ఆయనకు గుర్తు చేసానని అన్నారు. ఆయన్ని కలిసిన వారిలో బిజేపి నాయకులు గూటూరు శంకరరావు, రామ్మోహన్ రావు, నాగేశ్వరరావు , సిరసపల్లి నూకరాజు తదితరులు ఉన్నారు.

Main tab page 1.0_Main tab page 1.0.qxd 11/13/2025 10:58 PM Page 1






## సకాలంలో మహిళా సంఘ రుణాలు చెల్లించి తిరిగి పొందండి

**రాజవొమ్మంగి, నవంబరు 13, ప్రభాతవార్త**



సకాలంలో తీసుకున్న రుణాలను చెల్లించి తిరిగి పొందాలని మహిళా సంఘ సభ్యులకు జడ్డంగి బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ అరుణ్ కుమార్ సూచించారు. ద్వారా మహిళలతో గురువారం బ్రాంచ్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ద్వారా మహిళలకు ఎక్కువ వడ్డీకి అప్పులు తీసుకొని మోసపోవద్దని జడ్డంగి బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ అరుణ్ కుమార్ మహిళా సంఘ సభ్యులకు సూచించారు. బుధవారం జడ్డంగి బ్రాంచ్ కార్యాలయంలో మహిళా సంఘ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. మేనేజర్ మాట్లాడుతూ ప్రతీ నెలా సకాలంలో పొదుపు కడుతూ అప్పు చెల్లిస్తే ఎక్కువ రుణాన్ని తిరిగి పొందవచ్చునని అన్నారు. ఆర్థిక లావాదేవీలు జరిగినప్పుడే సంఘ అభివృద్ధి సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో మేనేజర్ అరుణ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ చక్రధరరావు, క్యాషియర్ అప్పన్నబాబు, కె. శ్రీనివాస్, సిబ్బంది భూషణం, దేవి, మహిళలు పాల్గొన్నారు.

## 11 నెలలుగా డిప్యూటేషన్ పై కంటి వైద్యులు విధులు

**రాజవొమ్మంగి, నవంబరు 13, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండల జడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి పరీక్షలు విధులను నిర్వహించవలసిన వైద్యాధికారి 11 నెలలుగా కోనసీమ జిల్లా దంగేరు ప్రభుత్వ ఆసుపత్రిలో డిప్యూటేషన్ పనిచేస్తున్నారు. జీతం జడ్డంగి నుండే పొందుతున్నట్లు జడ్డంగి పి.హెచ్. సి.డా. నాగార్జున తెలిపారు. రాజవొమ్మంగి మండలంలో గల మూడు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కంటి సమస్యను చూసే నాధులే లేరు.

## పదోతరగతిలో సి.డి.గ్రేడ్ విద్యార్థులపై దృష్టి సారించాలి: యంఇఓ

**రాజవొమ్మంగి,నవంబరు 13, ప్రభాతవార్త**



పదోతరగతి విద్యలో వెనుకబడి ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల విద్యాధికారి కె. వి. వి. సత్యనారాయణ దొర ప్రధానోపాధ్యాయులకు సూచించారు. జడ్డంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జడ్డంగి, సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలల్లో గురువారం జరిగిన సమ్మిట్. 1 (అర్ధ సంవత్సర) పరీక్షలను ఆయన పరిశీలించారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలను వ్రాయాలని యం. ఇ. ఓ సూచించారు. టర్ల లో భాగంగా మూడో తరగతి నుండి తొమ్మిదో తరగతి వరకూ సి. డి. గ్రేడ్ విద్యార్థులు ఏపాఠ్యాంశాల్లో వెనుకబడి ఉన్నారో గుర్తించి వారికి అదనపు తరగతులు ద్వారా అందరూ ఏ. గ్రేడ్ లోకి చేరేలా కృషి చేయాలని యం. ఇ. ఓ అన్నారు. ఈకార్యక్రమంలో యం. ఇ. ఓ కె. వి. వి. సత్యనారాయణదొర, హెచ్. యం లు శైలజ, ప్రసన్నకుమారి, ఇన్ ఛార్జి హెచ్. యం. లక్ష్మీబాయి, సిఆర్పీలు విష్ణువర్ధన్, సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఊర్లకులపాడులో సంచార వైద్య శిబిరం

**రాజవొమ్మంగి, నవంబరు 13, ప్రభాతవార్త**



మారేడుబాక పంచాయితీ ఊర్లకులపాడు గ్రామంలో గురువారం జడ్డంగి పి. హెచ్. సి డా. పావని ఆధ్వర్యంలో సంచార చికిత్స వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 30 మంది రోగులకు డా. పావని వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. చలిమంటలు పట్ల అప్రమత్తంగా ఉండాలని డా. పావని అన్నారు. ప్రతీ ఒక్కరూ మంచు పడేటప్పుడు బయటకు వెళ్ళాల్సి వస్తే తలపై వస్త్రములు, టోపీని పెట్టుకొని వెళ్ళాలన్నారు. ఈకార్యక్రమంలో డా. పావని, హెచ్. వి. రమణ, ఎ.ఎన్. యం. కన్నయ్యమ్మ, 104 డిఇఒ శ్రీనివాస్ ఫైలట్ శివకనకరాజు, ఆశలు రాజులమ్మ, శశికళ పాల్గొన్నారు.

## ఇళ్ళు నిర్మాణాలు పూర్తయ్యి సహాయం కోసం ఎదురుచూపు

**రాజవొమ్మంగి, నవంబరు 13, ప్రభాతవార్త**




ప్రధానమంత్రి గ్రామీణ పథకంలో 2021.22 సం. నిర్మాణ పనులు పూర్తయ్యిన 93 గిరిజన కుటుంబాలు వారు చివరిదశలో ప్రభుత్వం ఇవ్వాల్సి న బిల్లులు కోసం ఎదురుచూస్తున్నారు. ఒక్కో ఇంటికి రూ. 1.80 వేలు ప్రభుత్వం ఇస్తోంది. ఇళ్ళు పూర్తి అయ్యాక రూ. 20 వేలు లబ్ధిదారులకు అందాల్సి ఉంది. ప్రభుత్వం నుండి బడ్జెట్ విడుదల కావాల్సి ఉందని, ఉన్నత అధికారులకు సమస్యను తెలిపామని ఏ. ఇ అడపా శ్రీకాంత్ అన్నారు.

## 15న జడ్డంగి శివాలయంలో రుద్రాభిషేకం.. అన్నదానం

**రాజవొమ్మంగి, నవంబరు 13, ప్రభాతవార్త**



జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జునస్వామి ఆలయంలో ఈనెల 15తేదీ శనివారం రుద్రాభిషేకంను గ్రామస్తులు సహాకారంతో నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ తెలిపారు. అదే రోజున ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన కూడా ఉందన్నారు. భక్తులు అందరూపూజ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించాలని ఆలయకమిటీ కోరుతున్నారు.

## విరిగిపడిన మట్టి చరియలు: నిలిచిపోయిన వాహనాల రాకపోకలు

**కొయ్యూరు నవంబర్ 13 ప్రభాతవార్త**



మండలంలోని చింతాలమ్మ తల్లి ఘాట్ వద్ద ఎన్ హెచ్ 516ఇ రోడ్డుపై గురువారం ఉదయం భారీ ఎత్తున మట్టి చరియలు విరిగిపడడంతో వాహనాల రాకపోకలకు గంటలకొద్దీ అంతరాయం ఏర్పడింది. ప్రైవేట్ వాహనాలతో పాటు, ఆర్టీసీ బస్సుల రాకపోకలు కూడా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్డు నిర్మాణ సమయంలో చేసిన కొన్ని లోపాలే ఇలా మట్టి చరియలు రోడ్డుపై విరిగి పడడానికి కారణం అంటూ కొందరు విమర్శలు గుప్పించారు. అయితే త్వరితగతిన పోలీస్ శాఖ పర్యవేక్షణలో సంబంధిత రోడ్డు కాంట్రాక్టు నిర్వాహకులు జెసిబి యంత్రాలతో మట్టిని తొలగించడంతో సాయంత్రాని కల్లా వాహనాల రాకపోకలు యధావిధిగా సాగే అవకాశం ఏర్పడింది.

# జిసిసి ఉద్యోగుల సమస్యలు ఎండీ,చైర్మన్ల దృష్టికి తీసుకువెళతా

### - జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు

**పాడేరు, నవంబర్ 13, ప్రభాతవార్త**





త్వరలో జర గనున్న జీసీసీ పాలక వర్గ సమావేశంలో జిసిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు అలాగే ఇటీవల జిసిసి గోదాముల నిర్వహణ సివిల్ సప్లై అధీనంలోకి వెళ్లడంపై తలెత్తిన సమస్యలపై పాలక వర్గ సమావేశంలో జి సి సి మేనేజింగ్ డైరెక్టర్, జిసిసి చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లి శాస్యలు పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని గిరిజన సహకార సంస్థ (జిసిసి) డైరెక్టర్ బొర్రా నాగరాజు పేర్కొన్నారు. జిసిసిలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు అలాగే సెల్స్ మెన్ల సమస్యలపై అవగాహనలో భాగం గా గురువారం పాడేరు జిసిసి డిసెం కృష్ణప్రసాదరావు అధ్యక్షతన పాడేరు డిఎం కార్యాలయంలో సొసైటీ మేనేజర్లతో సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జి సి సి డైరెక్టర్ బొర్రా నాగరాకుహాజరయ్యారు. ఈ సందర్భంగా పలు సమస్యలను, అలాగే గిరిజనులకు సంస్థ అందిస్తున్న సేవలను డిఎం కృష్ణ ప్రసాదరావు మేనేజర్లు డైరెక్టర్ నాగరాజు దృష్టికి తీసుకు వెళ్ళారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బొర్రా నాగరాజు మాట్లాడుతూ జిసిసి ఉద్యోగులు అంకిత భావంతో గత దశాబ్దాలుగా గిరిజనులకు మెరుగై నసేవలందిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన అభినందించారు. అలాగే జిసిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమ స్యలుపై, జిసిసి గోదాముల నిర్వహణ సివిల్ సప్లయి ఆధీనంలో తీసుకోవడంపై సమస్యలు ఏమైనా ఉన్నాయా అనే అంశాలపై కూడా బోర్డు సమావేశంలో చర్చించే అవకాశం ఉందన్నారు. జీసీసీని కూటమి ప్రభుత్వం బలోపేతం చేసేందుకు ప్రణాళిక బద్దంగా కృషి చేస్తుందన్నారు.జిసిసి కాఫీ స్టాల్స్ అన్ని ప్రాంతాల్లో అందుబాటులో అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అరకు కాఫీనీ దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు,ఖ్యాతి రావడానికి ప్రధాని నరేంద్ర మోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతోకృషి చేస్తూ బ్రాండ్ అంబాసిడర్గా ఉంటున్నా రన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పార్లమెంట్ లో అరకు కాఫీ నీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి, జిసిసి ఎండీ కల్పన కుమారి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఏర్పాటు చేసి అరకు కాఫీ నీ పరిచయం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. జి సీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తూ జిసిసి బలోపేతానికి అందరూ భాగస్వామ్యం కావాలని డైరెక్టర్ బొర్రా నాగరాజు కోరారు. జిసిసి వ్యవసాయ అటవీ ఉత్పత్తులతో పాటు కాఫీకి గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు.నే కాకుండా ఏజెన్సీలో మరో లక్ష కాఫీ సాగు చేపట్టేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయిం చిందని దీనిని గిరిజన రైతులు సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలని నాగరాజు కోరారు.ఈ సమావేశం అనంతరం పాడేరు సివిల్ సప్లై గోదామును మేనేజర్లతో కలిసి పరిశీలించారు.

## అరకు పార్లమెంట్ కార్యదర్శిగా పాటి చలపతి..

**ఏటపాక, నవంబర్ 13, ప్రభాతవార్త**



రంపచోడవరంలో గురు వారం జరిగిన తెలుగుదేశం పార్టీ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్ర మంలో భాగంగా ఏటపాక గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పాటి చలపతి రావును అరకు పార్లమెంట్ కార్యదర్శిగా రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి నియమిస్తూ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే శిరీష దేవి నన్ను నమ్మి నాకు ఈ పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యే శిరీష దేవికి హృదయ పూర్వక దన్యవాదాలు తెలియజేస్తున్న అని సభ ముఖంగా తెలిపారు. అలాగే పార్టీ నా మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని బాధ్యతగా నడుచుకుంటూ నాయకులను కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాను అని అన్నారు.ఎటువంటి వర్గ విబేధాలు లేకుండా అందరిని సమానంగా చూసుకుంటూ పార్టీ నియమ నిబంధనలు కు కట్టుబడి పని చేస్తాను అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో తన వంతుగా అందరి సహాయ సహకారాల తో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తాను అని అన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం చేపడుతున్న అన్ని పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయ కులు కిలారి వెంకటేశ్వర రావు, నలజాల శ్రీకాంత్,దొండ ముడి రాంబాబు,కణితి మధు,రామారావు, చేకూరి కొండ, పాటి సంపత్,బాచినేని శ్రీకాంత్, బానోతు సక్రూ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్ దుర్వినియోగంపై అవగాహన

**పాడేరు, నవంబర్ 13, ప్రభాతవార్త**



ఈగల్ ఐజిపీ ఆకే రవికృష్ణ, ఆదేశాల మేరకు పాడేరు ఈగల్ టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా పాడేరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో గంజాయి, డ్రగ్స్ దుర్వినియోగం పై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఇందులో ఈగల్ సి ఐ రమేష్ రుద్ర మాట్లాడుతూ ఇటీవలి కాలం లో విద్యార్థులు, యువత గంజాయి, డ్రగ్స్ బారిన పడటానికి గల కారణలను, వాటి బారిన పడితే కలిగే నష్టాలను, గంజాయి, డ్రగ్స్ అలవాటు పడకుండా ఉండటానికి పాటించవలసిన నియమాలను విద్యా ర్థులకు అయన వివరించారు. ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 ను విద్యార్థుల చేత ప్రారంభించారు మాదక ద్రవ్యాల నిరోదానికి విద్యార్థులతో ప్రతిజ్ఞను చేయించారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్, ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ ఈగల్ గురించి విద్యార్థుల్లో అవగాహన చేసారు. అదేవిధంగా అల్లూరి జిల్లా ఎన్డీపీఎస్ సిఐ రవి కుమార్ మాదకద్రవ్యాల నిరోధక చట్టాల, శిక్షలు గురించి,పావ్సో యాక్ట్, బాల్య వివాహాలు చట్టం గురించి వివరించారు. జిల్లా సోషల్ మీడియా సిఐ పీ. వెంకటరమణ సైబర్ నేరాలు, సైబర్ నేరాలు బారినపడకుండా పాటించు నియమాలు గురించి అయన వివరించారు ఈ కార్యక్రమంలో ఈగిల్ సి ఐ రమేష్ రుద్ర,ఈగిల్ సిబ్బంది,జిల్లా ఎన్ డి పీ ఎస్ సిఐ రవికుమార్,వెంకటరమణ,పాడేరు సి ఐ దీనబంధు,జూనియర్ కాలేజీ కెమిస్ట్రీ అధ్యాపకురాలు సి హెచ్ రమాదేవి,సిబ్బంది,విద్యార్డులు పాల్గొన్నారు.

## నూతన ప్రాథమిక పాఠశాల ప్రారంభించిన డిఇఓ బ్రహ్మాజీరావు

**కొయ్యూరు నవంబర్ 13 ప్రభాతవార్త**




మండలంలోని మారుమూల గ్రామమైన జాజులబంద గ్రామానికి నూతన పాఠశాల మంజూరవడంతో జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు గురువారం పాఠశాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎల్ ఎస్ ఓ జె.కూర్మారావు, మండల విద్యాశాఖాధికారి ఎల్. రాంబాబు, స్థానిక సర్పంచ్, ఎంఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా గ్రామంలో నూతనంగా పాఠశాల ప్రారంభం కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పండగ చేసుకుంటూ ఆనందంగా గడిపారు. గ్రామానికి పాఠశాల మంజూరు రావడం పట్ల విద్యా కమిటీ చైర్మన్ మర్రి కామేశ్వరరావు, గ్రామపెద్ద కొండతాంబలి వెంకట్రావు తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

## అరకులోయలో వైభవంగా టిడిపి ప్రమాణ స్వీకారాలు

**అరకు రూరల్, నవంబర్ 13: ప్రభాతవార్త**

అరకులోయ వాలీబాల్ క్రీడా మైదానంలో గురువారం తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర ఆధ్వర్యంలో నియోజకవర్గంలో నూతనంగా ఎంపికైన మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీ ల ప్రమాణ స్వీకారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి అరకులోయ నియోజకవర్గం అబ్జర్వర్ కరణం శివరామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని చైర్మన్ దొన్ను దొర తో కలిసి నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ



స్వీకారం చేయించారు. రానున్న సంస్థాగత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అన్ని స్థానాల్లోనూ విజయకేతనం ఎగురవేస్తుందని, కమిటీలే టిడిపి పార్టీకి వెన్నుముక వంటివన్నీ , కమిటీలు పటిష్టంగా ఉంటేనే పార్టీ పటిష్టంగా ఉంటుందని ఈ సందర్భంగా చైర్మన్ దొన్ను దొర, అబ్జర్వర్ శివరామకృష్ణ అన్నారు. గెలుపు గుర్రాలని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని, 2029 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కూడా అరకు నియోజకవర్గం లో టిడిపి కంచు కోటగా నిలుస్తోందని నాయకులు పేర్కొంటూ, నూతనంగా ఎంపికైన మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్, కమిటీల సభ్యులు, నాయ కులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంల రాష్ట్రఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం, ఏఎంసి చైర్మన్ బోరి బోరి లక్ష్మీ, మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, టిడిపి మండల అధ్యక్షుడు లోకోయి మహదేవ్, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పెట్టెలి బాలుదొర, ప్రధాన కార్యదర్శి కిలో సిద్దేశ్వర రావు, యువ నాయకులు కిల్లో శ్యామ్, వెంకట్, తదితరులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ కుష్టువ్యాది నిర్మూలన కార్యక్రమం: పోస్టర్ ఆవిష్కరణ

**పాడేరు, నవంబర్ 13, ప్రభాతవార్త**



జాతీయ కుష్టువ్యాది నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17 నుంచి 30 వ తేదీ వరకు వివిధ శాఖల సమన్వయంతో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి రోగులను గుర్తించుటకు ప్రత్యేక సర్వే నిర్వహించి అల్లూరి జిల్లాను కుష్టు రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఏ. దినేష్ కుమార్ ఆదేశిం చడం జరిగిందని, అనంతరం కలెక్టర్ కార్యాలయంలో కుష్టు వ్యాధి గుర్తింపు, నిర్ధారణ కొరకు నిర్వహించే ప్రత్యేక కార్యాక్రమంపై అధికారులతో సమీక్షించారని అన్నారు. కుష్టువ్యాది నివారణపై ముద్రించిన పోస్టర్ ను కలెక్టర్ దినేష్ కుమార్ ఆవిష్కరించారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ తెలియజేసారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ అల్లూరి జిల్లలో 2022 సం. నుండి 2025 వరకు అల్లూరి జిల్లా పరిధిలో మొత్తం 59 కేసులు నమోదావగా వీరిలో పురుషులు 38 మంది, స్త్రీలు 21 మంది ఉన్నారని వీరిలో చిన్నారులు 9 మంది వ్యాధి బారిన పడ్డారని అన్నారు. వీరిలో యం.బి కేసులు 42 కాగా, పి.బి 17 కేసులుగా గుర్తించి చికిత్సలు అందించడం జరిగిందని ప్రస్తుతం 11 మందికి చికిత్సలు తీసుకుంటున్నారని వీరి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉన్నదని తెలియజేసారు. అల్లూరి జిల్లా 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి లోని పారామెడికల్ సిబ్బంది పర్యవేక్షణలో వాలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి చర్మం మీద స్పర్శలేని మచ్చలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి వివరాలను నమోదు చేయాలని, మచ్చలను అశ్రద్ధ చేయకుండా శరీరంలో పూర్తిగా పరిక్ష చేయాలని అన్నారు. ఇందుకొరకు ఆడవారిని ఆశ కార్యాకర్తలు, మగవారిని మగ వాలంటీర్లు పరీక్ష చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రత్యేక సర్వే కార్యాక్రమాన్ని సకాలంలో పూర్తిచేయాలని అన్నారు. గుర్తించిన అనుమానిత కేసులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దగ్గర పరీక్ష చేయించి వారికి సంబందించిన చికిత్స అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్, జిల్లా కుష్టు, ఎయిడ్స్ మరియు జిల్లా క్షయ అధికారి డాక్టర్ ఎం కిరణ్ కుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి యం. సంజీవ పాత్రుడు మరియు వైద్య సిబ్బంది పాల్గున్నారు.

## శబరిమల2 అయ్యప్ప ఆలయరోడ్డు పనులు ప్రారంభం

**కొయ్యూరు, నవంబర్ 13 ప్రభాతవార్త**



కొయ్యూరు గ్రామ పరిధిలో నిర్మాణంలో ఉన్న శబరిమల2 శ్రీ అయ్యప్ప స్వామి ఆల యంకు చేరుకునే రహదారి పనులు గురువారం ప్రారంభమయ్యాయి. ఆలయ నిర్మాణ మెటీరి యల్ సులభంగా చేరుకునేం దుకు అవసరమైన మట్టి, రహదారికి మార్గం కోసం జంగిల్ క్లియరెన్స్ ప్రారం భించారు. సుమారు 6 అడుగుల వెడల్పు తో, 3కి.మీ. పొడవు ఉన్న రహదారి కోసం పొదలు, తుప్పలు వంటి అడ్డం కులను తొలగిస్తూ ట్రస్టుసభ్యులు క్లియర్ చేస్తున్నారు. శ్రీ అయ్యప్పస్వామి సేవా సంఘం ట్రస్ట్ చైర్మన్ ధనకొండ ఎస్.ఎస్.ఎన్.వి. సత్యనారా యణమూర్తి మాట్లాడుతూఅయ్య ప్ప స్వామి ఆలయ నిర్మాణం వేగవంతంగా సాగేందుకు రహదారి అత్యవసరమని, భక్తులు, గ్రామస్థుల సహకారంతో జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభించామని,. త్వరలో మట్టి రోడ్ పూర్తవుతుందని తెలిపారు.ఆలయ నిర్మాణానికి మొత్తం రూ.2.5 కోట్ల అంచనా ఉండగా, భక్తుల సహకారంతో పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. రహదారి పనులు పూర్తయిన వెంటనే భవిష్యత్తులో కాంపౌండ్ వాల్, గర్భ గుడి నిర్మాణం, గోపురం పనులు ప్రారంభిం చనున్నారు. గ్రామస్థులు ఈ అభివృద్ధిని స్వాగతిస్తూ, ఈ పవిత్ర యజ్ఞంలో గ్రామస్తులందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించి భాగస్వాములు కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కార్మికులకు రోజు రూ.400 కూలీ చెల్లించాలి

### - సి. పి. ఎం పార్టీ జిల్లా కార్యదర్శి డిమాండ్

**పాడేరు, నవంబర్ 13, ప్రభాతవార్త**



మినుములురు కాఫీ ఎస్టేట్లో కార్మికులు, హెల్పర్ల సమస్యల పరిష్కారం కోసం కొనసాగుతున్న సమ్మె నేడు 8వ రోజుకు చేరుకుంది. ఈ ఉదయం ఎస్టేట్ మేనేజర్ కార్యాలయం ఎదుట వంటావార్పు కార్యక్రమం లో హెల్పర్లు కె. కాంతమ్మ, సత్యనారాయణ, కన్ననాద్, వసంత, అప్పలమ్మ, వరలక్ష్మి, చిన్నలమ్మ, లత తదితర కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.పి.ఎం జిల్లా కార్యదర్శి పి. అప్పలనరస, జిల్లా కమిటీ సభ్యులు వి. దాసు ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ సమ్మె లో పాల్గొని పి. అప్పలనరస మాట్లాడుతూ -"రోజుకూలీని రూ.400కి పెంచాలి, పీస్ రేట్ కింద కెజీ కాఫీ పళ్లకు రూ.10 చెల్లించాలి, గత ఏడాది అధికారులతో జరిగిన చర్చల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని" డిమాండ్ చేశారు. సంస్థ స్థాపనకు 50 ఏళ్లు దాటినా రిటైర్ అయిన సిబ్బంది స్థానాల్లో ఖాళీ ఏర్పడిన తరువాత కూడ నేటికీ ఒక్క పోస్టు కూడా నింపలేదు. క్షేత్రస్థాయిలో లేని "హెల్పర్" పోస్టులు సృష్టించి తోటల పనులు చేయిస్తూ, సంస్థ ఆదాయాన్ని అధికారుల జేబుల్లో వేసుకుంటున్నారు. కానీ హెల్పర్లకు కనీస వేతనాలు పెంచడం లేదు, ప్లాంటేషన్ కాండక్టర్లుగా నియమించడం లేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.యాజమాన్యం కార్మికుల సమస్యల పరిష్కారంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని, సమ్మె ఉద్యమం కొనసాగుతుందని సి.పి.ఎం నాయకులు హెచ్చరించారు.

## పి.ఎం జన్మన్ గృహ నిర్మాణాల గడువు పొడిగింపు

### - జీకే విధి మండల అధ్యక్షులు కొత్తూరు కొండలరావు

**గూడెం కొత్తవీధి, నవంబర్ 13, ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండలంలో 16 పంచాయతీలోని గ్రామల ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పి.ఎం జన్మన్ గృహాల కోరాకు ఈ నెల 30వ తారీకు వరకు గడువు పొడిగించినట్లు జీ కే వీధి తెదేపా మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. దరఖాస్తుకు కావలసిన పత్రాలు తెల్ల రేషన్ కార్డు,ఆధార్ కార్డు ఉపాధి హామీ జాబ్ కార్డ్,బ్యాంక్ అకౌంట్ ఉంటే సొంత స్థలాల లో ఫొటోస్ తో సహా జియో టాగింగ్ చేసి సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ వారికి ఇవ్వవలసిందిగా తెలిపారు. ప్రతి గిరిజనుడు లబ్ధి చేకూర్చుకోవాలని గూడెం కొత్త వీధి మండల అధ్యక్షుడు పొత్తురు కొండలరావు తెలిపారు.

## నేటి నుండి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**హుకుంపేట, నవంబరు 13,ప్రభాతవార్త**

నేటి నుండి 58వజాతీయ గ్రంథాలయ వారోత్స వాలు నిర్వహిస్తున్నామని గ్రంథాలయ అ ధికారి సత్యవతి తెలిపారు.14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించే ఈ వారోత్స వ కార్యక్రమాలలో పుస్తక ప్రదర్శన, డ్రాయింగ్ పోటీలు, కుర్చీ ఆటలు, వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు, చదరంగం మరియు నృత్య పోటీలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాలల ఉపాధ్యా యులు సహకరించి విద్యార్థులను ప్రోత్స హించాలని ఆమె కోరారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 11/13/2025 10:58 PM Page 1






## శానిటేషన్ పనులను పరిశీలించిన ఎంపీడీవో "చైతన్య"

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని వేంపాడు గ్రామంలో శానిటేషన్ పనులను ఎంపీడీవో బీ. చైతన్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయాన్ని సందర్శించి ఈ కేవైసీ తో పాటు చిన్నపిల్లల ఆధార్ నమోదు వివరాలను పరిశీలించిన ఆమె చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రం






పరిశీలించి కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావు తో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు విషయంలో ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ,సచివాలయ సేవలను విస్తృతి పరచాలని సూచించారు.

## మణికంఠ క్షేత్రం చారిటబుల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**ఎలమంచిలి, నవంబర్ 13, ప్రభాతవార్త**



నియోజకవర్గం రాంబిల్లి మండలం దిమిలి గ్రామంలో మణికంఠ క్షేత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పలు చలపతిరావు పాల్గొని గ్రామాలలో ఉచితం వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన మణికంఠ క్షేత్రం చారిటబుల్ ట్రస్ట్ వారిని అభినందించారు. మెడికవర్ ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో ఉచితంగా కంటికి సంబంధించిన వైద్య పరీక్షలు, నిర్వహించి మందులను పంపిణీ చేశారు.

## నేటి నుండి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**ఎలమంచిలి, నవంబర్ 13, ప్రభాతవార్త**

పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నేటి నుండి 20వ తారీకు వరకు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి ఆనంద్ తెలిపారు. మొదటిరోజు బాలల దినోత్సవం ,15 వ తారీకున పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమానికి కృషి చేసిన నాయకులకు సంస్మరణ దినోత్సవం, 17వ తారీఖున వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, 18 వ తారీఖున క్విజ్ చిత్రలేఖనం పోటీలు, 19 మహిళా దినోత్సవ సందర్భంగా పాటల పోటీలు, ఆఖరి రోజు 20వ తారీకు న ముగింపు కార్యక్రమాలు, విజేతలకు బహుమతి ప్రధానం జరుగుతుందని గ్రంథాలయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠకులు భాగస్వామ్యం అవ్వాలని, గ్రంథాలయ సేవలు ద్వారా పట్టణ సంస్కృతిని ప్రోత్సహించాలని, ఈ వారోత్సవాల్లో అందరూ పాల్గొనాలని ఆనంద్ కోరారు.

## నేడు టిడిపి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రజా దర్బార్

**ఎలమంచిలి, నవంబర్ 13, ప్రభాతవార్త**

పట్టణములోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నేడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, రోడ్లు భవనాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్లె శివన్నారాయణ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డుల్లోనూ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఏదైనా సమస్య ఉంటే దరఖాస్తు ద్వారా తెలియజేయవలసిందిగా కోరారు.

## గ్రామాల్లో ఎంపీడీవో చైతన్య పర్యటన.!

**నక్కపల్లి,ప్రభాతవార్త**





పలు ప్రభుత్వ పథకాలు గ్రామాల్లో అమలవుతున్న తీరును పరిశీలించేందుకు మండలంలోని దేవవరం, గొడిచర్ల, ఉద్దండపురం, వేంపాడు సచివాలయాలను గురువారం ఎంపీడీవో చైతన్య క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా ఆయా గ్రామాల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను సందర్శించి తడి పొడి చెత్త విషయంలో ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి సంపద కేంద్రానికి తరలించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. అనంతరం గ్రామాల్లో పాడుపడిన గృహాలను ఆమె పరిశీలించారు. ఈ గృహాలు పరిస్థితులను నివేదిక రూపంలో ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుందని ఎంపీడీవో చైతన్య తెలిపారు. ఆయా గ్రామాల్లో అమలవుతున్న శానిటేషన్ పనులను పరిశీలించి అక్కడున్న సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల్లో ఎక్కడ కూడా చెత్త కనిపించడానికి వీలులేదని సూచించారు. మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి గ్రామాలకు సంబంధించిన పలు విషయాలు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఆమెతోపాటు ఆర్ఐ రవి ఉన్నారు.

## బిగ్ హెల్ప్ సేవలు ఎనలేనివి: "రుత్తల నాగన్న దొర"

**నక్కపల్లి, ప్రభాతవార్త**




మండలంలో ఉద్దండపురం హైస్కూల్ లో గత పది సంవత్సరాలుగా బిగ్ హెల్ప్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ఎనలేనివని ప్రధానోపాధ్యాయుడు, అదనపు ఎంఈఓ ఆర్.నాగన్న దొర అన్నారు. బిగ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ చాంద్ భాషా ,జోనల్ డైరెక్టర్ కౌడి శ్రీనివాసరావు లు బుధవారం పాఠశాలను సందర్శించి ఇటీవల పరీక్షలలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు గోల్డెన్ స్టార్ అవార్డులను అందజేశారు.పాఠశాల విద్యార్థులు వారికి పూలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రతిభ గల పేద విద్యార్థులకు బిగ్ హెల్ప్ సంస్థ పూర్తిగా ఆర్థిక సహకారం అందిస్తుందని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ద్వారా తమకు తెలియజేయాలని అన్నారు. ఇప్పటికే ఈ సంస్థ ద్వారా ఆర్థిక, ఆర్థికేతర సహాయం పొందుతున్న సేవల గురించి విద్యార్థులు,గ్రామపెద్దలు, సంస్థను పెద్ద ఎత్తున కొనియాడారు. కార్యక్రమంలో బిగ్ హెల్ప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నీలకంఠకుమార్, అవార్డ్స్ డైరెక్టర్ ప్రభాకర్ లతో పాటు స్థానిక సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, పాఠశాల కమిటీ చైర్మన్ వెలగా శ్రీను, అధికార పార్టీ గ్రామ టీడీపీ అధ్యక్షుడు కుర్రా బాబ్జీ, ఎంపీటీసీ బచ్చల రాజు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.



# వరుస చోరీల కేసుల పరిష్కారంలో కీలక విజయాన్ని సాధించిన జిల్లా పోలీసులు

### : ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త**

జిల్లాలో వరుస చోరీల కేసుల పరిష్కారంలో జిల్లా పోలీసులు విజయం సాధించారని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో చోడవరం, బుచ్చియ్యపేట, వి.మాడుగుల, చీడికాడ, దేవరాపల్లి మండలాల్లో వరుసగా, రాత్రి వేళల్లో దేవాలయాల్లో హుండీ చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు యువకులను చోడవరం పోలీస్ వారు పట్టుకొని వారి వద్ద నుండి మొత్తం 26 కేసుల్లో దొంగతనాలకు గురైన 10.32 గ్రాములు బంగారం,26తులాల వెండి, నగరు రూ.44,218/ మొత్తం సుమారు రూ.66,418/ విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. పై కేసుల్లో ఒకరు మేజర్ కాగా, మరో ముగ్గురు మైనర్ బాలురు ఉన్నారని అన్నారు. నిందితులు జల్సాలకు అలవాటు పడి, దేవాలయాలను టార్గెట్ చేస్తూ, రాత్రి వేళల్లో హుండీ దొంగతనాలకు పాల్పడేవారని, నేరస్థలంలో దొరికిన ఆనవాళ్ళు ఆధారాలతో పాటు ఆధునిక సాంకేతిక పద్ధతులు వినియోగించి నిందితులను గుర్తించి పట్టుకోవడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు విజయవంతమయ్యారని తెలిపారు. నిందితులు జల్సాలకు అలవాటు, చెడు వ్యసనాలకు బానిసై, ఈ హుండీ చోరీలకు పాల్పడి, దొంగలించిన వాటిలో కొంత వారి అవసరాలు ఖర్చు చేసుకొని మిగతా డబ్బు,బంగారం,వెండిని విజయరామరాజుపేట ఏరియాలో దాచి ఉంచారని అన్నారు. గురువారం ముగ్గురు బైక్ పై వడ్డాది నుండి చోడవరం వైపు వస్తుండగా చోడవరం పోలీస్ వారు గ్రామ శివారులో గౌరిపట్నం వద్ద నిందితులను పట్టుకోవడం జరిగిందని అన్నారు. వీరిలో మొదటి ముగ్గురు అన్ని నేరాలకు పాల్పడగా, 4వ వ్యక్తి ఒక్క నేరానికి మాత్రమే పాల్పడినాడని చెప్పారు. కాగా వీరిపై చోడవరం 02, బుచ్చియ్యపేట11, వి.మాడుగుల09, చీడికాడ02, దేవరాపల్లి02, స్టేషన్లలో మొత్తం26కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, చోడవరం ఇన్స్పెక్టర్ పి.అప్పలరాజు, ఎస్సై బి.నాగకార్తీక్, ఎస్సై బి.జోగారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## కనుమరుగైన కామ్రేడ్ రామునాయుడు

### - అంతిమయాత్రలో పాల్గొన్న జెవి సత్యనారాయణమూర్తి

**గొలుగొండ నవంబర్ 13 ప్రభాతవార్త**



సిపిఐ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మాకిరెడ్డి రామునాయుడు కనుమరుగయ్యారు. గొలుగొండ మండలం చోద్యం గ్రామంకు చెందిన రామ నాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పదవి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బుధవారం నర్సీపట్నంలో మృతి చెందడంతో గురువారం తన స్వగ్రామమైన చోద్యం మృతదేహాన్ని తీసుకువచ్చారు. అంతిమయాత్రలో సిపిఐ రాష్ట్ర జాతీయ సమితి సభ్యులు కామ్రేడ్ జేవి సత్యనారాయణమూర్తి, జిల్లా జిల్లా, మండల నాయకులు ఆయన అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు. చోద్యం కూడలి నుండి అంతిమయాత్ర ర్యాలీగా జోహార్లు అర్పిస్తూ దహన సంస్కారాలు నిర్వహించారు. తనంతరం సిపిఐ రాష్ట్ర,జాతీయ సమితి సభ్యులు కామ్రేడ్ జె.వి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ లగుడు ఎర్రమనాయుడు నేను యువజన విభాగంలో జిల్లా రాష్ట్ర నాయకత్వం లో పనిచేస్తున్నప్పుడు రామునాయుడు చిన్న వాడు అన్నారు. 1993లో యువజన రంగం, ప్రజానాట్య మండలి లో మంచి పేరుతో పార్టీ,ప్రజా సంఘాలు ఉన్నతమైన పదవులు పొందుతూ మిగతా పార్టీలు నాయకులు కలిసిమెలిసి ఉండేవారు అన్నారు. ఎన్నో ప్రజా సమస్యలపై చాలా చాకచక్యంగా వ్యవహరించి పోరాడి సాధించేవారు అన్నారు. నాతో స్వయంగా జిల్లా కార్యదర్శిగా నేను చేస్తాను అని చెప్పిన తర్వాత ఏకగ్రీవంగా జిల్లా పార్టీ నిర్ణయించి కార్యదర్శి ఎన్నుకోవడం జరిగింది పదవి చేపట్టి ఆరు నెలలు కావస్తుందన్నారు. ఇటువంటి అకాల మరణం వినడం పార్టీకి తీరని లోటని ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు ధైర్యంతో ఉండాలని ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలని అన్నారు సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మరియు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాష్ట్రంలో ఉన్న జిల్లాల కార్యదర్శులు ప్రగాఢ సంతర్పణ ఢిల్లీ,రాష్ట్ర కేంద్రాల్లో నాయకులు ఉన్నందున సిపిఐ రాష్ట్ర నాయకులు బాలేపల్లి వెంకటరమణకు,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు ఫోన్ ద్వారా తెలియజేశారు ఈ అంతిమయాత్రలో రాష్ట్ర మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అత్తిలి విముల, ప్రజానాట్యమండలిలో కలిసి పనిచేసాము దూరమైన కామ్రేడ్ అని మాట్లాడుతూ కన్నీటి పరవమయ్యారు. . ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శిలు, పొట్టిక సత్యనారాయణ, పైడిరాజు జిల్లా నాయకులు ప్రజా సంఘాలు జిల్లా, రాష్ట్ర నాయకులు, సోదర పార్టీ సిపిఎం నాయకులు, ఇతర పార్టీ శ్రేణులు జడ్పిటిసి సుర్ల గిరిబాబు చోద్యం సర్పంచ్ ఆదపురెడ్డి గోపాలకృష్ణ, నల్లబెల్లి శ్రీను సర్పంచులు,ఎంపీటీసీలు, మండల కార్యదర్శి జి. రాధాకృష్ణ మండల నాయకత్వం కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు చివరి వీడ్కోలు పలికేందుకు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## ఆరు నెలల పసికందును చంపి.. తల్లి ఆత్మహత?

- *కుటుంబ కలహాలే కారణమని అనుమానం*
- *హత్య కోణాన్ని పరిశీలిస్తున్న పోలీసులు*
- *పోలీసుల అదుపులో మృతురాలి భర్త*
- *సంఘటన స్థలాన్ని జరిగిన డీఎస్పీ శ్రావణి*



**చోడవరం, నవంబర్ 13, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా చోడవరంలో ఆరు నెలల బిడ్డను చంపి, ఓ తల్లి బలవన్మరణానికి పాల్పడిన విషాద సంఘటన చోడవరం పట్టణం లో తీవ్ర సంచలనం సృష్టించింది. అయితే ఆమె ఆత్మహత్య చేసుకుందా లేదా ఎవరైనా హత్య చేసి ఉంటారా అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బుధవారం రాత్రి జరిగిన ఈ సంఘటనకు సంబంధించి గురువారం ఉదయం అనకాపల్లి డిఎస్పి శ్రావణి పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మృతురాలు గృహాన్ని పరిశీలించి చుట్టుపక్కల వారిని విచారించారు. ఈ సంఘటనపై వివరాలు పరిశీలిస్తే చోడవరం పట్టణ శివారు ద్వారకానగర్ సమీపంలో గల కనకమ హాలక్ష్మినగర్ లోని తమ నివాస గృహంలో పోరెడ్డి వీణ (30), ఆమె 6 నెలల బాబు విగత జీవులై కనిపించారు. వీణ మెడకు చీర ఉరి వేసుకున్నట్టుగా ఉండగా.. ఆమె పక్కనే కన్నకొడుకు మృతదేహం ఉంది. మృతురాలు వీణ భర్త ఉమామహేశ్వరరావు బుచ్చెయ్యపేట మండలం కేపీ అగ్రహారం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. పార్వతీపురం జిల్లా కొమరాడ మండలం గుమ్మడ గ్రామానికి చెందిన వీణ, అదే జిల్లా వీఎం వలస మండలం కొదుతండ గ్రామానికి చెందిన ఉమామ హేశ్వరరావు ప్రేమించుకొని, పెద్దల సమక్షంలో గత ఏడాది జనవరి నెలలో వివాహం చేసుకు న్నారు. వీరికి ఆరు నెలల బాబు వియాన్స్ ఉన్నాడు. వీరు చోడవరం



కనకమహాలక్ష్మినగర్ లో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. పోలీసులకు భర్త చెప్పిన వివరాల ప్రకారం.. రోజూలాగే ఉమామ హేశ్వరరావు బుధవారం ఉదయం పాఠశాలకు వెళ్లాడు. మధ్యాహ్న సమయంలో భార్య వీణకు ఫోన్ చేస్తున్నప్పటికీ ఎంతకీ ఫోన్ లిఫ్ట్ చేయలేదు. పాఠశాల ముగిశాక ఇంటికి వచ్చాడు. ఇంటి తలుపులు వేసి ఉండటంతో చుట్టుపక్కల వారిని పిలిచి తలుపులు పగలగొట్టి చూసేసరికి గదిలో ఫ్యాన్కు చీరతో ఉరి వేసుకొని వీణ మృతి చెంది ఉండగా.. మంచం పక్కనే బాబు విగత జీవిగా పడి ఉన్నాడు. బాబును తలగడతో నొక్కి చంపేసి తర్వాత ఆమె ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడి నట్టు సంఘటన స్థలంలో లభించిన వివరాలను బట్టి పోలీసులు భావిస్తున్నారు. భార్యభర్తల మధ్య కలహాల కారణంగానే వీణ ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తు న్నామని చోడవరం పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలరాజు చెప్పారు. భర్త పాత్రపై కూడా అను మానాలు ఉన్నాయని, ఆ కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. ఈ విషయంపై మృతురాలి తండ్రిని వివరణ అడగ్గా వారిద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు.నిత్యం డబ్బు కోసం వేధించేవాడని తన కూతురు చెప్తూ ఉండేది అని చెప్పారు.మిగతా వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు. భర్త ఉమామహేశ్వర రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## రేజ్లింగ్‌లో జాతీయ స్థాయికి ఎంపికైన గుండుపాల విద్యార్థిని కుండల దీక్షన

**గొలుగొండ, నవంబర్ 13, ప్రభాతవార్త**



జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు గుండుపాల ఉన్నత పాఠశాల విద్యార్థిని కుండల దీక్షన ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు ఆర్ శ్రీనివాసరావు తెలిపారు. విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి, జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిందన్నారు. గుండు పాల ఉన్నత పాఠశాల విద్యార్థిని కుండల దీక్షన క్రీడాభిమానులను ఆకట్టుకుందని కొనియాడారు. 2026 జనవరి 10 నుంచి ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలలో పాల్గొననుందన్నారు. ఏ ఏ రంగంలోనైనా నిజాయితీగా కృషి చేస్తే గుర్తింపు, గౌరవం, ఉన్నతమైన భవిష్యత్తు మీ అవుతుందని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు దీక్షనను అభినందిస్తూ, జాతీయస్థాయిలో కూడా విజయాన్ని నందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## డ్రగ్స్‌పై అవగాహన సైకిల్ ర్యాలీలో" బోడపాటి".!

**నక్కపల్లి, ప్రభాతవార్త**





జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో డ్రగ్స్ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీ కార్యక్రమాన్ని పాయకరావుపేటలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ ప్రతిష్టాత్మమైన అవగాహన ర్యాలీలో రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ ,జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ పాల్గొని మంత్రి అనిత తో పాటు సైకిల్ యాత్ర పలు నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. డ్రగ్స్ నియంత్రణపై భవిష్యత్తులో చేపట్టాల్సి న అనేకమైన కార్యక్రమాలపై బోడపాటి తో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నేతృత్వంలో జిల్లా పోలీసులు చేపట్టిన ఈ అవగాహ నర్యాలీ కి



విశేష స్పందన వచ్చిందని బోడపాటి అన్నారు. పాయకరావుపేటలో ప్రారంభం అయిన ఈ ర్యాలీ శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం లో ముగుస్తుంది చెప్పారు. మాదకద్రవ్య రహిత భవిష్యత్తు కోసం సైకిల్ పెడల్ యాత్ర ఒక అద్భుతమైన కార్యక్రమం అని తెలుపుతూ, ప్రజల్లో"డ్రగ్స్ వద్దు భవిష్యత్ ముద్దు" అనే నినాదం తో సాగే ఈ యాత్ర విజయవంతం కావాలని బోడపాటి శివదత్ ఆకాంక్షించారు. పాయకరావుపేట నియోజకవర్గం పాయకరావుపేట పట్టణం నుండి వయా నక్కపల్లి, అడ్డురోడ్డు మీదుగా జరిగిన ర్యాలీలో బోడపాటి పాల్గొన్నారు. ఇటువంటి గొప్ప కార్యక్రమాలను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పాయకరావుపేట నియోజకవర్గం నుంచి ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అందులో కూటమి నాయకులను భాగస్వామ్యంలో చేయడం ఆనందంగా ఉందని అన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలకు ముస్తాబైన గ్రంథాలయాలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**






మండలం లోని చిన దొడ్డిగల్లు నక్కపల్లి ఉపమాక శాఖ గ్రంథాలయంలో శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు గ్రంథాలయాధికారి కే. జనార్ధన్ తోపాటు పలువురు గ్రంథాలయ శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు గ్రంథాలయ ఆవరణను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రిన్సిపాల్ ఎం ఎన్ వి జి ఏ దీప్తి ఆధ్వర్యంలో విద్యార్థులు, సామాజిక సేవా కార్యకర్త, నక్కపల్లి మండల బిజెపి ఉపాధ్యక్షులు జి. సన్యాసిరావు ( నానాజీ ) తోపాటు, కళాశాల సిబ్బంది కలసి గ్రంథాలయ ఆవరణాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దారు. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. బాలాజీ ఈ వారోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు సూచనలను అందిస్తున్నారని జనార్ధన్ తెలిపారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, పాటలు, చిత్రలేఖనం, మ్యూజికల్ చైర్, పద్యములు, కబాడీ, తదితర పోటీలను నిర్వహించేందుకు పిడి సహనాజ్, రవీంద్రనాథ్ ఠాగూర్ వ్యవస్థాపకుడు, ఆంగ్ల ఉపాధ్యాయుడు వై. వెంకటరమణ తో మాట్లాడారు. ముగింపు రోజు 20 తేదీన గ్రామ పెద్దలు, అధికారుల చేతుల మీదుగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని జనార్ధన్ వివరించారు.

## మండల పరిషత్ ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు

**గొలుగొండ నవంబర్ 13, ప్రభాతవార్త**



శ్రీ ఉమా దార మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మండల పరిషత్ అధికారుల ఆధ్వర్యంలో కార్తీక మాసం వనభోజనాల కార్యక్రమం ఆహ్లాదంగా నిర్వహించారు. ఇంచార్జ్ ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు పర్యవేక్షణలో రెవెన్యూ, విద్యాశాఖ, ఐసిడిఎస్ అన్ని శాఖల మండల పరిధి అధికారులు హాజరుకాగా ఎంపీపీ గజ్జలపు మాణికుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయం పరిశీరాలను క్లాప్ మిత్రులాతో కలిసి శుభ్రపరిచారు. ఆనతరం అక్కడే ఏర్పాటు చేసిన ఫిక్ నిక్ లో ఇన్చార్జి ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు ప్రభుత్వ ఆదేశాలతో అన్ని శాఖల అధికారులు కలిసి ఈ కార్తీకమాసంలో ఒక్కరోజు వనభోజన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారని అన్నారు. ప్రభుత్వపరంగా అన్ని శాఖల అధికారులు వారి వారి శాఖల పనితీరులో బిజీగా ఉన్నప్పటికీ ఇలా ఒకచోట కలిసే అవకాశం రావడం సంతోషమని ఇన్చార్జి ఎంపిడిఓ శ్రీనివాసరావు అన్నారు. విద్యాశాఖ నుండి ఎంఈఓ 1 సత్యనారాయణ తన సిబ్బందితో, రెవెన్యూ శాఖ నుండి డిప్యూటీ తాసిల్దార్ చైన్లు తన సిబ్బందితో, ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీ గౌరీ, పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు, రెవెన్యూ కార్యదర్శి అన్ని శాఖల సహాయ సిబ్బంది ఈ పిక్నిక్ లో పాల్గొని సందడిగా గడిపారు. పాటలు, సరదా కబుర్లు చెప్పుకుంటూ రోజంతా ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు.

## నేటి నుండి 58వ గ్రంథాలయ వారోత్సవములు

### - గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా కార్యదర్శి కుమార్ రాజు

**చోడవరం, నవంబర్ 13, ప్రభాతవార్త**



చోడవరం శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ను విశాఖపట్నం జిల్లా కార్యదర్శి బి కుమార్ రాజు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేధావులు, విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో చోడవరం శాఖ గ్రంథాలయం ఇన్చార్జ్ ఎంఎస్ఎల్ జోగేశ్వరి, తుమ్మపాల గ్రంథాలయ అధికారిని పద్మావతి, రిటైర్డ్ లైబ్రేరియన్ డి శ్రీనివాస్ రావు, పాఠకులు పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 11/13/2025 10:59 PM Page 1



## అనకాపల్లి జిల్లాలో వరుస చోరీల

# కేసుల పరిష్కారంలో కీలక విజయం

### - ఎస్పీ తుహిన్ సిన్హా

**చోడవరం, నవంబర్ 13, ప్రభాతవార్త**

ఇటీవల కాలంలో చోడవరం, బుచ్చియ్యపేట, మాడుగుల, చీడికాడ, దేవరాపల్లి మండలాల్లో వరుసగా, రాత్రి వేళల్లో దేవాలయాల్లో హుండీ చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు యువకులను చోడవరం పోలీస్లు పట్టుకొని వారి వద్ద నుండి మొత్తం 26 కేసుల్లో దొంగతనాలకు గురైన 10.32 గ్రాములు బంగారం, 26 తులాల వెండి, నగదు 44,218 రూపాయలు మొత్తం సుమారు రూ.66,418/ విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్టు జిల్లా ఎస్ పై తుహిన్ సిన్హా బుధవారం తెలిపారు. ఈ కేసుల్లో ఒకరు మేజర్ కాగా, మరో ముగ్గురు మైనర్ బాలురు ఉన్నారన్నారు. నిందితులు జల్సాలకు అలవాటు పడి, దేవాలయాలను టార్గెట్ చేస్తూ, రాత్రి వేళల్లో హుండీ దొంగతనాలకు పాల్పడేవారనీ, నేరస్థలంలో దొరికిన ఆనవాళ్ళు ఆధారాలతో పాటు ఆధునిక సాంకేతిక పద్ధతులు వినియోగించి నిందితులను గుర్తించి పట్టుకోవడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు విజయవంతమయ్యారు. ఈ హుండీ చోరీలకు పాల్పడి, దొంగలించిన వాటిలో కొంత వారి అవసరాలు ఖర్చు చేసుకొని మిగతా డబ్బు, బంగారం, వెండిని విజయరామరాజుపేట ఏరియాలో దాచి ఉంచి, ఈ దినం పై ముగ్గురు బైకె పై వడ్డాది నుండి చోడవరం వైపు వస్తుండగా చోడవరం పోలీస్ వారు చోడవరం గ్రామా శివారులో గౌరిపట్నం వద్ద నిందితులను పట్టుకోవడం జరిగినదన్నారు. వీరిలో ముగ్గురు అన్ని నేరాలకు పాల్పడగా, 4వ వ్యక్తి ఒక్క నేరానికి మాత్రమే పాల్పడ్డారన్నారు. ఈ కేసులు చోడవరం పోలీస్ స్టేషన్ లో 2, బుచ్చియ్యపేట11, మాడుగుల9, చీడికాడ2, దేవరాపల్లి02, మొత్తం26కేసులు నమోదు అయ్యాయన్నారు. ఈ కేసులను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా దిశానిర్దేశనలో, అదనపు ఎస్పీ క్రైమ్స్ ఎల్.మోహనరావు పర్యవేక్షణలో, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి ఆధ్వర్యంలో చోడవరం ఇన్స్పెక్టర్ పి.అప్పలరాజు, ఎస్సై బి.నాగకార్తీక్, ఎస్సై బి.జోగారావు పోలీస్ సిబ్బందితో కలసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఛేదించడంతో అధికారులకు ప్రశంసా పత్రాలతో అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇలాంటి సంఘటనపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానస్పద వ్యక్తులను ప్రశ్నించడం, తమ ఇంట్లో విలువైన డబ్బు, బంగారం బ్యాంకు లాకర్లో భద్రపరుచుకోవాలన్నారు. తమ ఇళ్లకు తాళాలు వేయడమే కాకుండా, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, బయటి ప్రాంతాలకు వెళ్ళేవారు స్థానిక పోలీసులతో కలిసి ఎల్.హెచ్.ఎం.ఎస (లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం) సేవలు వినియోగించుకోవాలన్నారు. అలాగే అన్ని దేవాలయాల్లో తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, భద్రత లేదని దేవాలయాల్లో విలువైన వస్తువులు, నగదు ఉంచరాదని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, నేరాలపై కఠిన చర్యలు ఉంటాయని ఉంటాయని తెలియజేసారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తో పాటు, అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, చోడవరం ఇన్స్పెక్టర్ పి.అప్పలరాజు, ఎస్సై బి.నాగకార్తీక్, ఎస్సై బి.జోగారావు, సిబ్బంది పాల్గొన్నారు.




## తెదేపా కార్యకర్తల త్యాగం ఎనలేనిది
## పార్టీకి కార్యకర్తలే బలం ఎమ్మెల్యే శిరీష విజయ భాస్కర్

**రంపచోడవరం నవంబర్ 13 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, కార్యకర్తల కృషి, పట్టుదల, త్యాగం ఎనలేనివని వారి సంక్షేమానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషదేవి అన్నారు. రంపచోడవరం నియోజకవర్గం తెదేపా కమిటీల ప్రమాణస్వీకారం బుధవారం ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ అబ్జర్వర్ కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు రంపచోడవరం మండలం ఐ. పోలవరం వద్ద నిర్వహించిన రంపచోడవరం నియోజకవర్గ మండలాలకు చెందిన మండల క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ స్థాయి కమిటీ లకు నియమితులైన వారితో ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే శిరీష హాజరై ముందుగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నియోజవర్గ మండలాల క్లస్టర్,




యూనిట్, ఇన్చార్జులు, గ్రామ, బూత్ కమిటీ లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ కార్యకర్తలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని దిశా నిర్దేశం చేశారు కార్యకర్తలు నాయకులు అందరూ కలిసి వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికలు విజయానికి పాటుపడాలని తెలిపారు. నాయకులు కార్యకర్తలు నూతన కమిటీ సభ్యులు సమన్వయం చేసుకుంటూ పార్టీని నియోజకవర్గ స్థాయిలో బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ 11 మండలాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ర్యాలీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**






మండలం లోని చిన దొడ్డిగల్లు గ్రామంలో గురువారంఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ కార్యక్రమంలో భాగంగా ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ ఎన్ వి జి ఏ దీప్తి ఆధ్వర్యంలో చెడు అలవాట్లు మత్తు పదార్థాలకు బానిస కాకండి అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ చదువుతున్న కళాశాల విద్యార్థులు మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు, మత్తు పానీయాలు, గంజాయి తదితర అలవాటులకు యువత దూరంగా ఉండాలని కోరుతూ పురవీధుల్లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో ఆరోగ్యమే మహాభాగ్యం అని, పరిసరాలు పరిశుభ్రత పాటించాలని కోరుతూ నినాదాలు చేశారు. విద్యార్థులతో పాటు, సమాజిక సేవ కార్యకర్త, నక్కపల్లి మండల బిజెపి ఉపాధ్యక్షులు జి. సన్యాసిరావు (నానాజీ) వీధుల్లో పిచ్చి మొక్కలు, చెత్త కుప్పలు తొలగించి పరిశుభ్రంగా ఉంచారు. గ్రంథాలయం వద్ద డాక్టర్ ఆర్కే కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు, గుండె సంబంధించిన వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. రోగులకు కావలసిన మందులు ఉచితంగా సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ డాక్టర్ సిహెచ్. నాగేశ్వరరావు, కే. సాయి, డి. ఉమ కలసి విద్యార్థులకు యోగ, మెడిటేషన్ లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి. మన్నయ్య, పిఓస్ కే. తమ్మారావు, డి. బాంధవి, సిహెచ్ జ్యోతి, ఎన్. త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## జర్రెల పాఠశాల విద్యార్థులకు అస్వస్థత

### - సకాలంలో స్పందించి ఆసుపత్రికి తరలించిన ఉపాధ్యాయులు

**గూడెం కొత్తవీధి, నవంబర్ 13, ప్రభాతవార్త**




మండలంలోని జర్రెల గిరిజన సంక్షేమ పాఠశాలకు చెందిన విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు సకాలంలో స్పందించి అస్వస్థతకు గురైన విద్యార్థులను జర్రెల పీహెచ్సీకి తరలించి చికిత్స అందించారు. విద్యార్థులు అందించిన సమాచారం మేరకు, పాఠశాలలో సుమారు 210 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, అందులో 30 మంది అస్వస్థతకు గురయ్యారని వివరించారు. దానికి కారణం బుధవారం రాత్రి కంద దుంప వండటం జరిగిందని అందులో 30 మంది కంద దుంప లో పెరుగు కలిపి తినటం వలన అశ్వస్తతకు గురయ్యారని డాక్టర్ మజీద్ తెలిపారు. విషయం తెలుసుకున్న ఏ.టి.డబ్ల్యూ.ఓ జయనాగలక్ష్మి పాఠశాలను, ఆసుపత్రి కి వెళ్ళి వివరాలు సేకరించారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పిఓ, డిడికి సమాచారం అందించారు. అస్వస్థతకు గురైన విద్యార్థులను మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. సకాలంలో ఉపాధ్యాయులు స్పందించటంతో ప్రాణాపాయం తప్పిందని పేర్కొన్నారు. ఆసుపత్రిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను జన జాగృతి సమితి అధ్యక్షుడు ముర్ల వెంకటరమణ, మ్యాక్స్ కమిటీ ప్రతినిధి తదితరులు పరామర్శించారు.

## అరకు నుండి యలహంక( బెంగళూరు)కు ప్రత్యేక రైలు

### - 13,17,23,24 వ తేదీలలో నడవనన్న ప్రత్యేక రైలు

**అరకు రూరల్, నవంబర్ 13, ప్రభాతవార్త**



పుట్టపర్తి సత్య సాయిబాబా 100 వ జయంతిని పరిష్కరించుకొని రైల్వే శాఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ నుండి యలహంక (బెంగళూరు)కు గురువారం ప్రత్యేక రైలు ప్రారంభమైంది . దీనిలో భాగంగా అరకు నుండి దువ్వాడ, అనకాపల్లి మీదుగా ప్రత్యేక ట్రైన్ బెంగళూరును టచ్ చేసుకుంటూ రేపటి ఉదయానికి పుట్టపర్తి చేరుకుంటుందని ఈ సందర్భంగా అరకు రైల్వే వర్గాలు తెలియజేసాయి. ఉమ్మడి విశాఖ జిల్లా ఏజెన్సీ కి చెందిన అన్ని మండలాల నుండి 800 మంది సాయి భక్తులు ప్రత్యేక రైలులో పుట్టపర్తికి ప్రయాణంమై వెళ్లారు. 21 కంపార్ట్మెంటులతో ప్రత్యేక రైలు అరకు నుండి బయలుదేరింది. అలాగే ఈ నెల 17వ తారీఖున 23, 24 వ తారీఖున మరి కొన్ని ట్రైన్లు అరకు నుండి పుట్టపర్తికి పుట్టపర్తి నుండి అరకు రాకపోకలు సాగిస్తాయని రైల్వే వర్గాలు తెలిపాయి. అలాగే తిరిగి ప్రయాణంలో యలహంక నుండి ఈ నెల 14, 18, 24, 25 తేదీల్లో అరకులోయ కు ప్రత్యేక రైలు నడుస్తుందని రైల్వే శాఖ అధికారులు తెలియజేశారు. కాగా ఢిల్లీలో జరిగిన పేలుళ్ల సందర్భంగా ముందస్తు చర్యల్లో భాగంగా అలాగే విశాఖలో గ్లోబల్ సమ్మిట్ జరుగుతున్న నేపథ్యం, గంజాయి అక్రమ రవాణా జరగకుండా ఉండేందుకుగాను ఈ మార్గంలో ప్రయాణిస్తున్న ప్రతి ప్రయాణికుని రైల్వే పోలీసులు, లా అండ్ పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేసారు. కాగా సత్య సాయి బాబా శత జయంతి సందర్భంగా అరకు నుండి యలహంకకు ప్రత్యేక రైలు ఏర్పాటు చేయడంతో సాయిబాబా భక్తులు ఆనందం వ్యక్తం చేశారు



## ఆర్చకుడిపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

### : బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నాలుగు రోజుల క్రితం ఎలమంచిలి మండలం ఏటికొప్పాక బండిమాంబ జాతర సందర్భంగా శివాలయం అర్చకుడు ఆచంట మణికంఠ శర్మపై దాడి చేసి గాయపరచిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని నక్కపల్లి,ఎస్. రాయవరం తాలూకా బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు డిమాండ్ చేసారు. బాదితుడు మణికంఠశర్మను అడ్డురోడ్డులో ఆయన స్వగృహంలో గురువారం సంఘ ప్రతినిధులు కలిసి ఆయన ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీవి రామారావు, గొట్టుముక్కల ప్రసాద్, దేవుల శర్మ, దేవుల పల్లి బాబి, ఎస్ఎస్ ప్రణవమ్ తదితరులు మాట్లాడుతూ అర్చకులపై ఆల్లరి మూకలు దాడి చేయడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఘటన జరిగినప్పటినుంచి ఆర్చకుల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయని, ఇటువంటి ఘటనలు జరిగితే ఆలయాల్లో అర్చకులుకు రక్షణ కొరవడుతుందన్నారు. ఆలయ కమిటీ వారు, గ్రామ పెద్దలు తక్షణమే ఈ ఘటనపై స్పందించి బాద్యులైన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని ఆ ఫిర్యాదు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. అప్పటివరకు ఏటికొప్పాకలో ఆలయాల్లో దూపదీప నైవేద్యాలు చేయకుండా నిరసన కొనసాగించాలని నిర్ణయించామన్నారు. బాదితుడికి సంఘం అండగా ఉంటుందన్నారు. బాదితుడ్ని పరామర్పించిన వారితో బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు ఇంద్రగంటి చినబాబి. ఏ. రామకృష్ణ, శ్రీపాద సత్యభాస్కర ప్రసాద్, పసర కొండ పందు శర్మ. కోటమర్తిభగవాన్, బిఎబిఎల్ మూర్తి, పి.రవి, బాబ్ది, తదితరులు ఉన్నారు.

## పోలవరం నిర్వాసిత గ్రామాలన్నింటికీ పరిహారం అందించాలి

### - పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులు పూర్తి చేయాలి
### - కూనవరం మండల సర్వసభ్య సమావేశం

**కూనవరం, నవంబర్ 13, ప్రభాతవార్త**




కూనవరం మండలంలోని అన్ని పోలవరం నిర్వాసిత గ్రామాలన్నింటికీ కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా నష్టపరిహారం అందించాలని, మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు డిమాండ్ చేయడం జరిగింది. ఈ విషయంపై సభ్యులు ఆర్ఆర్ అధికారి సభకు హాజరు కాకపోవడం వలన కొంతసేపు వాయిదా పడి అనంతరం కొనసాగింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రోజున మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీపీ పాయం రంగమ్మ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు కొమరం పెంటయ్య మాట్లాడారు. మండలంలో రహదారుల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. పెండింగ్ లో నున్న రోడ్డు పనులు పూర్తిచేయాలని కోరారు. మండలంలో జలజీవన్ మిషన్ పథకం పనిచేయక త్రాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభ్యులు విమర్శించారు. వరదలు సంభవించి నెలలు గడుస్తున్న ఇంతవరకు బాధితులకు నష్టపరిహారం అందించలేదని పలువురు సభ్యులు విమర్శించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో జగన్నాధరావు, తహసిల్దార్ ధర్మేంద్ర, ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ ఈ ప్రవీణ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ భాను ప్రకాష్, ఎంఈఓ లక్ష్మీనారాయణ, ఏటిడబ్ల్యూఓ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్‌లో గురుకులకళాశాల విద్యార్థుల ప్రతిభ

**కొయ్యూరు నవంబర్ 13 ప్రభాతవార్త**



గత నెల 28న విజయవాడ జడ్పీ హైస్కూల్ వేదికగా నిర్వహించిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలలో మండలంలోని కొయ్యూరు గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అండర్ 19, అండర్ 17 విభాగ రెజ్లింగ్ పోటీలలో సిహెచ్.కార్తీక్ ( సెకండ్ ఇయర్ ఎంపీసి), జి. దుర్గాప్రసాద్ ( ఫస్ట్ ఇయర్ సిఇసి ) లు బంగారు పతకాలు సాధించగా, బి. చంద్రవర్ధన్ ( సెకండ్ ఇయర్ బైపిసి), కె. జయరాం ( సెకండ్ ఇయర్ ఎంపీసీ ), కె. రామదాసు ( సెకండ్ ఇయర్ ఎంపీసీ ) లు రజిత పతకాలు సాధించారు. కాగా విజేత విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్.లక్ష్మణుడు, వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్. అచ్చన్న, ఫిజికల్ డైరెక్టర్ ఉదయ్ మరియు సిబ్బంది అభినందించారు.

## ఇద్దరు అధికారుల సస్పెన్షన్

**నక్కపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త**

ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు ఇద్దరిని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ సస్పెండ్ చేశారు. ఇటీవల హోం మంత్రి వంగలపూడి అనిత ఎస్. రాయవరం మండలం, పెట్టు గోళ్ల పల్లిలో కొత్తగా నిర్మించిన వాటర్ టాంక్ ను ప్రారంభోత్సవం చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ట్యాంక్ లీకేజీని గుర్తించారు.దీనికి అధికారులు పొంతనలేని సమాధానాలు చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో డీఈ, ఏఈలను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం.

## కలిసికట్టుగా సాగుదాం.. స్థానిక సంస్థల ఎన్నికల్లో
## టీడీపీ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందాం

**అనంతగిరి, నవంబర్ 13, ప్రభాతవార్త**



మండలంలోని టీడీపీ నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చి, కలిసికట్టుగా ముందుకు సాగి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ పార్టీ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేసేలా కృషి చేద్దామని, నూతన టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని టీడీపీ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నికతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సొవేరీ సుబ్బారావు, గాలి నరేంద్ర మాట్లాడుతూ టీడీపీ పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు సలహాలు, సూచనల తీసుకొని, ముందుకు సాగుతామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు, నారా లోకేష్ ఆశయాలను అనుగుణంగా ప్రజల్లోకి టీడీపీ పార్టీని తీసుకొని వెళ్తామన్నారు. అనంతగిరి మండలం టీడీపీ పార్టీకి కంచుకోట అని గుర్తు చేశారు. సమన్వయంతో ముందుకు సాగి, పార్టీ పథకాలు, అభివృద్ధి పై ప్రజలకు అవగాహన కల్పిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపధ్యక్షులు మజ్జి భీమరాజు టీడీపీ నాయకులు బిడ్డ లక్ష్మణరావు, నిర్మల, ఆనందరావు, శ్యామ్, రంజిత్, బాబీ తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో పాల్స్ ప్లస్ సంస్థ ఏర్పాటు

**నక్కపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త**

ప్రముఖ ఆటబొమ్మల తయారీ సంస్థ పాల్స్ ప్లస్ సంస్థ నక్కపల్లిలో టాయ్ పార్కు ఏర్పాటు చేయనుంది. సంస్థ అధ్యక్షులు అజయ్ సిన్హా గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసి చర్చించారు. చైనా తరహాలో ఆట బొమ్మలు తయారీకి ఎకోసిస్టం తయారు చేసేందుకు ఆశక్తిగా ఉన్నామని ముఖ్యమంత్రి కి తెలిపారు. సంస్థ ఏర్పాటు కు అన్ని విధాలా సహకరిస్తామని, స్థానికంగా ఉన్న మహిళలకు ఉపాధి కల్పించాలని ముఖ్యమంత్రి కోరారు. దీనికి సంస్థ ప్రతినిధులు అంగీకారం తెలిపారు.



## స్విమ్మింగ్‌పూల్‌లో పడి బాలుడు మృతి

### - తిమ్మరాజుపేటలో విషాదం

**అనకాపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త**



స్విమ్మింగ్ పూల్ లో పడి ఒక బాలుడు మృతి చెందడం స్థానికంగా సంచలనం సృష్టించింది. మునగపాక మండలంలోని తిమ్మరాజుపేటలో విషాదం చోటు చేసుకుంది. ఒక ప్రైవేట్ స్కూల్‌లోని స్విమ్మింగ్ పూల్‌లో పడి మొదటి తరగతి విద్యార్థి జనపరెడ్డి మోక్షిత్ (6) మృతిచెందాడు. స్కూల్ యాజమాన్యం తల్లిదండ్రులకు గాని పోలీసులకు గాని ఎటువంటి సమాచారం ఇవ్వకుండా వెళ్లిపోయారని బంధువులు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మృతుడు ఎలమంచిలి మండలం, ధర్మవరం గ్రామానికి చెందిన వాణి దంపతుల కుమారుడిగా గుర్తించారు. స్కూలు వదిలిన తర్వాత ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు వాకబ్ చేస్తూ స్కూలుకు చేరుకున్నారు. అక్కడే స్కూలు ఆవరణలోని స్విమ్మింగ్ పూల్‌లో మోక్షిత్ మృతదేహాన్ని గుర్తించారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు మోక్షిత్ మృతదేహంతో స్కూలు ఆవరణలోనే నిరసనకు దిగారు. సమాచారం అందుకున్న మునగపాక పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## దివ్యాంగ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ



గరివిడి నవంబర్,13 ప్రభాతవార్త:

దివ్యాంగ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని జిల్లా సమగ్ర శిక్షా సహిత విద్యా సమన్వయ కర్త ఎస్. సూర్యారావు అన్నారు. గురువారం కొండపాలెం ఉన్నత పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థుల కు ఉచిత ఉపకరణాల మంజూరుకు సంబంధించి వైద్య నిర్ధారణ శిబిరం నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న సూర్యారావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 4999 మంది దివ్యాంగ విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారన్నారు. భవిత కేంద్రాల ద్వారా 546 మంది విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. అలాగే 270 మంది దివ్యాంగ విద్యార్థులకు ఇంటి వద్ద విద్య, 236 మందికి ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. మండల విద్యాశాఖధికారులు పి. రామారావు, డీ.అప్పన్న,కొండపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.రాము, సహిత విద్యసహ సమన్వయకర్త ఎం.భారతి, నాలుగు మండలాల ప్రత్యేక ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు ..వైన్ షాపులు తరలిస్తున్న మద్యం

దత్తిరాజేరు నవంబర్ 13 ప్రభాతవార్త:

గ్రామాలలో పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు ఉన్నాయి. నేరుగా వైన్ షాపులు నుంచి మద్యం తరలిస్తున్నారు.అయినా పట్టించుకున్న వారు ఎవరూ లేరు.మండలంలో 35 గ్రామపంచాయతీలు ఉండగాదాదాపుగా అన్ని గ్రామాలలో అనుమతులు లేకుండా బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. గ్రామాలలో బెల్టు షాపులు ఉన్నాయని తెలిసినా ఎక్సైజ్ శాఖ అధికారులు మౌనంగా ఉంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ ఆచరణలో అమలు కావడం లేదు. బెల్ట్ షాపులలో మద్యం ఏరులై పారుతుంది. బెల్ట్ షాపులలో ఒక సీసాపై 20 నుంచి 50 రూపాయలు వరకు ఎక్కువగా అమ్మకాలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాలలో బెల్టు షాపులు ఉన్నందున మగవారు మరింతగా తాగుడుకు గురవుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ప్రభుత్వ అనుమతి పొందిన లైసెన్స్ షాపులు నాలుగు ఉన్నాయి. చుట్టూ నాలుగు వైపులా నాలుగు షాపులు పెట్టారు. పూర్వం పురోహితులు గ్రామాలను పంచుకున్నట్లు నాలుగు మద్యం షాపు యాజమానులు గ్రామాలను పంచుకొని బెల్ట్ షాపులను పెట్టించి నేరుగా మద్యం సీసాలు గ్రామాలకు సరఫరా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బెల్టు షాపులను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని పలు గ్రామాలకు చెందిన ప్రజలు కోరుతున్నారు.

## సంపద కేంద్రాల నుంచి ఆదాయం సమకూర్చుకోవాలి..పరిశీలించిన ఇఓపిఆర్డి ఎల్. గోపాలరావు



గరుగుబిల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీల్లోనిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద కేంద్ర తయారీ కేంద్రాల ద్వారా గ్రామ పంచాయతీలు ఆదాయమును సమ కూర్చు కోవాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం డిప్యూటీ ఎంపీడీవో ఎల్.గోపాల రావు వెల్లడించారు. మండల పరిధిలోని శివ్వాం గ్రామ పంచాయతీలో గురువారం గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నీరస రవికుమార్‌తో కలిసి చెత్త నుండి సంపద కేంద్రంను పరిశీలించారు.డిప్యూటీ ఎంపీడీవో గోపాలరావు మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి నీరస రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో గ్రామ పంచాయతీ పరిధిలో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా పారిశుధ్య మెరుగు పరచడం జరుగుతుందన్నారు.

## రైతుల అకౌంట్‌కి ట్వంటీఫోర్ అవర్స్‌లో ధాన్యం డబ్బులు

### రాష్ట్రమంత్రి, జాయింట్ కలక్టర్,సబ్ కలక్టర్ భరోసా

సాలూరు నవంబర్ 13 ప్రభాతవార్త

సాలూరు మార్కెట్ యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్రమంత్రి గుమ్మిడి.సంధ్యారాణి గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమాని జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి ఇంకా సబ్ కలెక్టర్ వైశాలి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని అలాగేధాన్యం సేకరణలో పారదర్శకత, సమయపాలన,రైతులకు తగిన మద్దతుధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇచ్చిన తర్వాత 24 గంటల్లో ధాన్యం నగదు అకౌంట్లోకి వస్తుందని భరోసా ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ సబ్ కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో లక్ష 86 వేల ఎకరాలలో వరి పండించగా 4 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అలాగే ప్రభుత్వ ఇచ్చిన టార్గెట్ రెండు లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు గత ఏడాది కన్నా ఈసారి ఎక్కువగా రీచ్ అవుతామని క్లియర్ గా చెప్పారు. జిల్లా జె.డి.అన్నపూర్ణ, ఎ.ఎఫ్.సత్యవతి, ఏ.ఓ.శిరీషా,ఎ.ఎం,సి.ఛైర్మన్ ముఖి సూర్యనారాయణ,వైస్ ఛైర్మన్ మింది. సింహచలం,డైరెక్టర్లు శశికళ,దేవి,పరమేషు,యుగంధర్, వేణు,చిట్టి, ఏఎంసీ అధికారులుది పాల్గొన్నారు.

## హత్య కాదు.. ఆత్మహత్య.. సిఐ జి.శంకర్రావు



చీపురుపల్లి నవంబర్ 13 ప్రభాతవార్త

చీపురుపల్లి మండలం ఊరేయ్యవలస గ్రామ సమీపంలో నేల బావిలో నేల బావిలో తేలిన ఎలకల రాము 23 అనే యువకుడి మరణం పైన చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు హత్య కాదని ఆత్మహత్యగా సాంకేతిక పరిశీలనలో తేలిందని గురువారం నాడు విలేకరులకు వివరించారు. అక్టోబర్ 8న మండలంలోని పర్యవస గ్రామ సమీపంలో గల ఇటికల బట్టిలలో వండానా శ్రీనివాసరావు వద్ద ప్రోక్ లైనర్ ఆపరేటర్ గా పని చేసిన రాము విధులను ముగించుకొని ఇంటికి చేరలేదంటూ కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పరిశీలన జరిపమన్నారు. అనంతరం ఈ కేసుకు సంబంధించి బాధితులు తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారన్నారు. అదే కోణంలో ఇటుక బట్టీల వద్ద పనిచేస్తున్న వాచ్మెన్ తో పాటు సుమారు ఏడుగురిని విచారణ జరిపిన తర్వాత పెద్దల సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించి తుదినివేదిక వచ్చిన అనంతరం మరణం పైన మిస్టరీ వీడింది అన్నారు. మృతుడు రాము పనిచేసిన చోట యజమాని వండాన సన్యాసిరావు తో గొడవపడి ఆర్థిక లావాదేవీలకు సంబంధించి మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పై ఎల్ దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మ్ పాండ్ నిర్మాణాలతో భూగర్భ జలాలు అభివృద్ధి ఎంపీడీవో సూర్యనారాయణ



వేపాడ ,నవంబరు 13, ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో రైతులు ఫార్మ్ పాండ్ నిర్మాణాలు చేపడితే భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ సూచించారు. గురువారం మండలంలోని కుమ్మపల్లి పంచాయతీ లో రైతులు నిర్మిస్తున్న పశువుల షెడ్డులను, ఫార్మ్ పాండ్, కంపోస్టు పిట్ లను ఆయన పరిశీలించారు. ముఖ్యంగా ఫార్మ్ పాండ్ ద్వారా నీటిని భూమిలో ఇంకింపజేస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని తద్వారా కరువు కాటకాలు రావని, వ్యవసాయ పంటలు బాగా పండి రైతులకు అధిక ఆదాయం వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు ఏపీఓ సింగిడి ఆదిలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## డిజిటల్ అసిస్టెంట్లకు ముటేషన్పై అవగాహన



బొబ్బిలి నవంబర్ 14 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డిజిటల్ అసిస్టెంట్లతో ముటేషన్‌పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఎంపీడీవో రవికుమార్ తాసిల్దార్ శ్రీను ఈఓఆర్ డి అల్లు భాస్కరరావు మండలంలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్లతో ముటేషన్పై అవగాహన ఏర్పాటు చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఆ సమస్యలకు పరిష్కార మార్గం అక్కడక్కడే తెలియజేశారు అనంతరం ఎంపీడీవో సిహెచ్ కొండవలస సోమిత్ర సర్వే నిమిత్తము స్వర్ణ పంచాయతీ స్థానిక ఎంపీడీవో ఈవోడి పరిశీలించారు గ్రామసభలు నిర్వహించారు అంగన్వాడి కేంద్రం పరిశీలించారు కంపోస్ట్ ఫిట్ పరిశీలించి నిర్వాహకులు సక్రంగా పనిచేస్తున్నారు లేదని అడిగి తెలుసుకున్నారు.

## డీవీఎల్ వ్యాయామం కళాశాలలో ప్రవేశాలు..

శృంగవరపుకోట,నవంబర్13,ప్రభాతవార్త

మండలంలోని భవానీ నగర్ డీవీఎల్ వ్యాయామం కళాశాలలో 202527సంవత్సరానికి సంభందించి ప్రవేశాలలో దరఖాస్తుకు ఆహ్వానిస్తున్నామని కళాశాల యాజమాన్యం డాక్టర్ వరలక్ష్మి, రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఓసి,ఓబీసీ,ఈడబ్ల్యూఎస్ స్పాట్ మేనేజ్మెంట్ ప్రవేశాలలో విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నామన్నారు.విద్యార్థులు తగిన ధ్రువపత్రాలతో ఈనెల 16వ తేదీన కళాశాల యాజమాన్యాన్ని సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపాల్ భార్గవ రామ్ తెలిపారు.

## కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం



బొబ్బిలి. నవంబరు 13 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాను సారం పార్టీ నియోజకవర్గ పట్టణ మండల. అధ్యక్షులు కార్యకర్తలు క్లస్టర్ యూనిట్లు బొబ్బిలి కోటలో ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమానికి బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్వి ఎస్ కే రంగారావు. బుడ చైర్మన్ లక్ష్మి నాయుడు ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి తదుపరి నియోజకవర్గంలో నూతనంగా నియమింపబడిన క్లస్టర్ బూత్ మండల పార్టీ అధ్యక్షులు గ్రామ కమిటీలు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు వీరంతా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మీ వంతు కృషి చేయాలని వారికి పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమాలు చేస్తూ అభివృద్ధి పథంలో నియోజకవర్గ ప్రజలను తీసుకురావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాది హామీ పథకంలో ప్రతీ కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలి

### జిల్లా జల యాజమాన్య సంస్థ పిడి శారదా దేవి



గరివిడి నవంబర్,13 ప్రభాతవార్త

ఉపాది హామీ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలని జిల్లా జలయాజమాన్య సంస్థ పి.డి ఎస్. శారదా దేవి ఉపాది హామీ పథక సిబ్బందికి సూచించారు.మండలంలోని దువ్వాము పంచాయతీలో ఉపాధి హామీ పథకం పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం, ఏ పి ఓ కనక రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్యాష్,గోల్డ్ చోరిచేసిన దొంగలు దొరికారు : టౌన్ సీఐ



సాలూరు నవంబర్ 13 ప్రభాతవార్త

సాలూరు పట్టణ పరిధి బంగారమ్మ పేటలో ఈనెల 9 తేదీనా తాళం వేసిన ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న గోల్డ్, క్యాష్ దొంగతనం చేసిన యువకులను అరెస్ట్ చేసామని టౌన్ సీఐ అప్పలనాయుడు స్థానిక విలేకరులకు తెలిపారు.గురువారం ఆయన తెలియజేసిన వివరాలు ఇలాఉన్నాయి.గురువారం పాత బిఎస్ఎన్ ఆఫీస్ దగ్గర ఉన్న జాతీయ రహదారి పై వెహికల్ చెకింగ్ చేపట్టామన్నారు.అలాగే అటు వైపుగా వస్తున్న ఏపీ 40 ఇవి 3331 నెంబర్ గల స్కూటీపై ముగ్గురు యువకులు అనుమానస్పదంగా కనపడడంతో పట్టుకున్నామన్నారు. దీంతో ప్రాథమిక విచారణ చేయగా చెడు వ్యసనాలకు బానిసైన ఆ యువకులు తాళం వేసిన ఉన్న ఇంట్లో 37 వేల క్యాష్ ఏడు గ్రామంలో గోల్డ్ దొంగతనం నేరం ఒప్పుకున్నా రన్నారు.అలాగే వారివద్ద నుండి 33 వేలు క్యాష్ ఇంకా 6.50 గ్రాముల గోల్డ్ రికవరీ చేశామని అలాగే స్కూటీని సీజ్ చేసామన్నారు.అంతేకాకుండా బంగారమ్మ పేటకు చెందిన ముగ్గురు యువకులు బొత్స.నవీన్, కోడూరు. కార్తీక్,మడుగుల.వంశీ ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించా మన్నారు.ఎస్.ఐ.అనిల్ కమార్, ఏఎస్ఐ వల్లి,సిబ్బంది పాల్గొన్నారు.

## ఇన్‌చార్జిల పాలనతో ప్రజలకు ఇక్కట్లు..తక్షణమే ఖాళీ పోస్టులను భర్తీ చేయండి



వేపాడ, నవంబరు12, ప్రభాతవార్త

వేపాడ మండలం నీలకంఠరాజపురం గ్రామ సచివాలయంలో ఇన్చార్జి అధికారుల పాలనతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర అసోక ర్యానికి గురవుతున్నారు. అలాగే ఇక్కడ విధులు నిర్వహించడానికి అధికారులు కూడా అనేక అవస్థలు పడుతున్నారు. సచివాలయ వ్యవస్థ ప్రారంభంలో ప్రజల వద్దకే పాలన వస్తుంది తమ ఇబ్బందులు తీరుతాయని ఎంతో ఆశపడిన ప్రజలకు సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. గతంలో అయితే మండల కేంద్రానికి వెళ్తే సమయం పట్టినా సమస్యలు పరిష్కారం అవుతాయని ధీమా ఉండేదని, ప్రస్తుతం సిబ్బంది లేని సచివాలయానికి వెళితే తమ సమస్యలు నెలల తరబడి పరిష్కారం కాలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా ఈ సచివాలయంలో వీఆర్వో,వెల్ఫేర్ అసిస్టెంట్, జేఎల్ఎం, ఏహెచ్ఏ పోస్టులు ఇన్చార్జీలతో నడుస్తున్నాయి. అలాగే అగ్రికల్చర్ అసిస్టెంట్ బదిలీ అయిన తరువాత ఎంపీఈఓను నియమించారు. వీరందరికన్నా వెల్ఫేర్ అసిస్టెంట్ పోస్ట్ భర్తీ చేయకపోవడంతో సచివాలయం ప్రజలు మరిన్ని అవస్థలు పడుతున్నారు.సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే ఖాళీ పోస్టులను భర్తీ చేసి ఇన్చార్జిపాలన నుండి విముక్తి కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రతి ఇంటిపై పసుపు జెండా ఎగరాలి.. ప్రభుత్వ విప్ జగదీశ్వరి



కురుపాం, నవంబర్13,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాబోయే స్థానిక ఎన్నికల్లో శతశాతం విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ మానవ వనరులు ఐటి మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం చేయించారు. ముందుగా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఎల్విన్ పేట కూడలిలో అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్, ఏఎంసి చైర్పర్సన్ కడ్రక కళావతి, రాష్ట్ర ట్రైకర్ బోర్డ్ డైరెక్టర్ పువ్వల లావణ్య, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కెన మధుసూదన్ రావు, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కొమరాడ మండల పార్టీ అధ్యక్షులు ఉదయ్ శేఖర్ పాత్రుడు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయకో, టి.ఎ.సి సభ్యులు నందివాడ కృష్ణబాబు, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు మారడాన తవిటి నాయుడు, సీనియర్ నాయకులు నంగిరెడ్డి మధుసూదనరావు, గుల్లిపల్లి సుదర్శన్ రావు, పొట్నూరు వెంకటనాయుడు, విజయంకుశం, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, నియోజకవర్గ రైతు అధ్యక్షులు గురాన శ్రీరామూర్తి నాయుడు, అరకు పార్లమెంట్ రైతు అధ్యక్షులు దేవకోటి వెంకటనాయుడు, గరుగుబిల్లి ఎంపీపీ ఉరిటి రామారావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, ఎపిటిసి కోట సుమన్, గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, కె.వి.కొండయ్య, జోగి భుజంగరావు, మరడాన నారాయణ స్వామి నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.

## పంచముఖి ఆంజనేయస్వామికి పంచామృత అభిషేకం



మెరకముడిదాం, నవంబర్13,ప్రభాతవార్త

కార్తీక బహుళ నవమి గురువారం మఖ నక్షత్రం రోజున గర్భాం గ్రామం మెరకముడిదాం మండలం విజయనగరం జిల్లాలో గల శ్రీ శ్రీ శ్రీ పంచముఖి ఆంజనేయస్వామి వారి ఆలయంలో మూల విరాట్టుకు పంచామృత అభిషేకం విశేషంగా భక్తుల స్వహస్తాలతో చేయించడం జరిగింది. అనంతరం ఆంజనేయస్వామి వారి మూల మంత్రం మన్యుసుక్త రుద్ర మరియు హరిహర సుత అయ్యప్ప స్వామి వారి మూల మంత్రం హవనం విశేషంగా అష్టద్రవ్యములతో లక్ష్మీగణపతి మూలమంత్ర హవనం జరిపించబడింది.ఈ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు అరవెల్లి రామకృష్ణ శర్మ, శేషారావు శర్మ శాస్త్రోక్తంగా జరిపించారు.

## మూడు చక్రాల వాహనాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

గజపతినగరం, నవంబర్ 13 (ప్రభాతవార్త)

అర్హులైన దివ్యాంగుల నుంచి మూడు చక్రాల వాహనాలు పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక ఎంపీడీవో బి.కళ్యాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 100 శాతము సబ్సిడీపై అందజేస్తున్న ఈ మూడు చక్రాల వాహనాలు పొందేందుకు, అర్హులైన దివ్యాంగులు ఈనెల 25 లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల లోపు వయసు గలవారు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు.

## చందులూరు విద్యార్థులకు 15 వేల విలువైన క్రీడా దుస్తులు వితరణ



లక్క వరపు కోట నవంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని చందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి చెందిన క్రీడాకారులకు కొత్తవలస కు చెందిన క్రీడాభిమాని 15 వేల రూపాయలు విలువైన 30 జతల క్రీడా దుస్తులను అందించారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డా.పొట్నూరు శ్రీరాములు తెలిపారు. ఈ క్రీడ దుస్తులను గురువారం ఉదయం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సగుబండి శివరామకృష్ణ ఇతర ఉపాధ్యాయుల చేతులు మీదుగా అభిమాని అందజేసిన క్రీడా దుస్తులను క్రీడాకారులకు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు శివరామకృష్ణ మాట్లాడుతూ పాఠశాల క్రీడాకారులకు ఇంత పెద్ద మొత్తంలో క్రీడా దుస్తులు అందజేసిన ఆ క్రీడాభిమానికి పాఠశాల తరఫున ధన్యవాదములు తెలియజేశారు.


## చెరువుగట్టు తవ్వేసి... పొలాలకి రోడ్డుకి తరలించి



మక్కువ నవంబర్ 13 ప్రభాతవార్త:

దబ్బగడ్డ నుండి నగుళ్ళు బేటల పడుకు సమీపంలో నారం చెరువుగట్టు తవ్వేస్తూ గత రెండు రోజులుగా పొలాలకు తరలించకపోతున్నారు. ఇటీవలే ఇదే గట్టును తొలగించి రహదారికి ఏర్పాటు చేయడంతో అప్పట్లో వివాదం రేగినప్పటికీ అభివృద్ధిని సాకుగా చూపి పనులు చేపట్టారు. అయితే ఇదే అదునుగా చూపి మరో ఆయ కట్టుదారుడు తన వ్యవసాయ భూమికి చెరువు గట్టు మట్టిని తమ పొలంలోకి తోలుకుంటున్నాడు. ఈ విషయంపై ఆయకట్టుదారులు ఇదివరకే ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని ఆయకట్టుదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని అక్రమంగా తరలించకపోతున్న మట్టి అక్రమదారులపై చర్యలు తీసుకోవాలని చెరువులను పరిరక్షించాలని ఆయకట్టు రైతులు ప్రజలు కోరుతున్నారు.

## గొయ్యి పూడ్చండి మహాప్రభో..



గజపతినగరం, నవంబర్ 12 (ప్రభాతవార్త )

పురిటిపెంట పంచాయతీ పరిధిలోని తాగునీటి కొళాయి పైప్ లైన్ లీకేజీ మరమ్మత్ పనుల కోసం తవ్విన గొయ్యను పంచాయతీ అధికారులు వదిలేశారు.పైపులైను బాగు చేసి,గొయ్యను పూడ్చడం అధికారులు మరిచారని దీన్ని తక్షణమే కప్పి వేయాలని వీధి ప్రజలు కోరుతున్నారు. స్థానిక మెంటాడ రోడ్డుకి సమీపాన డాక్టర్ అజయ్ కుమార్ హాస్పిటల్ పక్కనగల ఈ గొయ్య ప్రమాదకరంగా ఉందని, ఈ రోడ్డు చిన్నది కావడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, ప్రమాదాలు జరిగే అవకాశం కూడా లేకపోలేదని ప్రజలు అంటున్నారు. ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి గొయ్యను పూడ్చివేయాలని కోరుతున్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## ప్రజల మనీషకి పట్టం కట్టిన టీడీపీ పార్టీ అధినేతలు



రామభద్రపురం, నవంబరు12, ప్రభాతవార్త

రామభద్రపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా కరణం భాస్కరరావు బాధ్యతలు స్వీకరించారు బొబ్బిలి కోటలో గురువారం ఎమ్మెల్యే బేబీ నాయనా బుడ చైర్మన్ లక్ష్మణ్ నాయుడును సన్మానించారు. నూతనంగా ఎంపికైన మండల పార్టీ అధ్యక్షుడు భాస్కరరావు విలేకరులతో మాట్లాడారు తనకు రెండోసారి పార్టీ అధ్యక్షుడు పదవి లభించడంపై ఆనందంగా ఉందన్నారు పార్టీ బోలోపాతానికి కృషి చేస్తానన్నారు ఎమ్మెల్యే బేబీ నాయనా బుడా చైర్మన్ లక్ష్మీ నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మన డబ్బులకు...మనవే లెక్కలు: మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు



గరుగుబిల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త

స్వయం సహాయసంఘాల్లో పారదర్శకత, జవాబు దారీతనం పెంపొందించడానికి...అదే విధంగా రుణాల చెల్లింపుల్లో అవకతవకలకు అడ్డుకట్ట వేయ డానికి మొబైల్ బుక్ కీపింగ్ యాప్ 2.0(మన డబ్బులు మన లెక్కలు) పేరిట యాప్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యా లయంలో మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమానికి సంబంధించి గురువారం వెలుగు సీసీలు, గ్రామ పంచాయితీలకు సంబంధించిన వివోఏలకు శిక్షణ కార్యక్రమమును నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు మాట్లాడారు. డ్వాక్రా మహిళలకు సంబంధించిన కార్య కలాపాలు ఇకపై పక్కాగా ఉండనున్నాయన్నారు. ఈనేపథ్యంలో కూట మి ప్రభుత్వం మన డబ్బులుమలెక్కలు పేరిట ప్రత్యేక యాప్ను తీసుకురావడం జరిగిందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావు వెల్లడించారు. మహిళా సంఘాల సభ్యులు పొదుపులో చేరినప్పటి నుంచి పుస్తకాల్లో నమోదైన వివరాల ను ఇందులో నిక్షిప్తం చేయడం జరుగుతుందన్నారు. యాప్‌లో నమోదైన అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు కేటాయిం చిన ప్రత్యేక ఐడీల ద్వారా ఆర్థిక లావాదేవీలను సులువుగా చేసుకోవచ్చని ఎంపీపీ రామారావు తెలిపారు. అయితే ప్రస్తుతం మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమానికి సంబంధించి ఎంపిక చేసిన సభ్యులకు ఎటువంటి పారితోషకం ఇవ్వడంలేదని అసంతృప్తితో కార్యక్ర మమును అమలు చేయవద్దని ఈ విషయంపై కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని ఎంపీపీ రామారావు ఈసందర్భంగా తెలియజేశారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాలరావు మాట్లాడుతూ మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమంపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో బ్యాంకు లింకేజీ ఏపీఎం బాదిరెడ్డి బంగారమ్మ, మండల సమాఖ్య అధ్యక్షురాలు తిర్లింగి చంద్రకళ, మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు సీసీలు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియదాసు, కొప్పర రమేష్, ఉడమల శాంతికుమారి (శాంతి), వి వో ఏ లు ఇజ్జురోతు గౌరీ, గొట్టాపు జ్యోతి, బొబ్బిలి జ్యోతి, పిల్లి విజయ, కైంకర్యం కిరణ్మయి, అల్లు ఉషారాణి, భేత సరస్వతి, గొట్టాపు సుజాత, గంట శ్రీదేవి, గులిపల్లి అనూరాధ, వెలగాడ శ్రీదేవి, బడే సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

## శివ్వాంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

గరుగుబిల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త

మండల పరిధిలోని శివ్వాం గ్రామ పంచాయతీలో బుధవారం పెద్ద ఎత్తున పారిశుధ్యం మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అదే విధంగా పరిసరాలు పరి శు భ్రతకు గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయల పోలమ్మ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టారు. ఈమేరకు శివ్వాం గ్రామంలో చేపట్టిన పారిశుధ్యం పను లను మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాలరావు పరిశీలించారు. గ్రామ పంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ఉండేలా ఇప్పటికే గ్రామంలో పెద్ద ఎత్తున పారిశుధ్యం మెరుగుపరచడం జరిగింది. గ్రామ పంచాయతీ పరిధిలో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా ప్రధాన వీధితో పాటు ఆయా వీధులలో చెత్త చెదారం రహదారిపై లేకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయల పోలమ్మ తెలిపారు. ప్రస్తుతం గ్రామంలోని ఆయా వీధులలో పరిసరాలు పరి శుభ్రం చేసిన అనంతరం కాలువల్లో బ్లీచింగ్, ఫినాయిలు వేయించడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ పంచా యతీలో వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు మరియు దోమల నివారణకు గ్రామంలోని ప్రధాన వీధితో పాటు ఆయా వీధుల్లోని కాలువల్లో పూడికలు తొలగిం చేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో పలు చోట్ల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించేందుకు చర్యలు చేపడుతున్నామని గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయల పోలమ్మ, గ్రామ పంచాయతీ కార్య దర్శి నీరస రవికుమార్ తెలిపారు. గ్రామ పంచాయతీలో పూర్తిస్థాయిలో పారిశుధ్య మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందని గ్రామ పంచాయతీలోని ఆయా వీధులలో ఎక్కడ చెత్త లేకుండా ఉండేలా పరిసరాలు పరిశుభ్రం చేయడం జరిగిందని గ్రామ పంచాయతీ కార్యదర్శి నీరస రవికుమార్ వెల్లడించారు. రక్షిత మంచినీటి పథకాలు మరియు మంచినీటి బోరు బావులు సమీపంలో మురుగు నీరు నిల్వ ఉండకుండా ఉండేలా సమీపంలోని పక్కా కాలువల్లోకి మళ్లిం చడం జరిగిందన్నారు. దోమల నివారణకు కాలువల్లో ఎప్పటి కప్పుడు ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతోందని పంచాయతీ కార్య దర్శి నీరస రవికుమార్ తెలిపారు.

## మోడల్ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో



మక్కువ నవంబర్ 13 ప్రభాతవార్త:

మండలంలోని మునక్కాయ వలస పంచాయతీ పరిధిలో ఉన్న ఏపీ మోడల్ పాఠశాలను ఎంపీడీవో అర్జునరావు సందర్శించారు. మధ్యాహ్న భోజనం మెనూ తప్పనిసరిగా ఫాలో అవ్వాలని ప్రిన్సిపల్ స్వర్ణలత కు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిపి సహ పంక్తి భోజనాన్ని ఎంపీడీవోతో పాటు డిప్యూటీ ఎంపీడీవో సూర్యనారాయణ చేశారు. అనంతరం రికార్డులను వెరిఫై చేసి పాఠశాల ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.

## పేదల సంక్షేమమే టిడిపి ధ్యేయం విజయనగరం ఎంపీ అప్పలనాయుడు

### నెల్లిమర్లలో ఘనంగా టిడిపి బాధ్యులకు సన్మానం



నెల్లిమర్ల, నవంబర్ 13, ప్రభాతవార్త

పేదల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్లలో గురువారం జరిగిన పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు, నియోజకవర్గ ఇన్చార్జ్ నజీర్‌తో కలిసి పలు విభాగాల బాధ్యులను ఘనంగా సత్కరించారు.ఎంపీ అప్పలనాయుడు రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసమే తెలుగుదేశం పార్టీ పుట్టిందని, అదే సిద్ధాంతంతో గత 42 సంవత్సరాలుగా పార్టీ పని చేస్తున్నదని అన్నారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఏడుపదులు వయస్సు దాటిన ప్రజల కోసం నిరంతరంగా శ్రమిస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆశయాలను ఆకర్షించే రాష్ట్ర ప్రజలు గత వైసిపి ప్రభుత్వానికి చెల్లు చీటీ చెప్పారని అన్నారు. పార్టీ అన్ని విభాగాల బాధ్యులు గ్రామ మండల నియోజకవర్గ జిల్లా స్థాయిలో నిరంతరం కష్టపడి పని చేయాలని అన్నారు.మార్క్ఫెడ్ చైర్మన్ బంగారురాజుతో పాటు, నియోజక వర్గ ఇన్చార్జ్ నజీర్, పార్టీ సీనియర్ నాయకుడు సువాడ రవి శేఖర్, మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనందకుమార్, జిల్లా మాజీ అధ్యక్షుడు మహంతి చిన్ననాయుడు, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు, మాజీ జెడ్పిటిసి పతివాడ అప్పలనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, మండల కమిటీల అధ్యక్షులు మహంతి శంకరరావు, పల్లె భాస్కరరావు, కర్రోతు సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి ఆకిరి ప్రసాదు, పార్టీ నాయకులు అవనాపు సత్యనారాయణ, అట్టాడ శ్రీధర్, ఆల్తి శ్రీనివాసరావు, రెడ్డి వేణు, చీకటి సుహాసిని, కాళ్ల సత్యవతి, పాణి రాజు, గురాణ చక్రధర్, బైరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.



రామభద్రపురం టిడిపి మండల అద్యక్షులు కరనం విజయ భాస్కర్ రావును దీవిస్తున్న ఎంఎల్ఏ బేబీ నాయన బుడా ఛైర్మెన్ తెంటు లక్ష్మము నాయుడు

## బడాయి అర్జున్ కుటుంబానికి పరామర్శ



కంచిలి, నవంబర్ 13 ప్రభాతవార్త: కంచిలి మండలం, దాకరపల్లి గ్రామం, బడాయి వీధిలో నివాస ముంటూ మండల కేంద్రం కంచిలిలో మీసేవ నిర్వహిస్తున్న బడాయి అర్జున్ తండ్రి మరణించారు. అర్జున్ కుటుంబ సభ్యులకు కంచిలి జడ్పీటీసీ మరియు మాజీ ఎంపీపీ ఇప్పిలి లోలక్ష్మి కృష్ణారావు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సామంత రామచంద్రాపురం సర్పంచ్ డొక్కరి బలరాం, మాజీ పి.ఎ.సి.ఎస్ చైర్మన్ గుమ్మడి రామదాసు, గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతంపేట పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ



సీతంపేట, నవంబర్ 13 ప్రభాతవార్త సీతంపేట పోలీస్ స్టేషన్‌ను పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి వార్షిక తనిఖీలో భాగంగా గురువారం సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. గిరిజన గ్రామాలలో నాటు సారా నిర్మూలనపై గిరిజనులకు అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలపై ఎప్పటికప్పుడు వాహనదారులకు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. శాంతి భద్రతలపై దృష్టి సారించాలని అన్నారు. అనంతరం సీతంపేటలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకొండ డీఎస్పీ రాంబాబు, పాలకొండ సీఐ పి.ప్రసాదరావు, సీతంపేట, వీరఘట్టం ఎస్సైలు వై.అమ్మన్నారావు, కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలు పంపిణీ



సంతబొమ్మాళి, నవంబర్ 13 ప్రభాతవార్త: సంతబొమ్మాళి మండలం వల్లేవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భగవద్గీత గ్రంథాల పంపిణీ చేసారు. ఈ పుస్తకాలను అల్లు మోహన్ వివిధ పాఠశాలలకు అందించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి విశ్వహిందూ పరిషత్ జిల్లా కన్వీనర్ బాడాన రాజశేఖర్ మాట్లాడుతూ భగవద్గీతను విద్యార్థి దశ నుంచే విద్యార్థులు చదవడం అలవాటు చేసుకోవాలని దానివలన ఉత్తమమైన విలువలు విద్యార్థులకు అందుతాయని, కాబట్టి ప్రతి ఒక్క ఇంట్లో భగవద్గీత అనేది ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కృష్ణారావు, మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి సూరిబాబు మాస్టార్, మేడిబోయిన గురునాథరావు మాస్టారు, బజరంగ్దళ్ మండల అధ్యక్షులు గేదెల శివారెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఇప్పిలి అప్పన్న, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తెదేపా కమిటీల ప్రమాణ స్వీకారం



కోటబొమ్మాళి, నవంబర్ 13 ప్రభాతవార్త: టెక్కలి నియోజకవర్గ తెదేపా కమిటీల ప్రమాణ స్వీకారం గురువారం ఆట్టహాసంగా జరిగింది. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు స్థానిక టిడిపి కార్యాలయంలో నందిగాం, టెక్కలి, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాలకు చెందిన మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ స్థాయి కమిటీలకు నియమితులైన వారితో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కొండపల్లి అప్పలనాయుడు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బగాది శేషు, టిడిపి నాయకులు పినకాన అజయ్‌కుమార్, బోయిన రమేష్, నంబాళ శ్రీనివాస్, సాసుమంతు అనంద్, కర్రి అప్పారావు, వెలమల కామేశ్వరరావు, నాలుగు మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ



టెక్కలి, నవంబర్ 13 ప్రభాతవార్త టెక్కలి శాఖాగ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి 20 వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా స్థానిక ఎమ్మార్వో ఎం.సత్యం, పంచాయతీ కార్యదర్శి ఎ.వి.శ్రీనివాసరావు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పోస్టర్‌ను ఆవిష్క రించారు. పాఠశాలల విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయాధికారిణి బి.రూపావతి తెలిపారు. కావున విద్యార్థులు, పాఠకులు, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## నూతన గృహాలకు జియో ట్యాగింగ్



మెళియాపుట్టి, నవంబర్ 13 ప్రభాతవార్త: నూతన గృహాల నిర్మాణాలకు చేపట్టిన సర్వే కార్యక్రమంలో భాగంగా రట్టిని గ్రామంలో హౌసింగ్ అధికారులు, సచివాలయ సిబ్బందితో స్థలం పరిశీలించి లబ్ధిదారుల ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్‌బుక్ జిరాక్స్ కాపీతో సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఈ వారం రోజులు సర్వే కొనసాగుతుందంటూ ఇంకా ఎవరైనా ఉంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం విజ్ఞప్తి చేశారు. కొత్తగా ఇల్లు కట్టుకోవాలి అనుకున్న వారికి ఇది ఒక సువర్ణ అవకాశం కూటమి ప్రభుత్వం కల్పించి నందుకు గ్రామస్తులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రట్టిని మాజీ సర్పంచ్ రవీందర్ జెన్నా, ఏఎంసి డైరెక్టర్ చింతల ప్రశాంత్, మీలా మున్నా, రిట్ట చరణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే టీడీపీకి సైనికులు : ఎమ్మెల్యే 'కూన'



ఆమదాలవలస, నవంబర్ 13 ప్రభాతవార్త: కార్యకర్తలే టీడీపీ పార్టీకి సైనికులని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. గురువారం మండల క్లస్టర్లు, గ్రామ బూత్ కమిటీల సభ్యులు, ప్రమాణ స్వీకార మహోత్సవం ఒక ప్రైవేట్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సమావేశం పార్టీ పరిశీలకుడు మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ టీడీపీ నాయకులు రానున్న మున్సిపాలిటీ, పంచాయతీ, ఎంపీటీసీలు, జడ్పిటిసిల ఎన్నికలకు కార్యకర్తలు సైనికుల్లా పని చేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రతి ఒక్కరూ పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే సాధ్యమని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలన్నీ సూపర్ సక్సెస్ అయ్యావని అన్నారు. రాష్ట్రంలో పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రికే సాధ్యమన్నారు. గత వైకాపా హయాంలో పేదవారికి ఇచ్చిన కాలనీలో అంతులేని అవినీతి జరిగిందని ఆరోపించారు. నేడు పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయని రానున్న రోజుల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని అన్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలే పార్టీకి వెన్నుముక అని అన్నారు. నియోజవర్గం పరిశీలకులు బుద్ధ నాగ జగదీష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకు వచ్చి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. గత వైకాపాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిపోయిందని, నేడు ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుని వెళుతున్నారని తెలిపారు. రానున్న ఏ ఎన్నికలు వచ్చినా టిడిపి కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలను కార్యకర్తలు గ్రామాల్లోకి తీసుకొని వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్‌పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనేపు రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు శిమ్మ మాధవి, బగాది శ్రీరామమూర్తి, మొదలవలస రమేష్, నూకరాజు, సనపల డిల్లేశ్వరరావు, చాపర సుధాకర్, విజయలక్ష్మి, సంపదరావు మురళీధర్, బోయిన సునీత, కె.వి రాజ్యలక్ష్మి, తమ్మినేని అమర్నాథ్, బొబ్బిలిపేట సర్పంచ్ గొండు రమణమూర్తి, బొడ్డేపల్లి గౌరీపతిరావు, ఎన్ని శ్రీదేవి, చేపాన సత్యరాజు, సనపల చల్లమనాయుడు, గురుగుబెల్లి మోహన్ రావు, సర్పంచులు, ఎంపిటీసీలు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, బూత్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలు తయారీ అభివృద్ధి గ్రామంగా 'ఎక్కల'



కంచిలి, నవంబర్ 13 ప్రభాతవార్త కంచిలి మండలం ఎక్కల గ్రామ పంచాయతీని విత్తనాలు తయారీ అభివృద్ధి గ్రామంగా తయారు చేయాలని వివేకానంద సీడ్స్ కంపెనీ సౌజన్యంతో ఈ సంవత్సరం 10 ఎకరాలలో నమూనా విత్తన తయారీ కేంద్రంగా పూజా విత్తనాల అభివృద్ధి చేయడం జరుగుతుంది. దీని కోసం ఫౌండేషన్ విత్తనాలు తెప్పించి, నాట్లు వేయడం జరిగింది. కంపెనీ వ్యక్తులు వచ్చి అన్ని రకాల జాగ్రత్తలు చూసుకొని కెలీలు కటింగ్ చేసి విత్తనాలు అభివృద్ధి చేయటం జరుగు తుంది. గురువారం కంపెనీ ఎండీ వివేకానంద రెడ్డి వచ్చి క్షేత్ర స్థాయి పరిశీలన చేయడం జరిగింది. వచ్చే ఏడాది నుండి ఎక్కువ స్థాయి విత్తనాలు అభివృద్ధి చేయడానికి ప్రయత్నించడం జరుగుతుంది.

## బ్యాంకింగ్ సేవలపై విద్యార్థులకు అవగాహన



కోటబొమ్మాళి, నవంబర్ 13 ప్రభాతవార్త ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మరియు లెక్చరర్స్ (ఓఎస్) గురువారం ఓజేటీలో భాగంగా కోటబొమ్మాళి బ్రాంచ్ ఇండియన్ బ్యాంకులో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా బ్యాంకు మేనేజర్ విద్యార్థులకు బ్యాంకింగ్ రంగంకు అనుసంధానమైన నగదును జమ చేయడం, తీసుకోవడం, బంగారం తాకట్టు, లోన్స్ పట్ల అవగాహన, సైబర్ క్రైమ్, ఆన్లైన్ బ్యాంకింగ్, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు వంటి పలు అంశాలను విద్యార్థులకు బోధించడం జరిగింది. పట్నాయకుని రాజ సురేష్, గణేష్, ప్రిన్సిపాల్ ఆరంగి అప్పన్న పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల ఆకస్మిక పరిశీలన



కంచిలి, నవంబర్ 13 ప్రభాతవార్త: కంచిలిలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు)ను ఎంపీడీఓ వి.తిరుమల రావు, ఏపీఓ జి.ధనుంజయరావుతో కలిసి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. పిల్లల భోజనాలు పర్యవేక్షించి పిల్లలతో పాటు భోజనాలు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జరుగుతున్న వాలీబాల్ కోర్టు పనులు, ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ పనులను పరిశీలించారు. స్కూల్ ప్రాంగణమంతా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు తెలిపారు.

## రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి



సంతబొమ్మాళి, నవంబర్ 13 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ రబిలో వేసుకోవడానికి రాయితీపై అందిస్తున్న మేలైన రకాల విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సంతబొమ్మాళి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. మండలకేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు రాయితీపై అందిస్తున్న పెసర, మినుము, కట్టిజనుము, రాగి విత్తనాలను గురువారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వ రాయితీ పోనూ పెసర విత్తనాలు 4కిలోల ప్యాకెట్ రూ.378 లు, మినుము 4కిలోల ప్యాకెట్ రూ.386.40లు రాగులు 2కేజీల ప్యాకెట్ రూ.69లు, కట్టిజనుము 10కిలోల ప్యాకెట్ రూ.545 లు చెల్లించి భూమి వివరాలు, ఆధార్ నంబర్‌తో రైతులు సమీప రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించి విత్తనాలు పొందాలని తెలిపారు. కార్యక్రమంలో సంతబొమ్మాళి పిఎసియస్ అధ్యక్షులు కూచెట్టి కాంతారావు, మండల టిడిపి అధ్యక్షులు జీరు భీమారావు, మండల కన్వీనర్ రెడ్డి అప్పన్న, మాజీ ఎంపీపీలు చిదపాన ధర్మార్జునరెడ్డి, కర్రి విష్ణుమూర్తి, మాజీ జడ్పీటీసీ బాడాన రమణమ్మ, మాజీ పిఎసియస్ అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్, మండల టి.డి.పి నాయకులు మెండ అప్పారావు, దూపాన రమణారెడ్డి, సూరాడ ధనరాజు, పుక్కళ్ళ శ్రీనివాసరావు, అల్లు రమేష్, వ్యవసాయ విస్తరణాధికారి గొండు శ్రీధర్, రైతు సేవా కేంద్రం ఇన్‌చార్జులు, రైతులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు



ఇచ్ఛాపురం, నవంబర్ 13 ప్రభాతవార్త మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం చేపడితే చర్యలు తప్పవని కమిషనర్ ఎన్.రమేష్ అన్నారు. స్థానిక నీలకంఠేశ్వరవీధిలో అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణ పునాదులను తొలగించారు. టౌన్‌ప్లానింగ్ సిబ్బంది, మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది సహాయంతో కూల్చి వేశారు. నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరి అన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులను కలిసిన డీవీఈవో



ఆమదాలవలస, నవంబర్ 13 (ప్రభాతవార్త) జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులకు జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి రేగ సురేష్ కుమార్ గురువారం వినతి పత్రం అందించారు. పీఎం శ్రీ నిధుల కేటాయింపుల కొరకు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధుల బృందం జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా డివిఈవోతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల నరసన్నపేట ప్రిన్సిపాల్ పవన్ మరపట్ల, జిల్లా ప్రతినిధి దుగ్గివలస రాంప్రసాద్, కేంద్ర బృందానికి వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌళిక వసతుల అభివృద్ధి, వివిధ రకాల సౌకర్యాల ఏర్పాటు కొరకు పీఎం శ్రీ ద్వారా నిధులు కేటాయించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. శ్రీకాకుళంలోని కేంద్రీయ విద్యాలయంలో కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ డైరెక్టర్ పి.వేణుగోపాల్, డిప్యూటీ కమిషనర్ రాజేందర్ కుమార్ వర్మ, కన్సల్టెంట్ విజయ్ చౌదరి, ఆనంద్ సింగ్ బిష్ట్, రాష్ట్ర కోఆర్డినేటర్ పుల్లట రమేష్ కుమార్‌లను కలిసి వివిధ అంశాలపై కళాశాలల అభివృద్ధి కోసం వివరించారు. కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసేందుకు కేంద్రం సుముఖంగా ఉందని, ప్రోపర్ ఛానెల్ ద్వారా ప్రజాప్రతినిధుల సహకారంతో నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని కేంద్ర ప్రతినిధులు తెలిపారని జిల్లా వృత్తి విద్యాధికారి సురేష్ కుమార్ తెలిపారు.

## చల్లవానిపేట ఉన్నత పాఠశాలలో సరస్వతి విగ్రహం



జలుమూరు, నవంబర్ 13 ప్రభాతవార్త మండలంలోని చల్లవానిపేట ఉన్నత పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్టను ఉపాధ్యాయులు, విగ్రహ దాత మెండ రామారావు దంపతులు సహకారంతో మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం.వి.ఆర్.ఎస్ ప్రసాద రావు ప్రతిష్టించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చల్లవానిపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల మరియు సిబ్బంది ఆయనకు ధన్యవాదములు తెలియజేశారు.

## ఎస్ఏ వన్ పరీక్ష వాయిదా



జలుమూరు, నవంబర్ 13 ప్రభాతవార్త బాలల దినోత్సవ సందర్భంగా శుక్రవారం జరగవలసిన ఎస్ఏ వన్ పరీక్షలు వాయిదా వేసినట్లు ఏపీ ఎస్సీఈఆర్‌టి ఆదేశాలు మేరకు నిర్ణయించినట్లు జలుమూరు మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు గురువారం పేర్కొన్నారు. వాయిదా వేసిన పరీక్షను మూడు నుండి ఐదు తరగతులకు 17వ తేదీకి, 6 నుండి 10 తరగతులకు 20వ తేదీన నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.

## లాభర గ్రామంలో శక్తి యాప్‌పై అవగాహన



పాతపట్నం, నవంబర్ 13 ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు పాతపట్నం మండలం లాభర గ్రామంలో ప్రజలకు టెక్కలి డివిజన్ శక్తి టీమ్ గురువారం శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శక్తి యాప్, ఫోక్సో చట్టంపై, సైబర్ నేరాలు, బాల్యవివాహాల నిరోధక చట్టం, యాంటీ డ్రగ్స్, ట్రాఫిక్ సేఫ్టీపై అవహగాన కల్పించారు. డయల్ 112 యాప్‌లో ఉన్న ఎస్ ఓ ఎస్ బటన్ ద్వారా ఆపద సమయంలో ఉపయోగించుకోవచ్చని, శక్తి యాప్ ద్వారా లభిస్తున్న సేవలు, పోలీసు వారిని సంప్రదించవలసిన వివరాలు ఉంటాయని క్షుణ్ణంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం టెక్కలి డివిజన్ ఇంచార్జ్ ఎమ్ గిరిధర్, ద్రాక్షాయిణి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం, నవంబర్ 13 ప్రభాతవార్త: నియోజకవర్గ కేంద్రంలో గల గిరిజన సామాజిక భవనం ఆవరణలో జరుగుతున్న 69వ ఆంధ్రప్రదేశ్ అంతర్జాతీయ పాఠశాల క్రీడలు (ఏపీ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్-2025)లో భాగంగా నిర్వహించిన సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ అండర్ 14, 17, 19 - బాలురు, బాలికలు) పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమానికి పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, సర్టిఫికెట్లు మరియు ప్రైజ్ మనీని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు కేవలం గెలుపు కోసం కాకుండా, జీవితంలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ మరియు సమన్వయాన్ని పెంపొందించడానికి కూడా దోహదపడతాయన్నారు. మన విద్యార్థులు రాష్ట్ర స్థాయిని దాటి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. అలాగే యువ క్రీడాకారులు తమ లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం శ్రమించాలని, ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి అన్ని విధాల సహకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఐటిడిఏ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, క్రీడా సంఘ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు మరియు క్రీడాకారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఏ-I పరీక్షలు సందర్భంగా హైస్కూల్‌లో తనిఖీలు



సరుబుజ్జిలి నవంబర్ 13 ప్రభాతవార్త మండలంలో గల గోనెపాడు ఎంపీపీ స్కూళ్లలో గురువారం రాస్తున్న ఎస్ఏ 1 పరీక్షలు తనిఖీలు జరిపారు. ఎం.ఈ.ఓ2 కే.శ్రీనివాసరావు సరుబుజ్జిలి క్లస్టర్ హెచ్ఎం ఎన్.కృష్ణారావు, గోనుపాడు స్కూలు సందర్శించగా పాఠశాలలోని విద్యార్థులు యొక్క తెలివితేటల సామర్థ్యాలను మరియు పాఠశాలలో మౌళిక సదుపాయాలను విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలలో నాణ్యతను ఎస్ఏ 1 పరీక్షలు తనిఖీలు చేశారు. పాఠశాల విద్యార్థులకు ప్రశ్నలు వేసి వారి తెలివితేటల సామర్థ్యాలను కనుగొన్నారు. దీనికి సంతృప్తి వ్యక్తం చేయడం అలాగే అపార్ ఆధార్ గురించి వివరించారు. విద్యార్థులకు మధ్యాహ్నం అందిస్తున్న మిడ్ డే మీల్స్ మెనూ సక్రమంగా అమలవుతున్నది లేనిది తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీప్రసాద్ సి.ఆర్.ఎం.టి బెండి చిన్నారావు, విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

## నేడు ఐటీడీఏలో పీజీఆర్ఎస్

సీతంపేట, నవంబర్ 13 ప్రభాతవార్త మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీతంపేట ఐటిడిఏలో ప్రతీ శుక్రవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి 2 గంటల వరకు ఐటీడీఏలోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో పీజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పీవో తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని పీవో తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి




కోటబొమ్మాళి, నవంబర్ 13 ప్రభాతవార్త: జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని, రాజీకి అనుకూలమైన కేసులు పరిష్కరించుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోషిణి తెలిపారు. గురువారం కోర్ట్ హాల్‌లో కోటబొమ్మాళి న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది మరియు బ్యాంకు సిబ్బందితో వేరువేరుగా సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలలో ఆమె మాట్లాడుతూ రాజీకి అనుకూలమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు ఇరు పార్టీల అంగీకారంతో పరిష్కరించుకోవాలని, లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని ఆమె తెలియజేశారు. అలాగే లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు పరిష్కారమైతే కోర్టు ఫీజు కూడా వాపసు ఇవ్వబడునని ఆమె తెలియజేశారు. ఈ సమావేశాలలో కోటబొమ్మాళి న్యాయవాదుల సంఘము అధ్యక్షులు లఖినేని శ్రీనివాసులు, ఇతర న్యాయవాదులు, పి.రమేష్, పల్లి వాసుదేవరావు, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, నౌపాడ మరియు జలుమూరు పోలీస్ అధికారులు, బ్యాంకుల న్యాయ సలహా న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన మహామృత్యుంజయ యాగం



కోటబొమ్మాళి, నవంబరు 13 ప్రభాతవార్త: కోటబొమ్మాళిలోని శ్రీ కొత్తమ్మతల్లి దేవాలయ ప్రాంగణంలో గురువారం నుంచి ప్రారంభమైన శ్రీ మహామృత్యుంజయ యాగంను ఆలయ ప్రధాన అర్చకులు సుసరాపు గణపతిశర్మ ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి విఘ్నేశ్వర పూజ, పుణ్యావచనం, పంచాఘవ్యరాధాన, మార్జన, ప్రాశన మండలారాధన వంటి పూజా కార్యాక్రమాలుతో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది దంపతులు కూర్చొని ఈ యజ్ఞయాగాల కార్యక్రమాల్లో పూనీతులయ్యారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది ఋత్వికులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు



రాజాం, నవంబర్ 13 ప్రభాతవార్త రాజాం మున్సిపాలిటీ కమిషనర్‌గా రామచంద్రరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఎఫ్ఎసి కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు నుంచి బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలుకుతూ పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాజాం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి కూడా ప్రత్యేకమైన శ్రద్ధ వహించి అభివృద్ధి బాటలో ఉండేటట్లు పని చేయాలని తెలిపారు. ముఖ్యంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముఖ్యంగా త్రాగునీరు, డ్రైనేజ్ వ్యవస్థ, విద్యుత్ దీపాలు విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం మున్సిపాలిటీ ప్రాంగణంలో మొక్కలు నాటారు.

## రాష్ట్ర స్థాయి పోటీలలో కత్తుల కవిటి హైస్కూల్‌కు తృతీయ స్థానం



వీరఘట్టం, నవంబరు 13 ప్రభాతవార్త రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో మండలంలోని కత్తులకవిటీ జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన చిట్టి గాయత్రికు తృతీయ స్థానం లభించినట్లు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పైల సుధారాణి గురువారం విలేకరులకు తెలిపారు. ఈ నెల 11,12,13 తేదీలలో శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలలో టీమ్ ఈవెంట్ నందు తమ పాఠశాలకు చెందిన గాయత్రి తృతీయ స్థానం సాధించినట్లు ఆమె వెల్లడించారు. ఈమెకు గైడ్ టీచర్‌గా పిడి టి.కృష్ణవేణి వ్యవహరించారన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం సుధారాణి మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమైని ఆమె అన్నారు. ఆ దిశలోనే తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తర్ఫీదునిస్తున్నామని ఆమె అన్నారు. ఇటీవల కాలంలో తమ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో ఉంటున్నారని ఇందుకు తమ సిబ్బంది సహకారం మరువలేనిదని ఆమె అన్నారు. భవిష్యత్తులో తమ పాఠశాల విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా మరింత రాణింపు పొందేలా తర్ఫీదు నిస్తున్నామని ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా తృతీయ స్థానం సాధించిన విద్యార్థి గాయత్రిని పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## జిల్లా స్థాయికి ఎంపికైన బిటివాడ హైస్కూల్ విద్యార్థులు

వీరఘట్టం, నవంబరు 13 ప్రభాతవార్త ఈ నెల 14న జరగనున్న చిల్డ్రన్స్ డే సందర్భంగా జిల్లా స్థాయిలో కల్చరల్ కాంపిటీషన్స్ విభాగంలో నిర్వహించిన డాన్స్ పోటీల్లో మండలంలోని బిటివాడ హై స్కూల్ విద్యార్థులకు ప్రథమ స్థానం లభించినట్లు మండల విద్యాశాఖ అధికారులు డి.గౌరు నాయుడు, ఆర్.ఆనందరావులు గురువారం విలేకరులకు తెలిపారు. వీరు మండల స్థాయిలో కూడా ప్రథమ స్థానములో నిలువగా నేడు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు. నేడు బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందు ప్రదర్శన ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బిటివాడ హైస్కూల్ విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులు రత్నాకర్ రావు మరియు ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ తరుపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## శిశు సంక్షేమ శాఖ అడిషనల్ పిడిగా బాధ్యతలు స్వీకరించిన సన్యాసమ్మ



రాజాం, నవంబర్ 13 ప్రభాతవార్త రాజాం శిశు సంక్షేమ శాఖ అడిషనల్ పీఓగా చౌదరి సన్యాసమ్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాజాం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నుండి పదోన్నతిపై కృష్ణాజిల్లా పామర్రు సిడిపిఓగా వెళ్లారు. మరల రాజాం అడిషనల్ పీఓగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు.

## విద్యార్థుల హాజరు 224 మంది... వండేది 167 మందికి..!

### -ఇది బాలికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం తీరు -మండిపడ్డ ఎంపీడీవో



వీరఘట్టం, నవంబర్ 13 ప్రభాతవార్త అబ్బా మధ్యాహ్న భోజన పథకంతో ఎంత మంచి లాభమో... ఇలా ఉంటే ఇంకేముంది... అంతా సిరులు పంటే మరి. ఇదేంటి మధ్యాహ్నం భోజనం ఏంటి... సిరులు కురిపించే పంట ఏమిటి అని అనుకుంటున్నారా అవునండి ఇది నిజమే మరి... వీరఘట్టం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం స్థానిక ఎంపీడీవో బి.వెంకటరమణ ఆకస్మకంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని సందర్శించిన సందర్భంగా వెలుగులోకి వచ్చిన పచ్చి నిజాలు ఇవి మరి...వీరఘట్టం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని పరిశీలించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 224 మంది విద్యార్థులు హాజరుకాగా 40 కోడిగుడ్లు మరియు సుమారు 80 మంది విద్యార్థులకు సరిపడే వంకాయ బఠాణి కూరను వండడం చూచి ఎంపీడీవో ఆశ్చర్యపోయారు. ఇదేంటి విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉండేది తక్కువ అంటూ విరుచుకుపడ్డారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని తప్ప ఇటువంటి అక్రమ మార్గంలో కొనసాగించడం ఏమిటంటే ప్రశ్నల వర్షం కురిపించారు. అయితే ప్రధానోపాధ్యాయులు 167 మంది విద్యార్థులకు మాత్రమే ఈరోజు మధ్యాహ్న భోజనాన్ని అందించడం జరుగుతున్నదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమకు తెలిపారని ఎంపీడీవో విలేకరులకు తెలిపారు. రెండు పాఠశాలల్లో కట్టెల పొయ్యల మీద వంట చేయడం జరుగుతుందని గమనించి ఆయన ఆశ్చర్యపోయారు. కట్టెల పొయ్యి వల్ల పొగ క్లాస్ రూమ్‌లోకి వెళ్లి విద్యార్థులకు ఆరోగ్యాన్ని నష్టపరుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీటి స్థానంలో గ్యాస్ ఉపయోగించి మాత్రమే వంటలు తయారు చేయాలని ఆయన సూచించారు. దీనిపై పూర్తి నివేదికను అందించవలసినదిగా మండల విద్యాశాఖ అధికారిని ఆయన కోరారు. మండల విద్యాశాఖ అధికారి ఆర్.ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఐతం కళాశాలలో పుస్తక ఆవిష్కరణ




టెక్కలి, నవంబర్ 13 ప్రభాతవార్త: టెక్కలి సమీపంలోని ఐతం ఇంజినీరింగ్ కళాశాలలో డేటా సైన్స్ విభాగానికి చెందిన అధ్యాపకులు ప్రొఫెసర్ జయవర్ధనరావు సాహుకారు, ప్రొఫెసర్ చుండూరు అనిల్ కుమార్‌లు సంయుక్తంగా రచించిన ఎ.ఐ,మెషిన్ లెర్నింగ్ ఇన్ సైబర్ సెక్యూరిటీ అనే పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో సైబర్ భద్రత, కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసం వంటి సాంకేతికతలు సమాజ భద్రతకు ప్రధాన ఆధారాలు అవుతున్నాయన్నారు. వేగంగా పెరుగుతున్న సైబర్ దాడులను అరికట్టడంలో మేధస్సు ఆధారిత విధానాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని భావించారు. విద్యార్థులు పరిశోధకులు ఈ రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే, భవిష్యత్తులో సైబర్ భద్రత రంగంలో కొత్త ఆవిష్కరణలకు దారి తీస్తాయని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో డైరెక్టర్‌తో పాటు ప్రిన్సిపాల్ డా ఎ.ఎస్ శ్రీనివాసరావు, డీన్ ఆర్ అండ్ డి. డా డి.శ్రీరాములు, సి ఎస్ డి హెచ్ ఒ డి డా. టి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.